# విషయసూచిక

పుటసంఖ్య


| | | | |
|---|---|---|---|
| 1 | శృంగారమంజరి ( తాళ్ళపాక అన్నమాచార్యుల విరచితము ) | | 1 |
| 2 | చక్రవాళమంజరి ( తాళ్ళపాక పెదతిరుమలాచార్యుల విరచితము ) | | 15 |
| 3 | నీతిశతకము | డిట్టో | 21 |
| 4 | శ్రీవేంకటేశోదాహరణము | డిట్టో | 55 |
| 5 | సుదర్శనరగడ | డిట్టో | 64 |
| 6 | రేఫఱకారములు | డిట్టో | 69 |
| 7 | శృంగారదండకము | డిట్టో | 87 |
| 8 | వైరాగ్యవచనమాలికాగీతాలు | డిట్టో | 93 |
| 9 | శృంగారవృత్తపద్యాల శతకము | డిట్టో | 119 |
| 10 | సంకీర్తనలక్షణము (తాళ్ళపాక చిన తిరుమలాచార్యుల విరచితము) | | 137 |
| 11 | అష్టభాషాదండకము | డిట్టో | 151 |


(o)

UMALAI TIRUPATI DEVASTHANAM TALLAPAKAM SERIES.

# Vol. I

# THE MINOR WORKS OF 'ALLAPAKAM POETS

PUBLISHED UNDER THE AUTHORITY OF

'. R. Ry., Rao Bahadur K. SITARAMA REDDI GARU, B.A., B.L.,

Commissioner, on behalf of the Tirumalai–Tirupati

Devasthanam Committee, Tirupati,

AND

EDITED BY

PANDIT. V. VIJAYARAGHAVACHARYA,

Dēvasthānam Epigraphist,

AND

G. ADINARAYANA NAIDU, B.A.,

Archæological Asst.

PRINTED AT

SRI MAHANT'S DEVASTHANAM PRESS,

21, ANDERSON STREET,

MADRAS.

1935

*All Rights Reserved.*

[ THE GENEALOGY OF THE TALLAPAKAM POETS, FLOURISHED IN THE 15th & 16th CENTURIES. A.D. ]

[1] Annamāchārya (1408—1503 A.D.)
(m. Timmāmbā and Akkāmbā)

- Narasimha (by Timmāmbā) [m. Nāchchārammā and Anantammā.]
  - Nārāyaṇa (by Nāch-chāramma.)
  - Appaḷārya (by Anan-tāmbā)
  - Annayārya (by Anan-tāmbā)
- [2] Peda Tirumalāchārya (by Akkmābā) (m. Tirumalammā.)
  - [3] China-Tirumalayya (m. Peda Maṅgamma.)
    - [5] Tiruvēṅgaḷappa
  - Annaya
  - Peda Tiruveṅgaḷa
  - [4] Chinnanna alias Tiru-vēṅgaḷanātha
  - Kōnēṭi Tiru-vēṅgaḷanātha
- Tirumalāmbā (m. Tirumalai Koṇḍayārya.)
  - Rēvaṇūri Vēṅkaṭārya, (the author of Śakuntalā Pariṇayamu.)

NOTE 1 :—The numbers marked in this pedigree indicate the various works written in Telugu and Sanskrit languages by these famous poets of Tāḷḷapākam family. [For further information, vide, next page.]

The under-mentioned scholars (noted in the pedigree) are the authors of the various works: thus—

1. Annamāchārya,* the author of—
   (1) Adhyātma-Saṅkīrtanalu,
   (2) Śṛiṅgāra-Saṅkīrtanalu,
   (3) Śṛiṅgāra-Mañjarī and
   [Published in Tirupati Dēvasthānam Tāḷḷapakkam series.]
   (4) Śṛiṅgāra-Lakshṇa in Saṅkrit (not available.)

2. Peda Tirumalāchārya, the author of—
   (1) Śṛiṅgāra-Saṅkīrtanalu,
   (2) Vairāgyavachana-gītālu,
   (3) Śṛiṅgāra-Daṇḍakamu,
   (4) Chakravāḷa-Mañjarī,
   (5) Śṛiṅgāravṛitta-Śataka,
   (6) Udāharaṇamulu,
   (7) Nītisīsa-Śatakamu,
   (8) Sudarśana-Ragaḷa,
   (9) Rēpha-Rakāramulu and
   [Published in Tirupati Dēvasthānam Tāḷḷapākkam series.]
   (10) Āndhra-Vēdānta or Bhagavat Gītā. [In the press]

3. Chinna-Tirumalāchārya, the author of—
   (1) Adhyātma-Saṅkīrtanalu, [In the press]
   (2) Śṛiṅgāra-Saṅkīrtanalu, [In the press]
   (3) Ashṭabhāshā-Daṇḍaka (in Sanskrit) and [Published]
   (4) Saṅkīrtana-Lakshaṇa [Published]

4. Chinnanna (alias Tiruveṅgaḷanātha), the author of—
   (1) Paramayōgi-Vilāsamu [Published]
   (2) Ashṭa-Mahishī-Kaḷyāṇamu and [Published]
   (3) Ushāpariṇayamu [In the press.]

5. Tiruveṅgaḷappa, the author of—
   (1) Bālaprabōdhikā on Amara and
   (2) Sudhānidhi on Kāvyaprakāśikā of Mammaṭa.

---

* Various names are given for this Annamāchārya and his sons and grand-sons. [Vide List of various names of Tāḷḷapākkam poets in the next page and page 358 of the Tirupati Dēvasthānam Epigraphical Report.]

# LIST OF VARIOUS NAMES FOR TALLAPAKAM POETS.

(1) Tāḷḷapākam Annamāchārya (the earliest member of the Tāḷḷapākam family),
alias Annamayya,
Annamayyaṅgār,
Annayāchārya,
Annayaguru and
Annayārya.

(2) Tāḷḷapākam Narasiṁha (the first son of No. 1)
alias Narasayyaṅgār and
Narasingaṇṇa.

(3) Tāḷḷapākam Peda-Tirumalāchārya** (the second son of No. 1 and younger brother of No. 2.)
alias Peda Tirumalayya,
Peda-Tirumalayyaṅgār,
Annaya-Tirumalārya,
Annaya Timmaṇārya,
Periya-Tirumalayyaṅgār,
Timmayya,
Timmayārya,
Tirumala,
Tirumalāchārya,
Tirumalaguru,
Tirumalārya-Dēśika,
Tirumalayyaṅgār and
Tālavāka Tirumalayya.

(4) Tāḷḷapākam China-Tirumalayya,** (the first son of No. 3.)
alias China Timmayya,
China Timmā-Dīkshita,
China Tirumalāchārya,
China Tirumala Dīkshita,
China-Timma,

Tāḷḷapākam China-Tirumalayya,
alias Chinna-Timmanna,
Chinna-Tirumalayyaṅgār,
Śiru-Tirumalai Iyaṅgār and
Tirumala.

(5) Tāḷḷapākam Annamayyaṅgāru, (the second son of No. 3.)
alias Annayya and
Annayāchārya.

(6) Tāḷḷapākam Peda Tiruvēṅgaḷa, (the third son of No 3.)
alias Tiruvēṅgaḷa,
Tiruvēṅgaḷanātha and
Tiruvēṅkaṭappan.

(7) Tāḷḷapākam Chinnanna,** (the fourth son of No. 3.)
alias Chinna Tiruvēṅgaḷa,
China Tiruvēṅgaḷanātha,
Tiruvēṇādhar,
Tiruvēṇādhayyar,
Tiruveṅgaḷanātha,
Tiruveṅgaḷanāthayyaṅgāru,
Tiruvēṅkaṭanāthar and
Vēṅgalārya.

(8) Tāḷḷapākam Kōnēṭi-Tiruveṅgaḷanātha, (the fifth son of No. 3.)
alias Kōnēṭi Vēṅgaḷanātha and
Kōnēṭi Tiruvēṅgaḷanāthayyaṅgāru.

(9) Tāḷḷapākam Tiruveṅgaḷappa (the son of No. 4.)
alias Tiruveṅgaḷappar,
Tiruveṅkaṭayyan,
Tiruvēṅgaḷa-Dīkshita.

---

** These two-star marks wherever they are found indicate that they are not only the authors of the above-works but also the donors to the temple of Śrī Vēṅkaṭēśa, Śrī Gōvindarāja and other minor Deities. [Vide respective numbers, registered in six volumes of Tirupati Dēvasthānam Epigraphical Series.]

శ్రీ

# శృంగార మంజరి.

(అ. చా.)

శ్రీమతే రామానుజాయ నమః

తాళ్ళపాక యన్నమాచార్యులు తిరువేంగళనాథ దేవునికి

విన్నపము చేసిన శృంగార మంజరి.

శ్రీకామినీవక్షు జితహిరణ్యాక్షు[1] । భువనపాలనదక్షుఁ[2] బుండరీకాక్షు।
వివిధగీర్వాణాద్యు[3] వేదాంతవేద్యుఁ। బరమతత్త్వోపాద్యు[4] [5]భవరోగవైద్యు।
శోభితగుణధాము[6] సురసార్వభౌము। మానిమానసహంసు [7]మథితోగ్రకంసు।
శేషాహివరతల్పు సిద్ధసంకల్పు। [8]నీలోత్పలవ్యూహు నీలాంబువాహు।
నీలాద్రిసంకాశు[9] [10]నిబిడప్రకాశు। నిర్మలతరదేహు [11]నిగమాంతగేహు।
గోపాంగనాకుంభకుచశాతకుంభ[12] । కుంభకుంకుమ[13]చారుగురుతరాకారు ।
వేణునాదామోదు[14] విహితప్రసాదు। నవ్యక్తు[15] నతవేద్యు నాద్యు నద్వంద్వు[16]।
నధ్యాత్ము నచ్యుతు[17] నాద్యంతరహితు । నిర్గుణు [18]నిఖిలాండనిర్మాణనిపుణు ।
నిర్వాణు నిర్మలు నిత్యు నిశ్చింతు। సర్వజ్ఞు సాకారు సచ్చిదానందు।
సర్వతోముఖరూపు[19] సత్యస్వరూపు । నఖిలహిరణ్యగర్భాండనాయకుని ।
వివిధలోకాధీశు వేంకటాద్రీశు । నధిక తేజోమూర్తి [20]నలరెడువాని ।
గంగానదీజన్మకారణం బనఁగఁ। బొగడొందు తనపదాంభోజముల్ [21]చూపి।
యింపొంద వైకుంఠ మిదియ సుమ్మనుచు। సొంపొంద వలకేలఁ [22]జూపెడువాని।
ఘనదైత్యగర్వాంధకారంబు[23]లెల్ల। మానుప దేదీప్యమానమై[24] వెలుఁగు।

---

1 జిత హిరణ్యాక్షుఁ=జయింపఁబడిన హిరణ్యాక్షునిఁ గలవానిని, 2 దక్షుఁ=సమర్థుని, 3 ఆద్యుఁ=మొదటివానిని, 4 తత్త్వోపాద్యుఁ=ఆత్మజ్ఞానముచే పొందఁదగినవానిని 5 భవ=సంసారము, 6 ధాముఁ=ఇల్లయినవానిని, 7 మథిత=త్రచ్చఁబడిన, 8 నీలోత్పలము=నల్లకలువ, 9 సంకాశు=సమానమైనవాని, 10 నిబిడ=దట్టమైన, 11 నిగమాంతము=వేదాంతము, 12 శాతకుంభ=బంగారముతో చేయఁబడిన, 13 చారు=రమ్యమైన, 14 ఆమోదము=సంతోషము, 15 అవ్యక్తుఁ=తెలియఁబడనివానిని, 16 అద్వంద్వుఁ=ఒకఁడే యైనవానిని, 17 అచ్యుతుఁ=నాశనములేనివానిని, 18 నిఖిలాండము=సర్వబ్రహ్మాండము, 19 సర్వతోముఖరూపుఁ=బ్రహ్మస్వరూపము గల వానిని, 20 అలరెడు=ఒప్పెడు, 21 పదాంభోజము=అడుగుఁదామర, 22 వలకేలఁ=కుడిచేతిలో, 23 గర్వాంధకారము=పొగరనెడు చీకటి. 24 దేదీప్యమానము=మిక్కిలిప్రకాశించునది.

చక్రగదాశంఖశార్ఙ్గంబు[1] లెపుడు । [2]తలకొని యురువంకc దాల్చినవాని ।
నరకంట సిరితోడ నలిగి భూకాంతc । గలసి యిద్దఱిలోనc [3]గైలాటమిడుచు ।
[4] వలపునc గడకంట నలరెడువాని । నెండవెన్నెలతోడ నేకమై కూడి ।
రెండుకన్నుల సంధి [5]రెట్టింపుచున్న । గగనంబు[6] దాcకినకన్నులవాని ।
ద్రవిళాంగనాఘన స్తనమండలాగ్ర । [7]పరిరంభ [8]జృంభిసంభ్రమవిలాసముల ।
[9] బెరసినకుంకుమపీతాంబరంబు । కడcగి [10]రింగులువాఱc [11]గాసించువాని ।
బ్రహ్మాండమై యుండి బ్రహ్మమై యుండి । [12]పరమాణువై యుండిపరమమై యుండి ।
సచరాచరాత్ముcడై [13]చరియించువాని । నమరాద్రితో[14]మాద్రి[15]యగు వేంకటాద్రి ।
నున్నతోన్నతలీల నుండెడువాని । శృంగారవిఖ్యాతి [16]చెలువంబురీతి ।
[17] నొయ్యారములబాగు [18]నొసపరిలాగు । [19]రాజసంబులసొంపు రసికతపెంపు ।
సరసత్వములచెల్మి [20]చతురతకల్మి । సకలజనానందసంస్తుతిచేత ।
విని విని యొకబాల [21]వికచాంబుజాక్షి । చెలువ [22]కోకిలవాణి చిగురాకుcబోణి[23] ।
తలcపులవిశ్రాంతి[24] తలిరాకు బంతి । [25]వలరాజు చిగురెల్లి వలపులవెల్లి[26] ।
[27] కడివోనిపూముల్కి[28] కన్నులకల్కి[29] । చిత్తంబు చిగురించి స్వేదంబు వేంచి ।
సిగ్గులు వోసురిcగి[30] చింత లోcబెరిcగి । కాంక్షలc గడుcబొదలి గర్వంబు వదలి ।
కోరికి మదిc బేరి[31] కోపంబు మీఱి । వినుకలి[32] దలపోసి వెరవులc బాసి ।

---

1 శార్ఙ్గము=విష్ణుధనుస్సు పేరు. 2 తలకొని=యత్నించి, 3 కైలాటము=ఈర్ష్యా కలహము, 4 వలపు=కోరిక, 5 రెట్టింపు=రెండింత లగు, 6 గగనము=ఆకాశము, 7 పరిరంభ=కౌగిలించుటచే, 8 జృంభి=ఎక్కువగుచున్న, 9 బెరసిన=వ్యాపించిన, 10 రింగులు =వస్త్రపుcగుచ్చెలు, 11 కాసించు=కాసెగాc గట్టు, 12 అణువు=మిక్కిలి చిన్న వస్తువు. 13 సచరాచరాత్ముcడు, చర=సంచరించునవి, అచర=కదలనివి, ఇట్టివానితో స=కూడిన ప్రపంచమును, ఆత్ముcడు=రూపముగాc గలవాcడు, 14 అమరాద్రి=మేరుపర్వతము, 15 మాద్రి=మాదిరి=సమానము, 16 చెలువము=అందము, 17 ఒయ్యారము= విలాసము, 18 ఒసపరిలాగు=సౌందర్యము తెఱcగు, 19 రాజసంబు=రాచఠీవి, 20 చతురత=నేర్పరితనము, 21 వికచ=వికసించిన, 22 కోకిలవాణి=కోకిలవంటి గొంతుగలది, 23 బోణి=పోలినది, 24 విశ్రాంతి=వినోదస్థానము, 25 వలరాజు=మన్మథునియొక్క చిగురెల్లి=చిగురుటాకు గొడుగు, 26 వెల్లి=ప్రవాహము, 27 కడి=వాసన, 28 ములికి= బాణాగ్రము, 29 కలికి=అందమైనది. 30 జెలిగి (మాతృక) 31 పేరి=దట్టమై, 32 వినుకలి= వినుటచేcగలుగు ప్రేమము.

[1] వెట్టల కెదురేఁగి [2] వెతలను గ్రాఁగి। యున్నంతఁ జెలిభావ మువిదలు[3] చూచి।
యీముద్దరాలికి[4] నీవిలాసినికి। నీపూవుఁబోఁడికి నేలొకో[5] నేఁడు।
వివరింపఁ దలఁపులు వింత లై తోఁచెఁ। బంచశరాసక్తి ప్రభవింపఁబోలు।
నింతలో మరుఁడు దండెత్తకమున్న[6]। పచ్చనివిలు చేతఁ బట్టకమున్న।
[7] చిగురంపగమి [8] చికిలి సేయక మున్న। కోకిల మద మెత్తి [9] గొణఁగకమున్న।
[10] కీరంబు వాయెత్తి [11] కెలయకమున్న। రాయంచ లెదిరించి రాయకమున్న।
సుదతి కారామంబు[12] చూపి మరుపెచ్చి। మాటలమాటున మఱపింత మనుచు।
నారామఁ[13] దోడ్కొని యారామమునకుఁ।జనుచోట నెదిరె వసంతోత్సవంబు।
[14] పాంథులనునుసిగ్గు బయ లైనరీతి। [15] కారాకు లెడలి వృక్షంబులు నిలిచె।
తగ విరహులకోర్కి తలిరించె ననఁగ। నవక మై[16] చిగుళులు ననిచె[17] భూజములు।
వలరాజురాకకు వనమహీజములు। కలయఁ గట్టినమేలుకట్లో[18] యనంగ।
నిండారఁ దరువులనీడలు నిండెఁ। [19] గోల[20] తమాల[21] తక్కోలకాకోల।
తాల [22] హింతాలకోత్తాలకుద్దాల[23]। [24] సాలబాలరసాల[25] జాలనేపాల[26]।
[27] తారజంబీరమందారఖర్జూర। [28] గంధఫలీకుందఘనపిచుమంద[29]।
తరువులు విరువులై తలిరించి మించెఁ। దీఁగలు సోగలై[30] తెగమాఱి పాఱె।
వనలక్ష్మిపూర్ణయౌవనవీథియందుఁ। గడఁగిమాధవుఁడు వేడ్కలఁ గ్రొత్తగాఁగ।
నొత్తిననఖపంక్తు[31] లున్న చందమునఁ। [32] గింశుకంబులు గోరగించి[33] మోదించె।
గురువింద లిగిరించె గుత్తులు నించె। [34] మాకందతరు లేచె మల్లెలు పూచెఁ।

---

1 వెట్టలు=విహారములు, 2 వెతలు=బాధలు, 3 ఉవిదలు=స్త్రీలు 4 ముద్దరాలు=ఏమియు నెఱుఁగనిది, 5 ఏలొకో=ఎందుకో, 6 మున్న=ముందుగానే, 7 అంపగమి=బాణసమూహము, 8 చికిలిసేయ=పదనుపెట్టు, 9 గొణఁగు=మాటవెడలనీక లోలోననే గొణగొణ యను, 10 కీరంబు=చిలుక, 11 కెలయక=విజృంభింపక, 12 ఆరామంబు=తోఁట, 13 రామ=స్త్రీ, 14 పాంథులు=విరహులు, 15 కారాకులు=పండుటాకులు, 16 నవక మై=మృదువై, 17 ననిచెన్=పూచెను, 18 మేలుకట్లు=వితానములు, చాందినీలు, 19 కోల=పిప్పలి, 20 తమాల=చీకటిమ్రాను, 21 తక్కోల=తక్కోలపుఁజెట్టు, 22 హింతాల=గిఱకతాడుచెట్టు. 23 కుద్దాల=కాంచనము, 24 సాల=మద్ది, 25 రసాల=తియ్యమామిడి, 26 నేపాల=నేపాలపుఁజెట్టు, 27 తార=వృక్షవిశేషము, 28 గంధఫలీ=ప్రేంకణము, 29 పిచుమంద=వేప, 30 సోగలు=పొడవులు, 31 నఖపఙ్క్తులు=నఖక్షతముల వరుసలు, 32 కింశుకములు=మోదుగులు, 33 కోరగించి=మొలకలెత్తి, 34 మాకందము=మామిడి,

పొన్నలు వికసించెఁ బొగడలు నించెఁ । పనసలు నెరిసె సంపంగలు విరిసె ।
[1] మలయజంబు లెలర్చె మరువంబు పేర్చె । నేవంకఁ జూచిన నెల్లభూజములు ।
శాఖోపశాఖ లసంఖ్యమై నిగుడఁ[2] । బూవుగుత్తులచేతఁ బూపలచేతఁ[3] ।
బరిపక్వరసపూర్ణఫలములచేత । గగనమండల మెల్లఁ గలయ[4] నందంద ।
కప్పిననిబిడాంధకారంబు దోఁప । [5]దారనివిరు లెల్లఁ దారలు గాఁగ ।
గురియుపూఁదేనెల[6] గ్రొమ్మించుమించ । [7]మలయఁ బుప్పొళ్ల దుమారంబు[8] రేఁగ ।
గేలీగృహాంగణాంకితఘనరత్న । వజ్రప్రకాశదివ్యప్రభావలుల[9] ।
వెలుఁగొంది దట్టంపు వెన్నెల గాయఁ । [10]గుముదాకరంబులఁ గూటంబు మాని ।
కుముదాకరంబులఁ గొమరు[11] దీపించి । [12]పద్మరాగప్రభాప్రౌఢిమ వంపఁ[13] ।
బద్మరాగప్రభాప్రౌఢిమ దోఁప । [14]జ్యోతిర్లతాక్రాంతశోభితశ్రీలు ।
బాలార్కకిరణసౌభాగ్యంబు లొదవ । సకలవనాంత[15]విశ్రాంతపాంథులకుఁ ।
బగలు రేలై తోఁచుఁ బరికింప రేలు । పగళులై తోఁచి విభ్రాంతి పుట్టించు ।
నత్యంతవేగవిహారమారుతము । సోరిది[16] నవ్వనవీథి సొచ్చినంతటను ।
[17] గడఁగి [18]గందపుఁగొండకందువ[19]మఱచి । [20]క్రమ్మఱ నొకవంకఁ గదలిపోలేక ।
ఫణిరాజముఖులకుఁ [21]బసలు పుట్టించు । [22]ఫణిరాజగోత్రసౌభాగ్యంబు మఱఁగి ।
[23] కదిసి యాకాశగంగాతరంగముల । నాడెడునవ్యదివ్యాంగనాశ్రేణి ।
కుచకుంభలిప్త[24]కుంకుమములతోడఁ । [25]జల్లుఁబోరాడు నిచ్చలు[26] నొక్కవేళ ।
మాధవీనవలతామందిరామంద । సౌధవీథీఘనస్థలములు [27]మెట్టి ।

---

1 మలయజంబులు=గంధపుమ్రాఁకులు, ఎలర్చెన్=వికసించెను, 2 నిగుడన్=వ్యాపింపఁగా, 3 పూఁపలు=పూఁచిందెలు, 4 కలయ=అంతట, 5 తారని=కనఁబడకపోవని, 6 క్రొమ్మించు=క్రొత్తమంచు, 7 మలయ=వ్యాపింప, 8 దుమారము=దుమ్ము, 9 ఆవలులు=సమూహములు, 10 కుముదాకరంబుల=తెల్లకలువలుగల సరస్సులలో, 11 కూటము=స్నేహము, కొమరు=మనోజ్ఞత్వము, 12 పద్మరాగ=కెంపులయొక్క, 13 వంప=తగ్గింప, 14 జ్యోతిర్లత=రాత్రుల వెలుఁగిచ్చునొకదివ్యౌషధి, ఆక్రాంత=చుట్టఁబడిన, 15 విశ్రాంత=అలపుఁదీర్చికొన్న, పాంథులు=బాటసారులు, 16 సోరిదిన్=వరుసగా, 17 కడఁగి=పూని, 18 గందపుఁగొండ=మలయపర్వతము, 19 కందువ=జాడ, 20 క్రమ్మఱన్=మరల, 21 పసలు=ఉద్రేకములు, 22 ఫణిరాజ, గోత్ర=నాగులకురాజగు శేషుని, పర్వతముయొక్క 23 కదిసి=కూడి, తరంగములు=అలలు, 24 లిప్త=పూయఁబడిన, 25 జల్లుఁబోరాడు=జలక్రీడలాడు, 26 నిచ్చలు=నిత్యము, 27 మెట్టి=త్రొక్కి.

తీఁగెయుయ్యాల లూఁగు దిన మొక్కవేళ । శ్రీవేంకటేశు [1]నూర్జితకృపావేశు।
నినకోటిరుచిమంతు [2]నిందిరాకాంతుఁ। గనఁగొనఁ గోరి వేడ్కలుదొంగలింప[3]।
సకలదిగంతర[4]స్థలములనుండి । చక్కనిచిక్కని[5] జవరాండ్రు[6] నడవ ।
నడపులయెడల[7] నెన్నడుములు బడలఁ। గస్తూరిపూఁతలు గరఁగి లో జాజ।
శిరసులజవ్వాది చెక్కిళ్లఁ గాఱ । నలసతఁ గనుఁగ్రేవ[8] నలరుకామినుల।
[9] పయ్యెద లెడలించి పాలిండ్లుదూరి[10]। కుటిలకుంతలములఁ[11] గునిసియల్లార్చి[12]।
చిగురాకుఁబోఁడుల సేదలు దీర్చి। [13]గొబ్బునఁ దావి దిక్కులఁ జోడుముట్ట[14]।
నుబ్బున విహరించు నొక్కొక్కవేళఁ। తలకొని వనవీథిఁ [15]దలవరివోలెఁ।
గాత్రవీర్యుఁడువోలెఁ [16]గంతుఁడువోలె। నాగరికుఁడువోలె నానావిధముల।
[17] మలయుచు విహరించు మందానిలుండు। అంత నాకామిను లందఱుఁ గూడి।
చల్లనినెత్తావి చల్లెడుచోటఁ। దూఁగుటుయ్యాలల [18]కందువల చెందొవల[19]।
గొలఁకులఁ గెలఁకులఁ [20]గురువిందపొదల। భామలో[21]రతిరాజు[22]పసనిసామ్రాజ్య।
సీమలో రసికుల చిత్తంబులోని। ప్రేమలో యనఁగ గంభీరంబు మెఱసి।
[23] కళుకులో చిగురాకు[24]కరవాలుఁగొనల। తళుకులో విటులడెందములఁగాపాడు।
ములుకులో యనఁగ[25] నిమ్ముల నుల్లసిల్లి। బాలలో పుష్పాస్త్రుబంగారునాట్య।
శాలలో పూవింట [26]జడిగొన్న[27]యంప। కోలలో తలఁపులో గుదిగొన్నతాల్మి।
చీలలో యనఁగ నచ్చెలులెల్లఁగూడి। యవయవశ్రీల నొయ్యారంబుదొరయ[28]।
ఘనవయోగర్వాంధకారంబు మెఱయఁ। [29]దోరంపుటినరశ్మి ధూఱక నిగుడి।

---

1 ఊర్జిత=దృఢమైన, 2 రుచిమంతు=కాంతికలవానిని 3 తొంగలింపఁగ=అతిశయింపగాఁ, 4 అంతర=మధ్య, 5 చిక్కని=సన్నమైన, 6 జవరాండ్రు=యౌవనవతులు, 7 ఎడలఁగ=సమయములందు, 8 క్రేవఁగ=పార్శ్వమందు, 9 పయ్యెదలు=పైఁటలు, ఎడలించి=తొలఁగించి. 10 తూర=దుమ్మును చెమటను తుడిచి, 11 కుటిలకుంతలములు= వంకరలగు కెంద్రుకలు, 12 గునిసియల్లార్చి=చేర్చిపట్టి మృదువుగా ఆర్చి, 13 గొబ్బునఁగ=శీఘ్రముగా, 14 చోడుముట్ట=వ్యాపించునట్లు 15 తలవరి=తలారివాఁడు, 16 కంతుఁడు=మన్మథుఁడు, 17 మలయు=వ్యాపించు, 18 కందువలు=జాడలు, 19 చెందొవలు=ఎఱ్ఱకలువలు, 20 కెలఁకులు=పార్శ్వములు, 21 రతిరాజు=మన్మథుఁడు, 22 పసని=బాగైన 23 కళుకులు కాంతులు, 24 కరవాలు=కత్తి, 25 ఇమ్ముల= చక్కగా, 26 జడిగొను=దట్టమగు, 27 అంపకోలలు=బాణములు, 28 దొరయు=కలుగు, 29 తోరంపు=దట్టమైన.

[1] మత్తిల్లునవలతామంటపవీథిఁ । [2]దఱచుచీకట్లు బిత్తరములు[3] చిమ్మఁ ।
దమముఖచంద్రవిస్తారదీధితులు[4] । వెలుఁగొంద నలుగడ విహరించువారు ।
దట్టంపులేమావితరువులక్రింద । సాంపైనపూఁదేనెసోనలఁ[5] దడిసి ।
పొదరిండ్లచాటునఁ బొదిగొని[6] నిలువ । తమముఖాంబుజములతావులఁ[7] దగిలి ।
పైకొన్న[8]యలికదంబముల సందడికిఁ । దప్పించుకొని తొలఁగ దాఁటెడువారు ।
చెలులతోఁ బడి దప్పి చెదరినసఖులు । రమణీయశుకపికారావంబు వినుచుఁ ।
జెలికత్తెలో యని [9]చీరెడువారు । [10]మదవతీజనులకమ్మఁదనంపుఁబూవు ।
బంతులసరసంబు పైకొనియాడఁ । జెదరినపుప్పొళ్లచేఁ[11] దొప్పఁదోఁగి ।
[12]సిబ్బెంపుమేనులఁ జెలఁగెడువారు । కొలికిఁదామరకొలంకులదండ[13] (మెండు)।
నిలిచి తమతమమేనినీడలపొలుపుఁ[14] । గనుఁగొని యానాగకన్నెలో యనుచు ।
వేడుకఁ బలుమాఱు వెఱఁగందువారు । నై సఖీరత్నంబు లంతంత నిలిచి ।
[15]లేమా విలాసంబు లేమావి[16] మంచి । లేమావిఁ జే చాఁపలేమా యటంచుఁ ।
దిలకంబు దీర్పక తిలకించిచూడు । [17]తిలకంబు మానినీతిలకంబ[18] యనుచు ।
[19]నడుగుకందువ గోరియడుగు నశోక । మడిగెడు బోఁటి నీ[20]యడుగు లాననుచు ।
[21]గర్ణికారంబు లాకర్ణింపఁ బలుకు । [22]గర్ణికారమణీయకాంతిగా ననుచుఁ [23]।
[24]కురవకావలికిఁ జేకుఱు వకా[25]విరులు । కొమ్మ కాఁగిటఁ జేర్చుకొమ్మ కా యనుచుఁ ।
[26]గేసరంబుల బోఁటి కేసరంబులుగ । [27]వారుణిఁ దోఁచు [28]దైవాఱగా ననుచుఁ ।
జతురభావంబుల సరసభాషణము । లాడుచు విహరించునంతలోపలను ।

---

1 మత్తిల్లు=మత్తుగొన్న, 2 తఱచు=దట్టమైన, 3 బిత్తరము=భీతి, 4 దీధితులు=కాంతులు, 5 సోనలు=ధారలు, 6 పొదిగొని=పెంపుకొని, 7 తావులు=వాసనలు, 8 అలి=తుమ్మెదల, 9 చీరెడు=పిలుచునట్టి 10 మదవతీ=యౌవనవతుల, కమ్మఁదనము=కమ్మని వాసనగల, 11 పుప్పొళ్లు=పూవులనుండి రాలెడు ధూళులు, 12 సిబ్బెము=దేహమునందుఁ గలుగు ఒకదినుసు పొడ, 13 దండ=పార్శ్వమున, 14 నీడల=నీటిలోఁ గనఁబడు ప్రతిబింబముల, పొలుపు=అందము, 15 లేమా=ఓ స్త్రీ, 16 లేమావి=లేఁతమామిడిచెట్టున (యౌవనవతుల కరస్పర్శముచే మామిడిచెట్టు చిగురించునని దోహదశాస్త్రము, ఇట్లే తిలకమునకుఁ జూచుట, అశోకమునకుఁ దన్నుట, కర్ణికారమునకుఁ బాడుట, కురవకమునకుఁ గౌఁగలించుట కేసరముల కుమియుటయు దోహదములు, వానినినను సంధించి యిటఁ గవివర్ణించె) 17 తిలకము=బొట్టుగుఁజెట్టు, 18 తిలకము=శ్రేష్ఠము, 19 అడుగుకందువ=పాదముజాడ, 20 అడుగులాన=నీపాదములపై ఆన(ఒట్టు) 21 కర్ణికారంబులు=కొండగోఁగులు, 22 కర్ణిక=చెవికమ్మ, కర్ణికారమణీయ=కర్ణికారపుఁబూవు కర్ణావతంసముగా నుంచుకొన్నప్పుడు కలుగు రమణీయకాంతి, 23 ననుచుక్=పుష్పించును, 24 కురవక=ఎఱ్ఱగోరంట, 25 అకా=అక్కా. 26 కేసరములు=పొగడచెట్లులు, 27 వారుణి=సారాయము, 28 దైవాఱు=అతిశయించు,

వనపాలకాంతలు వనవిలాసినులు। [1]పొదిగొన్న చక్కనిపుష్పకోమలులు।
గర్వంపుఁజూపుల కమలలోచనలు। [2]కైసేసి శృంగారగరిమలు[3] పొదల।
నఖిలలోకేశుమోహనమూర్తిఁ గాంచి। [4]ప్రణయపూర్వకముగాఁ బ్రస్తుతి చేసి।
యోదేవతారాధ్య యోభక్తసాధ్య। యోలోకమందార యోభవదూర[5]।
యోవేంకటాద్రీశ యోకృపావేశ। శృంగారవనకేలిఁ జిత్తంబు గలిగి।
విచ్చేసి వేడ్కల విహరింపవలయుఁ। గోనేటిదరి నున్న[6]కొదమసంపెంగ।
తరువులు వికసించెఁ దముఁ గానరావు। గుఱిలేనిపువ్వులు గురిసి క్రిక్కిఱిసి।
[7]పరవనిచోట్లెల్లఁ బాన్పులై చూడఁ। బొగడలవిశ్రాంతి పొగడ నచ్చెరువు[8]।
పొదిగొన్న సేవంతిపొందరిండ్లక్రిందఁ। బలుమాఱుఁ గురిసినపన్నీటిసోన।
పలపల నునుజాలువాఱి[9] దైవాఱి[10]। యేఱులై యేప్రొద్దు నీఁతలఁ[11]బాఱు।
గందంపుమ్రాఁకులకడ నున్నఫణులు[12]। చందనగంధులసౌరభంబునకుఁ[13]।
బైకొని మైగాలిఁ బసివట్టి[14] తిరుగు। మెలఁగు[15]మయూరగామినులాట యెఱిఁగి।
తఱచైనఘనసార[16]తరువులక్రిందఁ। బొర లూడి రాలుకర్పూరంపుసిరము[17]।
తిన్నలై విహరింపఁ దిన్ననై యుండు। నని యని [18]తరితీపు లతివలు వలుక।
నఖిలలోకారాధ్యుఁ డతికృపామూర్తి। మగువలవయసు [19]లామనికొల్లకాఁడు।
భామలతలఁపులోపలిగారడీఁడు। వెలలేనివలపులవేడుకకాఁడు।
కోనేటిరాయండు [20]కుంభినీస్వామి। [21]శ్రీవత్సధారుఁ డాశ్రితవత్సలుండు।
వెలఁదులమాటలు వేడ్క దీపింపఁ। జిత్తాబ్జమునఁ జేర్చి చిఱునవ్వు నవ్వి।
యత్యంతరూపమహామూర్తి గాన। నఖిలశృంగారాబ్ధి[22] కధిపతి గాన।
సకలవైభవమహోజ్జ్వలతఁ[23]బెంపొంది।గమనోన్ముఖుం[24]డైనగదలు[25]దానెఱిఁగి।
పాదారవిందసంస్పర్శంబు సేయఁ। గోరిక దలకూడఁ[26] గుండలికర్త[27](భర్త?)।

---

1 పొదిగొను=దట్టమగు, 2 కైసేసి=అలంకరించి, 3 గరిమలు=గొప్పఁదనములు, 4 ప్రణయము=స్నేహము. 5 భవదూర=సంసారబంధమునకు దూరమైనవాఁడా, 6 కొదమ=యౌవనముకల, 7 పరవని=వ్యాపింపని, 8 అచ్చెరువు=ఆశ్చర్యము, 9 జాలువాఱు=ప్రవహించు, 10 దైవాఱి=అతిశయించి, 11 ఈఁతల=పూర్ణముగా, 12 ఫణులు=పాములు, 13 సౌరభము=వాసన, 14 పసివట్టి=వాసనపట్టి. 15 మయూరము=నెమలి, 16 ఘనసార=పచ్చకప్పురపు, 17 సిరము=పొడి, తిన్న=తిన్నె-అరుగు, 18 తరితీపులు=కోర్కులు, 19 ఆమని=వసంతుఁడనెడు, 20 కుంభిని=భూమి, 21 శ్రీవత్సము=విష్ణువు ఱొమ్మునందలి మచ్చ, 22 అబ్ధి=సముద్రము, 23 ఉజ్జ్వలత=ప్రకాశము, 24 ఉన్ముఖుఁడు=మీఁదుచూచువాఁడు=ప్రయత్నించువాఁడు, 25 కదలు=కదలుట, "కదలెఱుఁగంగనీక, ఊ-హరి," 26 తలకూడు=సిద్ధించు, 27 కుండలికర్త=పాములకురాజు.

పసిఁడిపాదుకల స్వభావమై నిలువఁ। గైకొని మెట్ల నక్కడిచోటు లెల్లఁ।
బ్రతిపదంబును మోక్షపదములై నిలువ। నింద్రాది దిక్పతు లిరువంకఁ గొలువఁ।
[1] గమలభవాదులు గదిసి తో నడవఁ। గిన్నరగంధర్వఖేచరయక్ష।
గరుడవిద్యాధరగానమానములు[2]। వీనుల కిం పొంద విందులు సేయ।
[3] విరివైనయుద్యానవీథులు సొచ్చి। విశ్రాంతభూముల విహరించుచోట।
నేవేళ నేకాల మెక్కడఁ దలఁచె। నావేళ నాకాల మక్కడఁ గలిగి।
సకలపదార్థగోచరములై[4] యుండి। చతురవిద్యాగోష్ఠిఁ[5] జరియించుసంత।
సఖిలాధినాథుమోహనమహామూర్తిఁ। బలుమాఱు మును విన్న భామాలలామ।
చెలులకు మన సీక చిత్తంబు రాక। పొలుపైనయలవోకఁ[6] బ్రొద్దులు వోక।
సఖులతోఁ బుష్పాపచయకేళిఁ[7] దగిలి। యున్నంతఁ జెలిభావ మువిదలు చూచి।
పువ్వులు [8]జడిగొన్న పొదరిండ్లు దూఱి। కాంతల నొండొంటిఁ గడవంగఁ బాఱి।
తఱచైనవిరు లెల్లఁ దమ వని కోరి। చెదరిన[9]లత లెల్లఁ జేరంగఁ దీసి।
యందని క్రొవ్విరు[10] లందంది కోసి। తావి[11] వోవక యుండఁ [12]దలిరులు మూసి।
రాలినపుష్పాళ్లఁ రాసులు చేసి। [13]యనిలంబు కెదురు మహాఫణి వ్రాసి।
తుమ్మెదదాఁటులఁ దోలఁగఁ దూపాడిచి[14]। పై కాపు గాఁగ సంపంగలు ముడిచి।
చేతులపన్నీరు చెలులపైఁ దుడిచి। పయ్యెదఁ బూఁదేనె పలుమాఱుఁ బిడిచి[15]।
[16] యారామవీథుల నతివలు మెలఁగి। [17]యొఱపైనచోటుల నొయ్యన[18] తొలఁగి।
దట్టంపువిరు[19] లెల్లఁ దమవని చెలఁగి। మరునమ్ములో[20] యని మదిలోనఁ గలఁగి।
బింబంబు లని యోష్ఠబింబంబులకును[21]। [22]బైకొన్న చిలుకలఁ బట్టంగఁ దలఁచి।
[23] వల నైనకరపల్లవంబులు చాఁపఁ। బల్లవంబులభ్రాంతిఁ [24]బదరి కోయిలలు।
చేరినఁ బయ్యెదచెఱఁగులఁ [25]జోఁపఁ। బయ్యెదబయ లైన పాలిండ్లు చూచి।

---

1 కమలభవ=బ్రహ్మ, 2 మానము=తాళాదిలక్షణయుక్తత, 3 విరివి=విస్తారము, 4 గోచరములు=కనఁబడునవి, 5 గోష్ఠి=సలాపము, 6 అలవోక=లీల, 7 అపచయము=కోయుట, 8 జడిగొన్న=వర్షించినట్టి=దట్టమైన, 9 లతలు=తీగలు, 10 క్రొవ్విరులు=క్రొత్తపూవులు, 11 తావి=వాసన, 12 తలిరులు=చిగుళ్లు 13 అనిలము=గాలి, 14 తూపాడిచి=బాణము నాటి, 15 పిడిచి=పిండి, 16 ఆరామము=తోట, 17 ఒఱపు=రాపిడి, 18 ఒయ్యన=మెల్లఁగా, 19 విరులు=పూలు, 20 అమ్ములు=బాణములు, 21 ఓష్ఠబింబములు=దొండపండువంటి పెదవులు, 22 పైకొను=కవియు, 23 వలను=ఒప్పిదము, 24 పదరు=త్వరపడు, 25 చోఁపఁగా=తఱుమఁగా.

జక్కవదోయిమచ్చరమున మొరయఁ[1]। గరమూలరుచులు బంగారుతో బెరయు।
నుబ్బునఁ జనుఁగవలొండొంటినొరయ। నొసలికస్తూరులునూఁగురుల్[2] బెరయు[3]।
వలఁతులై[4] పొలఁతులు వనవిహారములఁ।[5]బొదలి క్రొవ్వులు మించఁబువ్వులుగోసి।
శంబరారాతిఁ[6] బచ్చనివిలుకానిఁ। [7]బచ్చపుల్గులతేరిపై నబిత్తరిని।
బొదిగొన్నకమ్మఁదూపుల[8]పోటువానిఁ। దనరినచంద్రకాంతపువేదిమీఁదఁ[9]।
దలఁపులోపలివానిఁ దగవారఁ బూఁచి[10]। పొలుపొందఁ బువ్వులఁ బూజలు చేసి।
యొప్పైనపూఁదేనె [11]నుపహారమిచ్చి। మ్రొక్కుచుఁదాంబూలములుసమర్పించి।
సరససంగీతప్రసంగవాక్యములఁ। బ్రొద్దులు పుచ్చుచుఁ బొలఁతు లున్నంత।
వైభవంబుల వనవాటికలందు[12]। విహరించుచున్న గోవిందు ముకుందు।
సత్యభామాకాంతు సకలవిశ్రాంతు। తిరువేంకటాద్రీశు దేవదేవేశు।
భానుకోటిస్ఫూర్తి[13] భాసిల్లువాని। పంచాస్త్రకోటిసౌభాగ్యంబువాని[14]।
గోటానఁగోటులై కొలఁదులు[15] మీఱి। గుఱుతిడఁగా రానిగుణములవాని।
రాకకు వెఱఁగంది రాకేందువదన। [16]రాక వెన్నెలలఁ బరాకైనకాంత।
చెలులపై [17]నలులపైఁ జిత్తంబు వదలి। కురులపై విరులపైఁ గోర్కులు సడలి।
[18]పికముపై శుకముపైఁ బ్రేమంబుమఱచి। నతనురాకకునుగూర్చినతనురాకకును[19]।
దొలఁగక పులకలు[20] తోఁ[21]ద్రోపులాడఁ। దలకొన్నకనుఁగ్రేవ[22]తపములు వీడ।
[23]నుడివోనినునుసిగ్గు లూడనిఁబాడ[24]। నంతంత మరుబలం బచ్చనలాడ[25]।
నిరువురచిత్తంబులెదుళులుచూడఁ। బరువులో మురువును[26] భయములో వెరువు।
జిత్తంబుతిమురును[27] జెక్కులచెమరు। భావంబుకదలును [28]బలుకులోఁగొదలు।
మానంబు మఱపును మరుచేతివెఱపు। [29]నలకలజాఱును [30]నలసంబుతీరుఁ।

---

1 మొరయ=మోయఁగా, 2 నూఁగురులు=నెత్తిముందటి వెంట్రుకలు, 3 బెరయ=కలియఁగా 4 వలఁతులు=నేర్పుగలవారు, 5 పొదలి=సంతోషము పెరిగి. 6 శంబరారాతిన్=మన్మథుని, 7 పచ్చపులుగు=చిలుక, బిత్తరి=తేజముతో 8 తూపులు=బాణములు, 9 వేది=తిన్నె, 10 పూఁచి=స్థాపించి, 11 ఉపహారము=కానుక, 12 వాటికలు=వరుసలు, 13 స్ఫూర్తి=తోఁచుట, 14 సౌభాగ్యము=ఐశ్వర్యము, 15 కొలఁది=మితి, 16 రాక=పున్నమ, 17 అలులు=తుమ్మెదలు, 18 పికము=కోకిల, 19 అతనురాకకు=మన్మథుని వచ్చుటకు లేక మన్మథావేశమిచ్చు పున్నమకు, 20 పులకలు=గగుర్పాటుపులు, 21 తోన్=వెంబడిగా, 22 క్రేవ=పార్శ్వము, 23 ఉడివోని=వ్యర్థముకాని, 24 ఊడనిఁబాడు=పరుగెత్తిపోవు, 25 అచ్చనలాడు=ఒకవిధమగునట్టి యాటయాడు=ఇటునటుపరువులిడు, 26 మురువు=సౌందర్యము, 27 తిమురు=స్తబ్ధమగుట, 28 కదలు=చలించుట 29 అలకలు=ముంగురులు 30 అలసంబు=మాంద్యము,

గ్రాఁగినమతి నొప్పి కనుఁగ్రేవ డప్పి[1]। చెలికత్తెమూఁపుపైఁ జేర్చినచేయి।
యుల్లార్చి తెప్ప వేయనికన్నుదోయి। తనమేనిఁ జెలి దండ దాఁచినబాగు।
వంతలో మైమఱ పైయున్నలాగు। కనుఁగొని చెలులెల్లఁ గడు వెఱఁగంది।
యలరినవేడ్కల నబ్జాక్షిఁ జూచెఁ। జూచినయంతన సూనాస్త్రగురుఁడు[2]।
జూపులు తూఁపులై[3] సోఁకె నొండొరులఁ। దనరాజ్యలక్షణోత్తర[4] మైనతన్విఁ।
గప్పంబుగా నిచ్చెఁ [5]గందర్పుఁ డనఁగ। గంభీరనాయకుఁ గాంచెనో యనఁగఁ।
దీపులవిలునారితిండి [6]మోపెట్టి। పూవుఁదూపులయంపపొది[7] వెంటఁగట్టి।
చిన్నారివిరిదమ్మిచిలుకుఁ[8] జేఁబట్టి। యల్లన పొడచూపె నారతిరాజు।
ఈయింతితో విభుఁ డింపొందు ననుచు। [9]నేపునఁ గీరంబు లేచి[10] పై రొప్పె[11]।
నీకొమ్మ మదికోర్కు లీడేఱు[12] ననుచుఁ। జాలిచేరువఁదీర్చె[13] జక్కవదోయి[14]।
తరలాక్షిమదిలోన [15]దరికొన్నవిరహ। మాఱెడువీవుగా పనెడుచందమున।
నుబ్బునఁ బై వీఁచె [16]నొయ్యనిగాలి। [17]కమలామనోనాథుకరుణాకటాక్ష[18]।
వీక్షణం బతివపై [19]వెల్లిగొన్నట్లు। పరిపూర్ణచంద్రికాప్రభలు పైఁ బర్వఁ।
గడిమి [20]నుద్దీపనకారణం బగుచు। లావుగా మరునిబలం బెల్ల నొదరఁ[21]।
గడు నింపులై యుండఁ [22]గారింపు లౌను। నెలమిఁ గారింపులేయింపులై యుండుఁ।
బ్రియములైనవియెయప్రియములైయుండు। నప్రియంబులెప్రియంబై యుండుఁజూడ
నాలోనఁ జెలులెల్ల నాలోలనేత్రఁ। బరికించి విరహతాపస్ఫూర్తి[23] నెలిసి।
యీరామపోరాము[24] లేమిట మాను। నీకాంతవలవంత[25] లేవంకఁ దీరుఁ।
జూడదు తలయెత్తి శ్రుతి దండెఁ[26] గూర్చి। పాడదు చెలులెల్లఁ బైకొన్న సరస।
మాడదు చిలుకతో నందంపుమాట। లాడదు [27]వెడమాఁట లాడెడిఁగాని।

---

1 డప్పి=ఆస, 2 సూనాస్త్రగురుఁడు=విష్ణువు, 3 తూఁపులు=బాణములు, 4 ఉత్తర=మీఁదిది, 5 కందర్పుఁడు=మన్మథుఁడు, 6 మోపెట్టి=కూర్చి, 7 అంపపొది=అమ్ములుపెట్టుసంచి=తూణీరము, 8 చిలుకు=బాణము. 9 ఏపు=గర్వము, 10 ఏచి=రేఁగి, 11 రొప్పె=కవిసె, 12 ఈడేఱు=సిద్ధించు, 13 తీర్చె=శకునమిచ్చె, 14 జక్కవదోయి=చక్రవాకములజంట 15 దరికొను=మండు, 16 ఒయ్యని=మృదువైన, 17 కమల=లక్ష్మి, 18 కటాక్ష=కడఁగంటి, 19 వెల్లి=ప్రవాహము 20 ఉద్దీపన=అధికముచేయు, 21 ఒదర=మూయఁగా, 22 కారింపులు=బాధలు. 23 స్ఫూర్తి=వ్యక్తముగా స్ఫురించుట, 24 పోరాములు=సంకటములు, 25 వలవంతలు=మన్మథవ్యథలు, 26 దండె=వీణెలో, 27 వెడ=వికారమైన.

కొంచదు[1] ప్రాణంబు గుఱుతుగాఁ జేసి। మెంచదు వీణె వాయించదు పరిణ।
మించదు మది సంభ్రమించదు చెలియ। కించు కేనియును సయించదు[2] కాని।
కప్పదు చనుదోయి కనుఁ గ్రేవ తెప్ప। విప్పదు తన ప్రాణవిభుమీఁది మనసు।
త్రిప్పదు మదిలోన [3]దీకొన్న ప్రేమ। చెప్ప దెవ్వరితోడఁ జెప్పనోకాని।
పెట్టదు కస్తూరి పేర్కొని[4] చేతఁ। బట్టదు సేవంతిబంతి నెత్తమ్మి।
ముట్టదు సిగ్గుల మొదలించుకైనఁ। బుట్టదు తలఁ పెందుఁ బుట్టునోకాని।
తాపంబు[5] మేనఁ బ్రతాపింపఁదొడఁగె। నూర్పులు మిగులనిట్టూర్పులై నిగుడెఁ।
బగలెమృగాక్షికి[6] వఁ(బ?)గలుగాఁ[7] జొచ్చె। రాత్రులింతికి శివరాత్రులై[8] తోఁచె।
[9] శిశిరోపచారవిశేషభావనలు। సేయంగవలె నని చెలులెల్లఁ గూడి।
పైకొని యేప్రొద్దుఁ బన్నీరువారిఁ[10]। బూచిన[11]గొజ్జంగపొదరింటిలోను।
బద్మాక్షిఁ జల్లనిపాన్పుననునిచి। [12]యొడఁగూర్పఁ దొడఁగిన నుపచారవిధులు[13]।
పలుమాఱు [14]విపరీతభావంబులైన। [15]ముగ్ధలు తమలోన మోములు చూచి।
యంతంత నొకరొక రచనలు చేసి। యీవేళఁ దడ వేల [16]హేలావిశాల।
శశికాంతమణికాంత సౌధాంతరములఁ[17]। జలువల నెలవులఁ[18] జంద్రాస్య నునిచి।
గుప్పఁడు పుప్పొళ్లు కుచములమీఁదఁ। గప్పఁడు చెంగావి కప్రంపుబడిమి[19]।
త్రిప్పఁడు చెలులెల్లఁ దిరిగిరానుండఁ। జెప్పఁడు మనవులఁ జెప్పెడి దేమి।
చిలుకఁడు పూఁదేనె చెలిమేన నిండ। సలుకఁడు శ్రీగంధ[20] మప్పటప్పటికిఁ।
గులుకఁడు[21] పన్నీరు కోమలితోడఁ। బలుకఁడు పలుమాఱుఁ బలుకరింపుచును।
బాయఁడు నునుగాలి పైకొననిండు। ద్రోయఁడు [22]సౌబగ్గైనతొలువిరులెల్ల[23]।
వేయఁడు కమ్మఁగ్రొవ్విరులు పైపైని। సేయుఁ డింతటిలోన [24]శీతలక్రియలు।
అనుచు శైత్యోపచారాదులు[25] సేయ। నల్లనల్లన తాప [26]మగ్గలంబైన।

---

1 కొంచదు=సంకోచింపదు. 2 సయించదు=ఓర్చుకొనదు, 3 దీకొన్న=ఎదిరించిన, 4 పేర్కొని=పేరుచెప్పి, 5 తాపము=బాధ, 6 మృగాక్షి=లేడికన్నులవంటి కన్నులుగలది, 7 వగ=దుఃఖము. పగలు=విరోధము 8 శివరాత్రులు=జాగరణపు రాత్రులు. 9 శిశిర=చల్లని, 10 వారి=నీళ్లు, 11 గొజ్జంగ=ఒకానొకపూఁజెట్టు, 12 ఒడఁగూర్ప=సేయుటకు, 13 విధులు=రీతులు, 14 విపరీత=వ్యతిరేకమైన, 15 ముగ్ధలు=ఉదయించిన యౌవనముగలవారు, 16 హేల=కనుబొమ్మలు మొదలగు వానిచేఁ దెలియఁజేయఁదగిన మనోవికారము, 17 అంతేరములు=మధ్యభాగములు 18 నెలవులు=చోట్లు, 19 బడిమి=భూతబలి. 20 శ్రీగంధము=చందనము, 21 కులుకఁడు=చిలుకరింపుండు, 22 సొబగు=అందము, 23 తొలువిరులు=ప్రాఁతపూలు, 24 శీతల=చల్లనగు 25, ఉపచారములు=సేవలు, 26 అగ్గలము=అధికము,

ధవళాక్షి యున్నచందము చూచి చెలులు । కంటికిఁ [1]గలకంఠకంఠిభావంబు ।
జ్ఞానమొక్కటియు నజ్ఞానంబు నూఱు । మాటాడు టొక్కటి [2]మానంబు వేయు ।
తాలిమి[3] లేశంబు[4] తమకంబు[5] లక్ష । కోరిక మదిలోనఁ గోటానఁగోటి ।
మఱుఁగులై యున్నవి మగువకు నేఁడు । తనప్రాణవిభునిఁ గందర్పునిగురునిఁ[6] ।
దేకయుండిన నింతిఁ దేర్పఁగరాదు । పోక మీ రిపు డలవోక[7] సేసినను ।
రాక నేఁడతఁడు నిరాకరించినను[8] । అపయుండుమరుఁడు [9]తీవ్రాస్త్రకోవిదుఁడు[10] ।
ఒడ లెఱుంగక యుండు నొక్కొక్కవేళ । నెంతకు నలుగునో[11] యీయింతిమీఁద ।
నని యందులోఁ [12]బ్రోడయగు మేటిబోటి । [13]యుడివోనిభయ మేలయో చెలులార ।
కరుణాకటాక్షు[14] [15]లోకైకసంరక్షు । శరణాగతత్రాణు[16] సకలపారీణు[17] ।
విశ్వలోకేశు శ్రీవేంకటాధీశుఁ । గనుఁగొని యీబాల గాసిల్లియున్న ।
చందంబు విభుఁడు మెచ్చఁగ విన్నవించి । విచ్చేయునట్లు గావించి తేకున్న ।
నిచ్చెలులార నానేర్పు లేమిటికి । నని చెలిఁ జెలులతో నప్పనచేసి[18] ।
కదలి మోహనమూర్తి కడకేగి యంత । సకలసురాసురసంఘంబులెల్ల ।
నంతరాంతరముల[19] నంతంత నుండి । యేకాంతసుఖగోష్ఠి[20] నింపొందువాని ।
గనుఁగొని పూగుత్తి కానుక యిచ్చి । మ్రొక్కి హస్తాంబుజంబులు మోడ్చి పలికె ।
దేవ జగన్నాథ దేవతారాధ్య[21] । యఖిలాండధౌరేయ[22] యార్తవిధేయ ।
యారామసీమావిహారాంతరముల । మారామ[23] నీరూపు మహనీయమూర్తి ।
గన్నులపండువుగాఁ గనుఁగొన్న । యంతనుండియును బుష్పాయుధుఁ డేయు ।
తలిరంపగమి[24] నోరప ధరియింపలేదు । ఎటువంటి మోహంబొ యెట్టితాపంబొ ।
యేలాగుతమకంబొ యేమిభావంబొ । యేచందములచూపొ యేతరితీపొ[25] ।

---

1 కలకంఠము=కోకిల, 2 మానంబు=ఊరకుండుట, 3 తాలిమి=ఓర్పు, 4. లేశంబు=కొంచెము. 5 తమకము=తొందరపడుట, 6 కందర్పునిగురుఁడు=మన్మథుని తండ్రి విష్ణువు, 7 అలవోక=జాగు, 8 నిరాకరించు=తిరస్కరించు, 9 తీవ్ర=వేగమైన, 10 కోవిదుఁడు=పండితుఁడు, 11 అలుగు=కోపపడు, 12 ప్రోడ=నిపుణురాలు, 13 ఉడివోని=తగ్గని, 14 కరుణాకటాక్షుఁ=దయతోఁగూడిన కడఁగంటిచూపు గలవానిని, 15 లోక ఏక=లోకమున కెల్ల నొక్కఁడేయైన. 16 త్రాణుఁ=కాపాడువానిని, 17 పారీణుఁడు=మిక్కిలి సమర్థుఁడు, 18 అప్పనచేసి=ఒప్పిదము చేసి. 19 అంతరాంతరములఁ=నడుమనడుమల. 20 గోష్ఠి=సల్లాపము. 21 ఆరాధ్య=పూజింపఁదగినవాఁడా, 22 ధౌరేయ=బరువుమోయువాఁడా=సమర్థుఁడా, 23 మారామ=మాస్త్రీ 24 తలిరంపగమి=చిగురుబాణముల సమూహము, 25 తరితీపు=అపేక్ష,

తొలిచూపు నీరూపు తొలఁగుటలేదు। కన్నీరు మున్నీరు[1] కడగానరాదు।
చెలియున్నవిధమును జెప్పకపోదు। తరళాక్షిదురవస్థ తలఁపఁగాఁ గాదు।
ఇంతట విచ్చేసి యింతి మన్నించి। [2]కంతుసామ్రాజ్యసౌఖ్యముల నొందింపు।
మని విన్నవించినయబ్జాక్షిఁ జూచి। తలఁపులు తలఁపులు తార్కొని[3] యుండఁ।
జిత్తంబు చిగురొత్తఁ జిఱునవ్వు నవ్వి। భామకు [4]మౌక్తికాభరణంబు లిచ్చి।
మది నుబ్బి పన్నీట [5]మజ్జనం బాడి। రసికతఁ బీతాంబరము దిండు[6] దీర్చి।
[7]మృగమదపంకంబు[8] మెయి నిండఁ బూసి। పారిజాతాదిపుష్పము లెల్ల ముడిచి।
[9]సౌపర్ణవాహనోజ్జ్వలతఁ బెంపొంది। విద్యాధరాహ్లాదవీణానినాద।
గానామృతాంభోధికల్లోలములను[10]। నుబ్బుచు నంతంత [11]నోలలాడుచును।
జంద్రాస్య యున్నపూఁజవికె[12] కేతెంచి। యల్లన దర్వీకరాంతకు[13] డిగ్గి।
కొలిచి వచ్చినదేవకోటుల ననిచి। కామినిభావంబుఁ గనుఁగొనునంతఁ।
గుసుమాస్త్రతాపసంకులత[14] వహించి।యలరుఁబానుపుమీఁద[15] నందందపొరలఁ।
జెలిమేన నంటిన చెంగల్వతేకు। తెలమిఁ గాంతునిరాక కెదుళులు చూచు।
గతి నొప్ప నిలువెల్లఁ గన్నులై యమరఁ। గ్రాఁగినగందంబు గ్రమ్మఁబన్నీటఁ।
[16]దోఁగినచెంగావి తొడరి శైత్యమునఁ। గ్రాఁగినహృదయంబు [17]రతిరాజుచేత।
మ్రాఁగినమతియుఁ బ్రమాదంబువలన। [18]సీఁగినవగలును నేత్రాంబుధార।
లాఁగినతెప్పలు నై యున్నయింతిఁ। గనుఁగొని కరుణావికాసచంద్రికలు[19]।
నీలోత్పలాక్షిపై నిండంగఁ జల్లి। భామిని యున్నపూఁబానుపు చేరి।
చిట్టంటుచేఁతల[20] సేదలు దీర్చి। చెదరినయలకలచిక్కెల్లఁ దీర్చి।
ఎడలేనిపులకలయింపు పుట్టించి। కళలమర్మంబులకడ గానుపించి।
[21]యాలింగనాదిసౌఖ్యముల నొందించి। కరఁగించి మరగించి కలికిఁ[22] గావించి।
యుడివోనిసురతాబ్ధి నోల లాడించి। చిత్తజసామ్రాజ్యసింహాసనమున।

---

1 మున్నీరు=సముద్రము. 2 కంతు=మన్మథుని, 3 తార్కొని=కదిసి, 4 మౌక్తిక=ముత్యపు, 5 మజ్జనము=స్నానము, 6 దిండు=కుచ్చెలు 7 మృగమదము=కస్తూరి, 8 పంకము=బురద, 9 సౌపర్ణ=గరుడసంబంధమైన 10 కల్లోలములు=అలలు, 11 ఓలలాడు=తెప్పలతేలి మునుఁగు 12 చవికె=మండపము, 13 దర్వీకరాంతకుఁడు=గరుత్మంతుఁడు, 14 సంకులత దట్టమగుట, 15 అలరుఁబానుపు=పూవుసెజ్జ, 16 తోఁగిన=మునిఁగిన, 17 రతిరాజు=మన్మథుఁడు, 18 ఈఁగిన=పోయిన, 19 చంద్రికలు=వెన్నెలలు, 20 చిట్టంటుచేఁతలు=నఖక్షతాదిబాహ్యసురతక్రియలు, ("అంతకంతకుఁ జిట్టంటులంటియంటి"-సోమునిహరివంశము అ-౬), 21 ఆలింగనము=కౌఁగిలి, 22 కలికి=విలాసవతిగా.

బాలికారత్నంబుఁ బట్టంబు గట్టి। [1]యరవిరిసిగ్గులు నాత్మనిగ్గులును[2]।
మితిలేనితావులు మెఱుఁగుమోవులును। గనుఁగ్రేవకెంపులుఁ[3] గలికిసొంపులును।
ముద్దులేఁజెమరును మోములకొమరుఁ[4]। గలిగినశృంగారగరిమలతోడ।
[6] వందిమాగధుల[6]కైవారంబుతోడ[7]। సిద్ధవిద్యాధరశ్రేణులతోడఁ।
దనతోడఁ గూడినతన్వంగితోడ। వృషభాద్రినాథుఁ డుర్వీసతిప్రియుఁడు।
వేడ్కతో నగరప్రవేశంబు చేసె। నని భక్తిఁ దిరువేంకటాద్రీశు పేరఁ।
గారుణ్యలక్ష్మీప్రకాశుని పేర। [8]రాజితాఖిలలోకరక్షుని పేర।
లాలితబహుపుణ్యాలక్షుని పేర। [9]పృథులదానవసైన్యభీషణు పేర।
భూరికౌస్తుభరత్నభూషణు పేర। గురుభరద్వాజైక[10]గోత్రపావనుఁడు।
నందాపురీవంశనాయకోత్తముఁడు। [11] అనఘుఁడు తాళ్లపాకాన్నయార్యుండు।
మధురంపుశృంగారమంజరి చెప్పె। ధరమీఁద నాచంద్రతారకం[12] బగుచుఁ।
గడిమిఁ బెంపొందు మంగళమహాశ్రీల॥
శ్రీకృష్ణార్పణమస్తు। మంగళమహా శ్రీ శ్రీఁ జేయుఁగా।

## సాళంగనాట ॥ పల్లవి ॥

అప్పనివరప్రసాది యన్నమయ్య। [13]యప్పసము మాకే కలఁ డన్నమయ్య।
అంతటికి నేలికైన యాదినారాయణుఁ దన। యంతరంగాన నిలిపెనన్నమయ్య।
సంతసానఁ జెలువొందిసనకసనందనాదు। లంతటివాఁడు తాళ్లపాకన్నమయ్య॥౧॥
బిరుదుటెక్కములుగాఁ బెక్కుసంకీర్తనములు। హరిమీఁదనానతిచ్చెనన్నమయ్య॥
విరివి గలిగినట్టివేదములయర్థమెల్ల। నరసి తెలిపినాఁ డన్నమయ్య ॥౨॥
అందముగ రామానుజాచార్యమతమున। కందుకొని నిలిచినాఁ డన్నమయ్య।
విందువలెమాకును శ్రీవేంకటనాథునిచ్చె। నందటిలోఁదాళ్ళపాకన్నమయ్య॥3॥

---

1. అరవిరి=సగము వికసించిన, ఇంచుకబయలైన, 2. నిగ్గులు=గొప్పకాంతులు, 3. కెంపులు=ఎఱుపులు, 4, కొమరు=అందము, 5. వంది=బట్టు, 6. మాగధుఁడు=వంశవీర్యాదులను పొగడి యుపజీవించువాఁడు, 7. కైవారము=స్తోత్రము, 8. రాజిత=ప్రకాశించిన, 9. పృథుల=విరివియైన, 10. ఏక=ముఖ్యము, 11 అనఘుఁడు=పుణ్యాత్ముఁడు, 12 ఆచంద్రతారకం బగుచుఁ=చంద్రుఁడు నక్షత్రము లున్నంతవఱకుండునదియై, 13 అప్పసము=ఎడపక, 14 విరివి=విస్తారము, 15 అందుకొని=చేరి.

శ్రీరస్తు.

శ్రీమతే రామాజాయ నమః.

# చక్రవాళమంజరి.

[తి—అ].

తాళ్ళపాకయన్నమాచార్యులకుమారుండు

తిరుమలయ్యంగారు చెప్పిన చక్రవాళమంజరి.

శ్రీలలనాధారుఁ [1]జిన్మయాకారుఁ । గారుణ్యావర్తి వేంకటగిరిమూర్తి ।
మూర్తిత్రయశరీరు మునిజనోద్ధారు[2] । ధారుణీసంగు[3] నుత్తమశోభితాంగు ।
నంగుష్ఠభవసింధు[4] యదులోకబంధు । [5]బంధురబలశూరు భక్తవిచారుఁ ।
జారుచక్రాబ్జాంకు సమరనిశ్శంకు । [6]శంకుకర్ణాధ్యక్షు జలజపత్రాక్షు ।
[7] నక్షుద్రగుణసారు నఖిలసంసారు । [8]సారూప్యకృతిసంధు శయనితసింధు[9] ।
[10] సింధురేశాధీను శీతలభాను[11] । భానులోచను విష్ణుఁ బాలితకృష్ణుఁ[12] ।
గృష్ణుఁ గౌస్తుభహారుఁ గేశవు ధీరు । [13]ధీరూపగుణములు దెసలఁ బేరుకొని ।
కొనియాడ విని యొక్క-కొండుక[14]కొమ్మ । కొమ్మలలో నెలకొన్నపూమొగ్గ ।
[15] మ్రొగ్గనిమరుదంతి మోహనవాణి । వాణీశసంస్తుత వరహావభావ[16] ।
[17] భావజుయంత్రంబుపగిది పూఁబోఁడి । పోఁడిమి గలమంచి[18]పుత్తడిబొమ్మ ।
[19] బొమ్మజంకెనలయద్భుతచంద్రవదన । వదనంబు వంచి నెవ్వగఁ జింత నొంది ।
[20] యొందిలి నేకాంత మొక తెతో నాడి । [21]యాడిక కోడి యొయ్యన గుట్టుతోడఁ ।
దోడఁబుట్టు[22]మొఱంగి తుంటవిల్కాని[23] । కానిపించనియంపగములచేఁ[24]బొరలి ।
పొరలిచ్చి చిత్తంబు పొలుపెల్లఁ దక్కి । తక్కిన వన్నియుఁ దడవక మాని ।
మానినీమణి యున్నమతకంబులెల్ల[25] । నెల్లగా సఖులెల్ల నెఱిఁగి యీచెలువ ।

---

1 చిత్=జ్ఞానము, 2 ఉద్ధారుఁడు=ఉద్ధరించువాఁడు, 3 సంగు=కూడికకలవాఁడు, 4 సింధువు=ఏఱు (గంగ), 5 బంధుర=ఒప్పిదమైన, 6 శంకుకర్ణ=గాడిద (ఖరాసురుఁడు) 7 అక్షుద్రము=అల్పముకాని, 8 సారూప్యము=సమానరూపము గలిగియుండుట, 9 సింధువు=సముద్రము, 10 సింధురము=ఏనుఁగు, 11 శీతలభానుఁడు=చంద్రుఁడు, 12 పాలితకృష్ణ=కృష్ణను (ద్రౌపదిని) రక్షించినవాని, 13 ధీ=బుద్ధి, 14 కొండుక=చిన్నతనపు, కొండికయని ప్రాచీనకవిప్రయోగము, "కొండిక"యని యుండఁదగు, 15 మ్రొగ్గని=ముందుకువాలని, 16 హావభావములు=స్త్రీలసహజచేష్టలలోఁ గొన్ని, 17 భావజు=మన్మథుని, 18 పుత్తడి=అపరంజి, 19 బొమ్మజంకెనలు=కనుబొమ్మలబెదరింపులు, 20 ఒందిలి=దుఃఖము, 21 ఆడిక=నింద, 22 మొఱంగి=వంచించి, 23 తుంటవిల్కాని=మన్మథుని 24 అంపగములు=బాణసమూహములు, 25 మతకములు=మాయలు.

చెలువంబు వింతయై చెలువొందె నమ్మ। యమ్మదనావేళ మడరెనో కాక।
[1] కాకైనది వనాంతకౌతుకలీల। లీలావతినిఁ [2]జెంగలింపింత మంచు।
నంచు ముట్టంగ నయ్యబలతో నిగుడి। [3]గుడిగొనివనము గ్రక్కునఁజొచ్చునపుడ।
పుడమి వసంతంబు పొడమె నందంద। యందమై [4]కారాకు లవనిజతతులు।
తతులు దప్పక రాల్పఁ దగఁ జిగురొత్తు। నొత్తైనమొగ్గల నొనరి కార్కొమ్మఁ[5]।
గమ్మనివిరులతోఁ గాయలతోడఁ। దోడనే ఫలియించి [6]తొరఁగు తేనియల।
మెలమావిమొత్తంబు లినిచెఁ బున్నాగ[7]। [8]నాగరంగాశోక నాగకేసరక।
కేసర[9]కరవీరకింశుకాంకోల। [10]కోలజంబీర[11]లికుచపిచుమంద।
మందారఖర్జూరమాధవీసమితి। మితిమీఱె శాఖలు మింటితో రాసి।
రాశి కెక్కినయట్టిరాచిల్క లేచి[12]। యేచింతయును లేక యింపుగాఁ బలుకఁ।
బలుకందువలనుండి[13] భ్రమరముల్ మొరయ। రయమునశారి కారావంబులెనయ।
నయముగాఁ జలిగాలి నవ్యవాసనలు। నలువంకలఁ జరింప నలినాక్షు లంత।
నంతకంతకు మీఱియటు గుంపు గట్టి। కట్టినచీరలు కడుఁ బిరిచుట్టు [14]।
చుట్టుచుజంటలై సొరిది[15]నొండొకరు। [16]కరులయానములనొక్కటఁగూరి వాఱి।
పాఱి నీపంబుపైఁ[17] బరఁగెడు కేకి[18]। [19]గేకిసల్ గొట్టి మూఁగినమల్లుసంది[20]।
సందీక మెలఁగెడుశాఖామృగముల। గములఁ జూచి హసించి కందరాళముల[21]।
ములములమూఁగుచు మొనయుకొక్కెరలఁ। గెరలంగఁ జేయుచుఁ గ్రీడఁ గరంగు।
రంగు మీఱినపావురంబులు వలుకఁ। బలుకరింపుచుఁ దమపై ముద్దుఁ జిలుక।
చిలుకలఁ బొంచి మచ్చికఁ జేసి పట్టి। పట్టీక తమతమపయ్యెదల్ మూసి।
మూసినముత్యాలమురువు[22] దొలంకి। లంకించి[23] మాధవీలతలడోలికలఁ[24]।
కలసియూఁగుచును వేడ్కలుగడుంబొదలఁ। బొదల తేనియలుసొంపులఁగోరియాన।

---

1 కాక=వేఁడిమి 2 చెంగలింపింతము=విజృంభింపఁజేయుదము, 3 గుడిగొని=గుమిగూడి, 4 కారాకులు=పండుటాకులు, 5 కార్కొమ్మ=చీకట్లువ్యాపింప, 6 తొరఁగు=కాఱు, 7 పున్నాగము=సురపొన్న, 8 నాగరంగ=నారిఁజ, 9 కరవీరము=గన్నేరు, 10 కోల=పిప్పలి, 11 లికుచ=గజనిమ్మ, 12 ఏచి=అతిశయించి, 13 కందువలు=జాడలు, 14 పిరిచుట్టు=పెనవైచిచుట్టుట, 15 సొరిదిన్=క్రమముగా, 16 కరుల=ఏనుఁగులవంటి, 17 నీపము=కడపచెట్టు, 18 కేకి=నెమలి, 19 కేకిసలు=ఈల, 20 మల్లుసంది=క్రోఁతులగుంపు, 21 కందరాళములు=కలజావ్వలు, 22 మురువు=అందము, 23 లంకించి=పెనవైచి, 24 డోలికలు=ఉయ్యెలలు.

నాసనాంబుజముల హర్షముల్ వెలయ। వెలయుడుగనివిరుల్ వెసఁగోసిబెరసి[1]।
రసికతతో నొక్కరమణి గోరంట। గోరంటఁ[2] గౌఁగిటఁ గూరిచెఁ బొగడఁ।
బొగడపై నుమిసెను బుక్కిటిమదిర[3]। మదిరాక్షి యొక్కరామాతిలకంబు।
తిలకంబుఁ[4] జూచె నొద్దిక నొకకాంత। కాంతాళమున[5] నశోకముఁ దన్నె నొకతె।
యొక తెఱుంగునఁ గరం బొనర [6]రసాల। సాలంబుపైఁ జాఁచె[7] సకియ లీరీతి।
రీతి దప్పక సంచరించి వసంత। సంతతోత్సాహంబు సలుపంగఁ బూని।
పూనిటుఁ గోరకంబులను[8] నొండొంటి। నొంటిమై వ్రేయుచు నొగిఁ గ్రపమునను[9]।
ననుఁ జూడు మని కాంచనంపుఁబుట్టికలఁ[10]। గలకల నగి గుప్పి కన్నులఁ జిమ్మఁ।
జిమ్మనగ్రోవులఁ[11] జేరి పన్నీట। నీ టగ్గలముగాఁగ[12] నించి యొద్దికను।
గనుఁగొనమెఱసిబంగరుకొమ్ము[13]లంది। యందియల్ మొరయనీరటుముంచిపోసి।
పో సిగ్గు వడి తట్టుపుణుఁగులు[14] విసరి। సరికి బేసికి వేడ్క సలిపి చేరువన।
వనమధ్యమున సరోవర మటు గాంచి।[15] కాంచీరవాంచిత[16]గతి డిగి పొదివి।
పొది[17] విచ్చు కటు జలంబుల నీఁదులాడ। నాడఁ జరించు రాయంచల నలమి[18]।
యలమీనములఁ బట్టి యట బోరవలను। వలనుగాఁ[19]గొంచక[29]వంచి పై నెక్కి।
యెక్కినమదముల నెసఁగి జక్కవల। కవలఁ జన్నుల నీడుగా[21] మోపి పోలి।
పోలి తేఁటులఁ బాఱఁ జోఁపి[22]కంజములు[23]। ములువాఁడిగోళ్లఁ దున్మచుఁ బద్మనాళ।
నాళంబుల[24]జలంబు[25]నలిఁ బీల్చియుమిసి। మిసిమిఁ[26]గొందఱుదమమీఁదఁ[27]గల్హార।
హారముల్ ధరియించి యంబువుల్ చల్లఁ। జల్లఁగా జలకేలి సలుపుచుఁ జెదరి।
దరికి[28]నే తెంచి నూతనసమీచీన[29]। చీనాంబరములు దాల్చి ముదంబు గదుర[30]।

---

1 బెరసి=కలసి, 2 గోరంట=వ్రేలిగోరు తాఁకునట్లు. గోరంటకు దోహదము కౌఁగిలింత, పొగడకు పుక్కిలించి యుమియుట, 3 మదిర=కల్లు, 4 తిలకము=బొట్టుగుఁజెట్టు, 5 కాంతాళము=ఈర్ష్య, 6 రసాలము=తియ్యమామిడి, 7 చాఁచె=కరముసాచె, 8 కోరకము=మొగ్గ, 9 క్రపము=కర్పూరము, 10 పుట్టికలు=పుటికలు, 11 చిమ్మనగ్రోవి=నీళ్లుచల్లెడుగొట్టము, 12 అగ్గలము=అధికము, 13 కొమ్ములు=చిమ్మనగ్రోవులు, 14 తట్టుపుణుఁగులు=వాసనద్రవ్యము, 15 కాంచీ=మొలనూలి, 16 అంచిత=ఒప్పుచున్న, 17 పొది=పొదుఁగు (గుంపు) 18 అలము=ఆక్రమించు, 19 వలనుగా=నేర్పుగా, 20 కొంచక=సంకోచింపక, 21 ఈడుగా=జోడగునట్లుగా, 22 చోఁపి=తఱిమి, 23 కంజములు=తామరలు, ములువాఁడి=ముల్లువలె తీక్ష్ణమైన, 24 నాళంబుల=గొట్టముల, 25 నలిక=చక్కఁగా, 26 మిసిమి=నూతనకాంతి, 27 కల్హారము=సౌగంధికము, 28 దరి=గట్టు, 29 సమీచీన=తగిన, 30 కదురక=కల్గుఁగా,

దురదుర సొమ్ములు దొడిగి వేడుకలఁ । గలవిరుల్ కొప్పులఁ గై చేసి[1] చెక్కి ।
చెక్కిళ్ల జవ్వాది చిప్పిల[2] నదిమి । యది మీఱఁ గస్తూరి యలఁది రమించి ।
మించినఁ జూచి యర్మిలిఁ[3] బాటి శవణ[4] । వనరక్షకులు వచ్చి వరుస నీకతలు ।
[5] తలుకొత్త వినుపింపఁ దగువినుకలిని[6] । గలినిర్మథనుఁడు[7] వేంకటగిరీంద్రుండు ।
ఇంద్రుండు బ్రహ్మాయు నిరువంక నడవ । నడవడి గలపక్షినాథుపై నమరి ।
మరిగి[8] యూడిగములమగువ లింపొందఁ । బొందైనభూషణంబులు దాల్చి ప్రబలి ।
బలిమిఁ బీతాంబరప్రభలతోఁ దివిరి । విరివిఁ గేలీవనవీథి కేతెంచి ।
తెంచివేయనితరితీపుఁ గోరికలఁ । [9] గలకొన విహరించెఁ గాంతకై తగిలి ।
[10] గిలిగింతవలపులఁ గీల్కొన్నరమణి । మణిమయకేలిహర్మ్యమునఁ[11] బంతానఁ ।
దానకం[12] బైనగందంపువేదికను । గనుపట్ట మరునిచొక్కపురూపు వ్రాసి ।
వాసితోఁ[13] బూజించి వరములు వేఁడి । వేఁడి[14] దీరఁగ మ్రొక్కి వెసఁ బుష్పరసము ।
సముఖాన[15] నర్పించి నరిఁ జెంచ నాస । నాసమీపమున శేషాద్రీశుపసలు ।
నలువుఁ జూపులఁ జూచె శౌరియుఁ[16] గృపను । బనుపడ నచట నప్పడఁతిరూపమును ।
మునుకొని[17] చూచి[18] యామోదంబు దెమల[19] । మలగొన్న సంపంగిమ్రాఁకుల క్రిందఁ ।
గ్రిందటితమి[20] నెడ్డగిలి యుండె నిచ్చ । యిచ్చట మదిఁ గుందు నింతి కేపార ।
[21] నాఱని మైకాఁక లగ్గలంబయ్యె । నయ్యెడఁ గడువిరహాతిరేకమును[22] । [మొరసి
మునుముట్టఁ గోయిలల్ మూఁకలు చూపి । చూపెట్టుకొనియళుల్ జుమ్మన
మొరసిని వ్వాఱపించె మొనసి[23] శారికలు । కలుగుమ్రోఁతల నీలకంఠముల్ వొదల ।
దలమైనమన్మథతాపంబు కతనఁ । దనమేనిచెమటలంతటను దై వాటి[24] ।
వారిజాతము[25] లగపడియె నూరుపులఁ । బులకలు మించె నప్పడ కొప్పు వీడె ।

---

1 కైసేయు=అలంకరించుకొను, 2 చిప్పిలు=ఉబుకు, 3 అర్మిలి=ప్రేమతో, 4 శవణఁ=ఒప్పుగా, 5 తలుకు=ప్రకాశము, 6 వినుకలి=శ్రవణానురాగము, 7 నిర్మథనుఁడు=పొగరడఁచువాఁడు, 8 ఊడిగముల=సేవల, 9 కలకొనఁ=వ్యాపింపఁగా, 10 గిలిగింత=మనస్సును బ్రేరేచునట్టిది, 11 హర్మ్యము=మేడ, 12 తానకము=స్థానము, 13 వాసి=గౌరవము, 14 వేఁడి=విరహతాపము, 15 సముఖానఁ=ఎదుట, 16 శౌరి=విష్ణువు, 17 మునుకొని=హెచ్చరించుకొని, 18 ఆమోదము=సంతోషము, 19 తెమలఁ=చలింపఁగా, 20 తమి=కుతూహలము, 21 ఆఱని=నశింపని, 22 అతిరేకము=ఆధిక్యము, 23 మొనసి=పూని, 24 దైవాటి=అతిశయించి, 25 వారిజాతములు=పద్మములు, నీటిబిందువుల సమూహము.

వీడెంబు[1] లడుగడు విరు లంటనోడు। నోడుగాఁ జెలులతో నొరయు నింపార।
నారయఁ గంటినీ రంటుచు గోర। గోరంబుగాఁ[2] జిమ్మఁ గోర్కు లానించి।
నించినవేడ్కతో నిద్దురపోదు। ప్రోదులకును[3] సిగ్గువో నాడుమాట।
[4] మాటైనచెక్కుచే మగువ యిబ్బంగి। భంగింపఁబడిన[5] నప్పటిచెలుల్ వేఁగి।
[6] వేఁగింత యేల యీవేలఁది కేర్పఱచి। రచితశైత్యోపచారములు సేత మని।
తమనిండువేడ్కలఁ దగుమావిచిగురు।గుఱుతుగాఁ బొదరింట[7]గుదిగొనఁబఱచి।
పరచింత లుడిగి పుష్పరసంబు వంచి। వంచించ కచట నవ్వామాక్షి నునిచి।
[8] నిచితానురక్తిమై నిగుడి సగంధ। గంధహిమాంబు[9]పంకరుహ[10]కర్పూర।
[11]పూరశైత్యముతోడఁ బోసఁగఁ బుప్పొడులుఁ।[12]డులుచుచుఁ బైసురటులఁ[13]జేరివిసర
సరగున[14]వెగటయ్యె శైత్య మింతికిని।[15]గినియుచిత్తజుచేతఁ గెరలెఁ[16]దాపంబు।
పంబుచు[17]రవి[18]డాఁగెఁబడమటికొండఁ।[19]గొండాటముగ నిండుకొనియెఁజీకట్లు।
కట్లూడిచనెవియోగమునఁజక్రములు। ములుకులై[20]మోడ్పెనంబుజములసికలు[21]
కలువలువికసించెఁగడఁగియొద్దికలఁ। గలయ నక్షత్రముల్ గడు నిండె దెసల।
సలలితగతి[22]నిండుఁజంద్రుండు వొడిచి। పొడిచీఁకటులుమాన్పెఁబూర్ణచంద్రికలు।
కలుగంగఁ జెలికి నగ్గలమయ్యె జాలి[23]। [24]జాలించి నీరుబ్బెఁ జంద్రకాంతముల।
తము లాలనము సేయఁదగునని గునియు।నియతితోఁ[25]గైరవనికరంబు[26]విరిసె।
విరిసెఁ[27]గావిరులంత వెసవేగఁ బ్రొద్దు।ప్రొద్దునుం బొడిచి యపూర్వాద్రి నలరె।
నలరేయి విరహాగ్ని నలసినయబల। బలఁగంబులైనట్టిపడఁతులు వెతలఁ[28]।
దలపోసి సకియచిత్తములోన నున్న। యున్నతశ్రీవేంకటోర్వీధరేశు।
నీశుకవాణితో నెనయింపకున్న। నున్నమాటలఁ బోవ దోడకుఁ డీఁకను।

---

1 వీడెము=తాంబూలము, 2 గోరము=భయంకరము, 3 ప్రోదులు=ప్రోదిచిలుకలు=పెంపుడుచిలుకలు, 4 మాటు=దాపటికము, 5 భంగింపఁబడు=అవమానము సేయఁబడు, 6 వేగి=అనుశయము, 7 గుదిగొన=దట్టముగునట్లు, 8 నిచిత=కూర్చఁబడిన, 9 హిమాంబు=పన్నీరు, 10 పంకరుహ=తామర, 11 పూరము=ప్రవాహము, 12 డులుచుచున్=రాల్చుచు, 13 సురటులు=గుండ్రని విసనకఱ్ఱలు, 14 సరగునన్=వేగముగా, 15 కినియు=కోపించు, 16 కెరలె=విజృంభించె, 17 పంబు=అతిశయించు, 18 రవి=సూర్యుఁడు, 19 కొండాటము=సంతోషము, 20 ములుకులై=బాణాగ్రములై, 21 సికలు=కొనలు, 22 లలిత=ఇంపైన, 23 జాలి=మనస్తాపము, 24 జాలించి=జాలువాఱి=ప్రవాహముకట్టి, 25 కైరవ=తెల్లకలువలయొక్క, 26 నికరము=సమూహము, 27 కావిరులు=అరుణకాంతులు, 28 వెతలు=బాధలు,

[1]గను గల్గియుండుఁ డిక్కడ నని వెడలి। వెడలినఁ గొందఱు వెలఁదు లానంద।
నందను కడ కేగి నలిఁ[2] జాగి[3] భువిని। వినయతితో మ్రొక్కి వినుపించి రోలి।
నోలి[4] వెట్టకమున్న యువిద దా నిన్ను। నిన్నర్థిఁ బొడగాంచె నిరతి నోదేవ।
దేవ యప్పటినుండి తివిరి[5] కందర్ప। దర్పంబున వియోగతాపంబుచేతఁ।
జేతనం[6] బెడలి నీచింతపాలయ్యె। నయ్యెలనాగఁ గల్యాణంబు గమ్మఁ।
గ్రమ్మ వేడుకలు నిక్కముగ నన్నంత। నంతరంగములోనియాసలు మున్ను।
మున్నుగాఁ దనకును ముంచి నిండార। నారమణుల కిచ్చె నర్థముల్ వేగ।
వేగను గొలిచి యావెలఁదు లేతేరఁ। [7]దేరగుతనవైనతేయుపైఁ[8] దనరఁ।
దనరాక గోరుకాంతామణి యలరు। నలరులపాదరింటి కరిగి చెల్వార।
నారయఁ జేపట్టి యనుభవం బొసఁగి। సగియించుగతి [9]ఘర్మజల మార విసరి।
సరిలేనివిరహంబు చల్లార్చి కలసి। కలసిగ్గుఁ దేర్చి[10] వేంకటశైలవాస।
వాసవార్చితుఁడు శ్రీవామాక్షితోడఁ। దోడఁ బ్రవేశించె దొల్లింటినగరు।
గరువంపుసంభ్రమగతుల నీసరవి[11]। రవికోటితేజోవిరాజితుపేరఁ।
బేరగుజవధాలి పెనిమిటిపేరఁ। బేరఁ[12]గీర్తన కెక్కి బెరసి[13] నందవర।
వరముఖ్యుఁడై భరద్వాజసంతాన। [14]తానకుం డన నెన్నఁ దగుఁ తాళ్ళపాక।
[15]పాకశాసనుఁడు వైభవముల నొనరు। నరులలోఁ బూజ్యుఁ డన్నయవర్యతనయ।
[16]నయశాలి తిమ్మయ్య నఘచతురతల[17]। దలఁచి మంజరి చెప్పెఁ దజ్జ్ఞు లింపార।
నారవితారాబ్జమై[18] యొప్ప జగతి। గతియైనవిష్ణుమంగళమహాశ్రీల॥

శ్రీ శ్రీఁ జేయుః॥

చక్రవాళ మంజరి సమాప్తము.

---

1 కనుగల్గి=హెచ్చరిక గలిగి, 2 నలిఁ=యోగ్యముగా, 3 చాగి=చాఁగిలఁబడి, 4 ఓలి=ఉంకువ, 5 తివిరి=పూని, 6 చేతనము=తెలివి, 7 తేరగు=వాహనమగు, 8 వైనతేయుఁడు=గరుత్మంతుఁడు, 9 ఘర్మజలము=చెమ్మట, 10 తేర్చి=పోఁగొట్టి, 11 సరవి=క్రమము, 12 పేరు=గౌరవము, 13 బెరసి=నిండి, 14 తానకుండు=విస్తరింపఁజేయువాఁడు, 15 పాకశాసనుండు=ఇంద్రునివంటివాఁడు, 16 నయశాలి=నీతిగలవాఁడు, 17 చతురత=నేర్పరితనము 18 అబ్జుఁడు=చంద్రుఁడు.

శ్రీరస్తు.

# నీతి శతకము.

శ్రీమతే రామానుజాయ నమః

తాళ్లపాక యన్నమాచార్యుల కుమారుండు తిరుమలయ్యంగారు

ఆనతిచ్చిన నీతి సీసపద్యముల శతకము

శ్రీదేవి యురమున శిరసునఁ దులసి భూకాంత వీఁపునఁ బదాగ్రమున గంగ ।
కమలాసనుఁడు నాభిఁ గాముండు మనసున [1]సవ్యవామాక్షుల శశియు రవియు।
ధ్వజమున గరుడండు[2] తపసులు కాంతుల సకలవాయువులు నాసాపుటముల[3]।
జగములు కుక్షిని[4] జలధులు తరులందు ఘనరోమముల దేవగణములెల్లఁ ।
గలిగి శోభిల్లు నీమూర్తి దలఁచి నీకు ।
సీసశతకంబు చెప్పెదఁ జిత్తగించు ।
[5] కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ[6] ।
విమలరవికోటిసంకాశ[7] వేంకటేశ ॥౧॥

ధర్మంబు గలచోటఁ దలకొను[8] జయమెల్ల దయ గలచో సుకృతంబు నిలుచు।
సత్యంబు గలచోట సమకూరు శుభములు నేమంబు[9] గలచోట నిలుచు సిరులు।
పాడి[10] గల్గినచోట బంతంబు లీడేఱు దాక్షిణ్య మున్నచోఁ దగులు మైత్రి ।
భక్తి చేసినచోట ఫల మిచ్చు దైవంబు మనసు నిల్పినచోట మలయు సుఖము।
లితరమగుచోట వెదకిన నేల యుండు ।
సొరిది[11] నీ దైవకృప గలచోటఁ గాక ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౨ ॥

పరమనాస్తికునకు[12] భక్తివాదము లేల షండున[13] కేటికి సతులపొందు ।
పాపకర్మున కేల పరపురుషార్థంబు ధనలోభి కేల బాంధవముచింత ।
మూర్ఖున కేటికి మొదల నేమొగమోట[14] మనృతవాదికిని మర్యాద యేల ।
వెఱ్ఱివారికి నేల విమలవిచారంబు పరదూషకున కేల [15]పరముచింత ।

---

1 సవ్య=కుడి, 2 గరుడండు—మాతృక, 3 నాసాపుటములు=ముక్కు రంధ్రములు, 4 కుక్షి=పొట్ట, 5 కలిత=పొందఁబడిన, 6 నివేశము=ఉనికిపట్టు, 7 సంకాశ=సమానమైన, 8 తలకొనుఁ=ప్రయత్నించు=కలుగును, 9 నేమంబు=నియమము, 10 పాడి=న్యాయము 11 సొరిదిఁ=క్రమముగా, 12 నాస్తికుఁడు=దైవము లేఁడని వాదించువాఁడు, 13 షండునకుఁ=నపుంసకునకు 14 మొగమోటము=దాక్షిణ్యము, 15 పరము=మోక్షము

సరసునకుఁ గాక వివరింప సద్గుణంబు ।
లెందుఁ జూచిన మూఢున కేల కలుగుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩ ॥

తపసికి నేటికిఁ దలపోయ రోషంబు బ్రాహ్మణునకు నేల పాపచింత ।
బుద్ధిమంతున కేల పొసఁగనిసఖ్యంబు పరమయోగికి నేల ప్రజలరచ్చ ।
మహి రాజునకు నేల బహుజనద్వేషంబు కార్యవంతున కేల కడుఁజలంబు
కీర్తికామున[1] కేల[2] కెరలినలోభంబు మంచివానికి నేల [3]మంకుగుణము ।
కీడు మేలును మతి వితర్కించి చూచి ।
భవ్యగుణముల నినుఁ గొల్చి బ్రదుక వలయుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౪ ॥

మరణంబు లేకుండ మందు చేఁ గలిగినఁ [4]గాలున కేటికిఁ గలఁగఁబాఱఁ ।
బాయంబు[5] చెడనియుపాయంబు దొరకిన నేయెడ ముదిమికి[6] నేల తలఁకఁ[7] ।
[8] గామితార్థము లిచ్చుకామధేనువు గల్గఁ గఱవున కేటికి వెఱచి యొదుగ ।
వజ్రదేహంబు గా వరము సిద్ధించిన శస్త్రాస్త్రముల కేల జలదరింప[9] ।
శరణుఁ జొచ్చినయటువంటిజనుల కెల్ల ।
గావఁ బ్రోవఁగ దాతవు గలవు నీవు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౫॥

కులమువారల [10]కియ్యకో లైన దిల్లాలు వరుసతో రక్షించువాఁడు దండ్రి ।
ప్రియముతోఁ జన్నిచ్చి పెంచినయది తల్లి తనకుఁ దోడగువాఁడు దమ్ముఁడరయ ।
నాపదఁ [11]బెడఁబాపునాతండు బంధుఁడు వంచన సేయనివాఁడె భటుఁడు ।
మోక్షమార్గముఁజూపుముఖ్యుండె యాచార్యుఁ డాత్మకు నిష్టమౌనతఁడుసఖుఁడు ।

---

1 కామునకు=కోరినవానికి, 2 కెరలిన=అతిశయించిన, 3 మంకుగుణము=మూర్ఖగుణము, 4 కాలునకు=యమునకు, 5 పాయము=నడువయస్సు, 6 ముదిమి = ముసలితనము, 7 తలఁకు=భయపడు, 8 కామిత=కోరిన, 9 జలదరింప=భయపడఁదగు, 10 ఇయ్యకోలు=అంగీకారమునకుఁదగినది 11 పెడఁబాపు=తొలఁగించు.

ఎఱిఁగి వీరలతోఁ బొందు [1]నెఱపవలయు ।
గుఱు తెఱింగినసద్వివేకులకు నెల్లఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమల[2]రవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬ ॥

శౌర్యంబు గలుగుట జన్మసాఫల్యంబు[3] శాంత మాత్మవివేకసాధనంబు[4] ।
మానంబు[5] దనకును [6]మహనీయసంపద సిగ్గుతోఁ బ్రదుకు సజ్జీవనంబు ।
సవినయవచనంబు సర్వవశ్యకరంబు వెలయునాచారంబు [7]వెనుబలంబు ।
దానంబు సేయుట దన కది డాఁచుట సజ్జనసంగతి సౌఖ్య మొసఁగుఁ ।
గాన బుధు లీగుణంబులు మాన కెపుడు ।
దగిలి మిము భజియింతురు దలఁచి తలఁచి ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటి సంకాశ వేంకటేశ ॥౭॥

ధర దేవతాలయద్రవ్యసక్తుఁడు గాక తోడిఁబడ[8] బ్రాహ్మణద్రోహి గాక ।
[9] జరసి పతివ్రతాజనకాముకుఁడు గాక వాఁడిమి[10]నగరఁ గొండీఁడు[11] గాక ।
గర్వంబుతోడ నొక్కటం మదాంధుఁడు గాక పరఁగ నవిశ్వాసపరుఁడు గాక ।
కుటిలవర్తనమునఁ గ్రూరచిత్తుఁడు గాక సకలశాస్త్రములందు శఠుఁడు[12]గాక ।
మెలఁగ నేర్చినయట్టిధార్మికున కెందుఁ ।
గలుగు శుభములు మీకటాక్షంబువలనఁ[13] ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౮ ॥

గడుసరిఁ దాటోటుఁ[14] గష్టు వేడుకకానిఁ గలహప్రియుని ధూర్తుఁ గపటచిత్తు ।
సుంకరి[15]జూదరి జూటు[16]ననాచారి మునిముచ్చుఁ[17] జలపాదిముడియవిడుపుఁ[18] ।
గుచ్చితు నపకారిఁ గుటిలాత్ము నవివేకిఁ [19]గైలాటకానిఁ దక్కరిఁ దుటారి[20] ।
వేఁటకానిఁ బిసాళి[21] వెట్టి నప్పులపోఁతు మాయదారిని జారు మద్యపానిఁ ।

---

1 నెఱపు=చేయు, 2 రవి=సూర్యుఁడు, 3 సాఫల్యము=ప్రయోజనముతోఁగూడి యుండుట, 4 సాధనము=ఉపాయము, 5 మానము=గౌరవము, 6 మహనీయ=గొప్పదైన, 7 వెను—పాఠాంతరము, 8 తోడిఁబడక=బాధపడునట్లు, 9 జరసి=ముసలిదై (జరఠ—ఘాత్రుక) 10 నగర=రాజునింటిలో, 11 కొండీఁడు=కొండెముచెప్పువాఁడు, 12 శఠుఁడు=కుత్సితుఁడు, 13 కటాక్షము=కడఁగంటిచూపు, 14 తాటోటు=మోసగాఁడు, 15 సుంకరి=సుంకముతీయువాఁడు, 16 జూటు=మోసగాఁడు, 17 మునిముచ్చు=చూచుచుండఁగనే దొంగిలించువాఁడు, 18 ముడియవిడుపు=ముడివిచ్చుదొంగ, 19 కైలాటకాఁడు=జగడములు చేయువాఁడు, 20 తుటారి=పారుష్యముగలది, 21 పిసాళి=దొంగయెత్తుగలది.

జేరవలవదు మఱి పొందు సేయఁదగదు।
మానవున కర్థితోఁ గలలోననైనఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥౯॥

జలకంబు[1] దగుపాటిజపము దేవార్చన బ్రాహ్మణసేవ పురాణగోష్ఠి।
దానంబు చోరశాత్రవవినిగ్రహ[2]చింత స్వజనగజాశ్వరక్షణముగణన।
యాప్తమంత్రిపురోహితాలోచనంబులు రాజ్యాదిధనవిచారంబు భుక్తి[3]।
సంగీతసాహిత్యసౌఖ్యానుభవములు గూఢచారులకొల్వు[4] గుప్తనిద్ర।
సలుపవలయును బ్రతిదివసంబునందు।
నయ[5] మెఱింగినయట్టిభూనాయకునకుఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౧౦ ॥

ఆసలు విడిచిన [6]నలమటలే లేవు నిర్ధనికుం డైన నిర్భయంబు।
పరహింస మానినఁ బాపంబు సెందదు భోగ మొల్లకయున్న బుద్ధి సెడదు।
వెసఁ బరాధీనత విడిచిన [7]ముడిరాదు ధరఁ గోరకున్న బంధంబు లేదు।
మగువల రోసిన [8]మరుబాధ లడరవు [9]మమత మానిన విచారములె లేవు।
గాన సకలంబుఁ దలపోసి ఘనత మెఱసి।
చెలఁగుపురుషుండె మిగుల నిశ్చింతుఁ డరయఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥౧౧॥

వలవనివైర మెవ్వరితోడఁ గొఱగాదు మెలఁగి [10]ధూర్తులయిండ్లు మెట్టఁజనదు।
బుధుల[11]నుదాసీనబుద్ధిఁ జూడఁగరాదు పాపంబు సొమ్మని పట్టఁదగదు।
బంధువిరోధంబు పాటింపఁ జెల్లదు [12]ఏలిక కెదురాడ నెపుడు వలదు।
ఆత్మ నమ్మినవారి నపహరించుట గీడు [13]అనిమొన[14]నోడిన నదియు కొఱఁత।

---

1 జలకము=స్నానము, 2 వినిగ్రహ=నిరోధించుటయందు, 3 భుక్తి=భోగము, 4 గుప్త=రహస్యమైన, 5 నయము=నీతి, 6 అలమటలు=శ్రమలు, 7 ముడి=బంధము, 8 మరు=మన్మథుని, 9 మమత=నాయది యనుబుద్ధి, 10 ధూర్తులు=జూదరులు, 11 ఉదాసీన=తిరస్కారముగల, 12 ఏలిక=రాజు, 13 అని=యుద్ధము, 14 మొన=వ్యూహాగ్రము.

పదరఁ బనిలేదు నీతిసంపన్నునకును ।
బలమి నొయ్యన నానాఁటఁ బ్రబలవలయుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౧౨ ॥

పలుమాఱు [1]శపథముల్ పలికెడునాతండు [2]పూఁటలు వడునట్టిపోటుకాఁడు[3] ।
కూటసాక్షులకును[4] గుఱి యైనయాతండు నట యింటివారితో నలుగువాఁడు ।
విభునిరహస్యముల్ వెలిపుచ్చునాతండు పరులచే లంచముల్ పట్టువాఁడు ।
కుడుచునింటికిఁ జేటు గోరెడునాతండు మహి నుపకారంబు మఱచువాఁడు ।
కోరునకుఁ[5] బోయి బడిగంటఁ[6] గూలుకరణిఁ ।
పడు నధోగతి నిహమునుఁ బరము లేక ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౧౩ ॥

కోపంబు నడఁచిన గురుతరాధ్వర[7]ఫల మింద్రియజయము [8]మహేంద్రపదవి ।
చలము[9] వారించుట సామ్రాజ్యవిభవంబు చాంచల్య ముడుఁగుట సకలసిద్ధి ।
వెస నహంకారంబు విడుచుటే భాగ్యంబు దైన్యవర్జనమె[10]యుత్తమగుణంబు ।
నిందఁ బాసినయున్కి [11]నిరుపమలాభంబు ఋణవిముక్తుం డౌట హృదయసౌఖ్య ।
మింతకంటెను మేలు లే దెంచిచూడ ।
మహితనీతిజ్ఞు లైనట్టిమానవులకుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౧౪ ॥

ఆచారవంతుఁ డౌనతఁడె విప్రోత్తముం డఖిలంబు రక్షించునతఁడు రాజు ।
వరుసతోఁ గార్యనిర్వాహకుండే మంత్రి [12]రుచిరవర్తనుఁడ పురోహితుండు ।
గడుఁదిట్ట దీవింపఁగలవాఁడె సత్కవి యమృతహస్తుఁడ వైద్యుఁ డఖిలదిశలఁ ।
బోటజ్జ[13] యెఱిఁగినపురుషుండు దళవాయి[14] [15]గణితజ్ఞుఁ డగువాఁడ కరణమరయ ।

---

1 శపథములు=ప్రతిజ్ఞలు, 2 పూఁట=ఒకఁడీయఁదగిన ద్రవ్యమునకు మఱియొకఁడు పూఁచీ నిలుచుట, 3 పోటుకాఁడు=శూరుఁడు, 4 కూటసాక్షులు=ధనమునకై యబద్ధము చెప్పుసాక్షులు, 5 కోరునకుఁ=ధాన్యరాశికి, 6 బడిగంటఁ=కొట్టున, 7 అధ్వరము=యాగము, 8 మహేంద్ర=దేవేంద్ర, 9 చలము=విడువనిపట్టుదల, 10 దైన్యవర్జనము=దీనత్వము లేకుండుట, 11 నిరుపమ=సాటిలేని. 12 రుచిర=ఒప్పుచున్న [illegible] 13 పోటజ్జ=పోటు, అజ్జ=యుద్ధమునందు స్థానము, 14 దళవాయి=సేనాధిపతి, 15 గణిత=లెక్క [illegible]

పురుషరత్నంబు[1] లని యండ్రు బుధులు వీరి ।
నితరులెల్లను సామాన్యు లెంచిచూడఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౧౫ ॥

తినఁ దిన జిహ్వకుఁ దీపైన మొగచాటు[2] సారెకుఁ బలుకుట చప్పఁదనము
కాంతలు పైకైనఁ గడువేసటై[3] తోఁచు నెంతసంపద గల్గె నంతచింత ।
గడువేఁడఁజొచ్చినఁ గడఁగు [4]లాఘవ మెల్ల బాసలు దప్పినఁ [5]బాటి చెడును ।
ఇంటింటి కేఁగిన నెడయుఁ బెద్దఱికంబు తనవాసి[6] విడిచినఁ దఱుగు వన్నె ।
మట్టు[7] మీఱక లోకసమ్మతము గాఁగ ।
గుట్టుతోడుత మెలఁగినఁ గోటి సేయుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౧౬ ॥

పరకాంతకై [8]సింహబలుఁ డట్లు మృతుఁ డయ్యె
రాజ్యలోభమునఁ గౌరవుఁడు[9] వ్రాలిసెఁ[10] ।
బరుషోక్తులను శిశుపాలుండు హతుఁ డయ్యె
మహిని జూదమున ధర్మజుఁడు నొగిలె[11] ।
నలపాండురాజు వేఁటాడి శాపము నొందె
మును రావణుఁడు చలమ్మునను సమసెఁ ।
గ్రూరదండంబునఁ గూలెను వేనుండు[12]
జడిసెఁ[13] బానమున రాక్షసగురుండు[14] ।
ఘనవివేకులు వీరలగతులు దెలిసి ।
వ్యసనములు మాని నడవంగవలయు నిలను ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౧౭ ॥

1 పురుషరత్నంబులు=పురుషులలో శ్రేష్ఠులు, 2 మొగచాటు=వెగటు, 3 వేసట=విసుగు, 4 లాఘవము=చులుకన, 5 పాటి=న్యాయ్యము, 6 వాసి=తారతమ్యము, 7 మట్టు=మితి, 8 సింహబలుఁడు=కీచకుఁడు, 9 కౌరవుఁడు=దుర్యోధనుఁడు, 10 వ్రాలిసెను=చచ్చెను, 11 నొగిలెను=నొచ్చెను, 12 వేనుఁడు=ఒకరాజు, పృథుచక్రవర్తి తండ్రి, 13 జడిసెను=భయపడియె, 14 రాక్షసగురుండు=శుక్రాచార్యుఁడు.

తనపురాకృతముచేఁ దగులక పోరాదు బ్రహ్మవ్రాఁతకు మాఱు వలుకరాదు ।
[1]పంచాస్త్రునస్త్రముల్ పట్టిచూడఁగరాదు ప్రకృతిస్వభావ మాపంగరాదు ।
దైవికం బెల్లను దప్పింపఁగారాదు కాల మెవ్వరికినిఁ గడవరాదు ।
పోయినప్రాణంబు [2]పొదపెట్టి తేరాదు గతజలంబుల నడ్డ కట్టరాదు ।
ఏమి సేయంగవచ్చు సర్వేశ్వరాజ్ఞ ।
వరుస నెంతటివారికి వగవవలదు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౧౮॥

కామాతురత్వంబు గడు సిగ్గువడనీదు భూతంబు సోఁకిన బుద్ధి లేదు ।
ఆఁకట నలఁగిన నచట నెక్కుడిలావు[3] రోగంబు బలిసిన రుచులు దలఁగుఁ ।
గడఁగి శోకప్రవేశఁ గలుగదు హర్షంబు[4]యాచ్ఞ కెంతయును సౌఖ్యంబు దూర ।
మాఁడుబిడ్డలఁ గన్నయపుడె పంతము వీడు నుత్సాహ మెడలిన[5]నుడుగు బలిమి ।
యెందులకు నౌను సంసారి యేమి సేయుఁ ।
గలిగినవి తొంటితనకర్మఫలము గాక ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౧౯ ॥

ఇలదొమ్మరిది జాతిహీనత యెంచదు పూఁటకూళ్లది పుణ్యమునకుఁ జోరదు ।
జారకామిని[6] తనచావు చింతింపదు మోటులంజియ మొగమోటపడదు ।
విరహిణి మదిలోన వెఱపు పాటించదు చెలఁగి దూతిక కడుసిగ్గువడదు ।
పరగృహవాసిని పరనింద కోడదు[7] బడి సంతబసివి[8] యెవ్వరిది గాదు ।
ధర్మవిదుఁ డిట్టివారలఁ దగుల కెపుడు ।
వెలయ సన్మార్గవర్తియై మెలఁగవలయుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౨౦ ॥

1 పంచాస్త్రుఁడు=మన్మథుఁడు, 2 పొదపెట్టి=బంధించి, 3 లావు=బలము, 4 యాచ్ఞ=యాచించుట, 5 ఎడలిన=పోయినచో, 6 జారకామిని=వ్యభిచరించు స్త్రీ, 7 ఓడదు=భయపడదు, 8 సంతబసివి=బజారుఱంకుటాలు.

కవితోడ నలిగినఁ గానిపద్యము[1] చెప్పఁ [2]గడుముచ్చుఁ [3]దడవినఁ [4]గన్నపెట్టు
ధనికుతోఁ బోరినఁ దను [5]జట్టిగాఁ గోను బశుకర్ము నొరసినఁ[6] బదరి[7] పొడుచు
భట్టుతోఁ గినిసిన బలుదెఱంగులఁ దిట్టు మూర్ఖునిఁ జెనకిన[8] ముఱియఁ[9]గొట్టుఁ
జేరి యమాత్యు మించిన భంగ మడరించు మర్మజ్ఞుఁ దొడరిన మద మడంచు
నట్లు గావున నసమాన మైనవైర ।
మెట్టివారికిఁ దగవు గా దెంచిచూడఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౧॥

ప్రాయంబు గలనాఁడె పంతంబు లీడేఱు బలిమి గల్గిననాఁడె పరఁగు జయము ।
సంపద గలనాఁడె జరగు సౌఖ్యము లెల్లఁ దనువు[10] గల్గిననాఁడె ధర్మ మెసఁగుఁ
చెలువు గల్గిననాఁడె ప్రియములు సిద్ధించుఁ బోఁడిమి[11] గలనాఁడె పొసఁగు మాఁట
మన్నన గలనాఁడె మనవి చేకూరును జనవు గల్గిననాఁడె సరస మమరు ।
మోసపోయిన మఱి రాదు మొదలిచంద ।
మెఱిఁగి నడచినవాఁడె పో యెక్కుడెందుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౨॥

ధరణి దారిద్ర్యంబు దైన్యంబు నొందించు బహుభీతి కార్పణ్యపడఁగఁ జేయు ।
శంక యూరకరైన [12]సరిదోడు వెదకించు బలులంపటత్వముల్ భంగపఱచుఁ
దనసిగ్గు దనుఁ దానె తలవంచుకొనఁజేయుఁ జేసిననేరమి చింత గొలుపు ।
వడినీచకృత్యంబు [13]వహమాన మొదవించుఁ జెంది వృద్ధత్వంబు శిథిలపఱచుఁ ।
దనువికారంబు లివియ పో దర్ప[14] మడఁచు ।
నవ్వినట్లనె యెట్టిమానవునినైనఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౩॥

---

1 కానిపద్యము=చెప్పఁగూడనిపద్యము, విషాక్షరపద్యము, 2 గడిప్రముచ్చు—అని కవి వ్రాసియుండును, 3 తడవిన=ఆశ్రయించిన, 4 కన్నపెట్టు=గోడకు కన్నము వేయును, 5 జట్టి=జానిస, 6 ఒరసినన్=పరీక్షించినచో, 7 పదరి=కోపించి, 8 చెనకినన్=ఎదిరించినచో, 9 ముఱియన్=విఱుగునట్లు, 10 తనువు=దేహము, 11 పోడిమి=ఒప్పు, 12 సరిదోడు=సరియైనసహాయము, 13 వహమానము=చిన్నతనము, 14 దర్పము=గర్వము.

సంసారి [1]కనుచరించకపోవ దధిపుల నంగనాసహితున కడఁగరాదు।
పుత్రవంతునకును బోదు యాచింపక భువి గృహస్థున కాడి బొంకరాదు।
బంధుపోషకునకు భార మానకపోదు దేహధారికిఁ గాంక్ష[2] ద్రిప్పరాదు।
క్షుధితున కేమేనిఁ[3] గూడఁ బెట్టకపోదు [4]క్షేత్రవంతున కప్పు సేయరాదు।
నరుల కెల్ల వైరాగ్యంబు నడచు టెట్లు।
రమణతో[5] నినుఁ గొల్చువారలకుఁ గాక।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౪॥

సుముఖుఁ[6] డౌటకు నవ్వుఁజూపులే యిక్కువ[7] యింపొంది మెచ్చుట కీగి[8]గుఱుతు।
కూడియుండుటకోర్చుకొనుటయు సూచన మన్నించుటకు మంచిమాట యెఱుక।
వెసనమ్ముటకుఁ జాడి[9] వినకయుండుటె చిన్నె చేపట్టుటకుఁ బొరసినది[10] సన్న[11]।
దయ దలంచుటకును దప్పు మానుటె సాక్షి లలి నేలుటకు నింపు లక్షణంబు।
స్వామి యగువాఁడు భటునకుఁ జనవు లొసఁగి।
మనుపఁ[12] దలఁచినయట్టిసన్మార్గ మిదియ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౫॥

చెఱుపరాని మనుష్యుఁ జెల్లదు కోపింప వాఁడు చేఁజిక్కిన వదలఁజనదు।
విశ్వాసి యగువాని విడుచుట యవినీతి[13] ద్రవ్యాపహారినిఁ దగదు మనుపఁ।
బాపాత్ముఁ డైనట్టిబంటు నేలఁగరాదు ధర్మాత్ము నలఁగింపఁ దగవు గాదు।
బుద్ధి చెప్పినవానిఁ బోలదు భర్జింప[14] నపరాధరహితుపై[15] నలుక వలదు।
వరుస నారసి యధిపులు వారివారి।
గుణము లెఱుఁగుచుఁ గార్యంబు గొనఁగవలయుఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౬॥

---

1 అనుచరించు=తోడుపడు, 2 కాంక్ష=కోరిక, 3 ఏమేనిన్=ఏమైననుగొంచెము, 4 క్షేత్రము=భూమి, 5 రమణ=ఒప్పిదము, 6 సుముఖుఁడు=ప్రసన్నుఁడు, 7 ఇక్కువ=స్థానము, గుఱుతు, 8 ఈగి=దానము, 9 చాడి=కొండెము మాటలు, 10 పొరసినది=పొందినది, 11 సన్న=గుఱుతు, 12 మనుపన్=కాపాడుటకు, 13 అవినీతి=చెడ్డనడవడి, 14 భర్జింపన్=తిట్టుటకు, 15 రహితుఁడు=లేనివాఁడు,

సముఁడైనశత్రుతో సంధిసేయుట కార్య మెక్కుడైనను గప్ప మిడఁగవలయుఁ।
[1] దఱి నల్పదళ మైన దండెత్తఁగాఁ దగుఁ దొలఁగి దాఁగినను బోఁద్రోలవలయు।
నిద్దఱైనను భేద[2]మెసఁగఁ జేయుట యొప్పుఁ గాక గగ్గోలుగాఁ[3] గదుమవలయుఁ[4]।
జనకున్న శత్రువు శత్రు రేఁచుట[5] లెస్స యొండె ముట్టడి సేసి యడుపవలయు।
రమణ[6] నీరీతిఁ దలపోయ రాజనీతి।
యిట్లు నడచినవిభుఁ డిలయెల్ల నేలుఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౭॥

గరిమ[7] నేలిక లేనికయ్య మేడకు నెక్కు [8]నానాజ్ఞ లేనిరాజ్యంబు జడియు[9]।
బహుధనంబులు లేక బల మేపనికి వచ్చు బలము లేనిధనంబు [10]బ్రాఁతి గాదు।
ధర్మంబు లేనియాస్థానమంతయు వృథ సాము నేరనిపోటు సరవి గాదు।
సవరణ[11] లేనివిశాలదుర్గం బేల గడ్డిదాణము[12] లేనిగడి[13] నశించు।
[14] లంకె లొకటికి నొకటి కీలాగు దెలియ।
వరుస దప్పక ధర యేలువాఁడె రాజు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౮॥

చెఱయుఁ గొల్లయు [15]లూటి సీమలో లేకుండ దండెత్తవలయు శాత్రవులమీఁద।
గడ్డియు దవసంబుఁ గడునీరు గల్గుచో టరసి పొందుగ విడియంగవలయుఁ।
గైకొన్న భూములఁ గాపుగాఁ బ్రాణంబు లొనరించి మఱియవ్వ లొత్తవలయు।
గజము గుఱ్ఱము బంటు గాసిఁ బొందకయుండ లలిఁ[16] బోరి పగర గెల్వంగవలయు।
బుద్ధిఁ బదరక యెప్పుడు భూవిభుండు।
మెల్లనే బాహుశౌర్యంబు మెఱయు టొప్పుఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౨౯॥

---

1 తఱి=సమయము, 2 ఎసఁగన్=వృద్ధిపొందునట్లు, 3 గగ్గోలు=కలఁత, 4 కదుమవలయు=తాఱ్కొనవలయు, 5 రేఁచుట=పురికొల్పుట, 6 రమణ=యుక్తితో, చక్కఁగా, 7 గరిమన్=గొప్పతనముతో, 8 ఆనాజ్ఞ=హద్దును ఆజ్ఞయు, 9 జడియున్=నశించు, 10 బ్రాఁతి=గౌరవార్హము, 11 సవరణ=తగినయేర్పాటులు చేయుట, 12 గడ్డిదాణము=గడ్డియును గుఱ్ఱపుదాణమును (సేకరించియుంచని) 13 గడి=దుర్గము, 14 లంకె=సంబంధము, 15 లూటి=కొల్లకొట్టుట, 16 లలిన్=చక్కఁగా.

తనకుఁగా మును జెడ్డజనులను రక్షించి యిల వేలు గోరినహితులఁ బ్రోచి ।
వడిఁ దోడు[1] నవసినవారిని మన్నించి బడిఁ[2] దిరిగినవారిఁ బ్రభులఁజేసి ।
మిగుల దూఱులు[3] వడ్డమిత్రులఁ బోషించి సరి [4]నర్థ మిచ్చినసఖుల మనిచి ।
యచట నుండి సహాయు లగువారి బ్రదికించి ప్రాఁతవారలకు సంపద లొసంగి ।
యెల్లవారలు జయపెట్ట నేలుచుండి ।
వినుతి కెక్కినయధిపుఁడు ఘనుఁడు దలఁపఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥౩౦॥

దయతోడ దీనునిదైన్యంబు వాపుట చెడినమానవుని రక్షించుకొనుట ।
పేదకు నర్థంబు పిలిచి తా నిచ్చుట[5] కడలేనియార్తునిఁ[6] గాఁచికొనుట ।
శరణు సొచ్చినవానిఁ జన విచ్చి మనుచుట యెదుటఁ బడ్డయనాథు నేలుకొనుట ।
చంపఁ దెచ్చినవాని చావు మాన్పించుట[7] యగతికుఁ డగురోగి నరసికొనుట ।
లింతకంటెనుఁ బుణ్యంబు లెందుఁగలవు ।
ధరణిపతులకు నరయ భూతలమునందుఁ ।
గలితలక్ష్మీశసర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౧ ॥

పతికి మాఱాడక పలుమాఱు నేడ్వక యలుగక మిగుల [8]గయ్యాళి గాక ।
తనుఁ దిట్టికొనక [9]కాంతాళించి గొణఁగక ముచ్చిలింపక పాపమునకుఁ జొరక ।
పొరుగింటి కేఁగక పరు నాత్మఁ దలఁపక [10]కుపిత గాక పరానుకూల గాక ।
[11]యదువదాఁపక మర్మ మవ్వలఁ జెప్పక బొంకక నిద్దురపోఁతు గాక ।
కాఁపురము సేయుకామిని గలిగెనేనిఁ ।
బలుకు లేఁటికిఁ బురుషునిభాగ్యమహిమ ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౨ ।

---

1 నవసిన=కృశించిన, 2 బడి=వెంబడి, 3 దూఱులు=తిట్లు, 4 అర్థము=ధనము, 5 కడలేని=దిక్కులేని, 6 ఆర్తుఁడు=పీడింపఁబడినవాఁడు, 7 అగతికుఁడు=గతిలేనివాఁడు, 8 గయ్యాళి=ధిక్కరించి మాటాడునది, 9 కాంతాళించు=కోపించు, 10 కుపిత=కోపించినది, 11 అదువ=రహస్యము.

ప్రాణంబుతో [1]లంకెపాటుది తనసతి ధనఋణంబులలంకెతనయుఁ డరయ ।
సుఖదుఃఖములలంకె సారిదిఁ[2] దల్లియుఁ దండ్రి పాలికి[3] లంకెలు భ్రాత లెందు ।
భువి మానరక్షణమునకు లంకె మఱంది మెలఁత నొసఁగఁ[4] లంకె మేనమామ ।
మేలు మీఁదటిలంకె మిత్రవర్గం[5] బెల్ల హర్షంబునకు[6] లంకె యల్లుఁ డెపుడు ।
వారివారికిఁ దగినట్టివరుస దెలిసి ।
యరయవలయును యజమానుఁ డైనవాఁడు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౩ ॥

ఇహము సాధించుట యిలఁ గీర్తివడయుట సర్వంబు దెలియుట చదువుకొనుట ।
యనుభవించుటభోగమఖిలపూజ్యుండౌట [7]నిధులుమెట్టుట[8] కార్యనిపుణుఁడౌట ।
యర్థమార్జించుట యధికుతో సఖుఁడౌట నుతి కెక్క బ్రతుకుట [9]చతురుఁడౌట ।
పుత్రులఁ గాంచుట పుణ్యంబు సేయుట [10]మురహరుఁ గొలుచుట ముక్తిగనుట ।
యిట్లు మెఱయనినరుజన్మ మేమిభ్రాంతి[11] ।
సజ్జనులు నేర్తు రీమంచిసరవిఁ దిరుగఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౪ ॥

శక్తికిఁ దగనిదుర్జనము[12] సేయఁగరాదు చదువక తర్కింపఁ జనదు సభల ।
నేనుంగుతో వల దేలాట[13] మాడంగ [14]నెనయనిబాంధవం బెపుడు వలవ ।
దాయంబు[15] లేనివ్యయము సేయఁ జెల్లదు [16]సోపద్రవపుభూమి నుండఁజనదు ।
గడుసరిలోభిని నడుగుట గష్టంబు దైవంబుమీఁదఁ గ్రోధంబు సెల్ల ।
దెంతమాత్రంబు దనశక్తి యంతమాత్ర ।
మరసి యొనరించు నాతండె యర్హుఁ డెందుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౫ ॥

---

1 లంకెపాటుది=విడువని బంధము కలది, 2 సారిదిఁ=క్రమముగా, 3 పాలికిఁ=భాగమునకు, 4 ఒసఁగగ—మాతృక, 5 వర్గము=సమూహము, 6 హర్షము=సంతోషము, 7 నిధులు=సంపదగల చోటులు, 8 మెట్టు=త్రొక్కు, 9 చతురుఁడు=నేర్పరి, 10 మురహరుఁడు=విష్ణువు, 11 భ్రాంతి=మానార్హము, 12 దుర్జనము=చెడ్డసాహసము, 13 ఏలాటము=చెరలాటము, 14 ఎనయని=పొందికలేని, 15 ఆయంబు=వచ్చుబడి, 16 స+ఉపద్రవము=కష్టముతోఁగూడినది,

ఇల [1]నేటిదరిద్రుమాని కెప్పుడుఁ జలనంబు నరనాథుపొరుగిల్లు నమ్మరాదు।
పాముతో నటుపొందు పాటింపఁగా రాదు దుర్జనసంగతి మాఱుముట్టుఁ।
గడఁగి దయ్యముతోడికాఁపురం బది గీడు మహిఁ దొంగతోఁ గొల్వు మరణ
మొదవుఁ।
బరికింప నోడపై బ్రదుకు సందేహంబు ఘనునితో సరసంబు గాదు జరప।
నరసి [2]కానివి వర్జించి యైనపనుల।
నరుఁడు వర్ధిల్లవలయు నున్నతి వహించి।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౬ ॥

ఏలికతోడుపా టేమియైనను మేలు దనయంత నున్న వచ్చినది మేలు।
సజ్జనగోష్ఠి[3] నెచ్చట నిల్చినను మేలు పరఁగ నందఱితోడు బ్రదుకు మేలు।
నిజమాడ నెవ్వరు నిందించినను మేలు వినయంబు గలుగుజీవనము మేలు।
ధరమీఁద నిహపరార్థము[4] చరించినమేలు చిరపుణ్య మెంత చేసినను మేలు।
దుష్టబుద్ధులు మెలఁగెడిత్రోవ వలదు।
[5] నియతవర్తన మెలఁగెడు నేర్పరులకు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౭ ॥

మాసటీనికిని[6] మైమఱవరా దెప్పుడు నలయంగఁ గూడదు యాచకునకు।
వేగులవానికి[7] వేసట[8] చెల్లదు జోగికిఁ [9]గాణాచిచోటు వలదు।
వెలిజాతివానికి[10] పేరు వారన లేదు [11]వెట్టివానికి గూలి వేఁడఁదగదు।
జాజరకానికి[12] సంకోచపడరాదు మొగమోట దూతకుఁ దగవు గాదు।
తగిలి తమతమవర్తనఁ దగినపాటి।
నేర్చినట్లను బ్రదుకుట నీతి యెపుడు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౮ ॥

---

1 ఏటిదరి=ఏటిగట్టు, 2 కానివి=కూడనివి, 3 గోష్ఠి=సభ, 4 అర్థము=కొఱకు, 5 నియత=ఏర్పడియుండునట్టి, 6 మాసటీనికి=మల్లునకు, 7 వేగులవాడు=చారుఁడు, 8 వేసట=విసువు, 9 కాణాచి=చిరకాలవాసస్థలము, 10 వెలిజాతివాఁడు=మాలవాఁడు, 11 వెట్టివాఁడు=బానిస, 12 జాజరకాఁడు=వేషముకట్టియాడువాఁడు.

తనభక్తి నిజమైన దైవంబు మెచ్చును మన సొక్కటైనను మలయు [1]సుఖము।
మాట మంచిది యైన మగువలు [2]వలతురు సాహసి యైన నుత్సాహ మొనరు।
బుద్ధి శాశ్వత మైన భువియెల్ల నేలును బ్రదుకనేర్చినను శుభంబు లొదవు।
సరి [3]ఈవి గలిగిన జగమెల్ల వశ మౌను నుద్యోగపరుఁ డైన నొదవు ధనము।
చతురుఁ డగువాని కెవ్వఁడు జగములోనఁ।
జంచరింపక† మెలఁగిన సకలజయము।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౩౯ ॥

నడుమంత్రమా[4] యిది నరులయీకర్మంబు నేఁటిదా జగము వర్ణించిచూడఁ।
నెంచంగ వశములా యేండ్లెవ్వరికి నైన[5] నుడిగెనా జన్మంబు లొల్ల మనిన।
సాలీనిపోఁగులా సంసారపాశంబు లల్పమా బ్రహ్మాండ మరసి తెలియ।
నీటిపైవ్రాఁతలా నీరజాసనువ్రాఁత లెఱుఁగెనా తత్త్వంబు[7] నింతలోన।
నెంతవారికిఁ దెలియంగ నెట్లు వచ్చు।
నీప్రభావంబు లన్నియు నీక కాక।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౪౦ ॥

మాంధాత[8]గొనిపోఁడుమహిచేర్చెఁడైననుగొనిపోఁడురారాజు[9] కొలుచు[10]గొన్ని।
నలుఁడు గొంపోవఁడు నవరత్న మొకటైన శిబిగొనిపోఁ డొక్క[11]చిన్నమైనఁ।
గొనిపోఁడు[12]ఖచరుండుగోవునొక్కటినైనవస్త్రంబుగొనుచుఁబోవఁడుయయాతి।
గుఱ్ఱమొక్కటినైనఁ గొనిపోఁడు [13]నహుషుండు గజముఁ గొంపోవఁడొక్కటిని [సగరుఁ[14]।
డింక నేరికి [15]సతము లౌ నెల్లసిరులు।
దా నొనర్చినధర్మంబె దక్కుఁగాక।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౪౧ ॥

---

1 మలయుఁ=వ్యాపించును, 2 వలతురు=కామింతురు, 3 ఈవి=దానము, 4 నడుమంత్రము=నడుమపుట్టినది, 5 ఏండ్లెవ్వరికైనను—(మాతృక) గణభంగము, 6 సాలీఁడు=సాలెవాఁడు, 7 తత్త్వంబు=పరమాత్మ స్వరూపము, 8 మాంధాత=కృతయుగమున నొకరాజు, 9 రారాజు=దుర్యోధనుఁడు, 10 కొలుచు=ధాన్యపు పొట్టు, 11 చిన్నము=చిన్న మెత్తు బంగారము, 12 ఖచరుండు=గంధర్వుఁడు (జీమూతవాహనుఁడు,) 13 నహుషుండు=సురరాజ్యము పాలించిన యొక రాజు, 14 సగరుఁడు=సూర్యవంశచక్రవర్తి, 15 సతములు=శాశ్వతములు. † సంచలింపక=యనియుండఁదగు.

సుఖదుఃఖముల నుబ్బుస్రుక్కులఁ[1] బొరలక [2]వనధికై వడి నుండువాఁడు యోగి।
పంచేంద్రియముల పాల్పడి చలియింపక గగనంబువలె నుండుఘనుఁడు యోగి।
యజ్ఞానరహితుఁడై యంధకారముఁ బాసి యాదిత్యువలె నుండునతఁడు యోగి।
పరిపూర్ణుఁడై యుండి భావింపఁ జోద్యమై పవనునివలె నుండుబలుఁడు యోగి।
బహువిధంబుల నీపాదభక్తి గలిగి।
చెదరకుండినయతఁడ పో సిద్ధయోగి।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౪౨ ॥

అత్యలసత యెందు నంటనీయదు సిరి గుణము లన్నిటిఁ బాపుఁ గోపబుద్ధి।
పిసినిఁడితనం[3] బది పిమ్మటఁ దిట్టించుఁ గడునహంకారంబు కష్టపఱచు।
ముదిమి యెవ్వరికైన ముందు దోఁచఁగనీదు బాల్య ముద్దండతఁ[4] బ్రబలఁజేయు।
ధనకాంక్ష మిక్కిలి దయతోడఁ బెడఁబాపుఁ జలము కార్యవిచారసరణిఁ జెఱచు।
ఘనులు దలపోసి యిటువంటిగతులు మాని।
బ్రదుకుదురు దాము సన్మార్గపథమునందుఁ[5]।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౪౩ ॥

తగిలి[6] తాఁ జేసినధర్మంబు తలఁగాచు దైవంబుఁ గొలిచినఁ దన్ను మనుపు।
జితకాముని[7] తపంబు శీఘ్రమే ఫలియించు సత్య మెక్కడనైన జయము చూపుఁ।
ప్రియవాక్య మందఱఁ బెనచిచుట్టముఁ జేయుమఱితన్నుఁ బొగడించు మంచితనము।
కడిగండ[8] మఱఁగించుఁ గలితాన్నదానంబు జపము పాతకముల [9]సడలఁజేయు।
నెఱిఁగి నడచిన సిద్ధించు నిహముఁ బరము।
సులభ మిన్నింట నినుఁ గొల్చుసుజనులకును।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౪౪ ॥

1 స్రుక్కులు=వాఁడుటలు, 2 వనధి=సముద్రము, 3 పిసినిఁడితనంబు=లోభము, 4 ఉద్దండత=తీవ్రమార్గము, 5 పథము=మార్గము, 6 తగిలి=ఆసవడి, 7 జితకాముఁడు=కోరికలు జయించినవాఁడు, 8 కడిగండము=భోజనములేని కష్టము, 9 సడలఁగా=వదలునట్లుగా.

బహుపుణ్యుఁ డగువానిబ్రదుకది మంచిది మనసు గెల్చినవానిమహిమ మేలు।
జ్ఞానంబుగలవానిజన్మంబు సఫలంబు దప్పఁ జెప్పనివానితగవు[1] లెస్స।
సమబుద్ధి గలవానిచరిత్రంబు సమ్మతి [2]యుపమరి యగువానియునికి బాగు।
వావి[3] గల్గినవానివర్తన శుభమిచ్చు మే లెఱింగినవానిమెచ్చు మెచ్చు।
భువికి నిటువంటిమనుజుండు భూషణంబు।
గలుగు నీకృప నీరీతి ఘనుల కెపుడు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౪౭॥

చాడికాఁ డగువాఁడు [5]సటలెల్ల బోధించు నందున కొఱలపై నలుగవలదు।
పాతకుం డగువాఁడు పరులను దూషించు వెఱ్ఱియై తా నవి వినఁగవలదు।
వెడదొంగ యగువాఁడు విత్తంబు లీవచ్చు బ్రమసి యాసల నవి పట్టఁదగదు।
మాయావి[6] యగువాఁడు మందుమంత్రము నేర్పు మఱచి తప్పియు నవి మరుగ
కర్తయగువాఁడు కపటులగతులు దెలిసి। [వలదు।
యేమఱక రాజ్య మెప్పుడు నేలవలయుఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటి సంకాశ వేంకటేశ॥ ౪౮॥

మోపరి[7] యెంతైన మోవ వేసారఁడు సారిది నాదాయమె చూచుఁగాని।
మహి గృహస్థుం డలమటలకు[8] నోడఁడు[9] సాలవ[10] కేపనికైనఁ జొచ్చుఁగాని।
[11] కాలారి నరుఁడు సుఖంబులు గోరఁడు పరువుచే మే [12]నలవఱచుఁ గాని।
యాటమటీఁ[13] డెప్పుడు నవ్వులు దెగి తీయు [14]సుసరాన దిద్దక [15]జుణుఁగుఁగాని।
కడఁగి వీరల కీయోజ[16] కర్మవశము।
కర్మములు నిన్నుఁ గొలిచినఁ గాని తెగవు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౪౯॥

1 తగవు=న్యాయము, 2 ఉపమరి=ఉపాయశాలి, 3 వావి=బంధుమర్యాద, 4 చాడికాఁడు=కొండెములు చెప్పువాఁడు, 5 సటలు=మోసములు, 6 మాయావి=మాయలు పన్నువాఁడు, 7 మోపరి=మోయువాఁడు, 8 అలమట=కష్టము, 9 ఓడఁడు=భయపడఁడు, 10 సాలవక=మైమఱవక, 11 కాలారి=దరిద్రుఁడగు గొప్పవాఁడు, 12 అలవఱచుక=అలవాటు పడునట్లుగాఁ జేయును, 13 ఆటమటీఁడు=మోసగాఁడు, 14 సుసరానక=శీఘ్రముగా, 15 జుణుఁగుక=వెనుదీయును, 16 ఓజ=విధము.

ఒకఁడు దాఁచినయర్థ మొక్కఁడు భుజియించు నొకసతిమగఁడు వేఱొక తెకగును।
గాయంబు నిలువదు కడు బ్రహ్మకైనను జాయఁ గొన్నాళ్లది జవ్వనంబు।
సదివినచదువులు సరి శరీరముతోనె తలఁపులు [1]మఱచినందనుక నుండుఁ।
గులము దారిద్ర్యంబు గొంచెంబుగాఁ జేయు వలపు వేసటయైన వదలి విఱుగు।
నేల భ్రమయంగ నెవ్వరి కిది నిజమ్ము।
తెలఁగి మిముఁ గొల్చువారిది చెడనిపదవి।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౮ ॥

శత్రులమాటలు [2]సత మని నమ్మక కాంతలకును గుట్టు గానీక।
సమయగాండ్రకు[3]మఱి చనవు చెల్లింపక [4]తోఁడుఁబోతుల నిల్లు ద్రొక్కనీక।
ఘనతరద్రోహుఁ గొల్వునకు రానీయక మొదల[5] వంచకునకు[6] మొగము గాక।
పిఱికిఁ బోట్లాటకుఁ [7]బెనపెట్టుకొని తేక [8]దొరయనిహీనునితోడ నగక।
వదల [9]కెచ్చరియుం డెడువాఁడు రాజు।
జగతి వర్ధిల్లు నిట్టివిచారపరుఁడు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౯ ॥

మానంబె యెక్కుడు మఱియుఁ బ్రాణముకంటెఁ దనకీర్తి యెక్కుడు ధనముకంటె।
సాహసం[10]బెక్కుడు సాము సేయుటకంటెఁ బంత మెక్కుడు ప్రతాపంబుకంటె।
నీలలో [11]నుదారత్వ మెక్కుడు సిరికంటె [12]బీర మెక్కుడు దనబిరుదుకంటె।
సమరంబె[13] యెక్కుడు సంధిమాటలకంటె ధైర్య మెక్కుడు [14]దొరతనముకంటె।
వెలయు నిటువంటిగుణములవీరవరుఁడు।
గలుఁడు వేయింటి కొక్కండు [15]గడమ లేదు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౮౦ ॥

---

1 మఱచినందనుక=మఱచునంతదాఁక, 2 సతము=శాశ్వతము, 3 గాండ్లకును జనవు—మాతృక, (గణభంగము) 4 తోడుఁబోఁతు=నిధులుద్రవ్వెడు దొంగ, 5 మొదలి=మూలధనము విషయములో, 6 వంచకుఁడు=మోసగాఁడు, 7 పెనపెట్టుకొని=జగడము పెట్టుకొని, 8 దొరయని=సమానముకాని, 9 ఎచ్చరి=జాగ్రత్తపడి, 10 సాహసము=తెగువ, 11 ఉదారత్వము=దానగుణము, 12 బీరము=శౌర్యము, 13 సమరము=యుద్ధము, 14 దొరతనము=ఏలుఁబడి, 15 కడమ=తక్కువ.

నయకోవిదులు[1] దప్ప నడచిరేనియు వారివరుస[2] గా దది కర్మవశము గాని।
ధనికులు భోగించఁ దలఁచఁజాలమి వారిబాగు గా దది జన్మఫలముగాని।
పుణ్యులు పాపంబుపొంతఁ బోయిన వారిగతులు గా వవి దైవికములు[3] గాని।
సుజనులు లోకనిష్ఠురు లైన నది వారిజాడ గా [4]దుత్పాతసరణిగాని[5]।
యెఱిఁగి నడవంగ వారలయిచ్ఛ గాదు।
ధర్మదేవత మెలఁగుచందంబుగాని।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౫౧॥

చెలులు[6]సంగడి నున్నఁ జిత్తంబు చలియించుఁ గనకంబుఁ బొడఁగన్నఁ గడఁగు నాస।
సురియఁ[7] జేఁబట్టిన శూరత్వములు [8]రేఁగు నీచవర్తను పొందు[9] నింద గొలుపు।
ఏలికతో [10]మేల మెప్పుడు విషమించుఁ బడుచుతో నవ్విన భంగపఱచు।
సభలోను జొచ్చిన [11]సడియెల్లఁ [12]బైకొను విటులఁ గూడినను వివేక మెడయు[13]।
నెఱిఁగి యిన్నియు [14]వర్జించి యేకతమున[15]।
సిన్నుఁ దలపోయునాతండు నిపుణుఁ డండ్రు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౫౨॥

కొన్నిభూముల నెండ కొన్నిభూములఁ జలి యొక్కచో నీమేలు వేఱొకనికీడు।
వెలయుఁ జుక్కలు[16] రేయి వేగుఁ బ్రొద్దున[17] మాయుఁ గొంతకాలము కల్మి కొంతలేమి।
కప్పుమేఘము మింటఁ[18] గడపట బయలౌను [19]జవ్వనంబగు మేను [20]జడిసి ముదియుఁ।
గాయలై యున్నవే కడపటఁ బండ్లౌను గడుహీను లధికులై కానుపింతు।
రెంచిచూచిన వెనుకముం దిటుల నుండుఁ।
[21] గలఁగ వలవదు సహజంబు కాలగతులు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౫౩॥

---

1 కోవిదులు=పండితులు, 2 వరుస=రీతి, 3 దైవికములు=దైవముచే నేర్పఱుపఁబడినవి 4 ఉత్పాతము=అరిష్టము సూచించు ధూమకేతువు మొదలగునవి, 5 సరణి=విధము, 6 సంగడి=స్నేహము, 7 సురియ=చురకత్తి, 8 రేఁగు=విజృంభించును, 9 పొందు=చేరిక, సహవాసము, 10 మేలము=పరిహాసము, 11 సడి=నింద, 12 పైకొనున్=తనమీఁదికి వచ్చును, 13 ఎడయున్=తొలఁగిపోవును, 14 వర్జించి=విడిచి, 15 ఏకతమునన్=ఒంటరిగా, 16 చుక్కలు=నక్షత్రములు 17 వేగుఁబ్రొద్దున=ఉదయసమయమున, 18 మింటన్=ఆకాశమునందు, 19 జవ్వనము=యౌవనము, 20 జడిసి=చెడి, 21 కలఁగన్=కలఁతచెంద.

భుజియించినప్పుడే పోవు నాహారముల్ పూసినగంధంబు పొల్లు రాలుఁ।
గట్టినప్పుడెమాయుఘనవస్త్రచయములు[1]ముడిచినప్పుడెవాడు[1]ముడిఁగివిరులు[3]।
గలసినప్పుడె పీడఁ గాంతలతోఁదమి[4] తొడిగిన ప్రేఁగులై[5] తోఁచుసొమ్ము।
లెక్కిడఁ గడు నలయించు[6] వాహనములు [7]వసము గానిధనంబు వట్టితోడుసు[8]।
గలుగనేర్చునె నిత్యసౌఖ్యంబు లిందు।
నిన్నుఁ గొలిచినసుఖములు నిలుచుఁగాక।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౫౪ ॥

తన [9]కాప్తు లగువారి దండ[10] నున్నఁగఁదగు నధికశూరులదండ లంపఁదగును।
మతిధనాఢ్యులకును[11] [12]మణివంబు లీఁదగు హితుల వాకిలిఁ గావ నిడఁగఁదగును।
ఘనకార్యపరుల దుర్గములఁ[13] బెట్టఁగఁదగు నిపుణుల [14]నుడిగల నిలుపఁదగును।
సముచితజ్ఞుల[15] ప్రాయసము వ్రాయఁ దనఁదగు మాయావులఁ దలార్లఁ జేయఁ [దగును।
మఱచి యల్పులఁ దా నమ్మి [16]మనుపవలదు।
[17] గరిమ ధరనెల్ల నేలెడుఘనున కెపుడు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౫౫ ॥

ఏనుగులా. వెంత యిలమావటీఁ డెంత [18]తిమిరంబుబలి మెంత దీప మెంత।
ఘనసముద్రం బెంత కర్ణధారకుఁ[19] డెంత బహుకాననం[20] బెంత [21]పరశు వెంత।
పాతెమసీ రెంత పర్వతం బది యెంత హరుఁడెంత [22]మృదులపుష్పాస్త్ర[23]మెంత।
భీకరఫణి[24]యెంత [25]వాకట్టువే రెంత బహురాజ్య మెంత భూపాలుఁ డెంత।
యెప్పటికి దొడ్డ[26] గొంచెంబు లెంచరాదు।
నడచు నిటువంటి వెల్ల నీనాటకములు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౫౬ ॥

---

1 చయములు=సమూహములు, 2 ముడిఁగి=ముడుచుకొని, 3 విరులు=పూవులు, 4 తమి=ఆస, 5 ప్రేఁగులు=బరువులు, 6 అలయించుట=ఆయాసపెట్టును, 7 వసము=వ్యయమున కుపయోగించునట్లు తనవశము, 8 తోడుసు=సంబంధము, 9 ఆప్తులు=కావలసినవారు, 10 దండట=సమీపమున, 11 ఆఢ్యుల్=పూజ్యులు, 12 మణివము=అధికారము, 13 దుర్గములు=కోటలు, 14 ఉడిగలు=సేవలు, 15 ప్రాయసము=వ్రాఁత, 16 మనుపట=కాపాడ, 17 గరిమ=గొప్పతనము 18 తిమిరము=చీకటి, 19 కర్ణధారకుఁడు=ఓడనడపువాఁడు, 20 కాననము=అడవి, 21 పరశువు=గండ్రగొడ్డలి, 22 మృదుల=మెత్తని, 23 పుష్పాస్త్రము=పువ్వుబాణము, 24 ఫణి=పాము 25 వాకట్టు=నోరుబంధించుట, 26 దొడ్డ=గొప్ప.

సరసులు[1] పంతముల్[2] సభలోన నాడరు పీఁగరు[3] రణమున వీరవరులు।
కలఁగ రేపట్టున[4] ఘనవివేకులు మదిఁ దప్పరు నియతి[5] యుత్తములు పనులఁ।
దలఁపరు పాపముల్ ధన్యులు గలనైన [6]నలయ రాచారంబునందు బుధులు।
నిందింప రొరులను నిపుణులు వాకిచ్చి తలఁపరు పరులకాంతల సుజనులు।
వదల రెప్పుడు దమయిలువరుసగుణము।
వసుధ వీరలు నీప్రభావంబుకతన[7]।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేఁకటేశ॥ ౪౭॥

పే లెన్ని పుట్టినఁ బెద్దగా బ్రదుకవు చీమలు వొడమి నశించి పోవు।
చెదలు పుట్టలువెట్టి శీఘ్రమె యడఁగును మిడుతలు వైశమే[8] మించి మడియు[9]।
నీఁగలు వడి మూఁగు నీడేఱ[10] వెంతైన నల్లులు జనియించి నవసి పోవు।
దోమలుద్భవమంది త్రోడనే పొలియును[11]గణుఁదుర్లు[12]తుట్టెలు గట్టి సమయుఁ।
బరఁగ నీరీతి దుర్జనుల్ ప్రబలులైనఁ।
బరులఁ బీడించి చెడుదురు పాపములను।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౪౮॥ [నొకటి।

మలసి[13]యేఁ శేఁటఁ బల్మఱునుఁ[14] గూసలఁ బెట్టుఁ గంటిమా ధరఁ బిల్లికదుపు[15]
పాము గ్రుడ్లం బెట్టుఁబదియు నిర్వదియును బ్రదికెనా భూమిపైఁ బొఁజు[16]లగుచుఁ।
బులులు పిల్లల నీను బొసఁగ నాల్గును నైదు నున్నవా మందలై యుర్వియందు।
[17]మకరంబు లెన్నైన మడుఁగులలోఁ బుట్టు నెగడెనా[18] గుంపులై నేలమీఁదఁ।
గ్రూరసంతతి వెలయునే కొంచెపడక[19]।
విరివిగా[20] ధర్మసంతతి వెలసినట్లు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౪౯॥

---

1 సరసులు=రసికులు, 2 పంతముల్=ప్రతిజ్ఞలు, 3 వీఁగరు=గర్వపడరు. 4 పట్టు=స్థితి, 5 నియతి=ఏర్పాటు, 6 అలయరు=విసుగుచెందరు, 7 కతన=కారణముగా, 8 వైశమే=శీఘ్రమే, 9 మడియు=చచ్చును, 10 ఈడేఱు=బ్రదుకు, 11 పొలియును=చచ్చును, 12 కణుఁదుర్లు=కడుఁదురీఁగలు, 13 మలసి=వ్యాపించి, 14 పల్మఱును=మాటిమాటికిని, 15 కదుపు=గుంపు, 16 పోఁజులు=బారులు, 17 మకరంబులు=మొసళ్లు, 18 నెగడు=అతిశయించు, 19 కొంచెపడు=తక్కువగు, 20 విరివి=అధికము.

పెంచంగఁ బెరిగెనా పృథివిపైఁ గొండలు వి త్తిరా[1] యడవులు వివిధగతులఁ ।
గాలువల్ వెట్టిరా ఘనసముద్రములకు నేతంబు లెత్తిరా యేఱులకును ।
మేఁతలు పెట్టిరా మృగముల కెందైన మఱియీఁత నేర్పిరా మత్స్యములకుఁ ।
బెండ్లిండ్లు సేసిరా బెరయఁ బక్షులకును బూసిరా వాసన పుష్పములకు ।
నెవ్వ రెవ్వరిఁ బోషించి రెంచిచూడఁ ।
దలఁప నీ దైనరక్షకత్వమునఁ గాక ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౦ ॥

అధమునిమొఱ యైన నాలకించుట యొప్పు వినకున్న నానాజ్ఞ[2] విఫల మగును ।
మెట్టి చూచుట యొప్పు మితిలేనిరాజ్యంబు పోకున్న [3]నలజడిఁ బొందుచుండుఁ ।
దనసొమ్ము పలుమాఱు దలఁచి కన్గొను టొప్పుఁ గాకున్నఁ దెలియదు కలిమిలేమి ।
కలయు టొప్పును గులకాంతల వరుసతో మానినఁ బాపంబు తోనె కలుగు ।
మత్తుఁడై యున్నఁ గార్యంబు మట్టువడదు[4] ।
వలసి[5] యొల్లమి[6] సేయంగవలదు పతికిఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౧ ॥

పతి సేయుకార్యంబు భటులచేఁ గూడదు భటులకృత్యంబు భూపతికిఁ దగదు ।
మగనిస్వతంత్రంబు మగువకుఁ జెల్లదు మెలఁతవిధంబు పెన్మిటికి వలదు ।
మంత్రియున్నట్లు సామాన్యుఁడుండఁగరాదు సామాన్యగతి[7]నుండఁజనదుమంత్రి ।
కరణంబుతోఁ బగ కాఁపువానికిఁ గాదు కాఁపుతోఁ బగ గాదు కరణమునకు ।
నధికకృత్యంబు లధమున [8]కమర వెందు ।
నధమకృత్యంబు లధికున కమర వెందుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౨ ॥

---

1 వి త్తిరా=వి త్తనములుచల్లిరా, 2 ఆన+ఆజ్ఞ=హద్దునాజ్ఞయు, 3 అలజడి=ఆపద, 4 మట్టుపడు=కుదురుపడు, 5 వలసి=అక్కఱకలిగి, 6 ఒల్లమి=ఇష్టపడకుండుట, 7 గతి=విధము, 8 అమరవు=కుదరవు.

పడుగు రాడినమాట పాటియై ధరఁ జెల్లు నొక్క డాడినమాట యెక్క దెందు।
[1]నుఱకయుండినవాని కూరెల్ల నోపదు[2] నిజముముందఱఁ గల్ల నిలువ దెపుడు।
చేసినచింత డాఁచినను బుట్టకపోదు దేవతలకునైనఁ దీర దాస।
రాజు చేసినది ధర్మంబై ప్రవర్తిల్లుఁ గపటాత్ముతోఁ బొందు కడకుఁ గీడు।
పృథివి లోకులు మెచ్చంగ నడవవలయుఁ।
జలము సాధింపఁజెల్లదు సభలలోనఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౩ ॥

పరువంబు[3] మీఱినబహుపుష్పజాతులు పదను[4] దీసినయట్టిపరిమళంబు।
నలువదియేండ్ల[5] పై[6]నరసినవనితలు [7]పోఁతఁ జల్లాఱినభోజనంబు।
మిగులఁ బెక్కుదుకుల[8]మీఁదటివస్త్రంబు వెలయఁ దొంబదియేండ్ల వృద్ధగజము।
ప్రాఁతపంచారమై[9] పరఁగెడుగుఱ్ఱంబు వెసఁ గార మెడలినవీడెములును[10]।
ఘనుని కివియెల్ల భోగయోగ్యములు గావు।
(వరుస నెంచినపరిపాటి వారి కగును।)
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౪ ॥

నిర్మలు నొకధూర్తు[11] నిందించుఁగా కేమి త్రోవలఁ గూయదే తొఱ్ఱపులుఁగు[12]।
అధముండు సత్కవియండ నుండిన నేమి తొరలదే[13] విరులతోఁ దుంగపోఁచ।
కడఁగి యల్పుఁడు ఘనుఁ[14]గాఱించుఁగా కేమి కఱవదే యొకదోమ గంధగజము।
దొరతోడ నీచుండు దొడరఁ జూచిన నేమి ప్రాఁకదే బలుమేడ బల్లిపిల్ల।
యీడు గాకున్నపను లవి యేల యెంచ।
నందులకు నేమి తారతమ్యములు లేవె।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౫ ॥

---

1 ఉఱక=లక్ష్యపెట్టక, 2 ఓపదు=చాలదు, 3 పరువము=ప్రాయము, 4 పదను=శ్రమ, 5 పై=శిరముమొదలగునట్టియంగములలో, 6 నరసిన=తెల్లనైనవెంట్రుకలుగల, 7 పోఁత=తిరుఁగుఁబోత, 8 ఉదుకులమీఁదటి=ఉతికియుతికి చివికినట్టి, 9 పంచారమై=[illegible]సడలి 10 వీడెములు=తాంబూలములు, 11 ధూర్తు=దుర్జనుఁడు, 12 తొఱ్ఱపులుగు=[illegible]విధమగుపక్షి, 13 తొరలదే=కలసియుండదే, 14 కాఱించు=బాధించు.

దుష్టు సూర్యునిదెస దుమ్మెంత చల్లినఁ దనపైన పడుఁగాక దాని కేమి ।
కొండతోఁ దగరు[1] దీకొని యెంత దాఁకిన దల వ్రక్క లగుఁగాక దాని కేమి ।
మిడుతలు చిచ్చుపై వడి నెంత యెగసినఁ దామె [2]పొక్కుఁగాక దాని కేమి ।
వలఁబడ్డమీను[3] నెంతవడిఁ దాఁకఁ బొరలినఁ దనుఁ జుట్టుకొనుఁగాక దాని కేమి ।
యెదురు సత్త్వము[4] తనసత్త్వ మెఱుఁగలేక ।
పోరువాఁ డెందు నవివేకబుద్ధి యండ్రు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౬ ॥

చెలఁగి యొక్కనిఁ జెఱిచినవానిబ్రదుకును గ్రూరుఁడై బలిమిఁ జేకొన్న పెండ్లి ।
కల్లలు [5]పచరించి [6]గడియించినధనంబు దూఱులఁ[7] బడునట్టిదొరతనంబు ।
కపటవృత్తికిఁ జొచ్చి కైకొన్నరాజ్యంబు దయలేక యుండెడుతపసితపము ।
ఆసతోఁ గైకొన్నయట్టిసన్యాసంబు కపటాత్ముదేవాధికారవృత్తి ।
మనుప నెంతైన నేరదు మరలి మరలి ।
తొలఁగనియ్యకదుర్గతిఁ ద్రోచుఁగాని ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౭ ॥

ఎలమిఁ బతివ్రత నెవ్వండు గోరినఁ జెడ లంటునే నిప్పు సీమలోన ।
ఘనజితేంద్రియుని నేకాంత డగ్గఱినను గలఁగునే జలరాశి కప్పచేత ।
ధర్మవర్తకునిఁ[8] బాతకు లేమరించిన నేఱు నీద్రించునే యొందునైన ।
ధీరాత్ము నితరుండు తెమలించఁ[9] గడఁగిన గాలి యొక్కనిచేతఁ గట్టువడునె ।
యెందులను ధార్మికులకుఁ[10] గీ డేలకలుగు ।
నిజగుణంబులు బలిమిమై నిలుచుఁగాక ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౮ ॥

1 తగరు=పొట్టేలు, 2 పొక్కుడుఁ=కమలిపోవును, 3 మీను=చేప, 4 సత్త్వము=బలము, 5 పచరించి=కూర్చి, 6 గడియించు=సంపాదించు, 7 దూఱులఁ=నిందలను, 8 ధర్మవర్తనుని—అనియుండఁదగు, 9 తెమలింపఁ=కదలించుటకు, 10 ధార్మికులు=ధర్మమార్గమున వర్తించువారు.

పుచ్చకాయలు దిన్నఁ బోయెడిమంత్రంబు లిచ్చునే ఫలము లెం దేర్కైనఁ ।
గడప దాఁటఁగలేనిబడు గైనగుఱ్ఱంబు లెక్కునే ఫౌఁజుపై[1] నెందునైన ।
నాఁకలి యుడుపనియట్టియాహారంబు బలియించునే మేను [2]పటువుగాను ।
దగ విరజానది[3] దాఁటనిదేవర లొసఁగుదురే మోక్ష మూరకైన ।
ధరణి నన్నిటిసామర్థ్యా మరసిచూచి ।
బలువు గల వెల్లఁ జేపట్టి వెలయవలయుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౬౯ ॥

జీలువు[4] పెరిఁగిన [5]మాలెకంబము గాదు గొడ్డుఁ బెంచినఁ బాఁడిగోవు గాదు ।
ధరఁ బంచితం బెంత దచ్చిన నేయి గా దెండమావులును నీ ళ్లెపుడుఁగావు ।
పరగ నుల్కలు[6] నూఱు బండిమోఁకిలఁ గాదు కూర యెంతైనను కూడు గాదు।
ఎనుఁబోఁతు ఘనమైన నెద్దుతో సరి గాదు కడ నశుద్ధపువాఁగు గంగ గాదు।
తొండంబు గలిగిన దోమ యేనుఁగు గాదు కోడి కోవిల గాదు కూఁత లిడినఁ।
ప్రబలి చూపట్టినవి యెల్లఁ బనికిరావు ।
ధీరుఁ డగునాతఁ డొక్కండె వీరుఁ డరయఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౦ ॥

గోడపైసున్నంబు గోఁకినఁ బనికిరా దొడలిపై వాసన యూర్చరాదు ।
చేతఁబట్టినయట్టిజడ్డు లెక్కకు రాదు కోకఁ బెట్టినగంజి కూర్చ రాదు ।
విసనకఱ్ఱలవన్నె విడిచిన నిల్వదు బచ్చెనగచ్చు చొప్పడదు తివియ[7] ।
ముగ్గువెట్టినపిండి మొనసి యట్లకు రాదు మీసలపై తేనె మింగరాదు ।
చూడఁ జూపట్టుసిరులెల్ల జాబులగుచుఁ[8] ।
గొలఁది వెట్టినఁ దొంటిబాగులకు రావు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౧ ॥

1 ఫౌజు=సేనలోని గుఱ్ఱపు పంక్తి, 2 పటువు=దృఢము, 3 విరజానది=వైకుంఠమం దుండునది, 4 జీలువు=బొందు బెండు, 5 మాలెకంబము=హర్మ్యస్తంభము, 6 ఉల్క=మంటలేనికట్టెనిప్పు, 7 తివియక=లాగివేయుటకు, ఆకర్షించుటకు, 8 జాబులు=చలనములు,

కనకంబుఁ [1]బెం చొక్కగతిగాన భావించి కామంబుఁ గ్రోధంబుఁ గట్టిపెట్టి ।
తిట్టినతిట్టులు [2]దీవనల్గా విని యరిశత్రు మిత్రుఁగా నాత్మఁ దలఁచి ।
యట భూమి హేమపర్యంకంబుగాఁ[3] బండి భిక్షాన్నతృప్తిమైఁ బెంపు మిగిలి ।
కాషాయవస్త్రంబు కౌశేయముగఁ[4] గట్టి నిరతి బ్రహ్మధ్యాననిపుణుఁ డగుచు ।
నేకతమ్మున[5] మౌనియై యిలఁ జరించు ।
నతఁడు సన్యాసి యని యెంచ నర్హుఁ డగును ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౨ ॥

బలుమాలవాడలో బాపని ల్లుండునే నిర్దయులో నేల నిలుచుఁ గరుణ ।
కప్పకా కుందునఁ గల దని వింటిమే పిఱికివానికి నేల బిరుదు గలుగు ।
బొగ్గునఁ దైలంబు పుట్టంగనేర్చునే యిలమీఁద మోఁడు[6] సిగ్గేల తలఁచుఁ ।
[7]కెరలింప ఱాతికి గిలిగింత గలుగునే కఠినచిత్తుం డేల కరఁగనేర్చుఁ ।
గలరు మఱియిట్టివారలు కష్టజనులు ।
సరవిఁ దప్పింపవచ్చునే జన్మఫలము ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౩ ॥

గాడిద యెఱుఁగదు గంధంబువాసన లే దూరఁబందికి లీల కొంత ।
[8]వాడకోడికి నాదివారంబు వలవదు కోఁతికి మఱి తాళిగోణి[9] మేల ।
చిఱుతని కేఁటికి శీలవంతులయున్కి యె ద్దనుకులచవి యెఱుఁగలేదు ।
వరుసతోఁ గుక్క [10]దేవరబోన మెఱుఁగదు మొసలికిఁ బడిసెంబు మొదల లేదు ।
సహజమూఢులు నిటువంటిజాడవారె ।
వారిగుణములు దిద్దంగ వలవ దెపుడు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౪ ॥

---

1 పెంచు=పెంట, 2 దీవనలు=ఆశీర్వాదములు, 3 పర్యంకము=మంచము, 4 కౌశేయము=పట్టుబట్ట, 5 ఏకతమ్మునన్=ఒంటిగా, 6 మోఁడు=స్థాణువు, దిగంబరుఁడు. 7 కెరలింప=విజృంభింపఁజేయఁగా, 8 వాడ=ఇండ్లవరుస, 9 తాళి, గోణము=పతకము, గోచి, (జలతారుగోచి యని యర్థముండును) 10 దేవర బోనము=దేవతానివేదనాన్నము.

[1]పొలియించి దయ్యంబు పుణ్యంబు లెంచునే భయపడ్డవారలఁ బట్టుఁగాక ।
పాఱునే జేత[2] వెంబడి దంచనపుగుండు[3] తనసూటి దప్పక తాఁకుఁగాక ।
చిచ్చెంతఁ బోయిన సింగార మెంచునే తనగాలివైపున దాఁటుఁగాక ।
తొలుకరివానలు దొరతనం బెంచునే తగిలి బయట నున్నఁ దడుపుఁగాక ।
నీవు నెఱపినమహిమలే నిఖిలమెల్ల ।
నెట్లు గావలె నప్పటి కట్ల యుండుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౫ ॥

ముచ్చరించినవాఁడు మంచిమాటాడిన వెంగెమై[4] తోఁచును వెగటు వోవ ।
దపనమ్మికైనవాఁ డటు [5]మడ్డుపట్టిన మందుఁ లందురుగాని మనసుగొల్వ ।
దొడఁబాటుగానివాఁ డూరకే మ్రొక్కిన సందేహపడుఁగాని సహజ మెంచఁ ।
డనుమానమైనవాఁ డర్థంబు లిచ్చిన వళుకుగా[6] నెంచువిశ్వాసపడఁడు ।
ఏమి సేసినఁ గపటికి హితవు గాదు ।
మాఱుమలసినఁ[7] బనులెల్ల మట్టుపడును[8] ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౬ ॥

అపవాది[9] యగువాని నటు చంపవలవదు తా నోడుకల్లలే తన్నుఁ జెఱుచు ।
సర్వకంటకు[10] నెందు సాధింపవలవదు వసుధ వారలగోడు[11] వానిఁ జెఱుచుఁ ।
నతిమూర్ఖుఁ డగువాని నదలింపవలవదు తనలోనికోపమే తన్నుఁ జెఱుచుఁ ।
గడునహంకారిని గా దనవలవదు మేనిపై గర్వంబె మిగులఁ జెఱుచు ।
నిర్దయుం డగువాని నిందింపవలవదు చేయునిష్ఠూరమే చెఱుచుఁ దన్నుఁ ।
జెప్పవలవదు బుద్ధులు [12]చెనఁటులకును ।
సత్యవిదులకు ధర్మమే జయముగానఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౭ ॥

1 పొలియించు=చంపునట్టి, 2 జేత=జయించువాఁడు, 3 దంచనపుగుండు=ఫిరంగిగుండు, 4 వెంగెము=అశ్లీలమగుమాట (అసభ్యవచనము), 5 మడ్డు=(ఆహారముగల) పళ్ళెరము, 6 వళుకు=తగవు, 7 మాఱుమలసినణ=ఎదురుతిరిగినయెడల, 8 మట్టుపడును=చెడిపోవును, 9 అపవాది=అపవాదములుచెప్పెడువాఁడు, 10 సర్వకంటకుండు=అందఱకు విరోధి, 11 గోడు=దురవస్థ, 12 చెనఁటులు=మూర్ఖులు.

కామినీరతుల[1] లోకమువారు నమ్మరు పతితుల[2] విడుతురు బంధుజనులు ।
గుణవిహీనుల వివేకులు మెచ్చ రెంతైన వేడఁబోరర్థులు[3] విగతయశుల ।
హింసాపరులతోడ [4]నెనయరు సాధువుల్ పురుషార్థములపొంతఁ బోరు బుధులు।
విద్యారహితులను[5] విద్వాంసు లోరయరు నృపులు చేపట్టరు చపలమతుల ।
నుర్విమీఁదట నుత్తము లొక్కరాశి ।
యధము లొకరాశి యౌఁగాదె యరసి చూడఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౪౮ ॥

కోరి దవ్వులఁ జూడఁ గొండలు నున్నన చేరి డగ్గఱినను జెట్లు రాళ్లు ।
బూరుగు ఫలవేళఁ బుట్టించు నాశల నెక్కి కోసినఁ బండ్ల నెగయు[6] దూది ।
మిణుగురుఁబురువులు మెఱుఁగులై యుండును[7]గరఁచిచూచినను బంగారుగాదు।
కప్పచిప్పలు వెండికరణిఁ గాంతులు మించుఁ బుటము వెట్టించిన బూది[8] చిక్కు ।
నెదుటివారలసంపద లెన్నియైన ।
నడుగఁ బోయిన ఫలియించ వధములకును ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౪౯ ॥

అపవిత్ర మగునట్టియన్నంబు గొనుకంటె నడవిలోఁ దినుబలుసాకు లెస్స ।
హితశత్రువై [9]యెలయించుచుట్టముకంటెఁ [10]గైవసం బగుశునకంబు లెస్స ।
బహుదుర్గతులఁ ద్రోచుపరధనంబునకంటె న్యాయార్జితము [11]తార మైన లెస్స ।
యపకీర్తిభాజనం బగుభోగమునకంటెఁ జిత్తంబులో నాత్మచింత లెస్స ।
సజ్జనులు మెత్తు రిటువంటిసరవు[12] లెల్లఁ ।
దక్కినవి యెల్ల రుచు లగుఁ దామసులకుఁ[13] ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౫౦ ॥

---

1 కామినీరతులు=స్త్రీలయందే ఆసక్తిగలవారు, 2 పతితుల=ఆచారభ్రష్టుల, 3 అర్థులు=యాచకులు, 4 ఎనయరు=పొందియుండరు, 5 రహితులు=లేనివారు, 6 ఎగయుఁ=లేఁగును, 7 కరఁచి=కరఁగించి, 8 బూది=బూడిద, 9 ఎలయించు=ఆస కలిగించి యాకర్షించు, 10 కైవసము=వశము, 11 తారము=చిన్న వెండినాణెము, 12 సరవులు=క్రమములు, 13 తామసులు=మందమతులు.

భూమియే దేహంబు[1] పోలించి చూచిన రాజు ప్రాణంబు శౌర్యంబు శిరము ।
గడియించినధనంబు ఘనతరాయుష్యంబు మతి సత్ప్రధాని ధర్మంబు జోడు ।
కరచరణాదులు కరితురగంబులు ఘనవిచారము నీతి కరుణ దేవి ।
బలు పైనదుర్గముల్ పంచేంద్రియంబులు సరవిఁ జైతన్యంబు[2] సర్వబలము ।
కాలపురుషుండవై నీవు ఘటన మెఱసి ।
చేయుచుండుదు రాజ్యంబు చెలఁగి చెలఁగి ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౮౧ ॥

ఇచ్చకం బాడిన హిత మౌను విభునికి మఱి [3]దిసం తడచిన మనసు విఱుగు ।
నొడిగి వర్తించిన నోడఁబడి దయపుట్టు పంతంబు మెఱసినఁ బగలు రేఁగు ।
నోర్పుతోఁ గొలిచిన నొసఁగఁజూచుధనంబు లడుగఁగోరిన వేసటగును మిగుల।
తలఁపులో మెలఁగిన వెలయు సంతోషంబు లెరవెరవై[4] యున్న నెడయు భక్తి ।
మంత్రి యగువాఁడు కార్యక్రమమున నిట్లు ।
తెలిసి నడచిన శుభములు దేటపడును ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౮౨ ॥

అడుసు చేతులఁ దివియఁగవచ్చు నొకవేళ బలిసి యెండిన గడ్డపార వలయు ।
నాఁకటివేళ నేయన్నంబు రుచి యగుఁ దనిసెనే[5] నోకిలింతలు[6] గడంగుఁ ।
దఱితోడ విత్తినఁ దఱచుగాఁ బండుఁ జే నెప్పుడైన విత్తిన నీచపోవు[7] ।
బంటు నాయావేళ పనిగొనవలెఁ గాని యలవాటు దప్పిన నడిచిపడును[8] ।
వేళవేళలఁ గార్యముల్ వెలయఁజేయ ।
వలయు నొకయింత దప్పిన వశము గావు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౮౩ ॥

---

1 పోలించి=పోల్చి, 2 చైతన్యము=ప్రాణసంచారశక్తి, 3 దిసంతు=నింద, 4 ఎరవెరవు=మిక్కిలి క్రొత్తవారివలె నుండుట "సన్నెరవు సేయకుఁడీ కవులారఁ మ్రొక్కెదఁ" కేతన, 5 తనిసెనేఁ=తృప్తియైనచో, 6 ఓకిలింత=వాంతి, 7 ఈచపోవు=బలములేక వ్రేలాడుచుండు, 8 అడిచిపడు=తొందరపడు.

అడవిలోపలిరాజ్య మది యెల్లమనరాదు బలువృందు పైకొన్న బాధసేయుఁ ।
గ్రూరవర్తనునైనఁగూర్చి యేలుట దగుఁ [1]బగఱఁగూడినవాఁడు భయమొనర్చు।
గడి[2] నున్నవానితోఁ[3] దొడరుచుండుట యొప్పు నూరకుండిన నతం డొత్తఁజూచుఁ।
బలుమాఱు బంటులఁ బొజుఁ జూచుట మేలు గర్వాంతు రిటువలెఁగాక యున్న।
నృపుల కేమఱియుండుట నీతి గాదు ।
బహువిధంబుల నెచ్చరి బ్రదుకవలయుఁ ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౨ ॥

దానపాత్రుల కిచ్చుద్రవ్యంబు ఫలియించు విటుల కొసంగిన విఫల మగును ।
మంత్ర[4]పూతాగ్నిహోమము దన్ను రక్షించు బూడిదలో వేల్మి[5] పుణ్యమీదు ।
కాలోచితం బగుకర్మ మీడేఱించు వేళ దప్పిన సంధ్య [6]విధికి వెలితి[7] ।
యొరులకు నుపకార మొనరింప శుభ మిచ్చుఁ బరపీడ చేసిన నరక మొదవు ।
నెఱిఁగి చేసినధర్మంబు లెపుడు మనుపు ।
నెఱుక[8] మాలినకృత్యంబు లేమి బ్రాఁతి ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౭౩ ॥

హితబుద్ధి యడుగుమహీశుండు గలిగినఁ దెలిపి బోధించుమంత్రియునుఁ గలుగు।
వెఱ పేమియును లేనివీరుండు గలిగినఁ దగుపరివారంబుఁ దానె కలుగుఁ ।
బొందు[9] సేయఁగ నేర్చుపురుషుండు గలిగినఘనుఁడైనచెలికాఁడుఁ గలిగియుండు।
ఘనరసస్థితి యెఱింగినవాఁడు గలిగినఁ గడుమెచ్చఁ జెప్పెడుకవియుఁ గలఁడు ।
వేసరక[10] మంచివారిని వెదకవలయుఁ ।
దలఁచి చూచిన నివియెల్ల దైవఘటన ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటి సంకాశ వేంకటేశ ॥ ౭౪ ॥

---

1 పగఱ=శత్రువు, 2 గడి=దుర్గమున, 3 తొడరు=ఎదిరించు, 4 పూత=పవిత్రమైన, 5 వేల్మి=హోమముచేయుట, 6 విధి=శాస్త్రము, 7 వెలితి=బహిష్కారము (లోపము), 8 ఎఱుక=తెలివి, 9 పొందు=స్నేహము, 10 వేసరక=విసువుచెందక,

తొల్లి[1] పెట్టనిమేలు దొరలి యిప్పుడు రాదు కావలసినపనుల్ గాకపోవు।
చేసినకర్మంబు చెందక మానదు రాఁగలయర్థంబు రాకపోదు।
దైవసంకల్పంబు తప్ప దెంతైనను దనువికారంబులు దగులు[2] నెపుడు।
లోకధర్మమునకు [3]లోను గా మనరాదు తగినభోగంబులు తామె కలుగు।
[4]వేగిరించంగవలవదు విమలమతికి।
సకలమున కోర్చియుండిన సౌఖ్య మొదవుఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౮౭ ॥

నిక్కంబువలె నుండు నింద్యసంసారంబు మొలచినయ ట్లుండు మంచిసిరులు[5]
కాయంబు [6]దక్కినగతినుండుఁదలపోయఁ దనది యైనట్లుండు నొనరి గృహము
సతము[7] లైనట్లుండు సరసాన్నపానముల్ పాయనియ ట్లుండు బాంధవంబు
లమరినట్లుండుదు రటఁ బుత్రపౌత్రులు చేఁ జిక్కిన ట్లుండుఁ జిత్త మెపుడు।
నింద్రజాలంబొ స్వప్నంబొ యిదియు నొక్క।
సిద్ధవిద్యయొ కంటి నీచేఁతలెల్లఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౮౮ ॥

ధరలోన నావులు తమదూడలకు నెల్లఁ బెట్టెనా వాములు[8] ప్రియముతోడ।
బొక్కలు ద్రవ్విచ్చిపోయెనా నక్కలు తమపిల్లలకు నిరంతరము నుండఁ।
దలఁచి దప్పికి నీళ్లు ద్రావఁ గూనలకును గట్టెనా చెఱువులు కప్ప లెల్లఁ।
బ్రియముతో రతి సల్పి బిడ్డలఁ గను మని చెప్పెనా సింహంబు శిశువులకును।
వట్టిభ్రమతలఁ దమపుత్రవర్గమునకుఁ।
దల్లిదండ్రులు దలఁతురు ధనము గూర్పఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౮౯ ॥

1 తొల్లి=పూర్వజన్మమున, 2 తగులుఁ=కూడ వచ్చుచుండును, 3 లోను, కాము=వశము, కానేరము, 4 వేగిరించ=తొందరపడ, 5 మించి, సిరులు=పూర్ణమైన, సంపదలు, 6 దక్కినగతి=(శాశ్వతముగాఁదనకె) లభించినట్లు, 7 సతములు=శాశ్వతములు 8 వాములు=గడ్డి మోపులు,

ముదిమి తీఁగలువాఱి ముంచినకైవడి కడుమేన నరములు గానుపించుఁ ।
దనమేను గనుఁగొని తానె నవ్వెడుక్రియ మీసలు గడ్డంబు మిగుల నరయుఁ[1]।
బంచేంద్రియములకుఁ బరఁగ నోడితి నని వెన్ను చూపినపోల్కి వీఁపు వంగు।
నుప్పతిల్లినమద ముబ్బు దీసినరీతి నేర్పడు బుడుపులై[2] యెమ్ము[3] లెల్ల ।
నిట్టిజరచేతఁ[4] జిక్కియు [5]నెడ్డెనరుఁడు ।
మనసు దనియక భోగించు మనసుపెట్టి ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౯౦ ॥

కల్పవృక్షము నెంచి కలివిచెట్టెంచుట తర మెఱుంగనివారితగవు గాక ।
కావేరినది నెంచి కాలువ లెంచుట పురుషులయవివేకబుద్ధి గాక ।
కౌస్తుభమణి నెంచి కాచంబు[6] నెంచుట జడులయజ్ఞానంపుసరవి గాక ।
మందరాచల మెంచి మఱితిప్ప లెంచుట [7]తప్పుఁ దెలిసినవారితగవు గాక ।
ఘనుల నల్పుల నీరీతిఁ గలయఁ గూర్చి ।
పలుకుచుండెడివారలభ్రాంతిగాక ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౯౧ ॥

సత్సంప్రదాయుఁడై శాస్త్రపారీణుఁడై[8] యాగమజ్ఞుఁ[9] డైనయతఁడు గురుఁడు।
పరమదయాళుఁడై పాపనిర్ముక్తుఁడై యాచారవంతుఁ డౌనతఁడు గురుఁడు ।
భూరిసుజ్ఞానియై బోధింప శక్తుఁడై యతిశాంతచిత్తుఁ డౌనతఁడు గురుఁడు ।
కడుఁ దపోనిష్ఠుఁడై ఘనమంత్రసిద్ధుఁడై [10]యధ్యాత్మవేత్తయౌనతఁడు గురుఁడు।
తెలిసియిటువంటిగురుఁ జేరి వెలయవలయు।
సుజను లగువార లీడేఱఁ జూచిరేని ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౯౨ ॥

---

1 నరయుఁ=నరసిపోవును, 2 బుడుపులు=కిణములు 3 ఎమ్ములు=ఎముకలు, 4 జర=ముసలితనము, 5 ఎడ్డె=మూఢుఁడైన, 6 కాచంబు=గాజు, 7 తప్పుఁదెలియు=పొరఁబాటుగా గ్రహించు, 8 పారీణుఁడు=గట్టుచేరినవాఁడు, పూర్ణముగాఁ జదివినవాఁడు, 9 ఆగమజ్ఞుఁడు=దేవపూజావిధానశాస్త్రమును దెలిసినవాఁడు, 10 అధ్యాత్మము=తత్త్వజ్ఞానము.

అర్థంబు దేహంబు నాచార్యుసా మ్మని [1]యానాజ్ఞ దప్పక యాస్థ గలిగి।
తగినశుశ్రూషకుఁ దను వలవడఁ జేసి మతి గల్గి యేప్రొద్దు మఱవు విడిచి।
యుపదేశ మిచ్చిన ట్లూహలఁ దలపోసి యాహారనిద్రల కాసపడక।
వేసర కాత్మలో విశ్వాస మెడలక[2] హరిభక్తి గురుభక్తి నధికుఁ డగుచు।
నున్నయాతండె శిష్యుఁ డీయుర్విమీఁద।
బరఁగు శుభమూర్తి యతిలోకపావనుండు[3]।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౯౩ ॥

దైవంబు గురుఁడును ధరఁ గల రని నమ్మి తలపోసి మనుట యుత్తమమతంబు।
కలదు వేదము ముక్తి గలదు పుణ్యుల కని మఱి భక్తిసేయుటే మంచిమతము।
యజ్ఞాదికర్మంబు లఖిలప్రపంచంబు సత్యంబు లనుట నిశ్చలమతంబు।
హరిమాయచేఁ జిక్కఁ డాతండె సర్వజ్ఞుఁ డని భజియించుట యాదిమతము।
చదివి తెలిసినపెద్దలసమ్ముఖమున।
నెఱుఁగువారికి సఫల మా నీమతంబు।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౯౪ ॥

ఉచితకార్యంబు రా జొకమఱి వినకున్న మఱియుఁ జెప్ప గఁదగు మాన్యునకును
దగ [4]వెంచ కేలిక తన్నుఁ గోపించిన నెగ్గు పట్టఁగరాదు హితున కెపుడు।
తనవిభుం డొకకానిపని తప్పి చేసిన సమరఁ జేయఁగవలె నాప్తునకును।
మఱచినయధిపతి మనసులోపనులెల్ల నెచ్చరించఁగవలె నిష్టునకును।
సచివునకుఁ[5] బోదు[6] పతి కెన్నిచందములను।
హితవు గోరక నీతి ననేకగతులఁ।
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ॥ ౯౫ ॥

---

1 ఆనాజ్ఞ=ఆజ్ఞ(గ్రామ్యము, ఆన+ఆజ్ఞ,) 2 ఎడలు=వదలు, 3 అతిలోకపావనుఁడు=మిక్కిలీ పవిత్రమైనవాఁడు, 4 తగవు=న్యాయ్యము, 5 సచివుఁడు=మంత్రి, 6 పోదు=తీరదు.

ఆఁకలి [1]వహమాని నై యుండనిచ్చునే పిండియైననుఁ దినిపించుఁగాక ।
శీతోష్ణములు కడుసిగ్గుతో నిల్పునే ప్రేమఁ గంబళము గప్పించుఁగాక ।
సరసఁ గామము బ్రహ్మచర్యంబు నిల్పునే పొంచి యొక్కతెఁ దగిలించుఁగాక ।
కోరి యాసలు మంచిగుణములు నేర్పునే పాపచర్యకు[2] నొడంబఱచుఁగాక ।
యెంతవారికిఁ బంతంబు లెట్లు జరుగు ।
మీఱు శర ణని బ్రదుకుటే మిగుల నేర్పు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౯౬ ॥

కుశలుఁ డై ప్రతిమఁ జేకొని [3]తీర్చునగుఁగాని తనరూపు చక్క దిద్దంగరాదు ।
మగువల వలపించ మందు గలదు గాని మఱిదుర్గుణము మాన్ప మందు లేదు ।
క్రొత్తగా నొకజన్మ మెత్తంగఁదగుఁగాని మహిఁ బూర్వదేహంబు మగిడిరాదు ।
కొలుచులు[4] కృషి చేసి కూర్చఁబన్నడుఁగాని భుజియించినవి గాదెఁ బోయరాదు ।
దైవకృత్యంబు లివి యేల తప్పనిచ్చు ।
నుఱిక లోకులు భ్రాంతి సేయుదురుగాక ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౯౭ ॥

సరకులు గొనవచ్చు సాధించి తేవచ్చుఁ గోరి సుజ్ఞానంబు గొనఁగరాదు ।
తపము సేయఁగవచ్చు ధనము చేకొనవచ్చు భువి నగ్రజన్ముఁడై పుట్టరాదు ।
కాశికిఁ బోవచ్చుఁ గ్రమ్మఱ రావచ్చుఁ దెలిసి సుషుమ్న[5] భేదింపరాదు ।
మౌని గావచ్చు నేమములు చూపఁగవచ్చుఁ బాఱెడుమనసు నిల్పంగరాదు ।
నేర్పు లేగతి నెవ్వరు నేర్చిరైన ।
సరవితో బ్రహ్మవేత్తలసరికి రారు ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౯౮ ॥

---

1 వహమాని=శాంతుఁడు. 2 చర్య=నడవడి. 3 తీర్చు=చక్కదిద్దు. 4 కొలుచు=ధాన్యపుఁబొట్టు, 5 సుషుమ్న=శరీరములో నొకనాడి.

కాంచనపాదముల్ గజ్జెలు నందియల్ గడుమించుమొలఁ జంద్రకావిదట్టి[1] ।
పీతాంబరము మీఁద బిల్లలమొలనూళ్లు బిగియించి కట్టినపెనుకటారి[2] ।
వరదానకరము నుజ్జ్వలకటిహస్తంబు పటుశంఖచక్రోరుబాహుయుగము ।
నొఱపైన[3]నాభియు నుదరబంధ మురంబు నలవేలుమంగతో హారములును ।
శిరసు మకుటంబుఁ[4] దిరుమణి[5] చిత్రమకర ।
కుండలంబులు[6] గలమిమ్ముఁ గోరి తలఁతుఁ ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౯౯ ॥

మాధవగోవిందమధుసూదనాచ్యుతవామనప్రద్యుమ్నవాసుదేవ ।
కృష్ణదామోదర కేశవశ్రీధరహరివిష్ణుపురుషోత్తమానిరుద్ధ ।
సంకర్షణాధోక్షజత్రివిక్రమపద్మనాభజనార్దననారసింహ ।
శౌరిహృషీకేశనారాయణోపేంద్రతాలాంక[7]ముఖనామ తాళ్లపాక ।
యన్నమాచార్యసుతతిమ్మయాహ్వయుండఁ ।
బ్రణుతి చేసితిఁ జేకొమ్ము పద్యశతము ।
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ ।
విమలరవికోటిసంకాశ వేంకటేశ ॥ ౧౦౦ ॥

శ్రీకృష్ణార్పణమస్తు ॥ మంగళమహా శ్రీ శ్రీ శ్రీఁ జేయుణ ॥

నీతిశతకము సమాప్తము.

---

1 చంద్రకావిదట్టి=సిందూరవర్ణపుదట్టి, 2 కటారి=కత్తి, 3 ఒఱపైన=సుందరమైన, 4 మకుటము=కిరీటము, 5 తిరుమణి=నొసటనుంచుకొనుధవళమృత్తిక, 6 మకరకుండలములు=మొసలిరూపముగలపోగులు, 7 తాలాంకుఁడు=బలరాముఁడు,

శ్రీరస్తు

శ్రీమతే రామానుజాయ నమః

# శ్రీవేంకటేశోదాహరణము.

శ్రీతిరువేంగళనాథదేవునికిఁ దాళ్లపాకయన్నమాచార్యుల కొమారుండు
పెదతిరుమలాచార్యులు విన్నపముచేసిన యుదాహరణ.

ఉ. శ్రీకరుణాకరుం[1] డగుచు జీవుల తీవులఁ బ్రోచి కాచుచుం ।
గైకొని లోకముల్ మనిపి కర్తయు భర్తయు నై మునుల్ సురా ।
నీకము[2] లోకముం బొగడ[3] నీరజజాతునితాత[4] యైన [5]సు ।
శ్లోకుఁడు వేంకటేశ్వరుఁడు చూడఁగ నొప్పెడు బ్రహ్మ మింతకున్ ॥ ౧ ॥

కళిక

మఱియు [6]నెఱుకల కెల్ల [7]నెల్లగుమహితహితజనకల్పభూజము ।
మెఱపు లొఱపులుఁ[8] జెలఁగు వెలుఁగుల మించుమించుల[9] మొదలితేజము ।
మఱుఁగు వెడలని [10]చిలువచెలువము మాయఁ జేయుమహానుభావుఁడు ।
జడధినడుమను [11]దెరువు విరివిగ జరపి పఱపినదేవదేవుఁడు ।
కరము లురలఁగ[12] బాణుప్రాణము గాఁచి యేఁచిననాఁటినేర్పరి ।
సొరిదిబిరుదులయసురవిసరము[13] స్రుక్కఁ[14] ద్రొక్కినవేల్పుఁదీర్పరి ।
పడగ లడరెడుశయ్య నెయ్యపుభామఁ బ్రేమ రమించుచెలువుఁడు ।
[15]జడికి గొడుగుగఁ గేల[16] శైలముచాటు పీటికిఁ[17] జేయుబలువుఁడు[18] ॥ ౨ ॥

ఉత్కళిక

దురితవిరహిత[19]గురుఁడు వేదపు । శరధి[20] నురుతరశాస్త్రవాదపు ।
నగము సుగుణపుగుణముఁ [21]జుట్టుచు । పొగడఁదగుసత్వమునఁ[22] బట్టుచుఁ ।
గెరలి[23] తరువఁగ[24] నరుదు మీఱఁగ । సురలదొరలకు నోరు లూరఁగ ।
నలిది పొడమినయమృతసారము । [25]నందవనితానందపూరము[26] ॥ 3 ।

---

1 ఆకరుఁడు=స్థానమగువాఁడు, 2 అనీకము=సమూహము, 3 నీరజజాతుఁడు=బ్రహ్మ 4 తాత=తండ్రి. తాతుఁడని యుండఁదగు, 5 సుశ్లోకుఁడు=చక్కని పొగడ్తగలవాఁడు, 6 ఎఱుక=జ్ఞానము, 7 ఎల్ల=హద్దు, 8 ఒఱపులు=అందములు, 9 మించులు=కాంతులు, 10 చిలువ=పాము, 11 తెరువు=దారి, 12 ఉరలన్=రాలఁగా, 13 విసరము=సమూహము, 14 స్రుక్కు=చెడు, 15 జడి=వాన, 16 కేలు=చేయి, 17 పీటికి=స్థానమునకు, 81 బలువుఁడు=బలియుఁడు, 19 విరహిత=లేని, 20 శరధి=సముద్రము, 21 గుణము=అల్లెత్రాడు, 22 సత్వము=బలము, సత్త్వగుణము, 23 కెరలి=విజృంభించి, 24 తరువఁగ=చిలుకఁగా, 25 నందవనిత=యశోద, 26 పూరము=ప్రవాహము.

ఉ. ఏటికి వేల్పులార [1]చదలేటికిఁ బోయెద రిందు రండు కో ।
నేటికి వచ్చుఁ దీర్థచయ[2] మేఁబదిలక్షలతోడఁ గూడుము ।
కోక్కటియు నంచుఁ బల్కుమునికోటులమాటలు నేర్చి కీరముల్ ।
[3]చాటుతటాటవి [4]న్నటన సల్పెడువేంకటభర్తఁ గొల్చెదన్ ॥ ౪ ॥

క ళి క

మఱియు నెఱిఁగినబుధుల[5]మనసు [6]లెనసినవాని ।
మెఱుఁగులకు గుఱి యైనమేను పూనినవాని ।
గొల్లెతల నెల్లెడలఁ గూడిమాడినవాని ।
[7]మల్లులను విల్లు నటు మట్టి కొట్టినవానిఁ ।
జక్రమున నక్రమును[8] జడియు[9] నడిచినవాని ।
శుక్రుఁ డొకవక్రగతి[10] చూపఁ జోఁపినవాని[11] ।
వీరుఁ డగుకౌరవుని పీడనాడినవాని ।
శూరుఁ డగుసీరితో[12] జోడు గూడినవాని ॥ ౫ ॥

ఉ త్క ళి క

మేడెములు[13] గూడుకొని । వాడలను దాడిగొని[14] ।
యుట్టులనుఁ జట్టులను[15] । [16]దెట్టెలుగఁ గొట్టి చని ।
యాటలనుఁ బాటలను । జోటులను[17] మాటుకొని[18] ।
కలసి మెలసినవానిఁ । దులసి వలసినవాని[19] ॥ ౬ ॥

---

1 చదలేటికి=ఆకాశ గంగకు, 2 చయము=సమూహము, 3 చాటు=చక్కఁగాఁ దెలుపు, 4 తట అటవిన్=తటప్రదేశమునందలి యడవియందు, 5 బుధులు=జ్ఞానులు, 6 ఎనయు=పొందు, 7 మల్లులు=జెట్టులు, 8 నక్రము=మొసలి, 9 చడియు=చచ్చు, 10 వక్రగతి=వంకరదారి, 11 జోఁపు=తొలఁగించు, 12 సీరి=బలరాముఁడు, 13 మేడెములు=గుంపులు, 14 దాడిగొను=దండెత్తు, 15 చట్టులు=కుండచట్లు, 16 తెట్టెలు=పేర్పులు=వరుసలు, 17 జోటులు=వనితలు, 18 మాటుకొను=తగులువడు, 19 'వలచినవాని' యని యుండును.

ఉ. తీఱు నఘంబులెల్ల నిలుఁ దీర్ఘయము వచ్చినయంత సంపదల్ ।
మీఱు సుఖంబు గూరు[1] మతి మిక్కుటమై [2]శ్రుతివీథిఁ దూఱు వే ।
నూఱులుఁ జెప్పనేల [3]సుమనోవిభుచేఁ దిరువేంకటేశుచేఁ ।
జూఱలుగా[4] వరంబు లిలఁ జొప్పడఁ గొందము రండు మానవుల్ ॥ ౭ ॥

క ళి క

మఱియు వఱలు[5] సుజనభజన మానలేనివానిచేత ।
వెఱపు మఱపు లేక జోక[6] విడువ కడరువానిచేత ।
శ్రుతులగతుల నడుమ నుడువఁ జొక్కి[7] చిక్కువానిచేత ।
[8] యతులమతులఁ జెలఁగి మెలఁగు నట్టిగుట్టువానిచేత[9] ।
సగముమెగముచాయ[10] దాయఁ[11] జదియ[12] [13]నడుచువానిచేతఁ ।
బొగులుమగువ[14] వలువ[15] లొలువఁ[16] బ్రోచి కాచువానిచేత ।
ఱాతినాతిఁ[17] జేసి వాసి[18] ఱట్టు[19] పెట్టువానిచేత ।
వాతజాతుఁ[20] బనులఁ గొనుచు వసుధ నెసఁగువానిచేత ॥ ౮ ॥

ఉ త్క ళి క

పురము[21] [22]లెఱియుశర మనంగఁ । బరగి దురము[23] పురికొనంగఁ[24] ।
బగతు లగల [25]మిగులఁ గొట్టి । [26]నగజమగఁడు పొగడునట్టి ।
గెలుపు నిలుపు తలఁపు లెంచి । బలము చలము కలిమి మించి ।
జనుల మనుపుఘనునిచేత । [27]వనజతనుజజనకుచేత ॥ ౯ ॥

---

1 కూరుఁ=కలుగును, 2 శ్రుతి=వేదము 3 సుమనోవిభుఁడు=దేవతలకు భర్త, 4 చూఱలుగాఁ=కొల్లలుగా, 5 వఱలు=ఒప్పు, 6 జోక=ఉత్సాహము, 7 చొక్కి=మత్తెక్కి, 8 యతులు=సన్న్యాసులు, 9 గుట్టు=రహస్యము, 10 సగముమెగము చాయఁ=నరసింహమూర్తి రూపుతో, 11 దాయ=శత్రువు 12 చదియఁ=చప్పటగా నగునట్లు, 13 అడుచు=కొట్టు, 14 పొగులు మగువ=దుఃఖించునట్టి స్త్రీ (ద్రౌపది), 15 వలువలు=గుడ్డలు, 16 ఒలువ=విడిపింపఁగా, 17 ఱాతినాతి=రాయిగానుండిన స్త్రీ (అహల్య) 18 వాసి=గౌరవము, 19 ఱట్టు=దూఱు, 20 వాతజాతుఁ=హనుమంతుని.(వాతజాతఁ అని మాతృక), 21 పురములు=త్రిపురములు (త్రిపురసంహారకాలమున శివునకు విష్ణువు బాణాగ్రముగా నుండెను,) 22 ఎఱియు=కాల్చు 23 దురము=యుద్ధము 24 పురికొను=ఉత్సహించు 25 అగలఁ=చీలిపోవునట్లు, 26 నగజ=పార్వతి, 27 వనజతనుజుఁడు=తామరలోఁ బుట్టినవాఁడు—బ్రహ్మ.

ఉ. [1]భావజుతండ్రియై [2]కుసుమబాణునిమామమఱందియై [3]చకో ।
రావలి[4]మిత్రుఁ గన్నతనియల్లుఁడునై జలరాశి[5] నాత్మమా ।
యా[6]వటపత్రశయ్య నఖిలాబ్జభవాండపుగ్రుడ్లఁ[7]బెట్టునం ।
చై[8] విలసిల్లువేంకటవిహారునకై[9] [10]నుతులే నొనర్చెదన్ ॥ ౧౦ ॥

క ళి క

మఱియును [11]గొఱగలపుడమికి [12]నొడికపుమగఁడై నెగడెడునఖిలేశునకై ।
కఱకటి[13]మెఱయ సృగాలునిఁ[14] గాలునిఁ గనుఁగొనఁ[15] బనిచినవిజితాశునకై[16] ।
కన్నుల వెన్నెల యెండయు మెండుగఁ గాయఁగఁ జేయఁగఁ గలవిష్ణునకై ।
జన్నము[17] లెన్నఁడు చదువులపదవుల[18]సరణులఁ దిరిగెడువర్ధిష్ణునకై[19] ।
జగములమగఁటిమిఁ[20] గావఁగఁ బ్రోవఁగఁ జాలినయేలిక[21] యగుమూర్తికినై ।
తగులమి[22] మిగులఁ [23]బ్రపన్నులసన్నిధిఁ దరలక[24] మరఁగినవరకీర్తికినై ।
నరులకు సురలకు ముంగిటఁ [25]జెంగట నమ్మినసొమ్మగు [26]నగధీరునకై ।
యురమున[27]సిరి గడుఁ జెలఁగఁగ మెలఁగెడునున్నతసన్నుతమణిహారునకై ॥౧౧॥

ఉ త్క ళి క

ధారుణిభారనివారణ[28] కలకై । శోర[29]విహారవిచార మనెడికై ।
తవమున[30]జవమున[31] బవిరి[32] తిరుగుకై । దువు[33] గొని వివిధసవిధ[34]దానవ[35]కై ।
[36]కసరుధిర[37]సలిల మెసఁగ విసరికై । వసముగ[38] సురవిసరము[39] నేలినకై ।
లాసనివాససతీ[40]వంద్యునకై । [41]హాసనమున్నతబుధనంద్యునకై ॥ ౧౨ ॥

---

1 భావజుఁడు=మన్మథుఁడు, 2 కుసుమబాణునిమామ=చంద్రుఁడు, 3 చకోరములు=వెన్నెలపులుఁగులు, 4 ఆవలి=సమూహము, 5 జలరాశి=సముద్రము, 6 వటపత్రము=మఱ్ఱియాకు, 7 అఖిలాబ్జభవాండపుగ్రుడ్లు=సమస్తమైన, బ్రహ్మాండములు, అనుగ్రుడ్డులను, 8 అంచ=హంస, 9 వేంకటవిహారుఁడు=వేంకటమను పర్వతమున విహరించువాఁడు, 10 నుతులు=స్తోత్రములు, 11 గొఱగలు=యతులు. 12 ఒడికము=మనోజ్ఞము, 13 కఱకటి=బాధ, 14 సృగాలుఁడు=నక్కను, కాలుఁడు=యముఁడు, 15 పనిచిన=పంపినట్టి, 16 విజితాశుఁడు=దిక్కుల జయించినవాఁడు, 17 జన్నములు=యజ్ఞములు, 18 పదవులు=స్థానములు, 19 వర్ధిష్ణువు=వృద్ధినొందువాఁడు, 20 మగఁటిమి=శౌర్యము, 21 ఏలిక=ప్రభువు, 22 తగులమి=సంబంధము, 23 ప్రపన్నులు=తన్నెయాశ్రయించినవారు, 24 తరలు=చలియించు, 25 చెంగటన్=దగ్గఱ, 26 నగము=కొండ, 27 ఉరము=ఱొమ్ము, 28 నివారణము=పోఁగొట్టుట, 29 కైశోర=బాల్యమునఁజేయు, 30 కైతవము=వ్యాజము, మిష, 31 జవమున=వేగముగా, 32 బవరి=గుండ్రము 33 కైదువు=ఆయుధము (చక్రము) 34 సవిధ=సమీపమందలి, 35 దానవులు=రాక్షసులు, 36 కైకస=శవసంబంధమైన. 37 రుధిరము=నెత్తురు, 38 కైవసము=స్వాధీనము, 39 విసరము=సమూహము, 40 సతి=దాక్షాయణి. శివునిభార్య, 41 హాసము=నవ్వు.

ఉ. కొండలవంటిసంపదలు [1]కొండని వేగమె [2]చాగ మిచ్చుచో
గండరగండఁడై [3] పసిఁడికంబమునం [4]బడగ నెత్తి యుల్లస
[5]త్కుండలిమండలాధిపతిగో[6]త్రవిచిత్రనివాససౌఖ్యముల్
దండిగఁ గాంచువేల్పువలనన్[7] సుఖ మందెద మెల్లకాలమున్ ॥ ౧౩ ॥

క ళి క

మఱియు గుఱు తగుగుణసుమణులు[8] గలపతివలన ।
[9] మఱుఁగు మొఱఁగులు[10] లేనిమానవులగతివలన[11] ।
[12]గురువరుని[13]గతసుతులఁ గూర్చుశూరునివలనఁ ।
[14]పురహరునిపగతుఁ[15] దెగఁ [16]బోరుధీరునివలనఁ ।
కమలమునఁ దనయుఁ గనుగరుడవాహనువలన ।
[17]నమితహితయువతితతినవ్యమోహనువలన ।
[18]నలువనెల[19] వవల ధ్రువునకు నొసఁగుహరివలనఁ ।
[20]కలువచెలిచెలియలిని గలయుబిత్తరివలన[21] ॥ ౧౪ ॥

ఉ త్క ళి క

[22]తెఱఁగు లెఱుఁగనిబండి[23] ।
విఱిగి యొఱఁగఁగఁ జెండి[24] ।
[25]యుద్దిమద్దుల[26] వ్రాల్చి ।
గ్రుద్ది యెద్దులఁ[27]గూల్చి ।
[28]ఘాతఁ బూతనఁ దీర్చి[29] ।
చేత నేతులు గూర్చి ।
యున్న వెన్నునివలన ।
నున్నతోన్నతువలన ॥ ౧౫ ॥

---

1 కొండని=తీసికొండని, 2 చాగము=దానము, 3 గండరగండఁడు=శూరులకెల్ల శూరుఁడు 4 పడగ=ధ్వజము 5 కుండలిమండలాధిపతి=శేషుఁడు (సర్పరాష్ట్రమునకధిపుఁడు) 6 గోత్రము=కొండ (శైవశైలము) 7 వేల్పు=దేవత 8 మణులు=రత్నములు, 9 మఱుగు=దాఁపఱికము 10 మొఱఁగులు=మోసములు 11 గతివలన=దిక్కగువానివలన 12 గురువరుని=సాందీపుని 13 గత=పోయిన 14 పురహరుఁడు=ఈశ్వరుఁడు 15 పగతుఁడు=శత్రువు 16 పోరు=యుద్ధముచేయు 17 నమిత=నమస్కరించిన 18 నలువ=బ్రహ్మ 19 నెలవు=చోటు (సత్యలోకము) 20 కలువచెలిచెలియలు=లక్ష్మి (చంద్రునితోఁబుట్టు) 21 బిత్తరి=శృంగారచేష్టల నేర్పుగల పురుషుఁడు 22 తెఱఁగులు=(యుద్ధక్రీడావిహార) భేదములు 23 బండి=శకటాసురుని 24 చెండి=నఱికి 25 ఉద్ది=జత 26 మద్దుల=మద్దిమ్రాఁకుల రూపముతో నుండిన రాక్షసుల 27 ఎద్దు=వృషభాసురుని 28 ఘాత=దెబ్బచే 29 తీర్చి=చంపి.

ఉ. [1]మానిసిదిండ్లమొత్తు[2]నెఱమంటలపిల్లల[3]క త్తి[4] వేల్పుపెఱ
బోనపుముద్ద[5] నిద్దముల[6]పొల్పు [7]దొలంకెడుసంకు[8] గల్గు న
వ్వానికి వానికి న్నతభవానికి [9]వేంకటశైలశృంగస
న్మానికి [10]భక్త[11]సంపదభిమానికి[12] నే శరణంచు మ్రొక్కెదన్ ॥ ౧౬ ॥

కళిక

మఱియు నెఱయుమంత్రతంత్రమర్మధర్మకీలకునకు[13] ।
జిఱుతయుఱుత[14]భక్తిశక్తిఁ జెలఁగి మెలఁగుపాలకునకు ।
[15]సోమధామమనోత్న రత్నసుకరమకరకుండలునకు[16] ।
[17]సామ[18]భూమగానమాన[19]సక్తభక్తమండలునకు ।
బంతి[20] [21]గొంతితనుజుననుజుబండి నుండుమాధవునకు ।
[22]జంతయింతిగంధ మంది చక్క నొక్కభూధవునకు ।
[23]రాజితాజి[24]కుంభి[25]కుంభరక్తసిక్త[26][27]భీకరునకు[28] ।
భోజరాజపుత్రిమైత్రిఁ [29]బొదలి మెదలుశ్రీకరునకు ॥ ౧౭ ॥

ఉత్కళిక

[30]భువన[31]సువనఫలము లలమి[32] । [33]జవనపవనబలముకలిమి[34] ।
[35]యెదలుపొదల మఱఁగి [36]తిరిగి । [37]చదలతుదల కరిగి పెరిగి ।
రేపుమాపు మించి పొంచి । రూపు చూపి సంచరించు ।
యోగరాగకీరమునకు[38] । యాగభాగసారమునకు ॥ ౧౮ ॥

---

1 మానిసిదిండ్లు=రాక్షసులు, 2 ఎఱ=ఎఱ్ఱనైన 3 పిల్లల =(జ్వాలల) చిన్న శిఖలుగల 4 కత్తి=చక్రము లేక నందకము 5 వేల్పుపెఱబోనపుముద్ద=దేవతలకుఁ బెద్దయాహారపుముద్ద (యగు చంద్రుని) యొక్క 6 నిద్దముల=స్నిగ్ధ (నునుపైన) కాంతులయొక్క 7 తొలంకు=చల్లు 8 సంకు=శంఖము 9 నతభవానికి=నమస్కరించిన పార్వతిగలవానికి 10 భక్తి=భక్తులనెడు 11 సంపత్=సంపదయే 12 అభిమాని=ఆత్మగౌరవముగాఁదలచువాఁడు 13 కీలకుఁడు=మర్మముగలవాఁడు 14 ఉఱుత=ఉడుత 15 సోమధామము=చంద్రునివంటి కాంతి 16 కుండలములు=పోగులు 17 సామము=ఒకవేదము 18 భూమ=అధికమైన 19 మాన=ప్రమాణమునందు 20 బంతి=వరుస 21 గొంతి=కుంతీదేవి 22 జంతయింతి=నేర్పుగలస్త్రీ (కుబ్జ) 23 రాజిత=ప్రకాశించిన 24 ఆజి=యుద్ధము 25 కుంభి=ఏనుఁగు 26 సిక్తము=తడిసినది 27 భీ=భయముతోఁ గూడిన 28 కరునకు=చేయిగలవానికి 29 పొదలి=వృద్ధిపొంది, సంతోషించి 30 భువన=లోకములను, నీళ్ళు 31 సువన=జన్మింపఁజేయుట, మంచి యడవిలోఁ బుట్టిన 32 అలమి=పుచ్చుకొని 33 జవన=వడిగల, పవన=గాలియొక్క, ప్రాణాయామమునఁ బ్రాణవాయువు జయించుటయందు 34 కలిమి=సంపద, ఆధిక్యము 35 ఎదలు=హృదయములు, షట్చక్రములు 36 మఱగి=పరిచితమై 37 చదలు=ఆకాశము, సమాధిలోఁ గనుగొను చిదాకాశము 38 కీరము=చిలుక, రాజయోగమునను శృంగారమునను మెలఁగెడు పరమాత్మ.

ఉ. కోరి పదాఱువే లయినకొమ్మల[1] నెమ్మదిఁ బెండ్లియాడియుఁ
ధారుణి[2] బ్రహ్మచారి నని తప్పక పల్కి పరీక్షితుఁ[3] మహో
దారతఁ[4] బ్రాణ మెత్తుచుఁ బ్రతాపము మీఱఁగఁ బ్రోచుమోహనా
కారునియందు వేంకటశిఖామణియందు[5] మనంబు నిల్పెదన్ ॥ ౧౯ ॥

క ళి క

మఱియు [6]శోభిగుణాభిమానియందుఁ[7] ।
దఱి [8]నాభిజనుతాభిధానియందు[9] ।
[10]శతపత్రసమనేత్రశౌరియందుఁ ।
దతచిత్రతరగోత్ర[11]ధారియందు ।
[12]శతకోటిశతకోటిసారియందుఁ ।
[13]గ్రతువాటి[14]రిపుధాటికారియందు ।
[15]భుజగేంద్రఘనసాంద్ర[16]భుజునియందు ।
[17]రజనీంద్రరుంద్రగోత్రజునియందు[18] ॥ ౨౦ ॥

ఉ త్క ళి క

భువియుఁ బవనంబు[19] । [20]దివియు భువనంబు[21]।
రుచులు[22] నచరంబు । [23]ఖచరనిచయంబు ।
[24]నలరుబలుసొంపు । గలుగుచెలువంపు ।
[25]ధరణిధరునందుఁ । బరమగురునందు । ౨౧ ॥

---

1 కొమ్మలు=స్త్రీలు 2 ధారుణి=భూమి 3 పరీక్షిత్తు=చంద్రవంశపురాజు 4 ఉదారతన్=గొప్పదనముతో 5 శిఖామణి=శ్రేష్ఠమైనది (తలమీఁద ధరించు మణివంటిది) 6 శోభి=ప్రకాశించు 7 అభిమాన=గౌరవము 8 నాభిజ=బ్రహ్మచే 9 అభిధానము=పేరు 10 శతపత్రము=తామర 11 గోత్రము=కొండ 12 శతకోటి=వజ్రాయుధము 13 క్రతువాటి=యజ్ఞభూమి 14 రిపు=శత్రువులమీఁద 15 భుజగము=పాము 16 సాంద్ర=దట్టమైన 17 రజనీంద్ర=రాత్రిప్రభువు-చంద్రుఁడు 18 గోత్రజుని=వంశములోఁ బుట్టినవాని 19 పవనము=గాలి 20 దివి=స్వర్గము (ఆకసము) 21 భువనము=నీరు 22 రుచులు=కాంతులు 23 ఖచరులు=ఆకాశమునసంచరించువారు (దేవతలు) 24 అలరు=ఒప్పు 25 ధరణీధరుఁడు=భూమినిధరించినవాఁడు - (ఎత్తినవాఁడు)

ఉ. [1]వాలినసిప్రభావములు వర్ణనసేయఁగ రావు కీలికిన్[2] ।
శూలికిఁ[3] దమ్మిచూలికిని[4] సోలికి[5] నున్నసురాలికిం [6]బ్రభా ।
మాలికి నాకు నెన్న వసమా యసమానగుణాఢ్య ధన్యగో ।
పాలకబాలకా[7] నిగమభాషణకీలక[8] వేంకటేశ్వరా ॥ ౨౨॥

కళిక

మఱియుఁ దలఁ చగుసిరు[9] లమరుల కొసఁగెడుదాత[10] ।
[11]కలుషవిఱిసెఱి[12] విడుచు ఘనజనకజామాత[13] ।
వెక్కసపురక్కసుల వేఁచి[14] కాఁచినవాఁడ[15] ।
[16]యుక్కుఱఁగ[17] నక్కడలి[18]యుబ్బు[19] [20]గిబ్బినజోఁడ ।
విదురుఁ డెదురుగఁ జేయువిందుపొందులజాణ[21] ।
ముదురువెదురునఁ[22] బాట మూట గట్టినగాణ[23] ।
[24]లేటి శరకోటి నెడలించి త్రుంచినరామ ।
యేటి[25] నాఁగేటిఁ గదియించి[26] చించినరామ[27] ॥ ౨౩ ॥

ఉత్కళిక

ఘనవనధి[28] యనుపాదు । నను [29]మునుఁబలుకుఁబ్రోదు[30] ।
లలర మొలచినమొదలు । కలిమిచలువలఁ బొదలు ।
ప్రమదసుమములఁ[31] దొల్లి । యమరినరమావల్లిఁ[32] ।
జెలఁగు నోయెలఁదేఁటి[33] । [34]కలికితనములమేటి ॥ ౨౪ ॥

---

1 వాలిన=అతిశయించిన 2 కీలి=అగ్నిదేవుఁడు 3 శూలి=శివుఁడు 4 తమ్మిచూలి=బ్రహ్మ 5 సోలికి=నమ్రతతో 6 ప్రభామాలికి=కాంతులవరుస కలవానికి (సూర్యునకు) 7 నిగమ=వేదము 8 కీలక=ఆధారమైనవాఁడా 9 సిరులు=సంపదలు 10 దాత=దానము సేయువాఁడు 11 కలుషవిఱి=పటువైనవింటి యొక్క 12 సెఱిన్=ధర్మమును, చేవను 13 జనకజామాత=జనకమహారాజునకు అల్లుఁడు 14 వేఁచి=తపింపఁజేసి 15 కాఁచు=క్రాఁగఁజేయు లేక (విభీషణుని) రక్షించిన 16 ఉక్కు=బలము 17 అఱఁగ=నశించునట్లు 18 కడలి=సముద్రము 19 ఉబ్బు=పొగరు 20 గిబ్బిన=తొలఁగించిన 21 జాణ=నేర్పరి 22 ముదురువెదురు—పిల్లంగ్రోవికి వెదురు ముదిరి యుండఁదగును 23 గాణ=పాటకాఁడు 24 లేటి=జింకను (మారీచుని) 25 ఏటి=నదిని (యమునానదిని) 26 కదియించి=చేర్చి 27 రామ=బలరామావతార మెత్తినవాఁడా 28 వనధి=సముద్రము 29 మునుఁబలుకులు=వేదములు 30 ప్రోదులు=అభివృద్ధులు 31 సుమములు=పూలు 32 రమావల్లి=లక్ష్మియనుతీఁగ 33 ఎలఁదేఁటి=కొదమతుమ్మెద 34 కలికితనములు=మనోమోహనములగు గుణవిశేషములు.

శా॥ నీ వీశుండవు నిన్నుఁ గొల్తు వతముల్ నీచేతఁ గైకొందు నేఁ ।
[1]కైవారం బొనరింతు నీకొఱకు సంకల్పింప నీడేఱె[2] మ ।
త్సేవల్ నీవలనన్ మహాయశము నిల్చెన్ నీకు నీయందు ల ।
క్ష్మీవాల్లభ్యము[3] గంటి భక్తవరదా శ్రీవేంకటాద్రీశ్వరా ॥ ౧౫ ॥

ఉ॥ ఆరవితారకంబుగ[4] నుదాహరణంబు రచించె భక్తివి ।
స్తారతఁ దాళ్ళపాకపురశాసనుఁ[5] డన్నయతిమ్మనార్యుఁ డిం ।
పారఁగఁ జక్ర[6]నందకగదాంబుజ[7]ధారికి శ్రీవధూ[8]మనో ।
హారికి[9] వేంకటాచల[10]విహారికి శౌరికి[11] నంకితంబుగన్ ॥ ౧౬ ॥

మంగళమహాశ్రీ శ్రీఁ జేయున్ ॥

శ్రీవేంకటేశోదాహరణము సమాప్తము.

---

1 కైవారము=స్తోత్రము 2 ఈడేఱు=సమకూరు 3 వాల్లభ్యము=ఆధిపత్యము 4 ఆరవితారకంబుగన్=సూర్యుఁడు నక్షత్రములు నుండువఱకు 5 పురశాసనుఁడు=ఈశ్వరుఁడు—ప్రభువు 6 నందకము=విష్ణుఖడ్గము 7 అంబుజ=పద్మము లేక శంఖము 8 వధువు=స్త్రీ 9 మనోహారికి=మనస్సుహరించువానికి 10 అచలము=కొండ 11 శౌరికి=విష్ణువునకు.

శ్రీరస్తు.

శ్రీమతే రామానుజాయ నమః

తాళ్లపాక యన్నమాచార్యుల కొమారుండు తిరుమలయ్యంగారు చెప్పిన

# సుదర్శనరగడ.

---

[1] ఓంకారాక్షరయుక్తము చక్రము ।
[2] సాంకమధ్యవలయాంతరచక్రము ।
సర్వఫలప్రదసహజము చక్రము ।
పూర్వకోణసంపూర్ణము చక్రము ।
హర[3]విరించి[4]దివిజాశ్రయచక్రము ।
గురుగతి రెండవకోణపుఁజక్రము ।
[5] స్రావనిశాచరసంఘము చక్రము ।
[6] కోవిదతృతీయకోణపుఁజక్రము ।
రణభయంకరవిరాజితచక్రము ।
గుణయుతచతుర్థకోణపుఁజక్రము ।
హుంకారరవమ (హో)గ్రపుఁజక్రము ।
[7] కొంకనిపంచమకోణపుఁజక్రము ।
షట్కారపరబ్రహ్మముచక్రము ।
షట్కోణాంతవిశాలపుఁజక్రము ।
బహళ[8]పటహరవ[9]భైరవచక్రము ।
[10] మిహిర[11]తుహినకరమిళితము చక్రము ।
కఠిన[12]పవినికరకల్పితచక్రము ।

---

1 అ + ఉ + మ్ = ఓం (బ్రహ్మము) 2 సాంక = చిహ్నములతోఁగూడిన 3 విరించి = బ్రహ్మ 4 దివిజ = దేవతలకు 5 స్రావము = కాఱునది = (పాఱిపోవునట్టి) 6 కోవిద = సర్వమెఱింగిన 7 కొంక = వెనుదీయు 8 పటహము = తమ్మెట 9 భైరవ = భయంకర 10 మిహిర = సూర్యునితోడను 11 తుహినకర = చంద్రునితోడను 12 పవి = వజ్రాయుధము

[1]శతమతఖండనచతురము చక్రము ।
[2]దంభోళినఖర[3]దారుణ చక్రము ।
గంభీర[4]సమరకలితము చక్రము ।
చండమారుతవిసారిత[5]చక్రము ।
[6]కుండలీశముఖఘోషిత[7]చక్రము ।
[8]కాలదండశతకాండము చక్రము ।
[9]జ్వాలానలముఖశౌర్యము చక్రము ।
[10]విస్ఫులింగచయ[11]విభ్రమచక్రము ।
[12]సాస్ఫాలితభుజహారము చక్రము ।
[13]విద్యుత్కోటినివేశము చక్రము ।
[14]ప్రద్యోతనమణిబంధము[15] చక్రము ।
సంభ్రమసంభృతి[16]సమాజము చక్రము ।
[17]బంభ్రమితవిదిక్పటలము చక్రము ।
[18]భద్రగజప్రభుపాలనచక్రము ।
రుద్రైకాదశరూపము చక్రము ।
రక్షోగణగళ[19]రక్తము చక్రము ।
[20]భక్షితదుష్టప్రాణము చక్రము ।
కంఠనాదఘనగర్జితచక్రము ।
[21]లుంఠితతిమిరవిలోకనచక్రము ।
[22]రోదసినిబిడసురోచిశ్చక్రము ।

---

1 శతమత=దుర్మార్గుల మతములను 2 దంభోళి=వజ్రాయుధము 3 నఖరము=గోరుకొనవంటి 4 సమర=యుద్ధముతో 5 విసారిత=విజృంభించిన 6 కుండలీశముఖ=ఆదిశేషుఁడు మొదలగువారిచే 7 ఘోషిత=పొగడఁబడిన 8 కాలదండశతకాండము=నూఱుయమదండముల వంటి పూలభాగము కలది 9 జ్వాలానల=మంటలతోఁగూడిననిప్పుయొక్క 10 విస్ఫులింగ=నిప్పుకణములయొక్క 11 చయ=సమూహముయొక్క 12 ఆస్ఫాలిత=అప్పళింపఁబడిన (చక్కగా కొట్టఁబడిన) 13 విద్యుత్కోటి=కోటిమెఱపులయొక్క 14 ప్రద్యోతన=నిప్పు 15 మణిబంధము=మణికట్టు 16 సంభృతి=సామగ్రి 17 బంభ్రమితము=మిక్కిలి తిరిగిన దిక్కుల సమూహముకలది 18 భద్ర=భద్రజాతిదియగు (గజపతి) 19 గళ=మెడలోని 20 భక్షిత=హరించిన (తినిన) దుష్ట=దుష్టరాక్షసులయొక్క 21 లుంఠిత=పొరలఁజేయఁబడిన. తిమిరము=చీకటి 22 రోదసి=భూమ్యాకాశముల నడిమిచోటు. నిబిడ=దట్టమైన. రోచిస్=కాంతులుకల,

వేదరాశిగణవేల్లిత[1]చక్రము ।
ప్రళయకాలయమభావము చక్రము ।
[2]దళితపాతకవితానము చక్రము ।
వజ్రాయుధబహువర్షక[3]చక్రము ।
వజ్రమౌక్తికసువర్ణపుఁజక్రము ।
బ్రహ్మాదిదివిజపాలనచక్రము ।
[4]జిహ్మగభూషణజీవితచక్రము ।
షోడశభుజసంశోభితచక్రము ।
[5]బాడబసహస్రబంధురచక్రము ।
[6]ప్రేంఖత్పరశు[7]విభీషణచక్రము ।
శంఖచక్రశరచాపము చక్రము ।
అసిగదాత్రిశూలాంకుశచక్రము ।
ముసలపాశహల[8]మోహనచక్రము ।
అగ్నిఖేట[9]వజ్రాయుధచక్రము ।
[10]లగ్నకుంత[11]శుభలక్షణచక్రము ।
[12]నేత్రత్రయవర్ణితగురుచక్రము ।
[13]రాత్రించరవిద్రావణ[14]చక్రము ।
[15]జ్వాలాకేశవిశాలపుఁజక్రము ।
కాలకూటనిభ[16]కాంతులచక్రము ।
[17]ఘూర్ణమానమదగుంభిత[18]చక్రము ।
పూర్ణాభక్తజనపోషకచక్రము ।
[19]నిఘ్నబాణ[20]కరనికరము చక్రము ।
విఘ్నాపహరణవిభవము చక్రము ।
[21]విహ్వాలిత*నరకవీరము[22] చక్రము ।

---

1 వేల్లితము=చుట్టబడిన 2 దళిత=నఱకఁబడిన 3 వర్షక=వర్షించునట్టిది 4 జిహ్మగభూషణ=పాము (శేషుఁడే) భూషణముగాగల శివునకు 5 బాడబసహస్ర=వేయి బడబాగ్నుల కంటె 6 ప్రేంఖత్=చలించునట్టి 7 పరశు=గండ్రగొడ్డలిచేత 8 హల=నాఁగలివంటి యాయుధము 9 ఖేటము=డాలు 10 లగ్న=కలసిన 11 కుంతము=ఈఁటె 12 నేత్రత్రయ=శివునిచే 13 రాత్రించర=రాక్షసులను 14 విద్రావణము=యుద్ధమునుండి పరుగెత్తించు I5 జ్వాలాకేశ=అగ్నివలె 16 నిభ=సమానమగు 17 ఘూర్ణమాన=తిరుగుచున్న 18 గుంభితము=కూర్పంబడినది 19 నిఘ్న=చంపిన (హరించిన) 20 బాణ=బాణాసురుని 21 విహ్వాలిత=దుఃఖపఱపఁబడిన 22 నరకవీరము=వీరుఁడగు నరకాసురుంగలది, * తామ్రపత్రమున 'వింహ్వాలిత' యని యున్నది. "సైహింకేయ" శబ్దముతోఁ బ్రాసము చేరుటకు వింహాలితయనివ్రాసియుండునేమో. వింహ్వాలిత వింహాలిత రూపములు సాధువులగు నాయని సందేహము కలుగుచున్నది.

[1]సైంహికేయగళసంహారచక్రము ।
[2]ముష్కర[3]పౌండ్ర[4]నిమూలనచక్రము ।
దుష్కరకర్మ విధూనన[5]చక్రము ।
[6]నక్రకంఠదళన[7]క్రమచక్రము ।
[8]ధిక్కృతదనుజాతిక్రమచక్రము ।
[9]దుర్వాసస్సంస్తుత్యము చక్రము ।
[10]శర్వరీశశతసంచయ[11]చక్రము ।
త్రిపురవిజయకరతీవ్రము చక్రము ।
విపులనవరసనవీనము చక్రము ।
[12]మంత్రాధిరాజమానితచక్రము ।
యంత్రపీఠమధ్యాసిత[13]చక్రము ।
[14]కుంజరపాలనగుణయుతచక్రము ।
[15]రంజితపుష్పపరాగము[16] చక్రము
సంధ్యారుణపటసంవృతచక్రము ।
[17]వంధ్యేతరగర్వస్ఫుటచక్రము ।
[18]మిథ్యావాదతిమిరహరచక్రము ।
తథ్యామృతసంతర్పితచక్రము ।
[19]కల్హారమాలికాధరచక్రము ।
[20]సిల్హధూపసంశ్లిష్టము[21] చక్రము ।
అశ్రాంతనలదీపాంచితచక్రము ।
మార్కండేయనమస్కృతచక్రము ।
[22]హవ్యకవ్యవివిధాశన[23] చక్రము ।
దివ్యమునివరధ్యేయము[24]చక్రము ।

---

1 సైంహికేయ=రాహువుయొక్క 2 ముష్కర=మొక్కలుఁడగు 3 పౌండ్ర=పౌండ్రక వాసుదేవుని 4 నిమూలన=నశింపఁజేయునట్టి 5 విధూనన=తొలఁగించునట్టి 6 నక్ర=మొసలియొక్క 7 దళన=నఱకుట 8 ధిక్కృతదనుజాతిక్రమ=తిరస్కరింపఁబడిన రాక్షసుల మితిమీఱుటకలది 9 దుర్వాసః=అంబరీషకథలో దుర్వాసోమహర్షిచే 10 శర్వరీ, ఈశ=చంద్రుఁడు 11 సంచయము=సమూహము 12 మంత్రాధిరాజ=అష్టాక్షరీమంత్రముచే 13 మధ్యాసిత=నడుమ ఆసితము=కూర్చుండినది. 14 కుంజర=గజేంద్రుని 15 రంజిత=ఎఱ్ఱనైన 16 పరాగము=పుప్పొడి 17 వంధ్యేతర=ఫలించునట్టి 18 మిథ్యావాద=పాషండవాదముల నెడు 19 కల్హార=ఇంచుక యెఱుపును దెలుపును గూడిపరిమళమైనకలువ 20 సిల్హధూప=చిల్లమడి ధూపముతో 21 సంశ్లిష్టము=నిండియుండునది 22 హవ్యకవ్య=శుభాశుభహోమముల వేల్చునట్టి 23 అశన=ఆహారముగల (అగ్నివంటిదగు) 24 ధ్యేయము=ధ్యానింపఁదగినది.

[1]వలయముమీఁదట[2] వలగొను[3] చక్రము ।
బలవదష్టదళపద్మవుఁజక్రము ।
[4]ఎడలఁగేసరము[5] లెనసిన చక్రము ।
వడి నందుమీఁది వలయపుఁ జక్రము ।
షోడశదళముల సొంపగు చక్రము ।
పీడనికీసర[6]వితతులచక్రము ।
[7]మొగిమూఁడువలయములుగలచక్రము ।
తగుభూగోళముఁ దనరినచక్రము ।
[8]అంగమంత్రముల నధికపుఁజక్రము ।
[9]జంగిలిపదాఱుస్వరముల చక్రము ।
అనఘచక్రగాయత్రికచక్రము ।
తననిజమంత్రము దగిలినచక్రము ।
నరసింహామంత్రనామపుఁ జక్రము ।
ధర నక్షరముల [10]దామెనచక్రము ।
మహా[11]సుదర్శనమంత్రము చక్రము ।
[12]విహారిత[13]వజ్రవిధముల చక్రము ।
అంబరనరసింహాక్షరచక్రము ।
[14]సాంబుజాక్షపాశాంకుశచక్రము ।
[15]మానితదిక్పతిమంత్రము చక్రము ।
నానావిధహరినామపుఁజక్రము ।
వేయువిధంబులవెలసినచక్రము ।
వేయంచులు[16]గల [17]విశ్వపుఁజక్రము ।
భావించు సుజనపాలనచక్రము ।
శ్రీవేంకటపతిచేతిది చక్రము ।

శ్రీకృష్ణార్పణమస్తు ॥ మంగళమహాశ్రీ శ్రీంజేయుఁగాక ॥

---

1 వలయము=సప్తర్షి మండలము లేక చక్రవాళము 2 మీఁదట=అవ్వలి ప్రదేశమున అనియర్థాంతరము 3 వలగొను=ప్రదక్షిణముచేయు 4 ఎడల=మధ్యభాగముల 5 కేసరములు=మధ్యవలయముమీఁద చక్రదళములు తిరుగుచుండుననియర్థము 6 కీసర=తిత్తిలోనగువాని లోపలిపొర 7 మొగి=వరుసగా 8 అంగమంత్రములు=ప్రధానదేవతామంత్రములం దంగములుగా వచ్చునవి 9 జంగిలి=ప్రశువులఁసమూహము 10 దామెన=పెక్కుముడులుగల నిడివిత్రాడు 11 సుదర్శనము=విష్ణుచక్రముపేరు 12 విహారిత=విహరింపఁజేయబడిన 13 వజ్ర=మంత్రవిశేషము, వజ్రాయుధము 14 స=కూడుకొన్న అంబుజాక్ష=విష్ణువు 15 మానితము=గౌరవింపబడునది 16 అంచులు=ధారలు 17 విశ్వము=సమస్తము.

శుభమస్తు.

శ్రీమతే రామానుజాయ నమః.

# రేఫఱకారములు.

తాళ్ళపాక యన్నమాచార్యుల కుమారుండు తిరుమలయ్యంగారు కవిత్రయము మొదలైన పూర్వపుఁ గవీశ్వరుల ప్రబంధములలోని రేఫఱకారము లేర్పరచి లక్షణగ్రంథముగా నానతిచ్చిన రేఫఱకారముల పద్యాలు.

శ్రీవేంకటేశ నీకుం ।
గావించెద నంకితంబుగా ఱారేఫల్ ।
[1]వావిరి నేర్పఱచినకృతి ।
శ్రీవనితానాథ రామ చేకొను కృష్ణా ॥ ౧

అచ్చులు హల్లులు వరుసనె
వచ్చిన రేఫలును ఱాలు వర్ణించెద మున్ ।
మెచ్చఁగ నాదికవీశ్వరు
[2]లచ్చుపడం గృతులఁ జెప్పినటువలెఁ గృష్ణా ॥ ౨

ఇచ్చిరి తెచ్చిరి యనియెడి
యచ్చతెలుంగులఁ గ్రియాపదాంతంబులపై ।
వచ్చినవియెల్ల రేఫలు
[3]రచ్చల జడ్డలవి ఱాలరచనలు కృష్ణా ॥ 3

ఇల ఘోషాక్షరములపైఁ[4]
గలుగవు తెలుఁగునను ఱాలు కడఁగును రేఫల్ ।
తలఁపఁగ సంస్కృతపదములఁ
గలిగినవియు రేఫలయ్యెఁ గనుఁగొనఁ గృష్ణా ॥ ౪

ఎఱుక యెరవనుట మొదలగు
[5]మొరసెడి యెత్వములు నిత్యములు తెలుగున నే ।
ర్పఱచినవియెల్ల నచ్చులు
పెఱిగి యకారములుగావు పెంపుగఁ గృష్ణా ॥ ౫

---

1 వావిరిన్=క్రమముగా 2 అచ్చుపడన్=ఏర్పడునట్లుగా 3 రచ్చలు=రాజమార్గములు.
4. ఘోషాక్షరములు=వర్గతృతీయ చతుర్థపంచమాక్షరములును య ర ల వ హ లును ఘోషములు.
5 మొరసెడి=శబ్దించు.

అరి యనఁగ నప్పనంబగు[1]
నరిగెద రరదమున[2] నరయ నరగ న్ననఁగా।
[3]నరిది [4]యరవాయిగొన క
ట్లరగలి[5] యన వెలితి రేఫ లనఁదగుఁ గృష్ణా॥ ౬

ఆరసి చల్లారఁగఁ గ
న్నారఁగ నా రెండు ననఁగ నారఁగ ధర్మం।
బారంగాఁగినపా లన
[6]నారంగూరె నన రేఫలయ్యెను గృష్ణా॥ ౭

[7]ఆరెకు లనఁగాఁ దలవరు
లారాటము నారటంబు నారయ నటఁ బ్రాం।
గారెడు నారని యనలం
బారంగా ననఁగ రేఫ లయ్యెను గృష్ణా॥ ౮

ఇర యనగఁ నెలవు చెప్పఁట
యిరువురు నిరువదియు నిరవు నిరవారంగా।
[8]నిరుఁగెలఁకుల [9]నొల్లం బో
యిరి యనఁగా రేఫ లయ్యె నెయ్యెడఁ గృష్ణా॥ ౯

[10]ఈరిక లొత్త మనంబున
[11]నీరస మీరెలుఁగు[12] దాన మీరె యనంగా।
[13]నీరనఁగ, మిమ్ముఁ జెప్పఁట
[14]యీరేడన రేఫ లయ్యె నెన్నఁగఁ గృష్ణా॥ ౧౦

ఉరులొడ్డి యురులఁ ద్రోయుట[15]
యురవడితో [16]నురవణించు టొత్తుట డెందం।
[17]బురియఁగ [18]నురియాడుట యన
[19]నురుళింప ననంగ రేఫ లొనరెను గృష్ణా॥ ౧౧

---

1 అప్పనము=అర్పణము 2 అరదము=రథము 3 అరిది=అపరూపము 4 అరవాయిగొను = అధైర్యపడు 5 అరగలి = సందేహము 6 ఆరంగూరు = పూర్తియగునట్లు కుక్కు 7 ఆరెకులు=తలార్లు 8 ఇరుగెలఁకులు=రెండుప్రక్కలు 9 ఒల్లంబోవు=మూర్ఛిల్లు 10 ఈరికలు=మొలకలు 11 ఈరసము=ఈర్ష్య 12 ఈరెలుఁగు=హీనస్వరము 13 ఈరు=మీరు 14 ఈరేడు=పదునాలుగు 15 ఉరలఁద్రోయు=దొరలించు 16 ఉరవణించు వేగిరపడు 17 ఉరియు=చలించు 18 ఉరియాడు=ఊగులాడు 19 ఉరుళింప=దొరలింప.

ఊరక యుండుట యనఁగా
నూరార్చుట యనఁగ దుఃఖ ముడుపుట భువిలో ।
నూ రనఁగ గ్రామనామం
[1]బూరట పుచ్చుకొన రేఫ లొక్కటఁ గృష్ణా ॥ ౧౨

[2]ఎరగలిచిచ్చున నెరియఁగ
నెరగా నాహార మనఁగ నేఁకిఁ జిత్తం
[3]బెఁరియఁగ నన [4]నెర విమ్మన
నెర వనఁగా లాఁతి రేఫ లెన్నఁగఁ గృష్ణా ॥ ౧౩

ఓరు[5] లోరసేసి రన మి
న్నోరయంగా నోర లేక యోరీ యారా ।
యొరసినదైత్యుఁడు వడె నోం
డోరు లనఁగా రేఫ లయ్యె నున్నతిఁ గృష్ణా ॥ ౧౪

కర మిష్టము కరణి యనఁ
[6]గరువునఁ బోసిరి యనంగఁ గరఁగి రనంగాఁ ।
[7]గరిసన మనఁ గృషి యగు నొ
క్కరుఁ డన నివి రేఫ లగుచుఁ గనఁబడెఁ గృష్ణా ॥ ౧౫

[8]కో రప్పన మనఁగాఁ జే
కూరుట యనఁ దక్కె రనఁగఁ గోరిక లనఁగా
గూరిమి యనఁగా నతనికిఁ
గూరుతు నన రేఫ లయ్యె గుణనిధి కృష్ణా ॥ ౧౬

కో రనఁగ గిన్నె యమ్ములు[9]
గూరంగా నాటె ననఁగఁ గురిసెను వానల్ ।
[10]గారింప ననుట నొంచుట
[11]కారాకులు రేఫ లగుచుఁ గనఁబడుఁ గృష్ణా ॥ ౧౭

---

1 ఊరట=తృప్తి 2 ఎరగలి=కార్చిచ్చు 3 ఎరియు=మండు 4 ఎరవు=ఇతరులయొద్ద నుండి తెచ్చుకొనువస్తువు 5 ఓరసేయు=ప్రక్కకు నెట్టు 6 కరువు=పోత 7 కరిసనము=కృషి 8 కోర=గిన్నె 9 అమ్ములు=బాణములు 10 కారించు=నొప్పించు 11 కారాకులు=పండుటాకులు.

కారుకొనె మొగులు[1] శత్రులు
గా రనఁగాఁ డాఁకి రనఁగ [2]గరువలి యనఁగాఁ ।
[3]గారులు కల్లలు కఱఁకము
కారియ మన రేఫలయ్యెఁ గలయఁగఁ గృష్ణా ॥ ౧౮

[4]కరకరిఁ గర మొప్పఁగఁ దో
ల్కరివాన లనంగఁ గెరలి[5] కరకరఁ గాలం ।
గరవాఁడియమ్ము లేసిన
గొరప్రాణము లనఁగ రేఫగుణములు కృష్ణా ॥ ౧౯

కూరలుగాయ లనంగాఁ
[6]గారాటముతోడ నొకరిఁ గరి గోరి రనం ।
[7]గూరుకుట నిద్రపోవుట
కూరుట పొగులుటలు రేఫకులములు గృష్ణా ॥ ౨౦

గారవము గలిగె గరువము
గారామున మ్రగ్గి రనఁగ [8]గరుసెడి యన బం ।
గారముగు(ము?)రుగులు గరితలు[9]
గోరది యన రేఫ లయ్యె గుణనిధి కృష్ణా ॥ ౨౧

గురువు లన గతివిశేషము
[10]గరుదాల్చెను [11]మే ననంగఁ గడఁగి రనం గాఁ ।
[12]గరు వన గర్వము ఘనతయు
[13]గరువతనము రేఫ లగుచుఁ గడఁగెను గృష్ణా ॥ ౨౨

[14]గురుసులు కూడంగా వే
గిరపడి [15]జేగురున గోర గిరగిర వ్రాయన్ ।
[16]గరుసులు దాటఁగఁ దాఁకిన
గరుసింగార[17] మన రేఫగతు లివి కృష్ణా ॥ ౨3

---

1 మొగులు=మబ్బు 2 కరువలి=గాలి 3 కారులు=అబద్ధములు 4 కరకరి=ద్వేషము 5 గెరలి=అతిశయించి 6 కారాటము=వ్యాపనము 7 కూరుకు=నిద్రపోవు 8 గరు=గగుర్పాటు 9 గరితె=స్త్రీ 10 గరుదాల్చు=పులకలు గొను 11 మేను=దేహము 12 గరువు=పోత 13 గరువతనము=గొప్పదనము 14 గురుసులు=జీవస్థానములు 15 జేగురు=ఎఱుపు 16 గరుసులు=మర్యాదలు 17 సింగారము=శృంగారము

చేరువఁ దెచ్చిరి చెచ్చెర
చేరిరి యచ్చెరువు చొరక చెరువుట చీరల్ ।
[1]చీరికిఁగొన కచ్చేరియము
చూరే యన రేఫ లయ్యె సొంపుగఁ గృష్ణా ॥ ౨౪

[2]చిరుఁగనిచీరలతో వ
చ్చిరి యచ్చర లనఁగ జరగి జరలందగ ని ।
ల్చిరి చేరుపు టనఁ జేర్చుట
[3]చొరు వనఁగా రేఫ లయ్యె సొంపుగఁ గృష్ణా ॥ ౨౫

[4]తర్రిత్రాడు తరువ తరమిడి[5]
తిరుగుట తిరియుటయు[6] దిరము[7] తెరలుట తెరువుం ।
దరలఁగఁ దరతరమును [8]మా
ర్తురు నెత్తురు రేఫ లయ్యె రూఢిగఁ గృష్ణా ॥ ౨౬

[9]తోరంబు తెరయుఁ దొరుగుట[10]
తేరా భూషణము లనఁగఁ దెర తేరయు నే ।
తేరఁగ నేర్తురు తారును[11]
దే రెక్క మనంగ రేఫ తెలియఁగఁ గృష్ణా ॥ ౨౭

[12]తర మెంచక చను దెంతురు
తొరలినపలు దెరువులందుఁ దూరుపుదెస వ ।
త్తురు తీరనికోపముతోఁ
[13]దరఁగ లనఁగ రేఫలయ్యెఁ దప్పవు కృష్ణా ॥ ౨౮

తెరలం గ్రాఁగిననెయి క
స్తురివంటిది మంచి దనఁగఁ దొలితొలి కడుఁ జి ।
త్తురు వ్రాయఁగ నుద్యోగిం
తురు వేడ్క ననంగ రేఫ దూకొనెఁ[14] గృష్ణా ॥ ౨౯

---

1 చీరికిఁగొను=లక్ష్యపెట్టు 2 చిరుగు=పేలికలగు 3 చొరువు=చొక్కాఁడు 4 తర్రిత్రాడు=త్రచ్చెడుత్రాడు 5 తరమిడి=వరుసపెట్టి 6 తిరియుట=బిచ్చమెత్తుట 7 తిరము=స్థిరము 8 మార్తురు=శత్రువులు 9 తోరము=దట్టము 10 తొరుగు=కారు 11 తారు=తాము 12 తరము=పురుషాంతరము 13 తరగ=అల 14 దూకొను=పొందు.

[1]దరికొని యెదురుగ జూదరి
దొర [2]దొరకోల్ [3]దురము నెదురు దురుపిల్లుటయున్ ।
దొర యన సరిగాఁ దనునది
దరిదొక్కుట రేఫలయ్యె తలఁపఁగఁ గృష్ణా ॥ ౩౦

దొరకొన్నయపుడె చెంతకు
దొరకొల్పుట మే లనంగ [4]దూఱులు పల్కన్ ।
దురదుర నేల కడంగెదు
[5]దొరసినచో రేఫ లయ్యెఁ [6]దొడిఁబడఁ గృష్ణా ॥ ౩౧

నేరిమి నరములు నరలును
నారలు నోరత్తి నీరు [7]నారసమున మును గ ।
న్నారము నెరయఁగఁ జల్లుఁడు
నేరక సురువు లన రేఫ నికరము కృష్ణా ॥ ౩౨

నేరేడుఁబండ్లు [8]నెరసులు
నేరుపుతో వింటినారి నిగిడింపుచు ను ।
న్నా రహితులు [9]కదనంబున
నీరై రని పల్క రేఫనెలవులు కృష్ణా ॥ ౩౩

పరఁగఁ బరికింపఁ [10]బరువడి
పురు డిడనగు సూతకంబు పురుఁ డగుఁ బరిమా ।
చిఱరి [11]దెప్పర మిప్పురుసన
పొరయక యన రేఫలయ్యెఁ బొలుపుగఁ గృష్ణా ॥ ౩౪

పొరిఁబొరి పరుసన పొరిగొని
పురపురఁ బొక్కంగఁ బెరుఁగుఁ [12]బొంపిరివోవం ।
బెరుగుట వర్ధిల్లుటయగుఁ
బొరు గన నివి రేఫలయ్యెఁ బొందుగఁ గృష్ణా ॥ ౩౫

---

1 దరికొను=మండు 2 దొరకోలు=ప్రయత్నము 3 దురము=యుద్ధము 4 దూఱులు=నిందలు 5 దొరసిన=అంటిన 6 తొడిఁబడు=చలించు 7 నారసము=బాణము 8 నెరసులు=దోషములు 9 కదనము=యుద్ధము 10 పరువడి=పర్యాయము 11 దెప్పరము=ఆపద 12 పొంపిరివోవు=అతిశయించు.

[1]పరిగొని పరిచను దెంచుట
పరువము పెనపరియు నేరుపరి పురిగొలుపం ।
[2]బొరపొచ్చెముఁ జప్పరమును
బొరలితి మన రేఫలయ్యెఁ బొందుగఁ గృష్ణా ॥ ౩౬

పరపు గలచోట పరువులు
పరుసములును బెరడుబద్ద పరి పరిగోలల్ ।
పరఁగించిరి పొరిగడుగఁగ
[4]పరిసరవతుల లన రేఫ పాల్పడెఁ గృష్ణా ॥ ౩౭

పోరితము పోరు [3]పిరిగొనఁ
పే రన నామంబు తేనెపెర పేరురముం ।
బేరడి పరపుట నించుట
పోరచి యన రేఫ లయ్యెఁ బొలుపుగఁ గృష్ణా ॥ ౩౮

పేరిననేతికినై కడుఁ
బోరాటము లేల వలదు పోరా యనినం ।
పోరం [5]బెనఁగకు మింకను
[6]పోరామి యెనపుల రేఫ పొలుపగుఁ గృష్ణా ॥ ౩౯

[7]బూరటిల బారిసమరెల
బోరగిలల [8]బరవసంబు బోరని మ్రోసెల ।
బారిఁబడ [9]బెరసి పరిమెయి
బీరము నిబ్బరము రేఫఁ బేపల డెఁగృష్ణా ॥ ౪౦

[10]బురజ లనంగా గజ్జలు
బిరుదులు పాదములఁ గట్టిపెట్టఁగ వలె నా ।
బురబురఁ బొంగినచల్లలు
[11]బరు లుబ్బఁగఁ ద్రావు రేఫ పనుపడెఁ గృష్ణా ॥ ౪౧

---

1 పరిగొని=చుట్టుకొని 2 పొరపొచ్చెము=మిక్కిలిన్యూనత 3 పిరిగొను=పెనఁగొను 4 పరిసరము=చుట్టుప్రక్కలప్రదేశము 5 పెనఁగు=కలియు 6 పోరామి=ఆపద 7 బూరటిలు=ఉబ్బు [illegible] 8 బరవసము=ధైర్యము ౯ బెరసి=నిండి 10 బురజలు=చిన్నగజ్జెలు 11 బరులు=ప్రక్క [illegible]

మురిసెం దొండము దంతికి
మరలుట మరిగించికొనుట మది మెరమెర సు |
మ్మర మొరపరాళ్లు తేఁటులు
[1]మొరసె నన౯ రేఫ లయ్యె మురహర కృష్ణా ॥ ౪౨

మేరలు దప్పిన శత్రుల
[2]మారిమసంగుటలు [3]మొరడు మరియాద యగు౯ |
మీరలు దెండా యీమరి
మారేళ్లన రేఫ లయ్యె మాధవ కృష్ణా ॥ ౪౩

మురియ లనంగాఁ దునియలు
[4]మిరియము లని పల్కుచోట [5]మెలఁతలమనముల్ |
మరుపఁగవలె ననఁగాఁ దా
మర లనఁగా రేఫ లయ్యె మహిలోఁ గృష్ణా ॥ ౪౪

మురిపెముతో నిలిచెను గ్ర
మ్మర మారట విగ్రహంబు మది వేమారు౯ |
మురముర యని యడికోపపు
మరు లుడుపుట రేఫలయ్యె మానుగఁ గృష్ణా ॥ ౪౫

రూపించి రేయు రచ్చయు
రూపును ర మ్మనుట రిచ్చ [6]రోయక రెండు౯ |
రూపును రాలుట [7]రంకులు
నీపగిది౯ రేఫ లయ్యె నెన్నఁగఁ గృష్ణా ॥ ౪౬

రాయంచ రిత్త రక్కసి
రాయుచు రాచుటయు రాదు [8]రాచూలి యన౯ |
రేయెండ రేకు రూఢియు
[9]రాయిడి రుచి యనఁగ రేఫరచనలు కృష్ణా ॥ ౪౭

---

1 మొరయు=మ్రోయు 2 మారిమసంగు=మసూరికారోగముగలుగు 3 మొరడు=మ్రోడు 4 మురియలు=తునుకలు 5 మెలఁతలు=స్త్రీలు 6 రోయక=వెదకక 7 రంకులు=జింకలు 8 రాచూలి=రాచబిడ్డ 9 రాయిడి=ఉపద్రవము.

రారు రమణ నటు రోఁజుచు
రారా రాగిల్లి రమ్మ్ము రాసి యొకట నే।
నేరా మాటలు వినరా
యీరీతుల రేఫ లయ్యె నెన్నఁగఁ గృష్ణా॥ ౮౮

వారించుట యెవ్వరికిన్
వారికి [1]వారకము [2]విరులు వారక మొసఁగన్ ।
[3]వారువములు పల్వురకును
నీ రనఁగా రేఫ లయ్యె వెలయఁగఁ గృష్ణా॥ ౮౯

[4]వరటము [5]వరవు ల్లేవురు
విరియుటయున్ వరుస వెరవు విరవిర మనఁన ।
[6]ల్వురు నవ్వారె యనఁ బురిగొన
వెరవిడి యన రేఫ లయ్యె వెలయగఁ గృష్ణా॥ ౯౦

వారకుల నెక్కియావుఁరు
[7]వేరము తలవరులు [8]వెరసు విరియం జల్లెన్ ।
వారని యోవరి దేవర
[9]వారాశి యనంగ రేఫవరుసలు కృష్ణా ॥ ౯౧

సరబడి నేసిరి సైరణ
[10]సురిగితి రన సరి యనంగ [11]సూరె లనం గన్ ।
సిరి యనఁగ లక్ష్మి చేసిరి
సరకు లనన్ రేఫ లయ్యె సతతము కృష్ణా ॥ ౯౨

[12]సురియలు [13]సోరణగండులు
సోరిదిన్ వేసరుల*నెక్కి సొకటాసారెల్ ।
సర కేమియుఁ జేయకు మన
సరు లనఁగా రేఫ లయ్యె సతతము కృష్ణా ॥ ౯౩

---

1 వారకము=గుఱ్ఱపునడ 2 విరులు=పూలు 3 వారువములు=గుఱ్ఱములు 4 వరటము=ఆడు హంస 5 వరవుల్లు=దాసిజనులు 6 కాల్వురు=కాలుబంట్లు 7 వేరము=విరోధము 8 వెరసు=మొత్తము 9 వారాశి=సముద్రము 10 సురుగు=తిరిగిపోవు 11 సూరెలు=పార్శ్వములు 12 సురియలు=కత్తులు 13 సోరణగండులు=గవాక్షములు.

[1]మోహారముఁ జొచ్చి యెడనెడ
నోహరిగా [2]మలసి మలసి యొక్కొక్క [3]దెసఁ ।
నాహిరి గొన నుప్పొంగెడి
[4]బేహారు లనంగ రేఫ పెంపగుఁ గృష్ణా ॥ ౫౪

పుట్టిరి తిట్టిరి కూలిరి
నెట్టన భూపాలు రనఁగ నెయ్యరు లేరే ।
గట్టిగఁ గందరులెప్పము
నెట్టనఁ బోటరియు రేఫనెలవులు కృష్ణా ॥ ౫౫

## ఱకారములు

[5]అఱవఱలై యఱుకట ను
క్కఱ యఱిముఱి యఱచు ననఁగ [6]నఱుపుడుజోక్కె ।
పఱ నఱుమెడలక పొల్పఱి
యఱువదికోట్లనఁగ ఱాల నమరెను గృష్ణా ॥ ౧

అఱపొఱఁడుగుజ్జురూపఱ
నఱవులు బిట్టఱ యనంగ నఱచేతికిఁగాఁ ।
దఱుగుడుఁగుబుసము సిగ్గఱి
[7]యఱుముట యన ఱాలమోజ లనిశముఁ గృష్ణా ॥ ౨

[8]అఱలేనివాని [9]కఱుగును
నఱకాలం దన్ను దన్ని [10]యఱుకమ్ముట నా ।
[11]నఱగొఱ లేక యనఁగఁ బెం
పఱయనఁగాఁ బెద్దఱాలయనువులు కృష్ణా ॥ ౩

[12]ఆఱడి యన నడలాఱఁగ
[13]నాఱువులును నాఱుచవులు నాఱని తేజం ।
బాఱుమ్ములఁ బాపములో
టాఱె ననఁగ ఱాలు కృతుల నమరెను గృష్ణా ॥ ౪

---

1 మోహారము=వ్యూహము 2 మలసి=వ్యాపించి 3 దెస=దిక్కు 4 బేహారులు=వ్యాపారులు
5 అఱవఱలు=చిన్న తునకలు 6 అఱుపుడు=శిథిలము 7 అఱుము=ఆక్రమించు 8 అఱ=గతి
9 అఱు=చెడు 10 అఱుముట=ఎదురుచూచుట 11 అఱగొఱ=న్యూనత 12 ఆఱడి=వ్యర్థము
13 అఱువులు=కూఁతలు

ఇఱికికొని [1]యిఱులు గొనఁగా
నిఱికిట మిఱుచన్నుఁగవయు నిఱుమి యనం గ్రి
క్కిఱియఁగ నిఱిసినఁ గదియుట
యిఱిసిన[2]ఱాగళులె ఱాలయిరవులు కృష్ణా ॥ ౫

ఉఱవుగ సేనలమీఁదట
నుఱుకుదుఁ బద మూఁటి మెట్టి యుఱుముచు సేన।
[3]ట్లుఱక పగవారి నటు చి
చ్చుఱికింతు ననంగ ఱాలయునుకులు కృష్ణా ॥ ౬

ఉఱఁ డనఁ గైకొనఁ డను నది
యుఱు నట్టీవంబెఱిఁగి యూఱడిలంగా
నుఱిదన నిలుకడ యూఱిన
నుఱుగడ యన ఱాలు కృతుల కొదగెను గృష్ణా ॥ ౭

ఎఱచి యన మాంప మేఱులు
నెఱగుట వందనము దిగుట యెఱమం టనఁగా।
నెఱుకుతల నెఱువ [4]నెఱకలు
నెఱిఁగినయెఱుకలన ఱాలయిక్కువ కృష్ణా ॥ ౮

[5]ఒఱవశరీరము, మన్మథు
[6]నొఱవుల నొఱిగాలనుండి యొఱగెననంగా।
నొఱపుగలకత్తి యొఱలో
నొఱలుచుననఁ బెద్దఱాలయోజలు కృష్ణా ॥ ౯

కవర్గపు

కఱచె ననఁగ నేర్చుట య
క్కఱపడి క్రిక్కిఱిసి వేడ్కఁ గాఱులు [7]వెస ను।
క్కఱపడి [8]కుఱుకుల్ గట్టుక
[9]కఱతలకలికి యన ఱాలు గనుఁగొనఁ గృష్ణా ॥ ౧౦

1 ఇఱులు=చీఁకట్లు 2 ఱాగళులు=వ్యభిచారములు 3 ఉఱక=లక్ష్యపెట్టక 4 ఎఱకలు=ఱెక్కలు 5 ఒఱవ=వక్రము 6 ఒఱపులు=ఘర్షణములు 7 వెసన్=శీఘ్రముగా 8 కుఱుకులు=గ్రాసములు 9 కఱతలు=చేష్టలు.

కఱపించుఁ గఱచుఁ బండ్లను
గఱపెడి ననఁ గఱచుననఁగ గలనవి నేర్పుల్ |
[1]కఱపులు బుద్ధులు కుఱుకొని
[2]కుఱఁగలిగొను ననఁగ ఱాలు గొనకొనెఁ గృష్ణా ॥ ౧౧

కొఱమాలి కొఱతవడినను
గఱవుం గొఱగాదు కొఱవి [3]కాఱియఁబెట్టుం |
[4]గఱటిం దెలుపఁగఁ గాదనఁ
[5]గఱకంఠా యనిన ఱాలగని యగుఁ గృష్ణా ॥ ౧౨

[6]కుఱఁగలి యనఁ జేర్పనఁబడుఁ
[7]గొఱలుట యనఁ బూర్ణ మగుట కోఱలువచ్చెర్ |
గఱకు లనఁ బ్రల్లదము ల
క్కెఱ్ఱయనఁగాఁ బెద్దఱాలు గిల్కొనెఁ గృష్ణా ॥ ౧౩

కుఱు చనఁ గొఱెడు ననఁగాఁ
గొఱపము కాఱడవి [8]కొఱడు కుఱుమాపనఁగాఁ |
గొఱగలవాఁ డితఁ డనఁగాఁ
గుఱకుఱ యనఁ బెద్దఱాలగుణములు కృష్ణా॥ ౧౪

[9]కఱలేని కందు చేకుఱుఁ
గఱకెక్కినపింజ పింజగఱచి కొఱుకుటల్ |
గఱ కనఁగాఁ గఠినం బగుఁ
[10]గఱకటియనఁ బెద్దరాలగతు లివి కృష్ణా ॥ ౧౫

గిఱుపుట గుఱుకొని గొఱియల
గిఱిగొనఁగ గిఱిపి పగఱ గీఱిన గుఱుతుల్ |
గుఱియుగ [11]గుఱుములు గింజలు
గఱిగుఱుకలు పెద్దఱాలకై వడిఁగృష్ణా ॥ ౧౬

---

1 కఱపు=నేర్పు 2 కుఱఁగలి=సమీపము 3 కాఱియ=యాతన 4 కఱటి=మూర్ఖుఁడు 5 కఱకంఠుఁడు=ఈశ్వరుఁడు 6 కుఱుగలి=చేర్పు 7 కొఱపము=గుఱ్ఱమును దోమెడుసాధనము 8 కొఱడు=ఒకయాయుధము 9 కఱ=నలుపు 10 కఱకటి=బాధ 11 గుఱుములు=గింజలు.

గిఱుఁజెప్పులతో డగ్గఱి
గుఱిచి యనఁగఁ గూర్చి యనుట గుఱుగుఱ్ఱనుచున్ ।
గుఱుపెట్టుచు నిద్రింపఁగ
[1]గఱులనఁగాఁ బెద్దఱాలకై వడి కృష్ణా ॥ ౧౭

చెఱుచునది యనఁగఁ గ్రచ్చఱ
చఱుకనఁ బెడచేతఁ జఱచు చఱిఁ జిఱుముట [2]చి ।
చ్చఱపిడుగై చుఱచుఱఁ జి
చ్చఱకంట ననంగ, ఱాలు సమకొనెఁ గృష్ణా ॥ ౧౮

చెఱ నునుచుట చెఱు వమయుట
చుఱుపుచ్చుట చెఱకువిల్లు [3]చూఱ విడుచుటల్ ।
చిఱునగవు చిఱుతఁదనమును
జెఱుచుట యన ఱాలు భువిని జెల్లును గృష్ణా ॥ ౧౯

[4]చఱిగొనె ననఁ జలమగు ము
చ్చిఱుటయ ముచ్చటయుఁ జెఱఁగు చీఱుట యన వా ।
చఱచి యిలచఱచి పాఱుట
చెఱుసగ మనఁ బెద్దఱాలు చేకొనెఁ గృష్ణా ॥ ౨౦

జఱిగొని యొకచో జాజఱి[5]
జఱజఱ నొకజెఱ్ఱిపోఁతు జాఱె ననంగా ।
జఱుపుచ్చ జఱభి[6] జొఱజొఱ
జిఱజిఱ యనఁ బెద్దఱాలు చెలువుగఁ గృష్ణా ॥ ౨౧

తఱికొని నడవఁగఁ దఱుముచుఁ
దొఱఁగువడుం దొఱఁగె ననుట తూఱుచుఁ బసులం ।
దొఱఁగులు[7] వోయెడిఁ దఱుముడు
దొఱగుట పడు టనుట ఱాలు దూకొనెఁ గృష్ణా ॥ ౨౨

---

1 గఱులు=ఱెక్కలు 2 చిచ్చుఱపిడుగు=నిప్పుతోనిండినపిడుగు 3 చూఱ=కొల్ల 4 చఱిగొను=తటముపైఁజేరు 5 జాజఱ=ఒకజాతి 6 జఱభి=ఆసతి 7 తొఱఁగులు=పాఱిపోవుట.

తఱియగుఁ దఱచగు నత్తఱి
తెఱవలు వాతెఱలు[1] దెఱచి తెఱపి గనుట [2]యే।
డ్తెఱ దోఁపఁ దొఱఁగు గలుగుచుఁ
దెఱఁగేదియనఁగ ఱాలు వెల్లమి కృష్ణా॥ ౨౩

తెఱగినతావియు నిడుమలఁ
దొఱగమిఁ గడుఁ[3] దుఱఁగలింపఁ దుదఁ గలుషంబుల్।
దఱుగుట తీఱమి తాఱుట[4]
తఱు లన విలసిల్లె ఱాలు తప్పవు కృష్ణా॥ ౨౪

[5]తుఱుము తుఱిగొనియె ననఁగాఁ
దఱిగె ననం దక్కువనుట తలపోయంగాఁ।
దఱికొలిపెఁ[6] దేఱి కనుఁగొనఁ
దఱుమఱ యనఁ బెద్దఱాలు తలకొనెఁ గృష్ణా॥ ౨౫

తఱిమియన సేసె ననఁగా
దఱియం జొరుమనఁగఁ దలలు[7] దఱిగెద రనఁగాఁ।
దొఱయుట తీఱఁగ తఱఁకన[8]
తఱలక యనఁ బెద్దఱాలు తథ్యము కృష్ణా॥ ౨౬

తెఱఁగొప్పఁ గన్నుదెఱవఁగఁ
దెఱగ న్నన దూఱె ననఁగఁ దేఱుదు రనఁగా।
దొఱలిదె తఱుగం జేయుము
తఱగని కిం కనఁగ ఱాలు తలకొనెఁ గృష్ణా॥ ౨౭

[9]దఱకె నన వెలితి యగు ముం
దఱ యన నొకకాల వాచి తను నెదుఱను ముం।
దఱ యఁబడునొకచో నం
దొఱు ననఁగాఁ బెద్దఱాలు తూకొనెఁ గృష్ణా॥ ౨౮

1 వాతెఱ=పెదవు 2 ఏడ్తెఱ=అతిశయము 3 తుఱఁగలించు=ప్రకాశించు 4 తాఱుట=అడఁగుట 5 తుఱుము=ముడుచు 6 దఱికొలుపు=యత్నింపఁజేయు 7 తఱుగు=ఖండించు 8 తఱక=గింజ పట్టని ధాన్యము 9 దఱకు=వెలితి.

ఇందఱ మిద్దఱు చెదఱుట
యెందఱు కొందఱు ననంగ నేదిఱ యనఁగా ।
నందఱు పెద్దఱికం బన
నిందఱు నన ఱాలు పుడమి నేర్పఱడెఁ గృష్ణా ॥ ౨౯

[1]నెఱి నెఱయ నెఱసి నఱికిన
నెఱి దప్పం బడియె ననఁగ [2]నెఱమంటలు నా ।
[3]నిఱిగొనియె ననఁగ సిందుట
నెఱివేంద్రుక లనఁగ ఱాలు నెలకొనెఁ గృష్ణా ॥ ౩౦

[4]నెఱకులె యమ్ములు నఱుమై
నుఱుముగ నఱుమాడె నంత నుఱుమాడె ననర్ ।
[5]నెఱు పనలము నెఱకూఱిన
నెఱు నఱి సింగమన ఱాలు నెలకొనెఁ గృష్ణా ॥ ౩౧

నూఱువదు లనఁగ నెఱసన
[6]నీఱు పయిం గవిసియున్న నిప్పులనంగా ।
నూఱుచునున్నాఁ డనఁగా
సాఱు విడిచి యనఁగ ఱాలు నయముగఁ గృష్ణా ॥ ౩౨

నెఱి లేనిసఖుం డెమ్మెలు[7]
నెఱపఁగ నెఱనారసంబు[8] నిఱుగం జేయర్ ।
నెఱవుగ నెఱనాఁటించిన
నిఱుఁబేద యనంగ ఱాలు నెలకొనెఁ గృష్ణా ॥ ౩౩

నెఱిచెడక నెఱిక గట్టుట
నెఱవాదులు[9] నఱును దుడిచి నెఱిమొగ మనఁగా ।
నెఱ్రదోవ యనఁగ [10]నఱు జన
నెఱబిరు దనఁ బెద్దఱాల నెలవులు కృష్ణా ॥ ౩౪

---

1 నెఱి=చక్కని 2 నెఱ=నిండు 3 నిఱిగొను=నిండు 4 నెఱకులు=బాణములు 5 నెఱుపు=అగ్ని 6 నీఱు=నివురు 7 ఎమ్మెలు=విలాసములు 8 నారసము=బాణము 9 నఱుము=పొడి 10 నఱుజూ=అణువు.

పఱచెనన వేగఁబోవుట
పఱపెదఁ బఱపితి ననఁగ బడిఁదోలు టగుం ।
[1]బిఱుసనుట వెనుకతీయుట
పఱచినపాట్లనఁగ ఱాలు పనుపడెఁ గృష్ణా ॥ ౩౫

పిఱికితనం బనఁబడు నం
పఱ కోపక [2]పఱియ లగుచుఁ బఱిమాఁచెన్ ననం ।
బఱిగొనుట ముంచుకొను టగుఁ
[3]బిఱుఁ దని సొచ్చె నన ఱాలు పెంపగుఁ గృష్ణా ॥ ౩౬

పెఱమూకలు పెఱచేతను
బఱివఱియలు సేయు టనఁగఁ [4]బఱివోయె ననం ।
బఱవఁగనోపక తోడిఁబడఁ
బిఱివోయె ననంగ ఱాలు పెనగొనెఁ గృష్ణా ॥ ౩౭

పెఱిగినచందము చూపఱ
పిఱిఁదికిఁ బాఱెను ననంగఁ బిఱుదు లనంగన్ ।
బెఱుకలు చిక్కులు వఱపఁగఁ
బఱపకు పఱచు టన ఱాలు పాల్పడెఁ గృష్ణా ॥ ౩౮

పాఱించు నాజి నెడ తెగఁ
బాఱుట జలమెల్లఁ నింకఁబాఱుట యనఁగాఁ ।
[5]బాఱుం డనఁగను విప్రుఁడు
పీఱినవలు వనఁగ ఱాలు పేర్పడెఁ గృష్ణా ॥ ౩౯

పెఱికితిఁ గొండలు పొంపఱఁ
బొఱ యన గఱుపాఱె ననఁగఁ బొఱతీగెనఁ దె ।
ప్పిఱి యేదువెఱిగిన ట్లనఁ
బిఱివేఁడ ననంగ ఱాలు పెంపగుఁ గృష్ణా ॥ ౪౦

---

1 పిఱుసను=వెనుదీయుట 2 పఱియలు=బ్రద్దలు 3 పిఱుఁదు=వెనుక 4 పఱివోవు=కొల్లపోవు 5 పాఱుఁడు=బ్రాహ్మణుఁడు.

పఱవఁగ ననఁ బ్రవహించుట
పఱపుపయిం బొట్లఁబఱచి [1]పఱిపఱియలు గాఁ ।
బఱతెంచి తోలితొప్పఱ
పుఱియలు పొఱకలును తాలపోఁడిమి కృష్ణా ॥ ౪౧

బిఱుపోవుచుఁ గదనంబున
బిఱబిఱ గద ద్రిప్పివైవఁ జేకోని యది డ ।
బ్బఱ యనుచుఁ బట్టి యీడ్చెను
బఱబఱఁగా ననఁగ తాలపగుదులు[2] కృష్ణా ॥ ౪౨

మఱచిన మఱవక మఱియును
మెఱయునెడఁ మెఱసి మెఱపు మిఱుమిట్లుగొనఁ ।
మెఱుములు మీఱఁగ మీఱియు
మెఱుఁగులె కాంతు లన తాలు మించెను గృష్ణా ॥ ౪౩

ముఱిముఱి చీకటి గ్రమ్మఱి[3]
మఱఁగున విహరించి మఱఁది మాఱుమొగము ప ।
ల్మఱు మాఱిమసఁగి యామఱి
మఱవరె మఱి యనఁగ తాలు మహిలోఁ గృష్ణా ॥ ౪౪

మెఱుఁగన మేఘము మఱతురు
మఱచునోకో మెఱసి యింక మ్రాఱటనోళ్లఁ ।
మెఱుఁ గెక్కి మెఱుచు దిక్కులు
మఱతును నే ననఁగ తాలు మానుగఁ గృష్ణా ॥ ౪౫

మాఱీడగునాతఁడు వే
మాఱును[4] గునియంగనేల మచ్చికతోడఁ ।
మాఱలుగకు చేకొను ము
మ్మాఱునుఁ బలికినను తాలు మానుగఁ గృష్ణా ॥ ౪౬

మెఱములు వైచుచు మెఱసియు
[5]మొఱఁగుచు ముఱుమొండె మనఁగ మొఱలిడి రనఁగా ।
[6]మఱువు లన మాటు పెడమఱి

---

1 పఱిపఱి=పీడితము 2 పగుదులు=విధములు 3 క్రమ్మఱి=మరలి 4 వేమాఱు=మాటిమాటికి 5 మొఱఁగు=కుక్కకూయు 6 మఱువు=కవచము.

[1]మొఱకుఁదనం బనఁగ ఱాలు మునుకొనెఁ గృష్ణా ॥ ౪౭
మఱలేక పెక్కుమాఱులు
మఱునాఁడన మాఱుపడుట [2]మైమఱువు లనక ।
మిఱుఁజూపులు మాఱేయఁగ
మఱఁద లనం బెద్దఱాలు మహిలోఁ గృష్ణా ॥ ౪౮
[3]వఱలఁగ ననుటయు వేడుక
[4]వెఱవఱ వెఱచఱవ విల్లు విఱుగఁగ ననిఁ దా ।
వెఱగువడి విఱిచి విఱుగుట
వెఱమృగములనంగ ఱాలు వెలసెను గృష్ణా ॥ ౪౯
[5]వఱదులు గూసెను వేఱొక
వఱతం ద్రోవంగ వెఱచి వఱలి వెఱఁగుతో ।
విఱుగాలియు [6]వీఱిఁడి ని
వ్వేఱవా టదె యనఁగ ఱాలు వినఁదగుఁ గృష్ణా ॥ ౫౦
అట్టు ఱవికె ఱంకు ఱాయి ఱిక్కించుట
ఱేపు ఱేవు ఱేను ఱేసి ఱెక్క ।
[7]ఱేఁడు ఱెప్ప మూసి ఱివ్వన నది దాఁటి
ఱాచుఁ డనఁగఁ బెద్దఱాలు కృష్ణ ॥ ౫౧
సుఱసుఱ యనియెడిచోటను
సొఱచొచ్చుట యనుట ఱాలు చొప్పెడె నిటపై ।
మఱి కలిగెనేనిఁ దెలియుఁడు
[8]తఱ చెందును లేవు కృతులఁ దలఁపఁగఁ గృష్ణా ॥ ౫౨
క్షీరనీరవిభేదంబు చేసినట్లు
ధరణి రేఫఱకారముల్ తాళ్లపాక ।
తిరుమలార్యుండు వేవేఱ ఱెఁ దేటపఱచె
నుచిత మిది గాదె పరమహంసోత్తమునకు ॥ ౫౩

శ్రీకృష్ణార్పణమస్తు ॥ మంగళమహా శ్రీ శ్రీ శ్రీం జేయుఁగా

1 మొఱకుఁదనము=మూర్ఖత్వము 2 మైమఱువులు=కవచములు 3 వఱలు=ప్రకాశించు 4 వెఱవఱ=ఉపాయముపోఁగా 5 వఱదులు=నక్కలు 6 వీఱిఁడి=మూర్ఖుఁడు 7 ఱేఁడు=రాజు 8 తఱచు=ఎక్కువ

శ్రీరస్తు

శ్రీమతే రామానుజాయనమః

# శృంగార దండకము

—ooo—

తాళ్ళపాక యన్నమాచార్యుల కొమారుండు

తిరుమలయ్యంగారు చెప్పిన శృంగారదండకము.

శ్రీ వేంకట[1]క్ష్మాధరోత్తుంగ[2]శృంగాగ్రనిత్యస్థిరాగారు[3], [4]గారుత్మతోదీర్ణ[5]స్వావర్ణభూషావిశేషోజ్జ్వలాకారుఁ, గారుణ్య తారుణ్య[6] లావణ్య సారప్రభాసద్మ[7] పద్మాధరా[8] ధీర[9]లీలాకరోదారసంసారు, సారూప్య[10] సామీప్య సాలోక్య[11] సంలోక్య[12]సద్భక్త[13] ముక్తవ్రజ[14]స్తోత్రపాత్రీకృతాచారుఁ, జారుక్రియా [15]యోగియోగీశ్వర[16]స్వాంతకంజాతసంజాత[17] [18]సంవాస సంబంధు, [19]బంధూక [20]బంధూభవద్భవ్యనవ్యాధరానేకసల్లాపగోపాంగనాలింగనానూన[21] సన్మాను, [22]మానుష్యలీలాకృతామర్త్య [23]సంతోషసంధాను, [24]ధానుష్క ముఖ్యాభిమాన [25]ప్రసూనాస్త్రసందోహ సౌందర్య సాఫల్య రూపా[26]భిరాజద్విశాలాక్షు, నక్షుల్లకగ్రీవ[27] [28]దుర్గ్రాహ [29]నిగ్రాహకోదగ్ర [30]చక్రాబ్జ [31]చాపాసి [32]సంశోభిహస్తారవిందుఁ, సదానందు, గోవిందు, నంకించి[33]యంకించి, యయ్యిందిరా [34]నాథు గాంభీర్య చాతుర్య శౌర్యాది [35]చంచద్గుణస్తోమముం బ్రేమమున్ సర్వవిద్యాధురీణత్వమున్[36] సుప్రవీణత్వమున్ రూపరేఖావిలాసంబులున్

---

1 క్ష్మాధరము=కొండ 2 ఉత్తుంగ=మిక్కిలి యెత్తైన 3 అగారము=ఇల్లు 4 గారుత్మత=గరుడపచ్చలచే 5 ఉదీర్ణ=చెక్కఁబడిన 6 తారుణ్య=యౌవనము 7 సద్మము=ఇల్లు 8 పద్మాధరా=లక్ష్మియు, భూదేవియు 9 లీలాకర=లీలలకుఁజోటగు 10 సారూప్యము=సమానరూపత్వము 11 సాలోక్యము=సమానముగాఁజూచుట 12 సంలోక్యము=భావముచేఁజూచుట 13 ముక్త=ముక్తులైనవారి 14 వ్రజము=సమూహము 15 యోగి=కూడినవారు లేక అయోగి=కూడనివారు 16 స్వాంత=మనస్సనెడు 17 కంజాతము=తామర 18 సంవాస=వాసనతో 19 బంధూకము=మంకెన పువ్వునకు 20 బంధూభవత్=బంధువుగానగుచున్న 21 అనూన=తక్కువకాని 22 మానుష్యలీలా=మనుష్యావతారముఁ నఁజేయులీలలచే 23 అమర్త్యులు=దేవతలు 24 ధానుష్కముఖ్య=విలుకాండ్రలో మొదటివాఁడనునట్టి 25 ప్రసూనాస్త్ర=మన్మథుని 26 అభిరాజత్=ప్రకాశించుచున్న 27 అక్షుల్లకగ్రీవ=అల్పముకాని మెడగల 28 దుర్గ్రాహ=చెడ్డమొసలిని 29 నిగ్రాహక=తిరస్కరించునట్టి 30 ఉదగ్ర=భయంకరమైన 31 అబ్జ=శంఖము 32 అసి=కత్తి 33 అంకించు=స్తుతించు 34 ఇందిర=లక్ష్మి 35 చంచత్=ఒప్పుచున్న 36 ధురీణత్వము=భారమువహించుట (నేర్పును)

[1]నర్మహాసంబులున్ దిక్కులం బెక్కువై [2]పిక్కటిల్లంగ నుప్పొంగి నానాంగనాశ్రేణి కీర్తింపఁగా, నొక్క బింబోష్ఠి యాలించి మోహంబు గీలించి[3] ధైర్యంబు దూలించి యద్దేవతావాళి నిచ్చోటికిన్ మచ్చికం దెచ్చువా రెవ్వ రీమాట యేబోటితో[4] నాడుదున్ జోడుగా నెట్లు నే శేషశైలేశుతోఁ గూడుదున్ మ్రొక్కి యేవేలుపు[5]న్వేఁడుదున్ నేఁడు చూడంగ నా కొక్కయేఁ డయ్యెడున్ వాఁడి పూజొంపముల్[6], వేఁడి క్రొవ్వెన్నెలల్, క్రూరముల్ కీరముల్, ఘోరముల్ [7]భృంగఝుంకారముల్, [8]దీపితారోపముల్[9] కోకిలాలాపముల్, విస్ఫురత్కోపముల్ చిత్రపాంచాలికా[10] రూపముల్, జాలముల్[11] మందవాతూలముల్[12], సంతతాభీలముల్[13] శారికాజాలముల్, వీని నే నెట్లు సైరింతుఁ [14]జేతోభవాస్త్రంబు లేరీతి [15]వారింతునో యంచుఁ జింతం [16]గపోలోపరిన్యస్త[17]హస్తాబ్జయై దుస్తరస్వేదయై [18]యానమన్మస్తయై మోము వాడంగ బెన్గొప్పు వీడంగ [19]జన్గప్పు జాఱంగ నిట్టూర్పులున్ మీఱంగ [20]బెట్టాస లూరంగ మైఁ [21]బారవశ్యంబు దేరంగ[22] లక్ష్మీధవప్రార్థనాదీనయై యున్న కన్యన్ సఖుల్ చూచి [23]యుద్యుక్తలై యేచిఁ యోయమ్మ యీకొమ్మ[24] కై కొన్నయందంబు వే ఱొక్కచందంబు మున్నెన్నఁడున్ విన్నదిం గన్నదిం గాదు మాఱుత్తరం బీదు వీక్షింప నీక్రొత్తలెల్లన్ వెసం[25]జిత్తజావేశమే యంచు నానెచ్చెలిం జూచి యోలేమ[26] నీమానసం బేమి గామించెనే [27]దీమసం బింతయున్ లేదు సంతాప మింతేటికే కాంతలం జూడవే యాడవే మాట నీజాడ[28] నేఁ డేటిదే బోటి నీతోడిబాలల్ గడుం జూడ [29]గోలల్ నినుం బోలరే తాళరే కాఁకలన్ జాలు నీకేల యీజాలి మాతో నెఱింగింపు నీయింపు సొం పొందఁగా నంచు నత్తోయజాక్షిన్ జలక్రీడచేఁ గొంత వంచింప నూహించి నేపుల్ పచారించి

---

1 నర్మ=మేలపు 2 పిక్కటిల్లు=నిండు 3 కీలించి-తగిల్చి 4 బోటి=స్త్రీ 5 వేలుపు=దేవత 6 జొంపములు=గుత్తులు 7 భృంగ=తుమ్మెదలయొక్క 8 దీపిత=మంటలను 9 ఆరోపముల్=కల్పించునవి 10 పాంచాలికా=బొమ్మలయొక్క 11 జాలముల్=కిటికీలు 12 వాతూలముల్=గాలికలది 13 ఆభీలముల్=భయంకరములు 14 చేతోభవ=మన్మథునియొక్క 15 వారింతు=తొలంగించుకొందును 16 కపోలములు=చెక్కిళ్లు 17 న్యస్త=ఉంచఁబడిన 18 ఆనమత్=వంగిన 19 చన్గప్పు=పైఁట 20 బెట్టు=అధికము 21 పారవశ్యము=ఒడలు తెలియనితనము 22 తేరన్=కలుగఁగా (పొందగా) 23 ఉద్యుక్తలై=ప్రయత్నించినవారై 24 కొమ్మ=స్త్రీ 25 చిత్తజావేశము=మన్మథుని యావేశము 26 లేమ=యౌవనవతి 27 దీమసము=ధైర్యము 28 జాడ=తీరు 29 గోలలు=ఏమియుఁ దెలియనివారు.

చేతోవికాసంబు గావించి, యాచక్రవాకస్తనిం దోడికొంచుఁ, మహాహ్లాదద్యాన
పీఠీలసత్కేళికాసారకాసారముం జేసి, యాలోలమీనంబులన్, మీఁదిఫే-
నంబులన్, హంసయానంబులన్, సన్నిధానంబునం జూపి, భృంగంబులన్,
భాసంగంబులన్, నీరభంగంబులన్ సుప్రసంగంబుగాఁ జెప్పి, కోకంబులం,
గ్రౌంచలోకంబులం, బుండరీకంబులన్ సోకనేకంబుగాఁ జూపి, కూలంబులం,
గంజనాళంబులన్, సుప్రవాళంబులం, జాలమేలంబుగా వైచి, యాకేమకుం
దోయకేళీసమాసక్తి పుట్టించి, సోపానమార్గంబు మెట్టించి, యం దోల-
లాడించి, యొండొండ జోడించి, క్రీడించి యాదండ వేదండయానల్, వడిన్మండ-
లాకారమై యుండి క్రీడింపఁగా గాంచి, యప్పంకజావాసముం గాచియున్నట్టి
కాంతల్, హరిం జేరి, దేవా భవద్దివ్యపద్మాకరాంభోవగాహక్రియాసక్తిమై,
నాకుపద్మాక్షి యేతెంచి, కాంతాసహస్రంబుతోడన్ విజృంభించి, వర్తింపం
చుచుం, గాంతిమై నున్నయక్కాంతుబాణంబుచందంబునం, గందువం బాయు
నయ్యిందురేఖాప్రకాండంబుపోల్కిన్, మహీసీమఁ బెంపారుసౌదామనీవల్లిభా
వంబునం బొంచి, మాటాడురాయంచరీతిన్, జగన్మోహనాకారమై మించు,
నమ్మచ్చకంటిన్ విలోకించి, నీకున్ వధూరత్నముంగా, మదిం గోరి యున్నార
మంచుం, దగన్ విన్నవింపన్, రమావల్లభుం డుల్లముత్ఫుల్లమై, పల్లవింపంగఁ
దద్దర్శనోత్సాహసంసక్తుఁడై, ప్రేమసంయుక్తుఁడై, తత్సమీప స్ఫురద్వజ్ర
వైడూర్యగారుత్మతాంభోజ రాగేంద్రనీలాదిరత్నప్రభాస్తోమ, చామీకరో
ద్దామ, దామాంచితోత్తుంగరంగత్పతాకావళీ, భవ్యసౌధంబుపై నెక్కి, లోక
త్రయీజిత్వరానంగ భల్లీలసద్దృష్టివల్లీసమాంగోన్నమల్లీల నోలాడఁగా
గామిని న్వేమఱుం జూచి, కామించి, పంచాయుధోద్రేకముం బెంచి,
యాసాస లెక్కించి, యాకారసామగ్రి లెక్కించి, రోమాంచితాంగంబున
న్నిల్చి, తద్దృష్టిపాతం బపేక్షించి, హర్షించి, యున్నంతఁ గాంతల్ జలక్రీడ
చాలించి, తత్ప్రాంతసీమన్ సమీచీనచీనాంబరాలేపనాలంక్రియావాంఛచేతం
బరాకై ప్రవర్తింప, నద్దేవదేవుండు, చేత స్మహాహేమనాళంబు సంధించి,
యక్కొమ్మఁ గస్తూరియుంటం గుచం బంట, భూత్కారమారూఢిఁ గావింప
నయ్యింతి బిట్టుల్కి, నల్దిక్కులం జూచి, యక్కాంతు నీక్షించె, నచ్చొప్ప
లచ్చొత్తిన ట్లిచ్చలన్, మచ్చికల్ రేఁచి, యన్యోన్యరూపంబులం గ్రుచ్చిన
ట్లుండి, కందర్పకోదండముక్తారవిందోత్పలాస్త్రాకృతిం జెంది, శోభిలె, నయ్యొ

ద్దఱుం దన్మయావస్థచేఁ బొంది, రంతున్ సరోజాక్షి తా మున్ను విన్నట్టి శ్రీవేంకటేశుం డితం డంచు భావించి, సేవించి వేవేగ లీలాగతిన్, గాలి నాడించు కేళీపటంబందు, నందంబుగా, విన్నపంబుల్ దగం గస్తూరిన్ వ్రాసి సూత్రంబునం గట్టి యాచక్రిసౌధంబుచాయన్, ముదం బార నాడింపఁగా గాంచి, యక్కేశవుం డేచి బంగారుపుంజిల్కునం జుల్కఁగా నేర్పునం జేపుగాఁ జేసి విస్తారహస్తారవిందంబునం బట్టి, తన్మత్తకాశిన్యురువ్యస్తవిన్యస్త, సప్రేమ వాక్యాంకురస్వచ్ఛపఙ్క్తిం, దదాసక్తిఁ బాఠంబు గావించి, యచ్చో నిజప్రేమమున్, వ్రాసి పుత్తేర, నాశారికాలాప చేరంగఁ దత్పుస్తకముం జుట్టి కేళీపటం బతితోఁ బట్టి, యిందీవరశ్యాముసందేశముం గాంచి, హర్షించి, ధాత్రీకుమారీకరస్థంబు గావించి, యున్నంతలోఁ, దత్సఖుల్ చేర నేతెంచి యయ్యిందుబింబాస్య నుద్యానకేళిన్ వినోదింప బోధించి, నానాద్రుమస్తోమ విశ్రామకామప్రియారామసీమం బ్రవేశించి, మందారముల్ దూఱి, కుందంబులం జేరి, యందంద బై లాచి సం దీక చే వైచి నీపంబులం బట్టి, ధూపంబులన్ ముట్టి, పంతంబులన్, రంతులన్ వింతగా, నేలలం, దూఁగుటుయ్యాలలం బాడుచున్ బాలలం, బోఁకపూఁబాలలన్ వ్రేయుచున్, బంతులన్, మల్లెపూబంతులన్ ఱువ్వుచున్, వంతులన్ మీఱి సేమంతులన్ మీటుచున్, పేరులంబిల్చి, పూఁజేరులం గ్రుచ్చుచున్, బీరముల్ మించి జంబీరముల్ చిమ్ముచున్, దావులం బొన్నపూఁదావులం గ్రోలుచుం, జల్లఁగా దెమ్మరల్ చల్లఁగా మెచ్చుచుం గేలి నొండొండ కెంగేలఁ గీలించుచున్ నెచ్చెలిం జూచి నేడిచ్చటం, గందుకక్రీడ గావింతమా, వింతమార్గంబుగా, నిందురా, యిందురాజన్ముఖీ, చూతమా, చూతమాలూరపుంజంబు, మోమెత్తి మాటాడవే యాడవే సాఁం బోనేల, పోనే లతాతన్వి నాయున్కియేమక్కడా యక్కడాయంగ రమ్మా, నినుం గానవా కాననాంతస్థలం బేమి నీకందువా కందువాఱన్, మెఱుంగారునీమోము దేచందమా, చందమామన్ విడంబించ క్రీడాలతాగార, మిచ్చోటికిన్ దూరమా, దూఱ మా కేల రమ్మంచు నారామ నారామకేళిం జెలంగింప నయ్యింతి పూవిల్తుపూఁదూపులంజిల్క మొత్తంబు రారాపులం గామినీ విప్రలాపంబునన్ మోహతాపంబునం గ్రాఁగి జాలిం గడున్వేఁగి రాగంబునన్ మాఁగి బాష్పంబులో నాఁగి యిందిందిరశ్రేణి దూషించి, మందానిలున్ మీఱి భాషించి, దోషాకరున్ దూఱి రోషించి, ఘోషించు కేకిం బ్రమోషించి, కూజత్పి

కాళిన్ విసర్జించి, రాజత్కపోతంబుఁ దర్శించి యన్యప్రసంగంబు వర్జించి, నారాయణస్నేహ మర్థించి, దీపింపఁగాఁ దద్వయస్యల్ నిరూపించి, శైత్యోపచారంబు సేయన్ విచారించి, యక్కోమలిం దమ్మిపూసెజ్జపై నుంచి, ప్రాలేయనీరంబుఁ గర్పూరపూరంబు సద్గంధసారంబు మేదించి తోరంబుగాఁ బూసి, యంతంతఁ బైఁ దాలవృంతంబు లాడించి, రాగంబుతోడం, బరాగంబులన్ గుప్పి, నానాలతావృక్షసూనంబులం గప్పినన్ వేఁడిమై తోఁచెఁ బూఁబోడి కవ్వేళఁ గేలీపటీధారి, చంద్రాస్యవాక్ప్రౌఢిమన్ మించి పల్కెన్, మహాఘర్మఘర్మాంశుదీప్తిచ్ఛటాచ్ఛన్నపాంథున్ విలోకించి యశ్రాంతుఁగాఁ జేయుచో, డప్పికిం గప్పురం బొప్పుగా నీ నగుంగాక హైయంగవీనాతిపానంబు సేయింప నేలా, సరోమండలీసారభోదండసత్పుండరీకంబు సాంపారఁగాఁ జేయ, నాశారదోదారకాలంబు గోరం దగుంగాక, ప్రాలేయజాలాఖిలాభీలకీలాలవేలాభిలాషంబు లేలా, లసల్లీల, మల్లీమతల్లీసువల్లీమిళత్కోరకంబు న్వికాసంబు నందింపచో, శీతవాతూలనీతాంబుసేకంబు యందగుంగాక ధారాఖరాసారఘోరోత్తరం బైనదాత్రంబు నేలా ప్రయోగింప నంగీకృతోత్తుంగసంగీతభంగీహితానంగభృంగిం జెలంగింపుచోఁ జందనస్యందనాంకోలకోలాతసీశ్రేయసీకుందమాకందబృందాచ్ఛగుచ్ఛాళిచేఁ గాక, సంపంగిజొంపంబుచే, మేను గంపింపఁగా, నొంప నేలా, సఖిప్రాణబంధుం, గృపాసింధు శ్రీవేంకటాధీశు, వేవేగఁ గూర్పం దగుంగాక, యీ చేఁత లేలంచు నాత్మీయహస్తాబ్జవాతూల, లీలాపటం బచ్చటం జూపినన్ నెచ్చెలుల్ చూచి సంపూర్ణసంతోషలై, యాతఁ డస్తోక, లోకప్రకాశాంచితాకారుఁ డాక్రాంతశక్రాతులాక్రీడమందారవిక్రాంతిసంపన్నుఁ డంభోజసంభూతశుంభారిజంభారి, సంభావ్యగ భీరభవ్యప్రభావుండు దేవాదిదేవుండు లోకేశ్వరుండా రమానాథుపైఁ గోర్కు లీడేఱెనే నీవయోరూపలీలల్ ఫలించెంగదే, వన్నెబంగారుపై వాసనల్ పుట్టెనే, యెన్ని పుణ్యంబులన్ మున్ను దా నోఁచితే యంచు బాలం బ్రశంశించుచుం గొందఱిందీవరాక్షుల్ ముకుందున్ వడిం దోడితేఁ గోరి మౌనీంద్రసంఘాతనానామరవ్రాతదివ్యాప్సరోజాతనీరంధ్రసంచారమున్, భవ్యదివ్యాంబరాలోభసంశోభితాకారమున్, హేమకుంభస్ఫురద్గోపురోదారముం దోరణీభూతమందారముం జారుతన్మందిరద్వారముం జేరి, దౌవారికాశ్రేణిచే శ్రీమనోహారికిన్ శౌరికిన్, విన్నవింపించినంతం దదాహూతలై, చిత్తసంప్రీతలై నవ్య

కక్ష్యాంతరంబుల్, మొగిన్ దాటి, సింహాసనాసీను, సేవాపరాధీను, మూర్తీభవద్భానుకోటిప్రభాప్రాదురాసీను, నా దేవకీసూను, నీక్షించి దండప్రణామంబు లొండొండ గావించి సౌగంధికోపాయనంబుల్ సమర్పించి యో దేవ, మూకన్నె నీవన్నియల్ పౌరకాంతల్ ప్రశంసింపఁగా, విన్కలిం జిక్కి, సౌధంబుపై, నిన్ను వీక్షించి తాఁ గన్కలిం జొక్కి మోహించె నో మోహనాకార యో నిర్జరాధార మోభక్తమందార యోదివ్యశృంగార యివ్వేళ విచ్చేసి యవ్వాలుగంటిం గృపం జూచి నీరాణివాసంబుగా నేలి మన్నించి రక్షింపు మంచుం జెలుల్ వల్కఁ జేతోవికాసంబుతో మందహాసంబుతో నవ్విభుం డిచ్చలఁ న్మెచ్చి యిష్టార్థముల్ వారి కిప్పించి మోదంబుతో హారకేయూరరాజత్కిరీటజ్వలత్కుండలప్రోల్లసత్కౌస్తుభస్వచ్ఛకాంచీముఖానేక భూషావలుల్ దాల్చి పీతాంబరద్యోతమానాంగుఁడై సాంకవస్నిగ్ధుఁడై వైజయంతీకసద్వక్షుఁడై పక్షిరాజోల్లసద్వాహుఁడై తత్సఖుల్ గొల్వ శృంగారపుందోటకున్ వచ్చి నానామరౌఘంబుఁ దద్వారసీమంబునన్ నిల్పి తార్క్ష్యావరోహంబు గావించి, తా నావధూటీలతాగారముం జేర వేంచేసి రామన్ మనోజాభిరామన్ గుణస్తోమసీమన్ బ్రియాసక్తికామన్ సమారూఢచంద్రోపలోదగ్రశయ్యాంతరాళన్ సరోమాంచజాలన్ గుచాకీర్ణఘర్మాంబువారాశివేలన్ నిజధ్యానసప్రాణలీలం బరిశ్రాంతదేహన్ మనఃకల్పితాత్మోపగూహన్ దిదృక్షాసముద్యత్కటాక్షప్రవాహన్ మహోత్సాహసంపూరితేహాసమూహన్ మదిన్ వేడ్క లుప్పొంగ నీక్షించి పూఁబాన్పుపైఁ జేరి కూచు[ఁ]ండి కారుణ్యపూరంబు పై వంచి తాపంబు వారించి, యాకాంత నేకాంతసంభాషణానూనలీలం బ్రసంగించి, కేలం గురుల్ దువ్వి మేలంబుతో నవ్విజవ్వాది క్రొవ్వాఁడిగోరం దగం జిమ్ముచున్ ముక్కువం జెక్కు లొక్కింత చే నొక్కి, కస్తూరికాగంధసారంబు పాలిండ్లపై మెత్తి, బింబాధరాస్వాదగాఢోపగూహంబులన్ మర్మముల్ ముట్టి, కందర్పకేలిం జెలంగించి యానీరజాతాక్షి విజ్ఞాపనం బెల్ల నాలించి లాలించి సౌభాగ్యసామ్రాజ్య మేలించి తద్భామినీరత్నముం దాను బక్షీంద్రుపై నెక్కి, శ్రీవేంకటేశుండు సంప్రాప్తసంతోషుఁడై కామకోటీద్యుతిస్థాపితాశేషుఁడై సారతానేకచేష్టాలసద్భూషుఁడై సారనర్మక్రియాచారుసంభాషుఁడై సమ్మతిం గ్రమ్మరం గొమ్మతోఁ గూడి తా ముందు పెంపొందునయ్యిందిరామందిరం బైన, యాత్మీయగేహంబు నందుం బ్రవేశించి యుండెందగన్ ॥

వృ॥ సన్నుతిఁ దాళ్లపాకపురశాసనుఁ డన్నయతిమ్మనాయుఁడం ।
త్యున్నతిఁ జెప్పె దండకము దుగ్ధపయోనిధికన్యకారతి ॥
స్విన్నమృగీమదాంకునకు వేంకటభర్తకు నిత్యభోగసం ।
పన్నునకా రవీందుకులపర్వతతారకమై చెలంగఁగాన్ ॥

శ్రీకృష్ణార్పణమస్తు శ్రీ వేంకటేశాయ నమః

శ్రీ శ్రీ శ్రీ

---

# వైరాగ్యవచనమాలికాగీతాలు.

(పె. తి. చా.)

శ్రీమతేరామానుజాయనమః

శ్రీతిరువేంగళనాథదేవునికిఁదాళ్లపాక యన్నమాచార్యులకుమారుండు పెదతిరుమలాచార్యులు విన్నపము సేసిన వైరాగ్యవచనమాలికాగీతాలు

శ్రీవేంకటేశాయనమః

గుజ్జరి (ఏకతాళి)

శ్రీవేంకటగిరిదేవా నాదేహంబు నీవుండెడినిత్యనివాసంబు ।
నాజ్ఞానవిజ్ఞానంబులు నీయుభయపార్శ్వంబుల దీపంబులు ।
నాముకుఁజెఱమలయూర్పులు నీయిరుదెసలం బట్టెడి యాలవట్టంబులు ।
నామనోరాగంబు నీకుం జాదకావి వలువ ।
నీకుమ్రొక్క నెత్తినచేతులు రెండును మకరతోరణంబులు ।
నాభక్తియే నీకు సింహాసనంబు ।
నామేనం బొడమిన పులకలు నీకు గుదులుగ్రుచ్చి యర్పించిన పూదండలు ।
నేమిమ్ము నుతించిన నుతుల యక్షరరవంబుల భేరీభాంకారఘంటికానాదంబులు ।
నాపుణ్యపరిపాక ఫలంబులు నీకు నైవేద్యతాంబూలాదులు ।

మదీయ నిత్యసేవాసమయ నిరీక్షణంబులునీసర్వాంగంబుల నలందిన
తట్టుపునుంగు ।
నా సాత్త్విక గుణంబు నీకుధూప పరిమళంబు నీవుదేవదేవుఁడు నేనచర్చకుండను ।
ఈరీతి నిత్యోత్సవంబు నాయందు నవధరింప శ్రీ వేంకటేశ్వర, రామటియును॥౧॥

శంకరాభరణము (తివడ)

నందకాయుధ ధరా నీ యాయుధంబులకు జయజయ ।
నీవాహనంబులకు శుభమస్తు ।
నీపరివారంబులకు క్షేమంబు గోరెద ।
నీ కల్యాణగుణంబులకు నుత్తరోత్తరాభివృద్ధియగుంగాక ।
నీసర్వాంగంబులకు శోభన పరంపరావాప్తి యొసంగవలయు ।
నీదేవుళ్లకు మంగళ మహాశ్రీశ్రీలగు ।
నీమహిమకు ననంత విధార్చనము ।
నీభుజాబలమునకు నపరిమితస్తోత్రంబు ।
నీచక్కందనమునకుఁబుష్పాంజలి ।
నీయుదారత్వంబునకు శరణంబు ।
నీశ్రీవత్స కౌస్తుభాదిచిహ్నంబులకు సతతప్రార్థన ।
నీపాదంబులకు సాష్టాంగనమస్కారంబునుం జేసెద ।
నేమినిమిత్తంబునేసెదనంటివా, నాలుగు యుగముల ధర్మంబులు, సకలజంతు
వుల పరిణామములు ।
కమలాసనాది దేవతల బ్రతుకులు నీమూలముగావున నీవుశుభమున నుండుటే
మేలు శ్రీవేంకటేశ్వరామటియును ॥ ౨ ॥

శ్రీరాగము (ఏకతాళి)

అలమేలుమంగపతి నిన్ను వెదకి కనియెదమన నెంతవారము ।
నీసుద్దులు పెద్దల నడిగియడిగి వైకుంఠనివాసుఁ డవనఁగా నీ వూరెఱింగితిమి ।
విష్ణు వాసుదేవ నారాయణ నామంబులు విని నీపేరెఱింగితిమి ।
శరణాగత రక్షకత్వము నీకుంగలదనంగా నీగుణము దెలిసితిమి ।
శ్రీవత్సకౌస్తుభాది చిహ్నంబులుచూచి నీగుఱుతెఱింగితిమి ।
నీలమేఘశ్యామ లక్షణంబులు గలుగంగా నీవర్ణంబెఱింగితిమి ।

శేషాచలనివాసంబుకతన నీగోత్రంబెఱింగితిమి ।
పురుషోత్తమఖ్యాతిచేత నీపౌరుషంబెఱింగితిమి ।
వేణునాద వినోదివనిచెప్పంగా నీవంశంబెఱింగితిమి ।
మత్స్య కూర్మాద్యవతారంబులువిని నీపుట్టువు లెఱింగితిమి ।
నీకుత్రమొక్కెడదను న్నిట నధికుండవని నిన్నుఁ గొలిచితిమి ।
యింక నీమహిమలు గొనియాడెదము పాడెదము ।
శ్రీవేంకటేశ్వరా వఃఱియును ॥ ౩ ॥

రామక్రియ (రూపకము)

శ్రీరాధికశయనా కమలంబు సూర్యుని కెదురు చూచినట్టు ।
నాహృదయపద్మంబు రవిమండలవర్తివైన నీకెదురుచూచుచున్నది ।
కుముదంబులు చంద్రోదయం బపేక్షించినట్లు నాకన్నుం గలువలు భవదీయ ముఖచంద్ర దర్శనంబపేక్షించుచున్నవి ।
మయూరంబులు మేఘాగమనంబునకుం జెలంగినట్లు నామనోమయూరంబు నీ మేఘవర్ణంబైన తిరుమేనుదలంచి యానందించు చున్నయది ।
ముత్యపుఁజిప్పలు స్వాతిచినుకులకు నోళ్లుదెఱచినట్లు నావదనశుక్తి నీశ్రీపాద జలంబులకు వికసించుచున్నది ।
సర్పంబులు గానంబులుగోరి చొక్కి పడగలెత్తియాడినట్లు నావీనులు నీకథలను నాలకించుచున్నవి ।
నీవు పరాత్పరమూర్తివి నేనుప్రకృతిసంబంధంబులైన యంగంబులు ధరియించినవాఁడ ।
నిది యెట్లుకూడు ననవలదు । ఆప్రకృతికి నీవు చైతన్యమవు ।
ఈచుట్టఱికము తొల్లిగలుగంగ నే దీనికీ యనురాగము గలిగియున్నది ।
కన్నెఱుంగకున్నం గడుపెఱుఁగునండ్రు । లోకులు
ఇంతియకాని నిను నెఱుంగ నెంతటివాఁడ నాయాసవిన్నవించితి నింతియు నిన్నుం గక్కసించిన వాఁడఁగాను సుమ్మీ శ్రీవేంకటేశ్వరా ॥ ౪ ॥

లలిత (జంపె)

దామోదరా సకల తీర్థంబులు మీ కోనేటనే యాడితి ।
తిరుపతుల విగ్రహంబులు మీమూర్తియందె దర్శించితి ।
సర్వదాన ఫలంబులు మీకు నొకకాసు గానుక వెట్టినయందె ఫలియించె ।

విహిత యజ్ఞాది కర్మంబులు మీకైంకర్యమున నేతిచరితి ।
జపంబులన్నియును మీ తిరుమంత్రమునందె జపియించితి ।
వేదపాఠంబు మీసంకీర్తనయందె యభ్యసించితి ।
తపములు వైష్ణవాచారముల లభియించె ।
నింక నేమిటం గడమలేదు ।
నాహృదయకమలంబున నీవున్నవాడవు ।
నామనంబు శోషింపంబనిలేదు ।
నాశెంబైన టంకంబునకు వట్టంబు గొనరాదు ।
బండారమునం బడిన లెక్కకు పరులు చూచి చెప్పం జోటులేదు ।
ఆరీతినేనీసుముద్రధరియించినవాడ ।
నే నీసొమ్మైనవాండ నగుటం జేశి ।
యేదోషంబులు నన్నుం బైకొనకుండంజేసి రక్షింపవే శ్రీ వేంకటేశ్వరా
మఱియును ॥ ౫ ॥

మలహారి (తివడ)

జానివారి తొల్లి నే నుత్తమ ధర్మంబు లెఱుంగుదునా ।
నామీదం గృపవెట్టి పెద్దలు నన్ను నాచారవంతుం డనవలయునని యేడువ
హామానంబు రేంచి సాత్వికునిం గాం జేసితివి ।
వారులు నన్నుం జెనకుదురో యను పిరికితనంబు వొడమించి శాంతునింగాం
జేసితివి ।
అలమటలం బొంది ధనంబార్జించు వేసటనొందించి విరక్తునిం జేసితివి ।
కాంతలు ధనం బపహరింతురనియెడు లోభంబువుట్టించి జితేంద్రియునింగాం
జేసితివి ।
నరకభీతిని వారించుటకై నీశరణుచొరంజేసి నీమీందభక్తిపుట్టించితివీరీతి
ననాది సంసారసక్తుండనైన నన్నునొకొక్క యుపాయంబున
మీకభిముఖుం గావించుకొంటివి ।
మఱి యింక నేం బ్రార్థించి నీకుం జేయు విన్నపము లేమియున్నవి ।
నీపై వికప్రయత్నంబుముందఱ మామానుష యత్నంబులాచరింప సిగ్గయ్యెడిని ।
బాపుబాపు నిన్ను మెచ్చి నీకేమి యొసంగెదము ।
నిన్నుం బొగడుటే మా చేతనైనపని శ్రీవేంకటేశ్వరా । మఱియును ॥ ౬ ॥

భూపాళం (రూపకం)

పురుషోత్తమా వేదంబులు రత్నాకరంబుల వంటివి।
తమ లోపలి యర్థంబులు బయలుపడనీవు।
పురాణంబులు గంట వేటకాండ్రవంటివి।
నానార్థంబులుం జాటిచెప్పి భ్రమయించుంగాని వొకట నిశ్చయంబుం దేట పడనీవు।
భాట్ట ప్రాభాకరాది శాస్త్రంబు లన్యోన్య శత్రువులవంటివి।
వొక్కొక్క మతంబు వేరొకమతమును ఖండించుంగాని।
నీమీఁది భక్తి బోధింపవు।
దానంబు లింద్రజాలంబుల వంటివి।
వొకటిపదియై యనుభవింపఁ జేయుంగాని ముక్తికిం దెరువు చూపనేరవు।
యితర కర్మంబులు చేనిపంటల వంటివి।
జన్మపరంపరలకు హేతువులై దేహంబులు మోలపించుంగాని వైరాగ్యం బులు వొడమనీవు।
వీని చందంబు లిట్టివి యేమిటందెగు సంశయంబు నిక్షేపంబు పెట్టినవాడే చూపక కానంబడదు।
నీవు సర్వజ్ఞుండవు నాకునిశ్చితార్థం బిట్టిదని తెలుపంగదె శ్రీవేంకటేశ్వరా। మఱియును ॥ ౭ ॥

సాళంగనాట (ఏకతాళి)

స్వామీ నీవు రక్షింపఁదలంచిన బ్రహ్మశాపంబేమిసేయు।
నుద్ధవుని నేడునుం జిరజీవునింగాఁ జేసితివి బ్రహ్మాస్త్రంబేమి సేయఁగలదు పరీక్షిత్తును బ్రదికించితివి।
బ్రహ్మమాయ యేమిసేయంగలదు వత్సబాలకుల నిర్మించితివి।
మృత్యువేమిసేయంగలదు। సాందీపుని కొడుకులం దెచ్చితివి।
పాపమేమిసేయంగలదు। అజామిళుని నుద్ధరించితివి।
అన్నిటాఁ నీవుబలవంతుండవౌట యీ చేతలం గానంబడియె।
నీ దాసులైన వారిని భయంబులువొందకుండంజేసి కాతువు।
నీప్రతాపమేమని వర్ణింపవచ్చునే శ్రీవేంకటేశ్వరా మఱియును ॥ ౮ ॥

వరాళి (తివడ)

పుండరీకాక్షా అజ్ఞాన జంతువులైన మేకపోతు లింద్రాది దేవతలకుఁ బశుపు రోడాశంబులైన సంబంధంబున తముఁ గాచుగొల్లవాని తోడ గూడిస్వర్గభోగంబు లనుభవించునట ।

రాజ్యలోభంబున గ్రోధంబు వెంచి సమరరంగంబున నన్యోన్య హింసాపరులైన వీరపురుషులు సూర్యమండలంబు జొచ్చి పోయి దివ్యపదంబుల నుభవింతురట ।

కామాతురులైన సతులు పతులఁబాయలేక కళేబరములుఁ గౌఁగిలించుకొని అన లంబులో బ్రవేశించి వుత్తమగతులఁ బొందురట ।

సమ్యజ్ఞాన సంపన్నులై నీదాసులై దేహంబులందు నీలాంచనంబులైన తప్త శంఖ చక్రల ముద్రలం బరిశుద్ధులై కామక్రోధ పశువుల జ్ఞానాగ్నిలో వేల్చి తులశియుక్తమైన నీశ్రీపాద తీర్థ సోమపానంబునం బాపంబులు విదల్చి నీప్రసాదమనెడి పురోడాశంబుగొని ।

ఆచార్య ముఖంబునం దిరుమంత్ర యాజమాన పాఠంబులు జపియించి నీకుం బ్రీతిగా శ్వేతమృత్తికా శ్రీచూర్ణ దారణంబులు సేసి పద్మాక్షు తులశి మాలికలు పూని నీపేరులుంబెట్టుకొని నీపూజా యాగం బులు నిత్యంబునుంజేయు వైష్ణవోత్తముల భాగ్యంబులేమని వర్ణించవచ్చునే శ్రీవేంకటేశ్వరా మఱియును ॥ ౯ ॥

బౌళి (తివడ)

పద్మనాభా నీకైమ్రొక్కనెత్తిన కేలి నమస్కారంబు ముంజేతి కంకణంబు ।
నీలాంచనంబైన తిరుమణివడంబుల జోడు మంగళసూత్రం ।
బితరంబుమాని నిన్నేకొలుచుట పాతివ్రత్యధర్మంబు ।
నీదాసుల సంగతి మెలంగుట కులాచార నియమము ।
నీపైభక్తిని నిష్ఠకుంజొచ్చుట వుంక్కువధనం బందుకొనుట ।
నీదాస్యమే మానంబు । కైంకర్యంబుసేయుటే ।
కాంపురంబుసేయుట । నీమూర్తి సేవించుటే సదానుభవంబు ।
నీముద్ర ధరియించుట చక్కందనం ।

భాచార్యోపదేశంబు యావజన్మ సంపదయని నిన్నుభజించువారలు
శ్రీవైష్ణవులు ।
యిటువంటివారలకు నీవువరదుండవని వింటిని ।
నేను వీరలవాండనే యని చిత్తంబునంబెట్టుము శ్రీవేంకటేశ్వరా
మఱియును ॥ ౧౦ ॥

సాళంగనాట (త్రివడ)

పరమపురుషా నే దుర్జనుండనని యెవ్వరుమరుగుపడ విన్నపము సేయుదురో ।
యిప్పుడే నా నేరములు నేనచెప్పుకొని మండాడుకొనియెద నదియెట్లంటేని ।
నేజేసిన పాపములు ననుం జుట్టుకొనియెనేని నీ నామోచ్చారణంబుసేసి తప్పించు
కొనియెద నీచేతం గల్పితంబులైన విషయంబులు బాలింపవచ్చె
నేని ।
నామదిలో నీ పాదంబులు దలంచి మఱుంగున డాగెదను ।
పురాకృతకర్మంబు లనుభవింపవలయునని పట్టుకొనియెనేని నీవాడనని బలి
మిం[ద్రో]సెదను ।
యమ కింకరులు నా తెరువు వచ్చిరేని నాభుజంబుల నీశంఖచక్రలాంఛనంబులు
చూపి వెఱపించెదను ।
సంసార పాశంబులు నన్నుం దగిలెనేని ।
నీకథలు విని పరాకు సేసుకొనియెదను ।
నీమాయ నన్ను ముంచుకొనెనేని నీదాసులకుం జెప్పి నీకు విన్నపంబుసేయించెద।
నివి యపరాధంబులని చిత్తంబునం జిట్టరు శ్రీవేంకటేశ్వరా మఱియును ॥ ౧౧ ॥

ముఖారి (జంపె)

కోటిసూర్యప్రకాశా నీలీలావినోదంబునకు నీవు గడియించుకొనిన ద్రవ్యంబులు।
లవణేక్షు రస దధిక్షీరాజ్యాదులు సముద్రంబులై యున్నవి ।
కాంచన రజత ముఖ్యలోహంబులు పర్వతంబులై యున్నవి ।
పద్మరాగ వజ్ర వైడూర్య రత్న సంఘంబులు భూగర్భంబున నిక్షేపంబులై
యున్నవి ।

సకలధాన్యం నిచ్చకొత్తపంటలై రాసులవుచున్నవి ।

పుణ్యనదులు నీ రాజ్యంబునకు కట్టుంగాలువలెయున్నవి ।

పుష్పఫల సమేతంబులైన కాననంబులు నీశృంగారపుఁదోటలైయున్నవి ।

గజవాజి పదాతి సమూహంబులతోఁడి పట్టణంబులెందు జూచిన తాణంబులై
యున్నవి ।

జగదేకకుటుంబివైన నీవిటువంటి సంసారంబు సేయంగాఁ జూచి నోరూరుచు
నితరులు నిన్ను మోక్షంబడుగ నెట్లు సమ్మతించెదరు నీతోఁడి
కాఁపురంబే కోరుదురు గాక వారివలనం దప్పేమి శ్రీవేంక
టేశ్వరా మఱియును ॥ ౧౨ ॥

నాదనామక్రియ (జంపె)

బలీ బంధనాదేహధారులకు రాగద్వేషంబు లుడుగ నెట్లువచ్చును ।

బొందితోనె స్వర్గమునకుం బోయిన ధర్మరాజున్నతపదంబుననున్న దుర్యో
ధనాదులం జూచి కనలిపడియెనట ।

నేమనంగానెంత ।

దేవా మీరు పంచేంద్రియంబులం బరియవిడిచి ప్రాణుల నజ్ఞానంబున ముంచి
యెత్తి భ్రమయింపంగానీతో నెదిరించి వాటినడంప శక్తులమే ।

నీకు శరణని నీ నామకీర్తనము సేయంగా నీచిత్తము నాభాగ్యము ।

యెటుసేసినా నీచేతిలోనివారము శ్రీవేంకటేశ్వరా మఱియును ॥ ౧౩ ॥

నాదనామక్రియ (యేకతాళి)

వేదవేద్యా నీవు లోకవ్యాపారంబున నానాజీవులం బోషింపుచుండగా నేనో
కవంక నీమూర్తి నామనంబున భావించి చిక్కించుకొని ।

నీతో బట్టబయలు మాటలాడుచును నామనోరథంబులం గాలక్షేపంబు సేయు
చున్నాడను ।

యిది నీవు సేయు నుద్యోగంబునకు బరాకు సేయుటగాదుగదా ।

కాదులేవిశ్వతోముఖుండవు గావున నందరితో మాటలాడనోపుదువు ।

పరిపూర్ణుఁడవు గావున యన్నిచోటులా నుండనోపుదువు ।
మా కపచారము లేదనంతశక్తిధరుండవనేక మహిమల వాడవపరిమితో
దారగుణుండవు యిట్టి నీమహత్వమునకు నమోనమో శ్రీ
వేంకటేశ్వరా మఱియును ॥ ౧౮ ॥

శ్రీరాగం (జంపె)

వైకుంఠనాథా హిరణ్యగర్భాదులకు దండ్రివైన నిన్ను ।
సనకాదుల కేలికె వైన నిన్ను ।
దివిజులకు రక్షకుండవైన నిన్ను ।
మునులకు వరదుండవైననిన్ను ।
జ్ఞానులకు పరదేవతవైననిన్ను ।
జగంబులకు మూలకారణమవైననిన్నును ।
యశోదానంద గోపులు పుత్రుండని పెంచిరి ।
గోపికాజనంబులు పతివని తలంచిరి ।
పాండవులు భావమఱందివని భావించిరి ।
వీరానిటువంటి మమకారంబుల సుఖంబు లనుభవించిరి ।
మఱికొందరు చింతయంతి దధిభాండ కమలాకార ముచికుందభీష్మాదులు పరతత్వ
మవెన్న నారాయణుఁడవని భజియించి బ్రహ్మానందంబునం
బొందిరి ।
అన్నివిధంబుల వారికి నీ వొకండవే గురి యెటువలె భావించిన నటువలె
నవుదువు ।
వివేకించ నేర్చినవారి వారిపాలిటి నిధానమవు శ్రీ వేంకటేశ్వరా ॥ ౧౯ ॥

శ్రీరాగం (తివడ)

దేవదేవా నిన్ను నేం బలుమారు దలంచిన వీడేమి గోరి తలంపుచున్నవాఁడో
యని చిత్తంబున నుండునని వొకానొకపరి నిన్నుదలంతును ।
మరియును దేహంబు బడలించి తపంబుసేసిన నంతరాత్మవైన నిన్ను బడలికె
సోకునో యని యూరకుండుదును ।

పేరుకొనియె నిన్ను బిలిచిన నన్ని పనులు విడిచివత్తువో యనుచు మౌనముననే
యుండుదును ।
జగత్తున నీవుండుట భావించిచూచిన నిన్ను సోదించుటయ్యేదునో యని పరాకు
సేసుకుందును ।
నీచరిత్రంబులు సారెకు వినంగడంగిన నీరహస్యంబులు బయలుపడునో యని
యాలకింపను ।
నీకొలువుసేసి నీపాదములకు మ్రొక్కగా మందెమేళ మయ్యేదునో యంతట
నింతట నుండి సేవింపుదును ।
యిదియెఱింగి నీవేనన్నుం బాయకుందుము శ్రీవేంకటేశ్వరా మఱియును ॥౧౮॥

ముఖారి (రూపకం)

ఉపేంద్రా నీవు నాకు దేవరవై నాలోనుండంగా నే నీదిక్కుచూడక ।
యేకాంతంబని సంసారంబు సేసి బిడ్డలంగంటి ।
నదియునుంగాక యేలికవు నీవు నన్నుజూచుచుండంగా భ్రమసి యెవ్వరుం
గానరని సేయరానిపాపంబులు సేసితి ।
మఱియును నీవు నాకు దోడై రక్షకుండవై యుండగా నిన్ను మఱచి వొంటి
నున్నవేళ వొకండ నేయని సంశయించి ।
భూతంబులకు వెరచితి ।
కమ్మరను నీవు నామనంబులో పంచేంద్రియంబులతో విహరింపగా వెఱవక
మందెమేళమని యెంచక మంచముపై నిద్రించితి ।
వొకొక్కవేళ తలిదండ్రులైన మీర లాత్మభోగంబు లొసంగుచు బాహ్యా
భ్యంతరంబులం గాచుకుండగా కొంచించక సిగ్గువిడిచి మల
మూత్రంబులు విసర్జించితి ।
నెంచిచూచితె నాయపరాధంబు లెన్నియైననుం గలవన్నియును నోర్చుకొనుము ।
తప్పునకుం బ్రాయశ్చిత్తంబుగాగ దండంబు వెట్టెద శ్రీవేంకటేశ్వరా ॥ ౧౯ ॥

పాడి (యేకతాళి)

మాధవా మీర లర్జునునకు సాక్షాత్కారమైయుండి భగవద్గీతల యేడునూరు
గ్రంథంబులుబోధించితిరి ।
విశ్వరూపంబుచూపి ప్రమాణంబుసేసి మిమ్ము నెఱుంగుమని యుపదేశించితిరి ।
యింక మముబోటి జీవుల నెన్నిట బోధింపవలయునో అందులకే చింతించెదను ।
అవులే యింకొక వుపాయంబు విచారించుకొంటి ।
తొల్లి వాల్మీకి రామాయనెడి రెండక్షరంబులు నొడివి బ్రహ్మఋషియై మీకృ
తకుం బాత్రుండయ్యె ।
నారదుండు మీసంకీర్తన సేసి కృతార్థుండయ్యె ॥
విభీషణుండు మీశరణుచొచ్చి బ్రదికె మాకు నిదియె మార్గంబు శ్రీవేంక
టేశ్వరా మఱియును ॥ ౧౭ ॥

ఆహిరినాట (రూపకం)

నందనందనా నేయంగల పాపము లన్నియుఁ జేసితి ।
నాకర్మం బేమనుచున్నదియో యెరుంగను !
యెక్కడలేని యుద్యోగంబులు నే జేయుచున్నవాడను ।
విధి యేమనుచున్నదియో యెఱుంగను ।
బాల్య కౌమార యౌవన గతులం బెరుగుచున్నవాడను ।
కాలం బేమనుచున్నదియో యెఱుంగను ।
అన్నపానాది భోగములన్నియు ననుభవింపుచున్నవాడను ।
చిత్రగుప్తు లేమని వ్రాయుచున్నవారలో యెఱుంగను ।
ఇన్ని యపరాధంబులకు గురియైన వాడనగుట ।
నాభయము నివారింతువని నీమఱంగుజొచ్చి సేయంగల విన్నపంబులెల్లఁ జేసు
కొంటిని ।
నీచిత్తం బెట్లున్నదియో యెఱుంగను శ్రీవేంకటేశ్వరా ॥ ౧౮ ॥

గుండక్రియ (తివడ)

నగధరా తరులతాపాషాణాదులైన కొన్ని జీవ శరీరంబులు నర పశు పక్షి
మృగాదులైన కొన్ని జంతువులకు నాహారంబులై యున్నవి ।

విచారించితే నెవ్వరికెవ్వరు చుట్టములయ్యేదరు ।
ఋణానుబంధంబునం దగిలిన పుత్ర మిత్ర కళత్రాదులు ప్రాకృతసుఖంబునకుం దోడైన బంధుండవునీవు స్వామీ యిహపరలోకంబులకు సాధనంబులైనవారలు ।
నీనామములు సకల దురిత నివారణములు ।
నీయాయుధములే మాకు సర్వ రక్షకములు ।
నీపాదములపై భక్తి మాకు వజ్రపంజరము శ్రీవేంకటేశ్వరా ॥ ౨౦ ॥

శుద్ధవసంతం (తివడ)

ఆదిమూర్తి నేను భూలోకంబున నాకర్మంబు లనుభవింపం బుట్టితింగాని ।
నిన్ను గురుతెరింగి కొలిచెదనని పుట్టినవాడగాను ।
ఇంతలో నీవు నిరుహేతుక లీలం గరుణించి నన్ను బంటుగా నేలితివి ।
నాభాగ్యంబు నేమని పొగడెద నిన్నుంబొగడుటగాక ।
నేనేమి దపంబుసేసితినో యని మదిం దలంచనేల నీమహిమ దలంచుటగాక ।
నాబుద్ధి నేమిమెచ్చుటనీసంకల్పంబు మెచ్చుటగాక ।
నాభవంబు నేమనియెంచెద ।
నీవుసేయు మహోపకారమే సంతోషించెదంగాక ।
దప్పిగొన్నయతండు జలములువెదకుచో భాగీరథిజలంబబ్బినయట్లు ।
కృషికుండు తనచేనుదున్నుచో నాగేటికొనను బంగరుకొప్పెర దగిలినట్లు ।
పులిజూదంబాడెడువాడు రాళ్లేరు తరి మాణిక్యంబు చేచిక్కినట్లు నీవు నాకు దొరకితివి శ్రీవేంకటేశ్వరా ॥ ౨౧ ॥

మాళవి

యోగీశ్వరేశ్వరా పరమజ్ఞానులైనవారికి కామ క్రోధ లోభ మద మాత్సర్యంబు లుడుగవలయుననియంద్రు ।
యెటువలె నుడుగవచ్చు నెండనుండినయతండు నీడకుం బోవందలంచిన నదియు కోరికయ్యేది ।
నీగతన మీదవ్రాలినం జొంపుకొనగడంగిన నదియు క్రోధమయ్యెడిని ।

మఱి తనమంత్రం బొరులకుం జెప్పకయున్న నదియె లోభంబయ్యెడిని।
పరులు దండంబువెట్టెడివేళ దీవించిన నదియె మోహంబయ్యెడిని।
భిక్షాన్నంబు భుజియించి తృప్తింబొందిన నదియె మదంబయ్యెడిని।
యీధర్మంబు లెట్లు దప్పకుండ నడపెదమెంచిచూచిన నావలన నీవు పట్టినవన్నియునుం దప్పులే సర్వాపరాధంబులుంజేసి నీమఱంగు చొచ్చితి ననుఁ గావందగు శ్రీవేంకటేశ్వరా ॥ ౨౨ ॥

## ధన్యాసి (తివడ)

అచ్యుతామిమ్ము నేమియు నడుగననియెడు నహంకారము వాడంగాను।
మిమ్మెనమ్మితినని సారెకు గొనరెడువాడంగాను।
ఆశ్రమాచారంబులుచూపి వృత్తములోకంబులు చొరంబారెడి సరిగెనెరపెడి వాడంగాను।
నీకు విశ్వాసిననియెడి యెమ్మెల బొరలెడువాడంగాను।
వేదశాస్త్రంబులెఱుంగుదునని పెద్దలఁ ధిక్కరించి వాదించువాడంగాను।
మీామీాది భక్తిగలదని బలిమిచూపెడివాఁడంగాను।
శేషత్వ పారతంత్రియముల మఱగున నిలిచి నినుసేవించు నీదాసానదాసుఁడని యెఱుంగుము శ్రీవేంకటేశ్వరా ॥ ౨౩ ॥

## సామంతం (తివడ)

విష్ణుమూర్తీ నేనెంత మూఢ కఠినచిత్తుండనైన నీవు నామీాఁద గృపవెట్టిన నేను సాత్వికుండనగుదు।
నదియెట్లనిన రాతిమీాఁదఁ గడవవెట్టినఁగుదురుగాదె।
గదరు జవ్వాదిపువ్వుఁగట్టినఁ బరిమళంబంటదె।
చిలుకకు బుద్ధిచెప్పిన జదువనేరదే॥
అడవియిట్టికి వేటనేర్పినఁ బంప్పసేయదె।
యటుగావునఁనీవు నామీాఁదదయదలంచి జ్ఞానింగా దిద్దుకొనవలయు।
నీవు నన్నుం దలంచవలయుంగాక।

యే నిన్నుందలంచుట యెట్లనియంటావా యేలికెబంటును దలంచి పనులు
గొనినట్లు ।
తల్లిబిడ్డలందలంచి యాహారంబువెట్టినట్లు ।
యజమానుండు తనపసురముఁదోలితెచ్చి ఇంటబోషించినరీతి ।
నన్ను నీ చిత్తంబునఁదలంచి నీ కింకరునిగాఁజేసుకొనవే శ్రీవేంకటేశ్వరా ॥౨౮॥

దేశాక్షి (జంపె)

గోవర్ధనధరా నేను కర చరణాద్యవయవంబులుదాల్చి మాతృగర్భంబు
నందుండి వెడలి పెరిగి బుద్ధియెఱింగి ।
యీజగఁబులకు గర్త యెవ్వండొకో యని వెదకి పురాణంబులవలన నీ
వైభవంబులువిని ।
నిన్నుఁ గనుంగొన శక్యంబుగాక యే నెవ్వండనొకో యని విచారించి నిన్ను
నెఱుంగనలవిగాక ।
తిరుమల పరుసవెంటజని వేంకటాచలంబెక్కి గారుడస్తంభంబు చెంత జనులకు
నీ వొసంగు వరంబులుచూచియు ।
అకొండమీద వృశ్చిక సర్పాదిజంతువులు నిర్గతవిషంబులగుట చూచియు ।
చోద్యంబునొంది అచట నీమూర్తిదర్శించి తొంటియజ్ఞానంబువిడిచి సందే
హంబులుమాని నీ వేలికవనియును నే బంటనియును దెలిసి
శ్రీవైష్ణవుండనైతి రక్షింపు శ్రీవేంకటేశ్వరా ॥ ౨౯ ॥

కాంభోజి (తివడ)

చక్రపాణి నీమాయలకు లోనె నేను వ్యసనంబుల బారింజిక్కినప్పుడు ।
నీబంటనని విడిపించుకొనుమీ ।
ఆశాపాశంబులు నన్ను నలువంకలకుం దివిసెనేని ।
నీపాఁతవాడనని వేసుకొనుమీ ।
కామక్రోధాదులు సారెసారెకుం బట్టంగడంగనేని నీ ముద్రమోచినవాఁడనని
యడ్డంబురమ్మీ ।
పురాకృతకర్మకాంబులు నన్నుఁదగిలెనేని నీసంకీర్తనంబు సేయువాఁడనని
మన్నించి రక్షించుకొనుమీ ।

నడుమనడుమ నజ్ఞానంబుచిక్కించుకొనిన దానింబరిహరించి నన్ను జేపట్టుమీ ।
మనసుపట్టంగలేక మునుపునే విన్నవించితినే నీకు ।
ననాథనాథుండవాపన్నశరణ్యుండవు ।
సర్వభూతదయానిధివి ।
నిరుహేతుక బంధుండవు నీవు నాహృదయములోనివాడవు నాకుదిక్కయి
కావుమీ శ్రీవేంకటేశ్వరా ॥ ౨౬ ॥

సాళంగనాట (పల్లవి)

నిగమగోచరా నామనంబు ధ్యాన యోగంబుసేయంగడంగిన ।
చండాలగర్దభ శునక కాంతాదులు తలంపునంబారెడిని ।
యంతట నదివిడిచి పురాణంబుచదువంజూచిన తాటక శూర్పనఖా విరాధ
కబంధ రావణ కుంభకర్ణాదుల నామంబులు నోరందూరలెడిని ।
అదిమాని జపంబుసేయంబూనిన నావలింతయు నిద్రయు నలసత్వంబొదివెడిని ।
యదిచాలించి తీర్థయాత్రా కుతూహలుండనైన తురష్కచోర వ్యాఘ్ర
మకరాది భయంబులు వడంకంజేయదొడంగెడిని ।
యీరీతుల నాప్రయత్నంబు లెక్కడికెక్కు ।
నే నొక్కటిదలంచిన వేరొకచందంబున నీమాయ భ్రమయింపుచున్నది ।
యేయుపాయంబున నిన్ను నావశముసేసుకొనియెద ।
యీచందము నాకుబోధింపవే నీవు జగద్గురుండవు నామర్మము నీచేతనున్నది
శ్రీవేంకటేశ్వరా ॥ ౨౭ ॥

దేశాక్షి (తివడ)

కేశవా నీవు విరక్తులకు మోక్షసుఖంబవై యుండుదువు ।
ప్రాకృతులకు సంసారంబవై యుండుదువు ।
నిన్ను ధ్యానంబుసేయువారలకు సాకారంబవై యుండుదువు ।
కేవలులకు స్వానుభవంబవై యుండుదువు ।
భక్తినిష్ఠులకు సదా సులభుండవై యుండుదువు ।
మూఢులకు నభేద్యుండవై యుండుదువు ।

దనుజులకు నహంకారంబవై యుండుదువు ।
దేవతలకు బ్రహ్మాదిపదంబులై యుండుదు ।
వీరీతి వారివారికిందగినయట్లు నీరు కొలంది తామరవై నిండుకుండుదువు ।
వోపినవారికి వోపినంతభాగ్యమవు ।
నీకు శరణనచేర్చినవారల నీవే రక్షింతువు నీవలనంగడమలేదు శ్రీవేంక
టేశ్వరా ॥ ౨౭ ॥

## దేశాక్షి (రూపకం)

సీతాపతి రాఘవా మీయాకారంబు గనుంగొన నెవ్వరివశము ।
మీభక్తవత్సలత్వాది గుణంబులు దలంచుకొని కొంతదడవు జయవెట్టి ।
నీవుగల్పించిన జగత్తుచూచి కొంతదడ వాశ్చర్యంబునొంది ।
నీవు సర్వమైన వారలకు వరంబులొసంగెడి యుదారత్వంబు కొంతదడవు
చింతించి మెచ్చి అహల్యా ద్రౌపది ప్రహ్లాదులకు బ్రసన్నుండ
వైన నీమహిమలు కొంతదలపోసి పొగడి ।
రావణ కుంభకర్ణ ముఖ్యదానవులఁ జెండాడిన మీ ప్రతాపంబు గొంతదడవు
దలంచిపులకించి ।
నీవు విభీషణ హనుమత్ప్రభృతుల మన్నించిన కీర్తి గొంతసేపు పెద్దలచేవిని
నీకు చేతులెత్తిమ్రొక్కి ।
నీవు పరబ్రహ్మంబవై విలసిల్లెడు నీప్రభావంబు కొంతదడవు కొనియాడగలవార
మీరీతి గాలక్షేపంబునేము సేయంగ నీవు మాకుంబ్రత్యక్షంబ
వైనట్లున్నాండవు శ్రీవేంకటేశ్వరా ॥ ౨౮ ॥

## ధన్యాసి (యేకతాళి)

సర్వేశ్వరాయవధారు జగంబు నీనాటకశాల ।
నే నెత్తిన తొలుజన్మంబుల యాకారంబులు నీముందరనాడెడు బహురూపంబులు।
దార సుత బంధుజనులు మేళగాండ్రు ।
నిన్ను నుతియించు వేదశాస్త్రపురాణములు తూర్యత్రయంబు ।
మాపాద ప్రచారంబు నాట్యంబు ।

చేయుచేఁతలు నాడెడుమాఁటలు ।
క్రియాభాషాంగంబులు ।
మాభోగవస్తువులు నీవు మెచ్చిన యీవులు ।
యీరీతి నెంతగాలంబు నీకు వేడుక యంతగాలంబు నాడెదము ।
కొలువునర్తకులమైనవారము నీకు వినోదంబు సేసుకొని బ్రదుకవలయుఁగాని
నెమ్మది మోక్షంబున నుండెదమనుటయేసంగతి ।
నీవే దయదలంచి కృపసేసినపు డయ్యెడుగాక యెఱుకగల యేలికను గొలిచిన
వారికి యడుగనేమి వని నీవు నన్ను నన్నిటా మన్నించితివి
శ్రీవేంకటేశ్వరా ॥ ౩౦ ॥

ధన్యాసి (జంపె)

మదనజనకా మిమ్ము నే ధ్యానంబుసేయువేళ మీయవయవంబులు దలంచ
నేరకుండినను నీకు ।
మీశతకోటి మన్మథాకారమైన చక్కఁదనము దాఁచరాదు ।
మీతీరు మేని కదిసహజము పరాక్రమంబు నేఁబొగడ నేరకుండినను శంఖచక్రా
ద్యాయుధంబులు మీ కరంబుల నే ధరియింపవలయుఁగాని
మానరాదు ।
మిమ్ము నే శృంగారించ నేరకుండినను మీరే కిరీట కుండల పీతాంబరాభర
ణంబులు మీకలంకారంబులు గాకపోవు ।
శ్రీదేవి నీదేవి ।
మీయుభయపార్శ్వంబుల నుండి యేను మీకైంకర్యంబుసేయ సమర్థుఁడం
గాకుండినను మిమ్ముంగొలిచిన యనంత గరుడవిష్వక్సేనాది
పరివారంబులు మీకొలువు సేయుదురేకదా ।
ఇంక నా ప్రయత్నమునం దలపోయుటేమి యున్నది ।
నీ నామ కీర్తనంబునొడివిన నీవు చనుదెంతువు ।
నీవెంట నన్నియు నేతెంచును ।
మాకుబహువిచారంబుల నలయనేల ।
మిమ్ముంబేరుకొనుటే యన్నిటికి మూలము నిత్యానుసంధానంబిందులనే
కలిగె శ్రీవేంకటేశ్వరా ॥ ౩౧ ॥

బౌళి (యేకతాళి)

మధుసూదనా చదువం జూచిన సంశయంబువలె పుంఖానుపుంఖంబులై తోచును।
చదువక యూరకుండినజ్ఞానంబు వోడమదు ।
మరినిన్ను నలుదిక్కుల వెదకెదమని కన్నులు దెఱచిచూచిన లోకవ్యాపా
రంబులు మరిగించి భ్రమలఁబెట్టెడిని ।
రెప్పలు మూసుకుండినను పలుచింతలు ముంచుకొనును ।
పుణ్యములుసేసియైన నిన్నుంగనియెదమనిన యది బంధకంబయ్యెడిని ।
సేయకుండిన సర్వ నాస్తికంబై యుండును ।
నీయర్థం బౌరుల తోడనే యోచించిచూచిన బహు కుతర్కములు దొర
లెడిని ।
మానిన నవసిద్ధాంతంబులు తెరవు ।
జగంబు బహు సందేహ కారణంబు ।
తత్వం బేగతి నిశ్చయింపవచ్చు నటుగావున నేమిసేయంగ నేమగునో నీదాసులు
నడచేత్రోవలనడచి వారల యభిమానంబునంబొదలి నిను శర
ణంటె నీవె వహించుక ననుంగాచెదవు శ్రీవేంకటేశ్వరా ॥౩౨॥

బౌళి (జంపె)

గోపికావల్లభా నేఁ దలపోయంగా ఫలించినమేలు ।
మరియు నేవెదకంగా దొరకెడుపదార్థంబులు ।
నేఁ గోరంగావచ్చు లాంఛంబు నేఁ జదువంగాఁ దెలిసిన యర్థంబు ।
నే గడియించుకొనంగా సిద్ధించిన ధనంబు ।
నానేపుణ్యాల వలనం దెచ్చుకొనియెడిసుఖంబు ।
నాచేతులం జేశిన పుణ్యంబు ।
నాతపోబలిమిఁ గైకొను లోకము ।
నాపురాకృతఫలము నామనోరథము నీవె ।
నా నుదుట బ్రహ్మదేవుండు వ్రాసినవ్రాలు ।
నేజన్మించిన జన్మకారణంబు ।
నాయంతరంగంబులోనున్న మూర్తివి నీవు సుమీ ।
నాకలిమి విన్నవించితిని శ్రీవేంకటేశ్వరా ॥ ౩౩ ॥

కన్నడబంగాళం (త్రివడ)

శేషశయనా నేమిటివలన నీచిత్తంబువట్టెద ।
నాయాగంబులు కాంతాసంయోగంబులు ।
మా నియమంబులు రేపుమాపు నన్నపానంబుగొనుటలు ।
మానిత్యకర్మంబులు సంసారకృత్యంబులు ।
మావ్రతంబులు రాత్రులనిద్రించుటలు ।
మాధర్మంబులు శరీరభోగంబులు ।
మాపదములు బాల్యకౌమార యౌవనావస్థలు ।
మాగడనలు పుణ్యాపాపంబులు ।
మావేదపాఠంబు లన్యోన్యవాద ధిక్కారంబులు ।
మాపంచయజ్ఞంబులు పంచేంద్రియవ్యాపారంబు ।
లివి మావర్తనలు నిన్ను నెంచిచూచిన సకలలోకోన్నతుండవు ।
నీకు నాకుం బరికించిచూచిన నంతరమహదత్తరంబు ।
లే గుణంబుచూచి నాలోనుండి రక్షింపుచున్నాఁడవరుదయ్యెడిని శ్రీవేంకటేశ్వరా ॥ ౩౮ ॥

లలిత (త్రివడ)

నరహరి మోదలనే నోరు మాటలపుట్ట మౌనంబెట్లుసిద్ధించు ।
వీనులు గిరుల గుహలవంటివి యెవ్వరుమాటలాడినను ప్రతిధ్వనులవలె నాదించుచుండు ।
నవి వినకుండ నెట్లువచ్చు ।
దేహంబుల నాఁకలి దినదినంబునుఁ బెడ రేంచఁగా చెవులు గొనకెట్లుండవచ్చు ।
కన్నులు రూపంబులకు నద్దంబులవలెనున్నవి ।
యందుల సకలంబునుఁ బ్రతిబింబించుచుండఁగా చూడకుండ నెట్లువచ్చు ।
ముక్కున నొక్కొక్కదినము యిరువదియొక్కవేయును నారునూరు మాపులు గొలచి పోయవలసిప్పుండఁగా వాసనలు గ్రోల కెట్లుండవచ్చు ।

నిన్నియును ననుభవించిననేమి నీవు రక్షకుండవై యుండఁగ యేను నీకు గురి
నీపాదంబులు నాకుగురి నన్ను నీవెల్లవిధంబుల రక్షింతువుగాక
శ్రీవేంకటేశ్వరా ॥ ౩౫ ॥

దేవగాంధారి (జంపె)

ద్వారకావాసా దేవుండవైన నీకు నాచర్మ మాంసాస్థిమయంబులైన
కరంబులఁ మ్రొక్కుచున్న వాఁడ ।
పరమపావనమైన తిరుమంత్రము నాయెంగిలినోర నుడువుచున్న వాఁడ ।
గోపికలు నీవును రహస్యంబున వినోదంబులు సలిపిన సుద్దులు నావీనుల విన
గడంగెదను ।
యేకాంతమున లక్ష్మీసమేతుండవై యున్న నిన్ను వేళయెఱుంగక సేవింపుదును ।
నీకోమలంబైన తిరుమేను నాకరకుఁ జూపులఁ జూచెదను ।
మీచిత్తంబుదెలియక యావాహనంబుసేసి పూజించెద నిది యుపచారమో
యెఱుంగ ।
యేమిసేసినను నీదాసులను నేరమెంచనిది నీగుణము ।
యేలికవని వెఱవక మందెమేళమున వేవేలపరాధంబులుఁ జేసితి నోచుకొనవె
శ్రీవేంకటేశ్వరా ॥ ౩౬ ॥

నారాయణి (తివడ)

సత్యసంకల్పా ప్రసన్నులైనవారికి నీదాసుల శ్రీపాదతీర్థంబు శిరసావహించుట
సకలపుణ్యనదీస్నానంబు ।
త్రికాలంబు నాచార్య వందనంబు సంధ్యావందనంబు ।
అభ్యాగత శ్రీవైష్ణవులనుపచరించినవాక్యంబులు గాయత్రి మంత్ర జపంబులు ।
పూర్వాచార్యోక్త స్వరూపగ్రంథానుసంధానంబులు వేదపారాయణంబులు ।
జ్ఞానంబనియెడి యజ్ఞపురుషుని యందు కామక్రోధంబులు వేల్పుటే యుపా
సనంబు ।
లార్తులైనవారలకు వైష్ణవమార్గంబులు పదేశించుట యతిథిసత్కా
రంబులు ।

తాము వృత్తిమాధికార నిష్ఠులైవుండుటే దేవపితృసంతర్పణంబులు ।
మీా తిరువారాధనంబుసేయుటే సకలయజ్ఞంబులుఁజేయుట వేదోక్తంబైన
కర్మఫలంబుల నియమంబులవలననే సిద్ధించు నిదియె పరమా
ర్థంబనిదిబ్బంబుదోడిరి గెలువవచ్చు ।
పాముంబట్టి నిర్వహింప వచ్చు ।
నిన్నుముట్టి మెప్పించఁగవచ్చునే శ్రీవేంకటేశ్వరా ॥ 32 ॥

మాళవిగౌళ (యేకతాళి)

కమలనాభా మోక్షంబు గోరెడువానికి నీపై నిరంతరధ్యానంబు గారణంబు ।
యీరీతి ధ్యానంబుసేయుటకు నిర్మలంబైనగారణంబు ।
నిర్మలంబైన మనంబునకు పంచేంద్రియ నిగ్రహంబు గారణంబు ।
పంచేంద్రియ నిగ్రహంబునకు శరీరశోషణంబైన తపంబు గారణము ।
తపంబునకు బాహ్యప్రపంచ విముక్తియైన వైరాగ్యంబుగారణము ।
వైరాగ్యంబునకు సంగరాహిత్యంబు గారణము ।
యిన్నిమార్గంబులునీ కలియుగంబున నెవ్వరికి సిద్ధించు ।
నీకు శరణుజొచ్చి నీనామముజపియింపంగ నీవే దయ దలిం చెదవుగాక
శ్రీవేంకటేశ్వరా ॥ 33 ॥

హిందోళవసంతం (జంపె)

విఠలేశ్వరా నాసాహసంబెట్టిదియో కాని నిను నడుగరానిఫలంబు లడుగ
గోరెడు ।
నామనంబు నాకుండగ నిపదార్థంబు నిన్ను నడుగ నిచ్ఛయింపుచున్నది ।
నాగుణంబభేద్యంబైన నీమనసు సోధింపగడంగెడు ।
నాయగ్గలిక తెలియరాని రహస్యోద్యోగంబులు వెదకుచున్నది ।
నావివేకంబందరాని పదంబులకు నాయితపడుచున్నది ।
నావేడుక నావలన నీకు నయ్యెడులాభంబు విచారించను ।

నన్ను నీవు సంతతంబునుంబాయక నానా భోగంబులిచ్చిన వుపకారంబు లెంచుకొనను ।
నేసింమేలెఱుంగనివాఁడ నపరాధిని యేమని విన్నపంబు సేసెదను ।
లోకజననియైన నీదేవింజూచియైనను కరుణానిధివైన నిన్నుంజూచుకొనియైనను।
నీదాసుఁడైన నాగురునిఁ జూచియైనను ।
నన్నుఁ గావవే శ్రీవేంకటేశ్వరా ॥ ౩౯ ॥

హిందోళవసంతం (తివడ)

రంగధామా నీవు నీటిపై గొండలుదేలించిన బలవంతుండవని ।
కోతులచే రాజ్యంబుసేయించిన నేరుపరివని ।
రాతికిబ్రాణమిచ్చిన యుదారుండవని ।
కొండగొడగుగాఁబట్టిన సత్త్వసంపన్నుండవని ।
యొక్కగజనుమాఁటవిని వచ్చి కాచిన సులభుండవని ।
ఆఁడదాని మొర యాలించిన దయావంతుండవని ।
ప్రహ్లాదుని ప్రతిజ్ఞచెల్లించిన భక్తపరిపాలకుండవని ।
పదియాఱువేలు నూటయెనమండ్రు దేవుళ్ళకు నన్నిరూపులై వినోదించిన నెర జాణుండవని ।
నీకు మ్రొక్కి నిన్నుంగొలిచితి భవంబుగెలిచితి సంతోషంబున నృత్యంబాడెద నిన్నుంగొనియాడెద శ్రీవేంకటేశ్వరా ॥ ౪౦ ॥

మలహరి (యేకతాళి)

త్రివిక్రమా మీరు సాలగ్రామ చక్రపాణి దేవపూజాశ్వత్థ తులసిశేవా గోబ్రాహ్మణవందన నదితీర్థస్నాన వేదపాఠ తపోయజ్ఞకాదసివ్రత దాన సంకీర్తన సాదులచేతఁ గృతార్థులుగండని జనులకు పుణ్యంబులు చూరలిచ్చితి రెదుటం గానవచ్చినయట్టి నీ మూర్తులనాశ్రయింపనేరక ।

కొందరు కానరాని పరమపదంబున నిన్నుంజూడఁగోరెదరిది తమకెంతదుర్లభంబు ప్రత్యక్షంబై యుండిన నిన్ను గొలిచినంబరోక్షంబు నీవే యిచ్చెదవుగాక వేగిరించనేమిటికి నీవు ।
యుభయ విభూతినాయకుండవు నిన్ను నింతసోధింప నేసమర్థుండనా నీదాస్యంబె నే గోరంగలవాఁడఁగాక శ్రీవేంకటేశ్వరా ॥ ౭౧ ॥

భూపాళ (జంపె)

నరసింహా నేను యనఁబదినాలుగులక్షలు జంతువుల గర్భంబులందుల వెడలిననేమి ।
నాకు నలయిక లేదు ।
నీవునాకంతరాత్మవై వెనువెంటఁదిరుగ మీ శ్రీపాదంబులెంతబడలెనో యని విచారించెద ।
నదియునుంగాక మున్ను స్వర్గ నరకాదిలోకంబుల సుఖ దుఃఖంబులనుభవించువేళ నాలోన నీవుండి నామీఁది దయ నేమనుచుండితివో యనితలంచెద ।
నేను వుపవాసంబులుండి శీతోష్ణంబులు సహించి తపంబులుసేయు తరిని బడలిక నిన్నుసోఁకదుగదా యని యూహించెద ।
మిమ్ముఁదిరువారాధనంబు సేయుచో నావాహనంబుసేసి యారగింపఁజేయు సమయంబున నేమి చవిగాకుండునో వేళ యెటువలెఁగడచెనో యెఱుంగ ।
కొండంతవాని నిన్ను సూక్ష్మంబుగా జేనుకొని యాత్మలోఁదలపఁగా నీకుఁగక్కసంబయ్యెనో యని విచారించెద నానర్వాపరాధంబులు క్షమియింపవె శ్రీవేంకటేశ్వరా ॥ ౭౨ ॥

భూపాళ (తివడ)

హృషికేశా యేను పెక్కుజన్మంబులెత్తి యలసి పూర్వజాతి స్మరత్వంబుగలిగి ।
యీపుట్టువున నిన్నుఁగొలువవలయునని తలంచిన యుద్యోగఁబుగాదు ।
శృంగారంబునకు నొసలఁదిరుమణి వెట్టితి ।

నీవుచక్కని మూర్తివిగావున నీవిగ్రహంబు నాయింటిలోపల నిడుకొని నా వేడుకలకు దేవరఁగాఁగొలిచితి ।
మరియును నా వుబ్బరితనంబున నీసంకీర్తనంబులు నేసుచుకొంటి ।
నీరీతిఁ బ్రత్నంబులేక ఘుణాక్షరన్యాయంబున నాచేతలు నీదాస్యమునకునెక్కె ।
నామీఁద దయదలంచి యకారణంబందుండవై యొక్కొక్క యుపాయంబు నన్ను నీడేచుఁకొరకు నీమీఁది భక్తి పుట్టించితివి ।
నాజడత్వంబును నీసర్వజ్ఞత్వంబును యిందులోననే చూపితివి భళిభళి శ్రీవేంకటేశ్వరా ॥ ౮౩ ॥

మాళవిగౌళ (తివడ)

గోవిందా పుట్టినయపుడే యేయేజాతిపక్షులకు నాయా యీవిధంబులం గూఁతలు వెట్ట నేరిపినవారెవ్వరు ।
మృగంబులు గర్భంబులలో నుండి వెడలి తల్లులచన్నులు గుడువగ డంగుటయెట్లు ।
పసులు కసవులు మెసఁగేటిచందంబేఁటిది ।
నానావిధవృక్షములు లతలు మొలచినయపుడ తమతమ యాకారంబుల దళములు పుష్పఫలములుఁ గలిగి తత్కాలంబు లెఱింగి చెలంగుట యెవ్విధంబు ।
లిన్నియును నీయాజ్ఞ రూపంబులైన ప్రకృతిభావంబులు ।
మేమును నీరీతినే మీకల్పితములైన దేహములు మోచుకొన్నవారము ।
మానేర్పునేరములు మాస్వభావంబులు మాసంసారకృత్యంబులు మీకల్పితంబులైన మీప్రభావంబులే ।
మమ్మునఁదప్పులెంచఁబనిలేదు శ్రీవేంకటేశ్వరా ॥ ౮౪ ॥

నాట (రూపకం)

పరమాత్మా ప్రసన్నుండైన యతండనేకకాలంబు మీలీలావిభూతిలో మీ కల్యాణగుణంబు లనుభవించి భూమిపావనంబుగా సంచరించి యర్చిరాది గమనంబునఁ బరమపదంబునం బొందెడునాఁడు నాభినుండి ప్రణవఝరి నినాదంబు చెలంగ నీతోడంగూడి నిన్ను సేవించుకొని హృదయ గుహనుండి వెడలి ।

వాగాదింద్రియములు మనంబుతోఁగూర్చి ।

మనంబు ప్రాణంబులందగిల్చి ప్రాణంబులు జీవునిఁగలిపి జీవుండైనతన్నును పంచ
తన్మాత్రలనంటించి యా జీవప్రకృతి నీయందు బాదుకొలిపి
నీయాధారంబున సుషుమ్నానాడిభేదించి ।

మూర్ధన్యనాడియైన బ్రహ్మరంధ్రంబున సూర్యకిరణంబులతో నిర్గమించి ।

అగ్ని రహః శుక్లపక్ష వుదగయన అబ్దాభిమానిని దేవతలనియెడి యాతివాహి
కగణంబులొండొకరిచేతికందియ్యగా వాయువుంబ్రవేశించి రవి
మండలంబుజొచ్చి చంద్రమండలంబుజొచ్చి ।

మెఱుంగై యున్న విద్యుత్పురుషుని సహాయంబున ।

వరుణేంద్ర బ్రహ్మ లోకంబులు గడచి సువర్ణబ్రహ్మాండకవాహంబు భేదించి ।

పృథివ్యప్తేజో వాయురాకాశా హంకార మహత్తులనియెడి సప్తావరణంబులును
దాంటి మూలప్రకృతినిమీరి విరజానదియు తరించి తేజోరాసి
యైన బ్రహ్మంబనియెడి నీస్వరూపంబుఁబ్రవేసించునట యెటు
వంటిక్రొత్తయిన కథవింటిమి ఆహా శ్రీవేంకటేశ్వరా ॥ ౪౫ ॥

నాట (తివడ)

మురహరా ఆర్తులకు నభయంకరుండవు ।

యాచకులకు వరదుండవు ।

సంసార సర్పదష్టుల దెలుప గరుడధ్వజుండవు ।

అజ్ఞాన తిమిరమగ్నులకు సూర్యనారాయణుండవు ।

పాపమనియెడి మొసలిచేతంబట్టువడినవారిబాధలుమానుపఁ చక్రాయుధుండవు।

దరిద్రదావానలఁ బారుచ గంగాజనకుండవు ।

దేవతలపాలిటి కల్పవృక్షంబైన అశ్వత్థనారాయణుండవు ।

యోగీశ్వరులపాలిటి చింతామణివైన కౌస్తుభవక్షుండవు ।

భక్తజనపాలక లక్ష్మీనాథుండవు ।

నీప్రతాపంబేమని వర్ణింపవచ్చు నీకల్యాణగుణంబు లెన్నియని లెక్కపెట్ట
వచ్చును ।

నీమహిమ లేమని తెలియవచ్చును ।
మేము మానోరంగోలందుల కొంతగొంత వినుతించెదము చిత్తగించవే శ్రీవేంక
టేశ్వరా ॥ ౮౮ ॥

సామంతం (జంపె)

గరుడధ్వజా యేమనిచెప్పెడిది నీప్రభావంబు నీనాభికమలంబున బుట్టెనట
విరించి ।
నీమహిమ దెలియ శక్తుండుగాఁడట ।
నానా వేదంబులు నీమహిమలుచెప్పెడివట ।
నీమూర్తికడ గురుతు గానవట ।
రవిచంద్రులు నీనయనంబులట ।
నీ యపారతేజోమహిమంబు లెఱుంగవట ।
ఇంద్రాది దేవతలు నీ యాజ్ఞాధారులట ।
వాకొక్కమరినితొంగినిసి నిన్నాదిరించలేక మఱియును నీశరణువేఁడు
కొందురట ।
పంచమహాభూతంబులు నీప్రకృతిగుణంబులట ।
నీస్వభావంబిట్టిదియని తెలుపఁజాలవట ।
సముద్రంబులు నీపానుపట ।
నీగుణంబుల లో తెఱుంగవట ।
మునులు భవదీయస్వరూపసూచకవాదులట ।
మీమాయ దాఁటనోపరట ।
చరాచరజగత్తు మీసృష్టియట ।
మిమ్ముఁజూపి చెప్పనోపవట ।
నాశక్తియంత నేనెంత నేను నీపాదంబులు గతియని వుండంగ నీవేదయదలంచి
రక్షించెదవు శ్రీవేంకటేశ్వరా ॥ ౮౯ ॥

వైరాగ్య వచనమాలికా గీతాలు సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ తిరువేంగళనాథదేవునికి దాళ్ళపాక యన్నమాచార్యుల కుమారుండు

పెదతిరుమలాచార్యులు విన్నపము చేసిన

# శృంగార వృత్తపద్యాల శతకము.

ఉ॥ శ్రీరమణీమణిప్రముదజీవన జీవనవాస వాసవా ।
ధారవిశేష శేషవసుధాధరనాథవిహార హారకే ।
యూరవిరాజిరాజిత మహోన్నతదేవభుజంగ జంగమ ।
స్మేరవికల్పకల్పకమ మిమ్ము నుతించెద వేంకటేశ్వరా ॥ ౧ ॥

ఉ॥ చేతులమొక్క మొక్కళపు జేఁతలఁ దిట్టకు దిట్టకూళమా ।
టాతలనాడ నాడమతియందజిలో నిను మెత్తు మెత్తుచే ।
చేతను గంద మబ్బగవుఁ జెక్కులఁ జెక్కులతాంతమాంత వి ।
ఖ్యాత కచాళిచెంగటఁ గటాక్షము చల్లుము వేంకటేశ్వరా ॥ ౨ ॥

శా॥ ఆళీభూతమరాళికేళిఁ గని భృంగాళీకనాళీకదం ।
భోళింగన్గొని బాళిఁజెంది మదిలో జోలిన్ విరాళిన్ మహిం ।
దోళంబందెను నిన్నుబాసి సతి నీతోఁ జెప్ప నేతెంచితిం ।
గేళిం దేలి సమేళిఁ గూడుమిటు లంకేశ వేంకటాద్రీశ్వరా ॥ ౩ ॥

వృ॥ చీరకు చీరకై ప్రియము చెప్పుచు నిమ్మని వేఁడ మాకడం ।
జేరకు చేరకెక్కుడగు చెన్నగు కన్నుల నేయదల్తువే ।
సారకు సారకుట్మలపుఁ జన్నుల నొత్తుడు మీఱివచ్చినన్ ।
సారెకు సారెకున్ వలపుచల్లుదు నీవయి వేంకటేశ్వరా ॥ ౪ ॥

వృ॥ పాయము వాడ వెంతటి కుపాయము నేరవు పూఁటివాఁడకై ।
నాయము చెప్పవత్తు విది నాయముగాదిపుడియ్యకొంటి మీ ।
తోయము నీదువాక్యములు దోయము రమ్మిఁక నీకు నేను నా ।
దాయముగాఁగ దార సముదాయముగూర్చితి వేంకటేశ్వరా ॥ ౫ ॥

వృ॥ కలరా నాకిల రామలెవ్వరయినం దారీడుగా జోడుగా ।
గలరా నీ వలరారఁజూచుకొను మింకా మానవా కానవా ।
వలరా జవ్వలరాయడించఁ గసటల్ వద్దేలరాయాలరా ।
కొలరా కాఁకలరాఁపు జేసినను నీకుఁ వేంకటాద్రీశ్వరా ॥ ౬ ॥

మ॥ వలెనా నాపయినింత నీకు నిపుడెవయ్యాళిగయ్యాళిచెం ।
తలనాకంటఁగనేల బీరమచటఁ దాపించ గోపించ నేఁ ।
గలనా నా కుచదుర్గముల్ కరుణతో గైకొమ్ము నాకిమ్ము కో ।
మల నానామధురాధరంబు కడుఁ బ్రేమఁ వేంకటాద్రీశ్వరా ॥ ౭ ॥

ఉ॥ వాసులు రెంచ కెంచకుము వారలవీరలజూపి మోపి నే ।
నీసులు నేర దూరపయి నేఁటికి వేసెదు కేలు చాలు చీ ।
కాసులయాస బాసగొని కౌఁగిటఁగూడిన దానగాను లో ।
మోసులువారఁగేరకుము మొక్కెదఁ గూడుము వేంకటేశ్వరా ॥ ౮ ॥

మ॥ చలమా నీ కల మాటలాడనిచటఁ సాధించవాదించ నే ।
ఫలమా యంగలమాయలెల్ల నెరపం బాలించుచాలించు మీ ।
తలమా వారలమానసంబు లెటుచింతంబొందునో కందునో ।
తలమా వింతల కృపంగలయుమింతఁ వేంకటాద్రీశ్వరా ॥ ౯ ॥

మ॥ వినుమా నీ కనుమాయలన్ మొదల నేవిందాసఁగందాన నీ ।
కును మాతో ననుమానముల్ వలదు బొంకుల్ మాను నేఁ బోనునా ।
చనుమానంబును మానముఁ నిలిపి మెచ్చం బాడినన్ గూడి నీ ।
వును మారాడవు మాయెడంబొడమునవ్వుల్ వేంకటాద్రీశ్వరా ॥ ౧౦ ॥

మ॥ నెపముల్ చెప్పుచురాక యాకెతగులై నెందొంటి నాయింటికిం ।
గపురుల్ చూపుచువచ్చి కృచ్చెదవునన్ గాందారి మాందారి పొ ।
ద్దపుడే కౌంగిటలోఁగిటన్ మృదులశయ్యం జెందునాయందు నే ।
రుపులీ నిద్దురపొద్దువ ద్దెసఁగు దూరుల్ వేంకటాద్రీశ్వరా ॥ ౧౧ ॥

ఉ॥ అంగన చంగనఁదొలగి అంటననంగఁ బొనంగనీవు నిఁ ।
గంగున ఖంగునంబలికి కాఁకఁ బెనంగి యనంగవిద్యలో ।
లింగ నితాంజెలంగినలిందనుపంగన నుఁగు నేఁతతో ।
రంగునఁ బంగెసల్ విడిచిరమ్మని యేలితి వేంకటేశ్వరా ॥ ౧౨ ॥

ఉ॥ గరుపారందమిరెంచి నీసకియఁజక్కంజేరి ముంజేతి బం ।
గరుపారావత మేమి చూపెదవు వేగన్ గూడగన్బాన్పడ ।
గ్గరుపారాజసమెంతసేసెదవు వేడన్ నీసుభావం బెరుం ।
గరుపారంబుగనెవ్వరుంగలయ మింకన్ వేంకటాద్రీశ్వరా ॥ ౧౩ ॥

మ॥ మొదలన్ పూఁబోదలన్ మరుండుగొదలన్ ముందాడిపెందాడిగా ।
గదలన్ తుమ్మెదలంగెరల్చి మెదలంగా గాలిసంసీలిమై ।
యెదలన్ గ్రొక్కుదలంగఁ జేసి దుదలన్ హేలాంకబాలాలికిన్ ।
పొదలన్ సంపదలన్ వరించు మనిశంబున్ వేంకటాద్రీశ్వరా ॥ ౧౪ ॥

మ॥ సతులన్ సమ్మతులన్గెరల్చి రతులంజాలంగనోలాచిఁనన్ ।
పతులన్ సంగతులం గరంచి తతులంబై కొంమరాకాంతలై ।
గతులన్ మామితులన్వరించి మతులంగంగించి కుంగింతురా ।
నతులన్ నీనుతులన్ మెలంగగలదానన్ వేంకటాద్రీశ్వరా ॥ ౧౫ ॥

ఉ॥ పోరక పోరకాఁకలను పొద్దోకపంతపుమాఁట మాఁటలన్ ।
దేరక దేరకత్తియకు దీకొనిరాఁ బనియేమి పోదునిన్ ।
దూర దూరకల్పితమితుల్ దడవం జన దింతిఁజూచి నో ।
రూరక యూర కచ్చటన యుండుము నీవిఁక వేంకటేశ్వరా ॥ ౧౬ ॥

శా॥ గోరన్గీరిననెరగున్ సతులతో గోరాదికేరాకురా ।
మేరల్ మీరెదవూరకైన నిను నేమీదూరమూరాడరా ।
వీరున్ వారును సారెనాకుసరియా వేమారునామారుగా ।
నారుల్ గోరిన లేరు కూడుమిఁక నెన్నన్ వేంకటాద్రీశ్వరా ॥ ౧౭ ॥

చ॥ నెమకుచుఁబొంచువింటి యటునేపునన యూరకయుంటినీపయిం ।
జెమటలు మించంగంటి కలసెన్ నినుఁ దామరకంటియొంటిగా ।
సమకొని మోవిగంటి యిదె సాకిరియుండఁగ యిట్టినోరనే ।
యమరని మాఁటలేమిటికినాడెద విప్పుడు వేంకటేశ్వరా ॥ ౧౮ ॥

మ॥ పగలేలా తగులాయె నిద్దరికి నీపంతంబు లింతేటికిన్ ।
మిగులా బందుగులైనచోట నమరున్ మేలంబు లోలిం గడున్ ।
నగులీలన్ వగలిన్ని వెట్టుకొని మానంజూతురా తోతురా ।
మగలెందున్ నొగిలించ రింతులను రమ్మా వేంకటాద్రీశ్వరా ॥ ౧౯ ॥

శా॥ చన్నుల్ ముట్టకు నీవు నవ్వుచును రచ్చన్ బచ్చిగా మిక్కిలిన్ ।
జిన్నల్ వేడుకలైనఁ బట్టుము సదా చేనిమ్మపండ్లె మ్మెలన్ ।
సన్నల్ సేయకు నీకుమ్రొక్కెదను నిచ్చల్ మెత్తు నీబత్తి కీ ।
కన్నెల్ సాకిరిఁ గాఁగఁ జెప్పెదను బొంకన్ వేంకటాద్రీశ్వరా ॥ ౨౦ ॥

మ॥ పొలుపారం జలపాదులై తగిలి నీపొందుల్ వెలందుల్ గడుం ।
దలపోయన్ వలపెక్కుడయ్యె నదియే దక్కించి చొక్కించి నీ ।
వలపారందలఁపాననాపలుకు నేఁ డాలించి పాలించెదా ।
వలపో రాముల పాఁతవారివలెఁ బ్రోవన్ వేంకటాద్రీశ్వరా ॥ ౨౧ ॥

మ॥ మనవిం దాతఁడు మెచ్చునా తగిలి ప్రేమన్ విన్నవింపించగా ।
మనవిం దాఁ దలపోసి యియ్యకొనెఁ బొమ్మాపిల్వ నా సుద్ది క్ర ।
మ్మన విందాన నొకతేఁచేఁ దొలుతనే మన్నించి యీవేళ తె ।
మ్మనవిందాసతి కానుకందరము నియ్యన్ వేంకటాద్రీశ్వరా ॥ ౨౨ ॥

మ॥ కనుపట్టంగను పట్టమేల నతివం గాపాడరా పాడరా ।
మనకేలా మనకేల నున్నదిదె నీమమ్మాంబు నేమంబులం ।
గనలంజంగన నంపి యాకెఁబిలువంగా నొద్దనన్ వొద్దనన్ ।
గని నీ చక్కని మోముజూపుమిటు వేడ్కన్ వేంకటాద్రీశ్వరా ॥ ౨౩ ॥

ఉ॥ కందువ గూడకుండినను కందువడిన్ మనసెల్ల నింతికిన్ ।
పొందుగ విన్నవించి యిటు పొందుగడింతము నీతలంపులుం ।
గందము మేలువార్తన్ పలుకందము మెత్తువటంచు వచ్చితా ।
మిందు నినుం గనుంగొనిరి ఇందునిభాస్యలు వేంకటేశ్వరా ॥ ౨౪ ॥

మ॥ వరసా యెవ్వరు సాటినాకనుచుఁ దా వాదించె నీ కాంతన ।
మ్మరు సాధ్వుల్ మరుసాక్షి వేఁడుచును నీమాఁటల్ వినంగూడునే ।
పరుసాలం బరుసాధ్యుఁజేయఁ దగునా పంగించ నిన్నేటికిన్ ।
విరసాలే విరసారె నావలన నుర్విన్ వేంకటాద్రీశ్వరా ॥ ౨౫ ॥

మ॥ గేలికిఁజొచ్చి నిన్ను రతికేళికిఁబిల్చిన రాకయుండఁగా ।
నాలికిఁజెల్లు దూర ప్రమదాలికి లోలుడవైతివంచు నీ ।
పాలికి వచ్చు నంగనలఁబాలికిఁ బట్టిననీకు నేమి నన్ ।
జాలికిఁ బాపుమానుపఁజాలి కిరీటిప వేంకటేశ్వరా ॥ ౨౬ ॥

మ॥ వ్రతమా నీయెడ నాకు నేఁడలుకతో వాదించ సోదించనే ।
కతమాడంగనుఁగొంటి నీవు సతితోఁగాడందురాయిందురా ।
క్రితమాసుద్దువిట్టెఁ బిల్వఁగల నాకెంజాటి ముమ్మాటికిన్ ।
గతమాకేఁటికిఁ జెప్పఁ గారణములింకన్ వేంకటాద్రీశ్వరా ॥ ౨౭ ॥

ఉ॥ మేరలుమీరి దూరకుము మిక్కిలిఁజెక్కులునొక్కి గ్రమ్మరన్ ।
కూరిమిఁగోరి జేరితిమి కొంకుచు బొంకఁగ నింకనేటికిన్ ।
నేరనుసారెఁ బోరనిఁక నీవిపుడా వలఁ గావరింతురా ।
నేరుతువార నారతులు నెట్టనఁజూడుము వేంకటేశ్వరా ॥ ౨౮ ॥

ఉ॥ దండము వెట్టెదన్ వలపుతండము తండముగాఁదొడంగెను ।
ద్దండపుమాఁటలాడ కిటుదండనె యుండఁగ నీవునన్నుఁ గై ।
దండ యొసంగి నేఁడు విరిదండయొసంగితి విట్లునాకు వే ।
దండము నెక్కి నంతటి ముదంబటు గల్గెను వేంకటేశ్వరా ॥ ౨౯ ॥

ఉ॥ గీరము నీదుచెక్కపుడు గీరము ముద్దిడఁ జీరె ముక్కునన్ ।
నేరము చేసినం బలుకనేరము రమ్మికదె పువ్వుదోఁటలో ।
నీరములోనఁగూడి చన వీరముదంబు నలంచ మిత్తు నే ।
గోరముఁ జేయకీ సురటిగోర మురాంతక వేంకటేశ్వరా ॥ 30 ॥

ఉ॥ ఆడకు దూరిమాటలిఁక నాడకు వత్తువుగాని వూరకే।
వాడకు మోము జవ్వనము వాడకు మెవ్వతెపట్టునైన నే।
వాడకుఁ బోక కైకొనుకు వాడకుసాకుళుశేలజోడుగా।
నోడకు దూలమైనక్రియ నోడక కూడుము వేంకటేశ్వరా ॥ ౩౧ ॥

ఉ॥ తడబాటేటికిఁబోటికిన్ మగని యొద్దంజేరి దైవారి తా।
నోడఁబాటై కరగించఁ జెల్లు నిదె నీయొద్దన్ విజృంభించి ని।
ల్కడఁ బాటల్ తగఁ బాడి యోడెఁ జెలికిన్ గట్టాయిదెట్టయ్యె నీఁ।
కడఁబాటింపుచు బాడుదున్ వినుము వేడ్కన్ వేంకటాద్రీశ్వరా ॥ ౩౨ ॥

ఉ॥ కానుకలిచ్చి నీకెదురుగాను కరంబులుమోడ్చి మ్రొక్కియుం।
దానను మీరివచ్చి మరి తానను నేఁటికి నీకె నవ్వెడిన్।
మాను పరాకు నీవిచట మానుపడంగతమేమి యెప్పుడున్।
మానము నీదు పొందులను మానములేటికి వేంకటేశ్వరా ॥ ౩౩ ॥

ఉ॥ చందనమాకెచల్లెఁ జెలుచందనమేర్పడ నీకెదిట్టనీ।
కుందనగంబుక్రిందఁ దనకుం గడు వాదుపుట్టనే।
వందనమాచరించి పిలువం దనరారఁగ వచ్చిరిద్ద రా।
నందనయోక్తిఁ దేల్చి యదునందన చొక్కము వేంకటేశ్వరా ॥ ౩౪ ॥

ఉ॥ సంగడి కాంతపొందులు వెసం గడియించితినంచు నంటివా।
యంగడినున్న పువ్వు వెలయం గడువచ్చితి పీ వెరుంగవా।
గొంగడి గొజలంబు లిరె కొంగడియాలము దానిలజ్జ మె।
ల్లం గడిగించి వచ్చెద నిలన్ గడివోతది వేంకటేశ్వరా ॥ ౩౫ ॥

ఉ॥ పెంచె మరాళయాన తనపెంచెపుఁగ్రొమ్ముడి భారమోచున్నే।
కొంచెము మద్యమంచు మదిఁ గొంచెమరిం దన యీడువారిలో।
మించెను నీవుగూడఁ గర మించెను వేడ్కలనీదు బాసటే।
పంచమ వేదమంచునుఁ బ్రపంచముసేసెను వేంకటేశ్వరా ॥ ౩౬ ॥

ఉ॥ యెవ్వని కోమలాంగి మరి యెవ్వని తామణి నిన్నుఁ జూడరా।
దవ్వని పోదు నీవలపు దవ్వని పాట్టిక లేదు ముగ్ధవా।
క్రువ్వని కాంత టీని మెడఁగ్రువ్వని పేరుగఁ దాల్చు మెప్పుడుం।
ద్రెవ్వని బాంధవంబు లెడ త్రెవ్వని దేఁటికి వేంకటేశ్వరా ॥ ౩౭ ॥

ఉ॥ పొత్తుల పాపఁడా మరుఁడు పొత్తుల మిమ్ముఁ గరంచుబోదునే।
నెత్తులు వెట్ట నీవలపు లెత్తుల పోలిక నున్న వెంచు మీ।
దెత్తు ల కాంత గంధి మొగమెత్తు లలాట మృగీమదంబు దా।
జొత్తులుగా గరంగెవో శజొత్తుల నాడుము వేంకటేశ్వరా ॥ ౩౮ ॥

ఉ॥ మదమున నాకె పాదముల మట్టెత్రి విట్టి తెరంగు లేల స।
మ్మదముగఁ జేసి కూడినను మంచిది పొంచి మెరుంగనట్లు స।
య్యాదము సుఁగంట నేమిటికి నర్మిలి పేర్మిని నాఁట దానికిఁ।
ముదము దలిపఁ జున్న రతి మోహానమంటునే వేంకటేశ్వరా ॥ ౩౯ ॥

ఉ॥ కోరులు పల్కి నిన్నుఁ దోలుకారు మెరుంగలవంటి కామినుల్।
కేరుచు మారి ముందు దమకే రుచు లెప్పుడుఁ గోరువారిలోఁ।
జేరికె నేసి కూరుచ కుచేరి కరంబులనంటి మమ్ము నీ।
వారము చిత్తగించి ప్రతివారము నేలుము వేంకటేశ్వరా ॥ ౪౦ ॥

ఉ॥ ఆలడిబెట్టి నాపదము లంగనఁ రాఁ కెనటంచు నూరకే।
గోలడి సేసి కాఁగిటనుఁ గ్రుచ్చెదవా కెను వేడుకయ్యెనో।
పోలడియా నుపాయమిది ప్రేమనటెంపగ సందు గల్గెనే।
పీలడిఁగాను నీసతికి వేగమె మ్రొక్కఁగ వేంకటేశ్వరా ॥ ౪౧ ॥

ఉ॥ చాయల సన్నలఁ వలపు చల్లిన నూరక యున్నవాఁడవే।
చాయల నిన్ను నంటమని సారెకు దూరకు మన్మథుండు ప।
ల్చాయల యమ్ములేసినను సైపగవచ్చునె నీకు నిట్టు లి।
చ్చాయల లేమలంబరచఁ జాలునటుండుము వేంకటేశ్వరా ॥ ౪౨ ॥

ఉ॥ కాంతయు నీపుఁగూడి శశికాంత శిలాతలమందు వేడ్కతో ।
గొంతవుచూపులన్ వలపు గొంత నటింపుచు నల్గి యంతలో ।
సంతసమంది తోడనె వసంతములాడఁగఁ గంటి యాపె నా ।
యంతరమెంచి చూడుము నిరంతరముందగ వేంకటేశ్వరా ॥ ౮౩ ॥

ఉ॥ వాడిక నీమెరంగులకు వాడి కడుందగ నున్నదాన నీ ।
తోడికఁదప్పదంచు నిదె తోడి కళావతిఁ బూఁటవెట్టియే ।
యాడికఁ బొందనంచు నిజమాడి మరి న్ననుఁగూడి జూదమి ।
ట్లోడి కలంగి సాక్షి సతి నోడికఁజేతురె వేంకటేశ్వరా ॥ ౮౪ ॥

ఉ॥ పెంచిన యాసతోడ వలపించితివందులకేను నిన్నుఁ గా ।
మించినదాన నేపుఁనను మించి నయంబునఁ గౌఁగిలించఁగా ।
నెంచినరీతి రాక యెలయించి నగాకృతినొంచెఁ జన్నులే ।
నించిన కూర్మితోడఁ గరుణించుమునన్నిఁక వేంకటేశ్వరా ॥ ౮౫ ॥

ఉ॥ మోసములేనియట్టి మనముందర నే పిరిదూరి చేరి తా ।
దోసమెఱుంగది య్యబల తూకొనిసాకిరి వల్కెఁ గూలికిన్ ।
బోసముదాగనేల తనపొందులు విందులు నేనెఱుంగుదున్ ।
నీ సముకంబునందు విని నీవునదల్చవు వేంకటేశ్వరా ॥ ౮౬ ॥

ఉ॥ సొలసీ నాచెలి నిన్నుఁజూచి తలమంచుంబొంచి పిల్వంగ మా ।
మఁలసీ నిప్పుడు మేలమాడుచును మమఁబాట నేమంటివో ।
పొలసింగారు మెరుంగుచందమున నీపొంతంగళంకెంచకే ।
కలసీ నిప్పుడు నిన్ను మెచ్చి వెలయంగా వేంకటాద్రీశ్వరా ॥ ౮౭ ॥

ఉ॥ అనయంబున్ వినయంబుతోడ నిను డాయన్వచ్చినన్ మచ్చికన్ ।
మనసారన్ ఘనసార మిచ్చితివి సన్మానం బనూనంబుగా ।
బెనుపొందున్ మనపొందు లిట్లు సవతుల్ బెట్టాసలన్ బాసలన్ ।
దనియంగం గినియంగఁ జూచెదరు చెంతన్ వేంకటాద్రీశ్వరా ॥ ౮౮ ॥

ఉ॥ అనరాదా తనుఁజూచి నాకు నొకమాఁట న్నింట నాతోఁడఁ దా ।
నెనరాదంచును నీవొసంగితివి నాకియ్యంగుళీముద్ర చ ।
య్యన రాదప్పటనుండి చూడ నట కయ్యాబ్జాక్షి నారీతి నే ।
మనరాదా నినుఁగూడి వేడుకలుగ్రమ్మన్ వేంకటాద్రీశ్వరా ॥ ౪౯ ॥

ఉ॥ శంకట బొంకట న్నిటను చక్కఁగ నీకును నేఁడుపాన్పుపై ।
కంకట మంక టంకములఁ గల్గినదేఁటికి మేనఁ బూన నీ ।
వంకట మంకట య్యబల వాసులకేఁటికి గోర గీరెడిన్ ।
సంకటమెల్లఁ బాసెను విశంకట వేంకటశైలనాయకా ॥ ౫౦ ॥

ఉ॥ శ్రీగలవాడవేమనినఁ జెల్లును నేనిఁక నడ్డమాడినన్ ।
బాగులుగావు మానమున బంతముదక్కను మీరిపల్కినం ।
దీగెలు సాగి యీరొకటిదీయఁగఁ బేనటువచ్చునంద్రు నీ ।
భోగమునాకు నిచ్చితివి పొందుగఁ దొల్తనె వేంకటేశ్వరా ॥ ౫౧ ॥

ఉ॥ వెలదుల తోడ నవ్వు పదివేవురఁ బెండిలియాడు నిన్ను నే ।
వలదనదిట్టి వెల్ల మగవానికి సాజములాఁట దానికిం ।
గలిగినదొక్క సిగ్గుననుఁ గాఁగిటఁగూడుచు నన్యకాంతలం ।
దలఁతురె నీకుమ్రొక్కెద వెతంబొరలించకు వేంకటేశ్వరా ॥ ౫౨ ॥

ఉ॥ నాతియదల్చిపట్టకుము నన్నని యానలునీకుఁబెట్ట ఖ ।
ద్యోతముఁదెచ్చి యాకెరొయొడినుంచితి వప్పుడు నిప్పుసల్పితా ।
నాతలఁ జేలయూడ్చి వెరగందుచు నీమెయినున్న పచ్చడం ।
బాతరిఁ జొచ్చి నవ్వేతనయల్కయుఁ దీరెను వేంకటేశ్వరా ॥ ౫౩ ॥

ఉ॥ అడవుల వేఁటలాఁడుచుఁ బ్రియంబిగురొత్తఁగ నీదుకాంతకున్ ।
నడుమిది సింహమంచు జఘనంబిభమస్తకమంచు నంచ లే ।
నడుపులటంచు జక్కవలు నవ్యకుచంబులటంచు నేయకే ।
విడుతువు వాని నీకె పయివేడుకలెట్టివొ వేంకటేశ్వరా ॥ ౫౪ ॥

ఉ॥ మెఱుఁగుదు బెక్కు ముద్దియల నేలినవాఁడవు గాన దూరినా ।
వెఱవవటంచు నీకుఁ దగు వేయిటిఁ మీఁద జవాదికొమ్ము నే ।
నఱమఱలేక యిచ్చకములాడినఁ జిత్తమువచ్చు భర్తతోఁ ।
గొఱకొఱలేల సేయ ననుకూలపుభార్యకు వేంకటేశ్వరా ॥ ౫౫ ॥

ఉ॥ కామినిగోర నొత్తినది కస్తురి నీమెయిఁబూయదయ్యెఁ దా ।
వేమరుమోవి యానినది వీడెము సేయఁగనియ్యదయ్యె నీ ।
మోము చెమర్పఁజేసినది ముందరనే యలపార్చదయ్యె నీ ।
బూమెలుగంటి నాయెదుటఁ బొంకఁగ రాదిఁక వేంకటేశ్వరా ॥ ౫౬ ॥

ఉ॥ చేతికి లోనుగానిపతిఁ జేరుట గోరముకాదటంచు నే ।
నీ తలనెంత వేఁడుకొని యెక్కుడు కూరిమిచల్లిచూపినన్ ।
జాతికిఁబుట్టునే కొఱ కొఱ్ఱగిలిగింతలు నీవునట్లనే ।
రీతులఁగూడినం గనికరింపులొనర్తువు వేంకటేశ్వరా ॥ ౫౭ ॥

చ॥ ననుఁగని మాఁటలాడెదవు నవ్వెదవూరకె దీమసంబునన్ ।
మనసొకచోటఁ బెట్టుకొని మర్మముగానఁగవచ్చె నాకు లే ।
దనకుము దానికేమి యిదియందరికింగల చాలు నీతలం ।
గనుఁగొనఁగల్గెనేమరి నగంబనిలేదిఁక వేంకటేశ్వరా ॥ ౫౮ ॥

చ॥ కాపురమెల్ల నాసతికిఁగానె యొనర్చితి వింతనాయెడన్ ।
దాఁపరమేలనేసెదవు తక్కులఁబెట్టక పల్కు కాదనన్ ।
వీపిదిఁగానరాఁగ వెడవీఁగుచు దాఁగకు నేఁడు మోహముల్ ।
రేఁపుచు వీఁగుచుఁగూడవచ్చెదవు రేపునమాపును వేంకటేశ్వరా ॥ ౫౯ ॥

చ॥ అలుగము సేయుమిట్లు మమునాఱడిఁబెట్టకు పెట్టినం నే ।
కలుగదు లాభమిందులకు కాంతలఁజేసినపుణ్యమెక్కడే ।
నిలుచును వేఁడుకోవలదు నీకిదిచందము నేను నాలనై ।
పిలిచిన నోయటంచుఁ గదుఁ బ్రేమఁజెలంగెద వేంకటేశ్వరా ॥ ౬౦ ॥

చ॥ ఎఱుఁగక నవ్వినందులకు నేమని నా నిఁక నీకుఁ జెల్లు నీ।
మఱుఁగున నా కెడాఁగినది మానుగ నే నటుచూడనైతి యీ।
తెఱఁగులు తొల్లిలేవు పలుదిక్కులఁ గ్రొత్తలు నేచుకొంటివా॥
వెఱపున లొంగుకేఁ దెలియ వేసటబెట్టితి వేంకటేశ్వరా ॥ ౬౧ ॥

ఉ॥ కామిని చన్నులంచును నగంబులు ద్రాకి కరంబులంచు నా।
రామములోనఁ దీగెలను రాగపు కౌంగిటఁ జేర్చి నిశ్చయం।
బేమిటఁ జేయరాక మదినెంచి కుచంబులఁ దద్భుజాబులం।
బ్రేమ నఖంబులం గుఱులువెట్టితివప్పుడు వేంకటేశ్వరా ॥ ౬౨ ॥

చ॥ చెలి నిఁక గాసిసేయ కిదె చెక్కిట చేవగ జేర్చి సెజ్జ చెం।
తల నతి చింతలంగెరలి తక్కక నిన్నె తలంచెఁగాఁ కలన్।
కలగక యింతటం దగిలి కౌఁగిటఁ జేర్చిన గించితివ్వోడన్।
నిలిచెన నేకకీర్తియట నీకిట శేషగిరీంద్రనాయకా ॥ ౬౩ ॥

చ॥ అలుగుచు గాంత మారుమొగమై యటుచూచిన దర్పణంబునన్।
బెళకక నీ మొగంబు ప్రతిబింబము గానఁగవచ్చె నంతలోఁ।
గలకల నీవు నవ్వితివి కాంతయునవ్వెను మీకు నద్దమే।
యలుకలు దెచ్చెదోడి చెలు లచ్చెరువందగ వేంకటేశ్వరా ॥ ౬౪ ॥

చ॥ వలిపెముగట్టి లేదొడల వన్నెమెఱుంగులు నిన్నుఁ గప్పఁగా।
జలజదళాక్షి యంటె నటుసంపఁగినూనియ నీకునాకె మై।
నలఁదిన గందమే యమరె నప్పటి కయ్యట కంటిచందమై।
జలకములయ్యె పెంజెమట సంతసమందుము వేంకటేశ్వరా ॥ ౬౫ ॥

చ॥ పంతముతోడఁ గొల్వు నను భామల మెల్లఁ గనుంగొనంగ నా।
కాంతకునీవు కంట సరిగట్టెదు కౌఁగిటఁ జేచుకొటయ్యె నే।
యంతటఁ దీరెనే తనివి యాపెకు నందరిఁ గన్మొరంగి నీ।
వెంత నెపంబువెట్టి తివు డిందులకే తిరువేంకటేశ్వరా ॥ ౬౬ ॥

చ॥ సవతియటంచు రేసునను జవ్వనిఁదిట్టితి నోర్వలేక నీ ।
వవలికినేఁగి తాను విసనహాయములా నెనరైన వారల౯ ।
భువినొకరాడఁగామనసు పొక్కక మానునె కానవచ్చె లే ।
వివరమిదాను రమ్ము విటవేషము మెచ్చితి వేంకటేశ్వరా ॥ ౮౭ ॥

చ॥ సురతపువేళ నీమెఱుఁగుసొమ్ములలోఁ దననీడఁగాంచి యే ।
తరుణియొవచ్చెనంచుఁ జెలి తత్తరమందుచుఁజీరగట్టె నీ ।
తుఱుముటువీడె వెండ్రుకలుతోడనె యంసులమీఁదఁగప్పగా ।
విరసముమాని కూడెననివింటిని నేనిటు వేంకటేశ్వరా ॥ ౮౮ ॥

చ॥ చనవరియైనకాంత యిదె సంగడి నిన్నొడిగట్టిన౯ గడున్ ।
బెనఁగఁగనేల మాయెదుటఁబెంచకు తచ్చన మీరలొక్కటే ।
ననుపున నేనొడంబడిన నమ్మదు లోకముమాటలేల నే ।
వనితను నీవినోదములు వద్దననేతునె వేంకటేశ్వరా ॥ ౮౯ ॥

ఉ॥ పుక్కిటినీదుతమ్ములము పొందుగవేడనొసంగవైతి వం ।
దెక్కడనుండి తెచ్చితివొ యేసతిమీఁదటిమోహమో వృథా ।
కక్కసపెట్టిన౯ వలపుగల్గినపాటియె కాక యీఁగినేఁ ।
డెక్కుడువచ్చునే సుదతులేఁకరినంతనె వేంకటేశ్వరా ॥ ౯౦ ॥

ఉ॥ వేడుకకాఁడవౌదువు భువిం గమలాక్షులకెప్పుడు౯ ననుం ।
గూడినవాడవే పదరి కొంగిఁకఁబట్టకు నిన్నుమీరి మాఁ ।
టాడెడుకాంత గల్గిన భయంబటువుట్టును నీకునిందులం ।
గ్రీడకు నింపుగాదెరిఁగి ప్రేమనటింపుము వేంకటేశ్వరా ॥ ౯౧ ॥

చ॥ మఱవకయుండఁజేసితివి మన్ననతోనుపకారమెప్పుడున్ ।
గుఱుతులు చన్గవన్నిలిపి కోరికె చెల్లెను రాకయుండినం ।
గొఱుతలులేవు పద్మమునకున్ రవికిన్ మఱిమీఁద కేడ నీ ।
వఱిముఱినెందు నున్న హృదయంబున బాయవు వేంకటేశ్వరా ॥ ౯౨ ॥

చ॥ కొసరుచుమాఁటలాడుమని కూరిమిచూపెదవా కెయుండఁగా ।
నెసగునెముచ్చటాడ మనయింటికి వచ్చిన నట్లచేసెదర్ ।
సుసరముగాదు జంట మొనసూదిని రెంటెముగ్రువ్వనొక్కఁటే ॥
పొసఁగినచోట నేమనినఁబొంకగవచ్చును వేంకటేశ్వరా ॥ ౨౩ ॥

ఉ॥ ఆసలఁబెండ్లియాడి మఱియల్గినఁజెల్లునె యెంతచేసినా ।
వేసరనన్ను నీవునిఁక వేరుగఁజూడక మాఁటలాడుమీ ।
దోసముగాదు నీగుణము తొల్లినెఱుంగుదు తోడివారిలో ।
వాసికి నేఁబెనంగెదను వంతలఁబెట్టకు వేంకటేశ్వరా ॥ ౨౪ ॥

చ॥ తగుఁదగుమీకునిద్దరికి దంపతులైతిరి యీ గవాక్షులర్ ।
మొగములు చూచుకొండు మఱిమ్రొక్కుఁడు నేనిటుగంటినంచు మీ ।
తగులమి మానరాదు రతితారసమాయెను మాకదేల యీ ।
జగడము లింత కోపుదుమె చౌకలుసేయకు వేంకటేశ్వరా ॥ ౨౫ ॥

ఉ॥ మాయలవాఁడవన్నిటను మాఁటలునేర్తువు చేఁతలిన్నియుం ॥
జాయకుఁ దెచ్చిచెప్పెదవు జాణతనంబిది మేలు వింటినే ।
నీయెడగాఁదటన్న మఱియేడను నెక్కుఁడునాఁడు మాటనర్ ।
రాయడిఁబెట్టకింకఁ గొసరంబులుమూఁరను వేంకటేశ్వరా ॥ ౨౬ ॥

ఉ॥ తడవకు నీవు మమ్ము నిఁకఁ దప్పులు సారెకుఁ బట్టనేల నీ ।
నడవడి యెప్పుడుంగలది నాకిఁకఁ జక్కటులేల దిద్ద నీ ।
పడఁతులు వారె నావలని పంగెనయేఁటికి నిందు మోహమె ।
య్యెడలను లేదు నీకు నదియేను నెఱుంగుదు వేంకటేశ్వరా ॥ ౨౭ ॥

ఉ॥ ఈదెసనన్ను వేఁడుకొని యింతటివాఁడవు బుజ్జగింపఁగాఁ ।
గాదననేల నిన్నుఁగడుఁ గల్లయొనర్చినవాఁడు వచ్చి తా ।
లేదనినంతఁ బోవు మరలించితిఁ గోపము వాదులేలనీ ।
పాదముదెమ్ము మ్రొక్కెదను పాన్పిదెరమ్మిఁక వేంకటేశ్వరా ॥ ౨౮ ॥

చ॥ వెలఁదులు గొల్వసేయు నెడ వేడుక యొక్కటిమీఁదనిల్పి ని ।
ట్టలముగ రత్నసౌధమున డాఁగిలిమూతల నాచరింతమా ।
యలవడనంచు నేగి చెలి నక్కడఁ గూడితి వెంత నేతుఁవో ।
తెలియదు నీ మొఱుఁగని సతీమణు లెంచిరి వేంకటేశ్వరా ॥ ౭౯ ॥

చ॥ చలమరిసంచును నన్ను మరి సారెకు నాడెద వేవిసేసితిన్ ।
వెలుపల నీవు నాపెయును వేడుకసల్పఁగ లోననుంటి నేఁ ।
గెలయుచు నింతిఁ దిట్టితినొ కింకల మీ రతివేళ విఘ్నముల్ ।
సలిపితినో వెతంబడకు సంగతులాయివి వేంకటేశ్వరా ॥ ౮౦ ॥

చ॥ పూని రతిశ్రమంబు ననుబోఁటియు నీవును నిద్రవోవఁగా ।
లోనికివచ్చి కంజదళలోచనయొక్కతె నీదు మోవిపై ।
తానొకగంటిసేసి యెడదవ్వులనుండఁగ మేలుకాంచి నీ ।
పానుపుమీఁద కాంతయని పల్కఁగవచ్చునె వేంకటేశ్వరా ॥ ౮౧ ॥

చ॥ పేచిన యల్కతో సతులు బీరమునం బతిఁ దిట్టువేళఁ దా ।
నోచిన ప్రియంబు వల్కుటకు నొద్దిక తోడఁ గరంగి మాటనూ ।
రాచిన పెనంగు నవ్విభుని నక్కున జేతురు గారవంబునన్ ।
నేచిన వారికిం వలపునిండు నిధానము వేంకటేశ్వరా ॥ ౮౨ ॥

ఉ॥ సంగడి నాకెయున్నదని సన్నలఁ జెప్పెద వేను వచ్చినన్ ।
సంగతిగాదు మానినులఁ జౌకలు సేతురె నీవు కాంతకున్ ।
పంగెనవాఁడవా యెఱుఁగ బత్తియొనర్పఁగ నిన్నుఁ జేరితిన్ ।
కంగెను దాని చిత్తమిది గారణమై కడు వేంకటేశ్వరా ॥ ౮౩ ॥

ఉ॥ చందురుఁ డేమిసేయు మఱి చల్లనిగాలి కొఱంతయేది మా ।
యందు వసంతుఁ డేడ పగయుఁగజు నేఁటికి సారెదూర నీ ।
విందులకేగు దేఱక లయించఁగ వీరలు నీకతంబునన్ ।
నిందలఁ బొందిరింకఁ గృపనించగదే తిరువేంకటేశ్వరా ॥ ౮౪ ॥

ఉ॥ పిలువకునన్ను లోపలికి పెంపున నే సతి యెందునుండునో ।
తెలియదు యేమటంచి మరి దిగ్గనవాకిటఁజేరి నిల్చితిన్ ।
మలయుచు వట్టి దీమసపుమాఁటలు మానవు పంతగానికిన్ ।
నలె నిది నిన్ను మెచ్చితిని వచ్చితిఁ గూడితి వేంకటేశ్వరా ॥ ౮౫ ॥

ఉ॥ పడఁతికి నీవునమ్మమని బాసలు చేయుచు నున్న వేళ న ।
క్కడ నొక లేమ మీనటనకాంక్షలఁజూడఁగ దిష్టదిబ్బముల్ ।
దొడికెదనంచు నాకె చనుదోయి కరంబునఁ బట్టి నంత నీ ।
నడవడిచూచి తొంటిసతి నవ్వెఁగదా తిరువేంకటేశ్వరా ॥ ౮౬ ॥

ఉ॥ చల్లనిమాటఁలాడఁగను సారెకుఁ గోపము చూపరాదు నీ ।
తొల్లిటి నేఁతలెంచినను తోడనె యందులకోర్వఁరాదిలన్ ॥
కల్లలు గల్గినన్ విభునిఁగాదనఁజెల్లునె కాంతకున్ సదా ।
యుల్లమునందు సంతసిలియుండుట మేలిఁక వేంకటేశ్వరా ॥ ౮౭ ॥

ఉ॥ నిక్కుచుఁజూచి యొక్కరితె నీకును ముచ్చటఁజెప్పుచుండఁగా ।
గక్కున వేగువెట్టుకొని కామిని యాచెలిఁ దమ్మవేసినన్ ।
చెక్కిలిదాఁకి యారజముచేరువనుండిన నీపయింబడెన్ ।
చక్కటి నేలమానుమరిసంగడి నేరమి వేంకటేశ్వరా ॥ ౮౮ ॥

ఉ॥ చన్నులు పూర్ణకుంభముల సాటిగ నెవ్వతెనీకుఁజూపెనో ।
సన్నుత దృక్చకోరముల చక్కఁగ మిక్కిలి వాలఁజేసెనో ।
నన్నునుఁ గూడితౌను శఖున స్థితిమంచిది నీవువచ్చుచో ।
నిన్నటి కోపమంతయును నెమ్మదిఁబాసెను వేంకటేశ్వరా ॥ ౮౯ ॥

ఉ॥ ఏదిర నాదు కంటసరి యిప్పుడు నీచెలి మేనఁ బెట్టితిన్ ।
నీదెసఁ జుట్టమాయదియు నెట్టన నీవలెనుండఁగానె పో ।
పాదుగదాని నంటితివో పైకొని నీపనుపంచునుంటినే ।
భేదములేక నీవలపు పెంచెదు బాపురె వేంకటేశ్వరా ॥ ౯౦ ॥

చ॥ ఇల దొరలైన మానవతులెమ్మెలు చూపరు గుట్టుతోడనే ।
మెలఁగుదురారజంబులను మేలములాడరు దంటయెవ్వతో ।
కిలకిలనవ్వి నిన్ జెనకి క్రిందట మీఁదట లాడుచున్న దీ ।
వలపులు నీకునుం బ్రియమె వద్దనవైతివి వేంకటేశ్వరా ॥ ౯౧ ॥

ఉ॥ ఇంటికి నిన్నుఁబిల్చి కడనెమ్మెలఁబోవుచు నీయురంబునన్ ।
జంటగఁ జన్నులొత్తి నది చక్కఁగ రెంటెము గప్పు మందుపై ।
నంటునఁ జూడరానివవి నాతుల సిగ్గులు దాఁచుటొప్పగున్ ।
గొంటరివాకె నీవయిన గోప్యము సేయుము వేంకటేశ్వరా ॥ ౯౨ ॥

చ॥ మొదలనె నీవు నాదుపయి మోహము నించితి వింతలోననే ।
వదలకు నీ వయోమదము వంచఁగ రాదిఁక వేయునేల నీ ।
యెదుటులు గానవచ్చెఁ జెలులొద్దనె డగ్గరి యున్నవారు నీ ।
వదిమది నెంచుకొమ్మి వెడయాసలఁబెట్టకు వేంకటేశ్వరా ॥ ౯౩ ॥

చ॥ వలచినదాననేను మరివాసులుచూడఁగనేల యొద్దకుం ।
బిలిచినఁ బిల్వకుండిననుఁ బెంపునఁ గొల్వులు సేయుచుండినన్ ।
సెలవగు నాదు జవ్వనము చెప్పితి నీకిఁక నన్యకాంతలం ।
గలయఁగవేళ యానో మఱికాదో యెఱుంగను వేంకటేశ్వరా ॥ ౯౪ ॥

చ॥ పెనఁగకు నాయెడన్ మనసుబెట్టితి నీకును వీడెమింద నీ ।
చనువునఁ గొంగుపట్టితివి జారకు సంపదగల్గువారికిన్ ।
వనితలు పెక్కులై తగులవచ్చినఁ జప్పనయానలైన నెం ।
జెనకక మాన నిన్ను నిఁకసిగ్గులు చెల్లునె వేంకటేశ్వరా ॥ ౯౫ ॥

చ॥ ఒట్టులు మీరు పెట్టుకొని యొవతెక సంగడి బట్టెమంచముల్ ।
గుట్టుననెక్కి యాకె చనుగుబ్బల మారని కోళ్లు వేడ్కతో ।
గట్టిగఁ గౌఁగిలించితివి కాంతయు గౌఁగిటలో దలాడ యే ।
నెట్టన నీదు మారనుచు నించె ముదంబున వేంకటేశ్వరా ॥ ౯౬ ॥

ఉ॥ అవ్వలనుండి యొక్కసతి యప్పుడువచ్చిన నేను నుండఁగా ।
నవ్వెడురీతిఁ జొబ్బిలఁగ నాపయి గంధము నీవు చల్లినం ।
జివ్వననేను వేఱయొక చీర ధరింపఁగ నేఁగినంత నా ।
జవ్వనిఁ గూడుకొంటి వదె సందుగఁ గైకొని వేంకటేశ్వరా ॥ ౯౭ ॥

చ॥ కరమటు వేసె నీదుపయిఁ గాంతలసందడిఁ బవ్వళింపఁగాఁ ।
దరుణియొకర్తె వేఱొకతె తానును బాదము వేసె నంత నీ ।
చరణమయుంచు నింతి చెయిచాఁచిన నాపె యెఱుఁగి తిట్టెని ।
ట్లరయఁగ నీవ రెంటికిపు డాశ్రయమైతివి వేంకటేశ్వరా ॥ ౯౮ ॥

ఉ॥ చీటికిమాటికిం బలుకు చెల్లఁగఁబెట్టెదు నీదు చెక్కులం ।
గాటుక లేలవచ్చె నవిగానక యాడితివేమొ చూచుకో ।
గాటపుటద్దమందు మఱికల్ల నిజంబులు తానె యేర్పడున్ ।
సాటికిఁబేటికిం బగలు చాటఁగనేటికి వేంకటేశ్వరా ॥ ౯౯ ॥

చ॥ పులకలు మేననిండె నొకబోటినిఁ జేకొనినంత నీకు నేఁ ।
బిలువఁగఁ బోదునో మగనిఁ బెండిలిసేసినఁ బుణ్యమౌను నా ।
వలపటు వెట్టు నీ మనసు వచ్చినఁ జాలును నవ్వుగాదు నా ।
తలఁపునఁ బాయవెప్పుడును దప్పదు శ్రీతిరువేంకటేశ్వరా ॥ ౧౦౦ ॥

చ॥ సరసుఁడవన్నిటన్ మిగులజాణవు నిన్ను నుతించు టొప్పగున్ ।
దరుణికి వ్యంగ్యమాడవలె దప్పక కాంతునిఁ గన్న చోటులన్ ।
విరసముగాదు చిత్తభవవిద్యకుమంత్రము దీనికై నినుం ।
బరుసము లాడితిం బదరి పట్టకు మొగ్గులు వేంకటేశ్వరా ॥ ౧౦౧ ॥

చ॥ అలికులవేణి నొక్కరితె నంటితి వంచును వింటి దానికే ।
యలిగితి నీవు లేదనుచు నానలువెట్టెదు సారెసారెకుం ।
జలములుమానినన్ మనసు సందియమేటికి మానుఁ జాలు నీఁ ।
నిలువునఁ గల్ల గల్గినను నిన్నెభజింతును వేంకటేశ్వరా ॥ ౧౦౨ ॥

ఉ॥ తాలిమితోడ నేఁ బిలిచి దండకు రమ్మని యానవెట్టి నం।
దేలఁగఁజూచి డగ్గఱవు దీనన సందియమయ్యె నాకు వే।
సాలకు నంటఁగాని సతి చయ్యన కూరిమి నిన్ను నంటెనో।
మేలముతోడఁ బిల్చె చెయి మీరెదనంచునొ వేంకటేశ్వరా ॥ ౧౦౩ ॥

ఉభయవృత్తపద్యాలు ౧౦౩

శ్రీకృష్ణార్పణమస్తు

శృంగార వృత్తపద్యాలు సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీమతే రామానుజాయనమః

తాళ్ళపాక యన్నమాచార్యుల కుమారుండు పెదతిరుమలాచార్యులు

వారికుమారుండు చినతిరుమలాచార్యులు ఆనతిచ్చిన

# సంకీర్తన లక్షణము.

క॥ శ్రీవేంకటేశ్వరప్రియ ।
పావనచారిత్ర పూర్వపదకవిమణి తే ।
జోవర హారంబునకుం బ్ర ।
భావహక వినాయకత్వమలవడుచుండున్ ॥ ౧ ॥

క॥ వర కవితాగుణ చతురత ।
లరుదారఁగఁ దాళ్ళపాకయన్నయ ధరలో ।
దిరువేంకటాద్రిపతిపై ।
దొరకొనిచెప్పంగఁ బదము తుదిపదమయ్యె ॥ ౨ ॥

మఱియు దత్సంకీర్తనంబు లెట్టివనిన.

క॥ పావనములు హరిభక్తి వి ।
భావనములు సర్వమంత్రపరమరహస్యో ।
ద్భావనములు గాయకనిక ।
రావనములు తాళ్ళపాకయన్నయ పదముల్ ॥ 3 ॥

క॥ రంజనములు దుర్గుణగణ ।
భంజనములు విమల కమలభవ జనక గుణా ।
సంజనములు సుజ్ఞాన ధ ।
నాంజనములు తాళ్ళపాకయన్నయపదముల్ ॥ ౪ ।

క॥ సారంబులు హరికరుణా ।
సారంబులు విబుధ నికరసంపూర్ణసుధా ।
హారంబులు బహుదేశ వి ।
హారంబులు తాళ్ళపాకయన్నయపదముల్ ॥ ౫ ॥

క॥ వేదంబులు పౌరాణిక ।
వాదంబులు వరకవిత్వవాణీవీణా ।
నాదంబులు కృతిసుజనా ।
హ్లాదంబులు తాళ్ళపాకయన్నయపదముల్ ॥ ౬ ॥

క॥ లక్షణములు పదకవితా ।
రక్షణములు వివిధకుకవిరాజీమద స ।
మ్మోక్షణములు వేంకటపతి ।
వీక్షణములు తాళపాకవిభసత్కవితల్ ॥ ౭ ॥

క॥ విన్నంతఁ బాపసంఘము ।
లన్నియునడఁపఁగఁబూటఁయగుఁదాళపా ।
కన్నయ పదములువాడిన ।
యన్నయకోవిదుల వేంకటాధిపుఁడేలుఁ ॥ ౮ ॥

క॥ మదిఁదాళ్ళపాకయన్నయ ।
పదములపై భక్తిగలిగిపాడిన విభవా ।
స్పదములగు వివిధసంప ।
త్పదములు శ్రీవేంకటేశుపదములు దెలియుఁ ॥ ౯ ॥

క॥ సంకీర్ణవివిధపాప వి ।
శంకటచిత్తులకునైన సర్వేశ్వరుపై ।
సంకీర్తనములువాడిన ।
శంకాతంకములువలదు శమనునివలనఁ ॥ ౧౦ ॥

క॥ నక్తంచరారి తనకును ।
భక్తుండై నట్టి తాళ్ళపాకన్నయ చా ।
టూక్తి పదబంధకవితా ।
రక్తుండై యితరవాగ్విరక్తుండయ్యెన్ ॥ ౧౧ ॥

వృ॥ శృతులై శాస్త్రములై పురాణకథలై సుజ్ఞానసారంబులై ।
యతిలోకాగమవీథులై వివిధమంత్రార్థంబులై నీతులై ।
కృతులై వేంకటశైల వల్లభరతిక్రీడారహస్యంబులై ।
నుతులై తాళ్ళపాకయన్నయ వచోనూత్నక్రియల్ చెన్నగున్ ॥ ౧౨ ॥

క॥ భరతాదులు గ్రంథంబుల ।
విరచించిన లక్షణములు వేంకటభూమీ ।
ధర వరకీర్తనలక్ష్యము ।
లు రుపదకవితాపితామహుండేర్పఱచెన్ ॥ ౧౩ ॥

గీ॥ అట్టి యన్నయార్యుఁడానతిచ్చిన పద ।
లక్ష్యలక్షణముల లాగు దెలిసి ।
పలుకనేర్చెనేని బాలుండుఁబ్రౌఢయగుఁ ।
దత్ప్రబంధమమృతధారఁబోటి । ॥ ౧౪ ॥

వృ॥ ధరలోఁదాళ్ళపాకయన్నయ గురూత్తంసుండు సంకీర్తనా ।
పరిశుద్ధిన్ మును జేయఁబూని తగనుత్పాదించెఁదల్లక్షణం ।
బరుదై మించిసంస్కృతంబునఁ గవీంద్రానందసంధాయియై ।
పరిపూర్ణాఖిలశాస్త్రసమ్మతముగా భావజ్ఞతానూనన్ ॥ ౧౫ ॥

గీ॥ అలరుఁదాళ్ళపాకయన్నయార్యసుతుండు ।
తిరుమలార్యుఁడఖిలదేశికుండు ।
తత్సుతాగ్రజుండ ధరలోనఁ జినతిమ్మ ।
యాహ్వయుండ దండ్రియనుమతమున ॥ ౧౬ ॥

వృ॥ పరమామ్నాయసమానమై వెలయు మత్పైతామహగ్రంథముల్ ।
వరచాటూక్తిమదీయపుణ్యజనక వ్యాఖ్యాతముల్ వేడ్కదా ।
చరణాంభోరుహముల్ మదిందలఁచిసచ్ఛాస్త్రజ్ఞులింపొందఁగా ।
వరుసం జెప్పెదఁబద్యరూపమునఁ దద్వ్యాఖ్యానుసారంబునన్ ॥ ౧౭ ॥

వ॥ మహనీయంబగు సంకీర్తన సామక పదసంప్రదాయం బెట్టిదనిన.

సీ॥ రమణీయ సంగీతరత్నాకరప్రబంధాధ్యాయమున నుక్తమయ్యెఁబదము।
సముచిత సంగీతచంద్రికాదేశైళయందు మిక్కిలిఁదేటమయ్యెఁబదము।
అతుల తత్సంవాదమైనట్టి సంగీతచూడామణికిఁబల్కుచోటుపదము।
ధన్య సంగీతసుధాకరగ్రంథంబునందు మిక్కిలిజెలువొందుఁబదము।
తానెయిన్నిటికిని మూలమైనభరత ।
మందు బంచరశాధ్యాయమందువిమల ।
వృత్తచూర్ణ నిబంధకవివిధసామ ।
భవ్యలక్షణములకు నాస్పదముపదము ॥ ౧౮ ॥

క॥ అందరిలో బదమార్గ ।
చ్ఛందోమూడాత్మకవితచందంబుల గో ।
విందపదభక్తివిరహిత ।
మందు నిధర్మక్రియాక్రమంబునడంగున్ ॥ ౧౯ ॥

క॥ కృతిచెప్పిన యాతఁడలం ।
కృతియుఁజమత్కృతియుఁగల్గఁగీర్తించినచో ।
గృతియగునటుగాక యహం ।
కృతిగృతి సేయంగ మిగులగేలింబడదే ॥ ౨౦ ॥

గీ॥ పెటులు నేరక చూఁడినఁబెనురవంబు ।
లాదవ లక్షుఁబునైనఁబ్రయోక్తనైన ।
సాధనమునైనఁజెలుచు నీసరవిగాదె ।
సంప్రదాయంబునెరుగని జడునికవిత । ॥ ౨౧ ॥

క॥ వరదానంబుననైనను ।
గురుముఖముననైనఁ దెలిసికొను కవిపలుకుల్ ।
పరమామృతమా లేదా ।
దురహంకృత కవితనోర్చదో డంద్రుబుధుల్ ॥ ౨౨ ॥

గీ॥ సంప్రదాయాగత జ్ఞానసహితుఁడైన ।
మనుజుసత్కవితయు వేదమంత్రసమము ।
అదియుచాలదె శ్రీవేంకటాచలేశు ।
చరణములు గనుమనుపునశ్చరణ మేల ॥ ౨౩ ॥

క॥ పదమగును సుప్తిఙంతము ।
పదమవయవమవయవియును బదమనఁబరగుం ।
దుది నీ తెఱంగులన్నియుఁ ।
బదకవితామార్గ సార్వభౌముడు దెలిపెన్ ॥ ౨౪ ॥

వ॥ అందు నవయవపదం బెట్టిదం టేని.

క॥ విదిత చతుష్పాదంబగు ।
నదవృత్తంబది యధాతువవయవసంజ్ఞం ।
బదియయని యన్నయార్యుఁడు ।
పదిలముగా భరతశాస్త్రపద్ధతిఁబలికెన్ ॥ ౨౫ ॥

వ॥ ఈ వృత్తంబులకు ధాతుసంజ్ఞ లెట్లయ్యె నంటేని.

వృ॥ వాతముఁ బిత్తముం గఫము వర్ణిత సర్వశరీరధారణా ।
హేతువులయ్యెఁ గావున మహిం జెలువొందెను ధాతుసంజ్ఞ నీ ।
రీతినె వృత్తముల్ పదశరీర సముద్భవకారణంబులై ।
ధాతుసమాఖ్యలందె భరతప్రముఖాఖిలమౌనిసమ్మతిన్ ॥ ౨౬ ॥

వ॥ ఇందులకు భాషానియమం బెట్టిదనిన.

గీ॥ పదము సంస్కృతమున బ్రాకృతమున దేశ ।
భాషనైనఁ బొసఁగఁబలుకవలయు ।
బ్రాసములును యతులు బద్యభంగినెచెల్లు ।
ననిరి భరతదత్తిళాదిమునులు ॥ ౨౭ ॥

వృ॥ కర్ణాట ద్రవిళాంధ్రలాట విలసద్గౌడాది భాషాస్థితిం ।
గర్ణాపూర్ణసుధాసమానరుచులంగల్గించు దేశైళ దా ।
స్వర్ణాభాభరణత్వమొందుకరణిన్ సంగీతశాస్త్రంబులన్ ।
వర్ణింపందగు నానుజాతియుతమై వర్తించుబ్రత్యేకమై ॥ ౨౮ ॥

వ॥ అట్టిపదంబెన్నివిధంబులం జెలువొందున నిన.

క॥ బంధురవృత్తపదంబు ని ।
బంధపదము చూర్ణపదము భరతాగమసం ।
బంధంబునఁ బదవిజ్ఞా ।
నాంధులకును దాళ్ళపాకయన్నయ దెలిపెన్ ॥ ౨౯ ॥

వ॥ అందువృత్తపదం బెట్టిదనిన.

క॥ అందములై షడ్వింశ ।
చ్ఛందోగణయుక్త వృత్తజాతులపదముల్ ।
కందనమునకుం బరిమళ ।
మందినక్రియ వృత్తపదము లలరుచునుండున్ ॥ ౩౦ ॥

క॥ వృత్తజాలి యెల్లవిషమంబుసమమును ।
నర్ధసమమునాఁగ నతిశయిల్లు ।
నందులోన విషమమనునది నాలుగు ।
పాదములును వేఱభంగిఁజెల్లు ॥ ౩౧ ॥

క॥ నాలుగుపాదంబులు నొక ।
చాలున వర్తించునదియు సమవృత్తం బా ।
లీలన్ సమపదమును దా ।
ళాలంకృత సామ్యపాదమై చెన్నొందున్ ॥ ౩౨ ॥

గీ॥ విషమపాదంబు లొకరీతి వెలయుచుండ ।
సమచరణములు వేరొక్కచందమైన ।
నర్ధసమవృత్తమనఁజెల్లునట్టిపదము ।
అర్ధసమపదమని యన్నయార్యుఁడనియె ॥ ౩౩ ॥

వ॥ మఱినిబంధనామపదంబెట్టిదనిన.

వృ॥ యతులుం బ్రాసములుం బదంబులును మాత్రానీకముల్ తాళసం।
గతులుంగల్గి నిబంధనామపదమాఖ్యాతార్థసంయుక్త స ।
త్కృతియై తాళ్లపాకయన్నయగురూక్తిన్ లోకవిఖ్యాతమై ।
జితమార్ద్వీక సితా సుధారస రుచి స్ఫీతంబునై చెన్నగున్ ॥ ౩౪ ॥

వ॥ అట్టి నిబంధనామ పదనామ బునకుఁదదంగంబులైన యతిప్రాసాదుల
విధంబెట్టిదనిన.

క॥ పాదములునాలుగింటికి ।
నాదులనడుములసవర్ణమగునవి యతులా ।
పాద ద్వితీయవర్ణము ।
పాదుగనొక్కటియె చెల్లుఁ బ్రాసంబనగన్ ॥ ౩౫ ॥

క॥ మాత్రయొకటి లఘువనఁదగు ।
మాత్రాద్వయమైన గురుసమాహ్వయమయ్యెన్ ।
మాత్రాత్రయంబుప్లుతంబగు ।
మాత్రార్థము ద్రుతము భరతమతమునఁజెలగున్ ॥ ౩౬ ॥

గీ॥ పూని తాళక్రియాలసన్మానమునకు ।
దాళ శబ్దంబువర్తించు ధరణినదియు ।
దేశియును మార్గమును నాఁగఁ దేజరిల్లు ।
ధన్యభరతాది బహుసంప్రదాయలీల ॥ ౩౭ ॥

వ॥ ముందుజెప్పిన నిబంధననామపదంబునకు నవయవంబులైన యవాంతర పదంబులకు ననుకూలంబైన పల్లవియెట్టిదనిన.

క॥ మొదలుద్గ్రాహము రెండవ ।
యదిమేళాపము తృతీయమగుధృవమట పై ।
గదిసినయదియంతరమా ।
తుదినాభోగంబు ముద్రతో జెలువొందున్ ॥ ౩౮ ॥

వ॥ ఈ యవయవ పదంబులకు ననుకూలంబైన పల్లవియెట్టిదనిన.

క॥ పదములయర్థముఁబల్లవి ।
వదలకయన్నిటికినేకవాక్యతఁ జేయున్ ।
గుదిగ్రుచ్చినట్లుతగుఁ బై ।
పదముతుదిన్ మఱియుమఱియుఁబల్లవియలరున్ ॥ ౩౯ ॥

గీ॥ పదసమానమాన పాదయుగ్మముతుది ।
నలరి పల్లవాఖ్యనతిశయిల్లు ।
నందులోన నర్థమైన శిఖాపద ।
మనిరి లక్షణజ్ఞులైనమునులు ॥ ౪౦ ॥

వ॥ ఈ పల్లవశిఖాపదంబులకుం బ్రయోగసంప్రదాయం బెట్టిదనిన.

గీ॥ పల్లవంబున్నచో శిఖాపదమగల్గి ।
దదియుగల్గిన బల్లవమందు నుండ ।
దనుచు జూడామణిగ్రంథమందుఁ జెప్పె ।
ననుచు సంగీతచంద్రిక యతఁడువల్కె ॥ ౪౧ ॥

వ॥ అందుఁజతుర్ధాతుక నిబంధపదం బెట్టుండె నంటేని.

గీ॥ కల్పితోద్గ్రాహ మేళాప కధ్రువంబు |
వర్జితాంతరమై కడువన్నెగలిగి |
యుచితపల్లవికాభోగయుక్తమైన |
నది చతుర్ధాతుక పదమనియండ్రు బుధులు ॥ ౪౨ ॥

వ॥ మఱిత్రిధాతుక నిబంధనామ పదం బెట్టుండెనని యంటేని.

గీ॥ పొసఁగ నుద్గ్రాహక ధ్రువాభోగములను |
బల్లవియుఁగల్గియంతరిఁబరిహరించి |
పరివివర్జితమేళాపభాసమాన |
మైనయది యత్రిధాతుకమనిరి బుధులు ॥ ౪౩ ॥

వ॥ మఱిద్విధాతుక నిబంధనామపదం బెట్టుంటేని.

క॥ వుగమును ధ్రువమును బల్లవి |
దగఁజెప్పినపదమది ద్విధాతుకమయ్యెం |
దగనేత్రకీర్తిలతికలు |
చిగురింపఁగ ముద్రధ్రువము జేపఁగనమరున్ ॥ ౪౪ ॥

వ॥ మఱి యేకధాతుక పదంబెట్లుంటేని.

క॥ తగనేకధాతు పదమీ |
జగమున నేలేమ నాట్యశాలలదేశిన్ |
మొగవరియని పాడుదురది |
యుగముం బల్లవియుఁ గూడియుండు జవియై | ॥ ౪౫ ॥

వ॥ మఱియునుంబదవిశేషంబులెట్టివనిన.

గీ॥ ఘనతమీరంగ జయజయదేవ కవివరేణ్యుఁ |
డందమైనట్టిగీత గోవిందమందు |
నంచితాష్టపదులువల్కెనట్లపదము |
పరగు నెనిమిదిపదములఁ పల్లవియును ॥ ౪౬ ॥

క॥ రహిఁగలపల్లవిఁబెనగొని ।
సహజోజ్జ్వలలీల నర్థచాతురిఁగూడన్ ।
బహువిధములఁబదమాలిక ।
మహిలో జెన్నొందు సీసమాలికరీతిన్ । ॥ ౮౭ ॥

క॥ ధర నెనిమిదిపాదంబుల ।
బరగినపదమదియశరభపాదపదంబౌ ।
వరమీమాంసక సముచిత ।
పరిభాషలయందు నట్లపఱగుటవలనన్ ॥ ౮౮ ॥

గీ॥ ముక్తకంబుఁ గుళకమునుఁనాగదగి పద్య ।
జాతివరగునట్లజగతినొకటి ।
దరువనంగఁజెల్లుఁదగు కుళకంబెల్ల ।
పదమునాఁగనతుల భంగినలరు ॥ ౮౯ ॥

వృ॥ పరగున్ వృత్తముజాతియంతయుఁ జతుష్పాద ద్విపాదాకృతిన్ ।
వరసంకీర్తనముల్ తదాకృతులనే వర్తించుమానంబుతో ।
దరువుల్ జక్కులరేకులేల లునునిద్దంబైన గొబ్బిళ్లు భా ।
సురవాక్యంబులుఁ జందమామపదముల్ శోభిల్లుసందఁబులై ॥ ౯౦ ॥

గీ॥ దరువువాక్యంబు నర్థచంద్రకపదంబు ।
ఏలపాటయుగొబ్బిళ్లునింపులైన ।
చందమామపదంబునుఁ జగతిఁబాద ।
యుగళముగ బహుజన సంప్రయుక్తిఁబరగు ॥ ౯౧ ॥

క॥ పీనాల్పలోహకాంచన ।
మాన సమానతలువర్ణ మహిమనగుగతిన్ ।
హీనాధికపదములకు స ।
మానతలొదవించువర్ణ మహిమధరిత్రిన్ ॥ ౯౨ ॥

వ॥ అందునర్ధచంద్రకపదం బెట్లంటేని.

క॥ వుగమును ధ్రువమును భోగము ।
సగమెపలికి పల్లవంబు సంధించినఁ జె ।
న్నగు నర్ధచంద్రపదమన ।
నగణితతానప్రతాన కాంచితమగుచున్ ॥ ౫౩ ॥

వ॥ మఱియుఁ జూర్ణాఖ్యపదం బెట్టిదంటేని.

క॥ ధరగృష్ణాచార్యాదిక ।
పరికల్పితపదము తాళబంధచ్ఛందో ।
విరహితమై చూర్ణాఖ్యం ।
బరగును నియుక్తనామ భాసితమగుచున్ ॥ ౫౪ ॥

వ॥ మఱియుందచ్చూర్ణవిధం బెట్టిదనిన.

క॥ ఛందోగణముల నియతిం ।
బొందక తాళ ప్రమాణమునఁ గడుఁజెలువై ।
కొందరిచెందచ్చూర్ణం ।
బందముగా తాళగంధియన బొగడొందున్ ॥ ౫౫ ॥

క॥ పదములు శృంగార వధూ ।
మృదుమధుర మనోజ్ఞ వాక్యమిశ్రములైనన్
విదితార్థ గ్రామ్యోక్తులు ।
పదిలముగా బొంక మెఱిఁగిపలుకఁగఁ జెల్లున్ ॥ ౫౬ ॥

వ॥ అదియెట్లంటేని.

క॥ పురుషోక్తి సంస్కృతంబును ।
దరుణీవాక్యమునఁ బ్రాకృతము నీచవధూ ।
పరిభాష నితరభాషలు ।
పరగిన క్రియ నుచితభాష పదములఁ జెల్లున్ ॥ ౫౭ ॥

క॥ వల్లవనారీమ్లేచ్ఛా ।
ద్యుల్లాస మనోజ్ఞ బంధురోక్తులుచవిమై ।
చెల్లును గ్రామ్యములైనను ।
హల్లీసక ముఖ్యనాటకాధిక పణితిన్ ॥ ౫౯ ॥

క॥ జగతింగల జెల్లుబళ్లై ।
నగినగి భాషించునట్టి నానుడిపలుకుల్ ।
తగదనరహి చెఱుంబువ్వుల ।
సొగసుడుగంబిసికికంపు చూచినభంగిన్ ॥ ౫౯ ॥

క॥ వైరాగ్యవృద్ధి కరగం ।
భీర పదశ్రేణిసొనగం బెనువుచు నగ్రా ।
మ్యా రమ్యవిష్ణుచరితో ।
దారములై యున్నం జాలుధరణిన్వోలయున్ ॥ ౬౦ ॥

క॥ దేహాత్మేశవివేకో ।
త్సాహంబును లోకవేద ధర్మాధర్మా ।
ద్యూహాపోహంబులంగల ।
యా హరిసంకీర్తనంబు లధ్యాత్మంబుల్ ॥ ౬౧ ॥

గీ॥ మహితతానాంచిత విలంబమానమునను ।
దాళవిరహితమై పదార్థంబుచెంది ।
కేవల ద్విచతుష్పదాకృతిం జెలంగు ।
నదియధరవాక్యమని యన్నయాయ్యుఁడనియె ॥ ౬౨ ॥

గీ॥ మహిమమీఱంగ ధ్రుతమధ్యమానములును ।
జిత్రవర్ణంబుఁదాళంబుఁజెన్నుమీఱి ।
మునుపఁబాడిన పదవాక్యములఁబొసంగి ।
ధరణిద్విచతుష్పదాకృతి దరువుచెలఁగు ॥ ౬౩ ॥

వ॥ మఱియుఁజందమామపదం బెట్టిదనిన.

వృ॥ దుస్తరవిప్రలంభమున దూడికతోడ మొఱంగి చంద్రవి ।
న్యస్తభరస్వభావమున నాయకుఁడేనియుఁగాంతయేనియున్
విస్తరపాదవాదముల వేడుకఁజందురుఁ జేరుకొన్నచో ।
ప్రస్తుతికెక్కెఁ దత్పదము భాసురమై ద్విచతుష్పదాకృతిన్ ॥ ౬౪ ॥

వ॥ మఱియేలపదవిధం బెట్లనిన.

గీ॥ నాయకాహ్వాన పూర్వమై నయముగలిగి ।
మ్లేచ్ఛ పరిభాషఁదగి రాగమిళితమైన ।
యేలపాటపదంబు నానిలఁ జెలంగు ।
మహితనాయక సంబుద్ధి మధ్యమగుచు ॥ ౬౫ ॥

గీ॥ యక్షగానపదంబులు నవ్విధమున ।
సముచితానేక విధ తాళసంగతులను ।
నవరసాలంక్రియాసవర్ణంబులగుచు ।
నలరునని హరికీర్తనాచార్యుఁడనియె ॥ ౬౬ ॥

వ॥ మఱియు బదసంధులెట్టివనిన.

క॥ భావితలౌకికవైదికఁ ।
పావనగతి నాంధ్రభాషఁ బల్కెడు సంధుల్ ।
త్రైవిక్రమాదిభాషా ।
భావజ్ఞులువల్కునట్టి పద్ధతిఁ జెల్లున్ ॥ ౬౭ ॥

క॥ నానావిధదేశంబుల ।
నానాకవిబుద్ధి వర్ణనారచనలచే ।
మానితతానకరాగము ।
తోనలరున్ దేశిపదము దొరలకుమెచ్చై ॥ ౬౮ ॥

క॥ భావరసాలంకృతి శ ।
య్యావిధములఁదప్పలేక యందములగుచుఁ ।
దైవిక మానుష రచనా ।
పావనబంధంబులైన పదములు వెలయుఁ ॥ ౬౯ ॥

క॥ బూఱుగుకాయంగోటికిన ।
నీరసతూలంబు దిశలనిండిన గతి ని ।
స్సారపదబంధకవితా ।
పారీణుల పదము హాస్యపదమై యుండుఁ ॥ ౭౦ ॥

వ॥ మఱియన్యగీతచౌర్యంబెట్టిదనిన.

గీ॥ కూటసాక్షి సాక్షిగోరినం బలుకుట ।
యన్యవిత్తములకునాశపడుట ।
సభల నితరగీత చౌర్యంబుసేయుట ।
భరతమాని యొక్క పాటియని రె ॥ ౭౧ ॥

సంకీర్తన లక్షణము సమాప్తము.

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

తాళ్ళపాక అన్నమాచార్యుల కుమారుడు పెదతిరుమలాచార్యులు

వారికుమారుడు చినతిరుమలాచార్యులు [1]ఆనతిచ్చిన

# [2]అష్టభాషాదండకము.

[3]శ్రీకాంతా కాంత వక్షోమణిఘృణి రవిసంఫుల్లకంజాతనాక్షీ
రాకాలోకానుకారిస్మితశశికచరమానేత్రనీలోత్పలస్రక్ ।
సాకం నాకేశసంఘైర్నతవిధిహరముఖ్యార్చితాంఘ్రిస్సమంతా-
దాకంఠోత్కంఠదాసప్రియకరణపటుః పాతు నో వేంకటేశః ॥ ౧ ॥

[4]త్రాయస్వ త్రాత భక్తా వియుగయుపయరో దేవ్వ తెల్లొక్కణాహా
ణం అప్పాం మ్మాపి ధందే ణచియు తిహువణం పొమ్మణీ హేముళాళీ ।
అక్షో దక్షో స తాతే కుసకనసహితో మానవో తానవాలీ
రాగాచందాహవత్తప్పయడదిహిమణో బళ్ళగో వేంకటేసో ॥ ౨ ॥

---

NOTE:–1. The author in the colophon of this work says that this Ashtabhāshā dandakam was transcribed on copper plates on Wednesday, being the 5th day of the bright fortnight of the Mārgaśira month in the cyclic year Hēvilambi (Śaka year 1459) (=7th November 1537 A.D.)

2. At a time when the following eight languagas fell into disuse in the Sanskrit world, the author, in order to show to the public the artistic style of and to display his erudite scholarship in these eight languages, and to maintain the dignity of his position as a great linguist, composed this prose work in eight languages, in Daṇḍaka style.

3. This first stanza was composed in Sanskrit language by the author, the famous China Tirumalāchārlu of Tāḷḷapākam family, in praise of Śrī Vēṅkaṭēśa in Sragdharā-metre.

4. This verse sung in praise of God and compiled in seven other languages, clearly indicates that the composition of the following Daṇḍakas comprises the use of seven languages.

**Names of the eight languages.**

1. సంస్కృతభాషా.
2. ప్రాకృతభాషా.
3. శూరశేనభాషా.
4. మాగధభాషా.
5. పైశాచభాషా or అపభ్రంశభాషా.
6. ప్రాచీభాషా.
7. అవంతిభాషా.
8. సార్వదేశీభాషా or నాగరభాషా.

—( 1. సంస్కృతభాషా. )—

శ్రీవేంకటాద్రీశ జీమూతనీలాంజనగ్రావబృందప్రభాభాసమానాంగశృంగార
శృంగారరూపోల్లసత్కోటికందర్పలావణ్యవారాన్నిధే మన్నిధే సన్నుతాశేష
శేషాదిభాషావిశేషార్థగంభీరజంభారిశంభుస్స్వయంభూముఖామర్త్యజూటప్ర-
భాసేవ్యదివ్యాపగాభవ్యపాదాబ్జకేకారవాపాదకాకీర్ణకాలాభ్రనిర్ఘోషగం-
భీరరావోల్లసన్నూపుర శ్రీలసచ్ఛాతకుంభద్యుతిస్ఫీతపీతాంబరోద్భూతకాంతిచ్ఛ-
టాచ్ఛన్నదిఙ్మండల శ్రీలనాభిప్రరూఢోదయన్మిత్ర మిత్రాబ్జసత్పుత్ర ధాత్రాన-
నోక్తత్రయీరావబంధూభవత్కింకిణీధ్వానకాంచీకలాపద్యుతే కాంతిరింఖద్ర-
మాసంగభాగ్యోల్లసచ్చారువక్షఃస్థలీలక్ష్మనిక్షిప్తసత్కౌస్తుభాసక్తముక్తావళీవైజ-
యంతీలసద్రూప దుర్నక్రవక్రక్రమాతిక్రమోద్వ్యక్తసంక్రాంతశక్రారిచక్రారిచ-
క్రాయుధ స్థైర్యధైర్యాసురాఖర్వగర్వచ్ఛిదాకీర్తికాంతాద్యుతిస్ఫూర్తిపూ-
ర్తిప్రథోద్వృత్తశంఖాయుధభ్రాంతితంతన్యమానాధికశ్రాంతిసంతాప చింతా-
దురంతోగ్ర కాంతారఖిన్నాసురప్రాణసంహారకోద్వృద్ధదాహస్త తేజోలసచ్చండ-
మార్తాండకాండజ్వలన్మండలాగ్రాగ్రభిన్నారిసన్నాహ బాహాచతుష్కోరుదే-
హాంతరాళప్రరోహీభవత్పద్మగర్భాండగర్భీకృతానేకలోకస్థితే పూర్ణతే-
జోనటన్మందరామందమమ్మథ్యమానాబ్ధిరాజోత్పతత్కంకణాధార కంబుస్ఫుర-
న్మౌక్తికాలంకృతగ్రీవ సశ్రీసమాకార కర్ణాంచలాలంబి నిర్యత్నరత్న-
ప్రభారత్నవత్కుండలద్యోతహాసాంకగండస్థలీదర్పణాలంక్రియాబింబితశ్రీము-
ఖాంభోజ సంపూర్ణతేజోల్లసచ్చంద్రకావ్రాత బర్హార్హదీప్తిచ్ఛటాసంశ-
యాపాదనాధిక్యనాసామణిశ్రేణికోణప్రభాజాలచంచత్కిరీటస్థితే గండకస్త్వం
కథం ఖండితారిః పురా కూర్మరూపీ మహత్కర్మకారీ కథం ధీరభూమిస్తు
భూదార పూర్వం భృతామర్త్యసింహాసన కింవర్తనోపాయకః ఖర్వరూపః
కథం తుర్యరామాక్రమః కిం కుఠారాయుధస్త్వం శతాభీరవద్రావణస్యాపి
విద్రావణస్త్వం కథం దేహలీశోద్భవ మందహాసోజ్జ్వల బుద్ధరూపీ ప్రబుద్ధోపి
నారాయణస్తార్క్ష్యవాహ్యః కథం తార్క్ష్యరూపో భవః కిన్నరేశాధిపః కిన్న-
రాకారవాన్ శ్రీరమేశః కథం జారయోషాపతిః పేచిధారిన్పురా తే నిధధ్వం
సురార్ణ ధీరగంగాయ తే క్షీరభంగాయ తే చారుకుందాయ తే చారువిందాయ తే
వారణేంద్రాయ తే త్వత్పునర్కీర్తిప్రభాహంసతిత్వత్ప్రితాపోన్నతిశ్రీపతే వేదవేద్యః
పురా మాదుహాస్వంధరాం భాసురాచకర్ణరిః ప్రాణిరక్షావిధిం దేవనాసంతసద్ధే-

వతాసంచయో తారజీతిమ్యతే రాజితాకార తెకొ విభో బుధ్యతె పావనం త్వాం
నరః కేన బోబుధ్యసే దానవారే హరే కొను వావచ్యతె తె నుతిం మానవః
కేన వావచ్యతె తె నుతిజిహ్వాయా దైత్యశిక్షాకృతం దాసరక్షారతం మమ్మ-
నస్సత్వకం మానసే సర్వదా ॥

## —( 2. ప్రాకృత భాషా. )—

దెవ్వ భో ఇందిరాణాహ కంచుట్టనీలగ్గవారంగణాసివ్వవారావుహా మేడ
సంతానసప్పుప్పసంతానసగ్గంధసంసెవ్వ పాదజ్జలిజ్జంత రాళత్తియెందిం దిరానీల-
తారొజ్జళచ్ఛిప్ప హాసచ్ఛళచ్ఛీవ హలాచారురూవాణు రూవంగరంగంతవడ్డీసఖ-
గ్గోరుడోలావిరాయంత హంసాహసీసప్పహా సవ్వదేవ్వంగణాణేయదెవ్వే సరీ-
హూదరఖ్ఖోణియే సోరువఖ్ఖోవిహేయక్క మోజుత్తితేయోణ హాగప్పహా కేళి-
రాఇణ్ణుకుచ్చేయ ణిబ్బిణ్ణచిచ్చీగ యప్పాణబాణాసురత్తాణ హేపూర యద్ధా-
ణుచంచణ్ణుయే ణిచ్చ[ప్ప]కాడీయమాణందరింఖే స వుత్తీసువక్కాయ ణేఖ్ఖేససో-
హగ్గ యిర్ఘుంత గోవద్దణత్తాణ గోగొత్త 'అప్పోతు ఘ్యేదెత్త దప్పోవిసేసేణ
భప్పేకియోకింయ సేయేయళావాస అప్పాయదా తుర్ఘు అప్పియ్యలీలాసు
కమ్మోళయో జమ్మజమ్మంత్తరే తుమ్మజుమ్మత్తి ఈజేణిసమ్మోవివుద్దో సుజో-
యాసచిత్తారు జోయాహావంత్తోదు యాయిప్పవుజ్జోపు యాయిహారొసిచ్ఛ
ఇళ్ళేసి సంసెవ్వమాణోహయంరాయ మాణో ఖు తుం రుద్ధ బాణో పురా
ఇద్ధియాణం ఖు డంతో వుగా సంహారంతో పురాణప్పియో ఈస రస్సారితాయో
మురాగీ హరీ భూసురంగోడు వాణంద మం తాహి తుం ॥

## —( 3. శూరసేన భాషా. )—

సూరగ్గ తుం సూరసేణేస సేణేసపఖ్ఖససేనాదిదాసావళీ సెవ్వమాణో
మణూసోతు మం కింతి చింతేది తుర్ఘు వ్వ ణిక్కారణాబంధుదావుణ్ణభత్తిప్ప-
హాజుణ్ణ దుద్దోస అద్దార యంద్దాసళోయంక్క రేదిత్థిరాహార దేయక్క
దాసామి తిత్థంతరేణీరకెళీగదమ్మిద్ది యోవామసిగ్గోద యల్లంయకాయావ
ఏక్కాస మాళింగ్గి దూణంత్తు మంచిప్ప దూణత్తణేవం అణూణం యతోసార
ఏక్కాతుయేఅల్లి యంగీయభింగార శింగొజ్జళంతీస విచ్ఛాణురూవొజ్జళంత్తార-
విందేన సాకంద్దిసో తుమ్మి సాలాసిలణ్ణాహ సందీవకిణ్ణాను కప్పూరచుణ్ణేణ

తుం సుబ్బవణ్ణం కుక్కణాహప్పవుణ్ణాణురాయా వరాయావరాసక్క రాణీద-
జంబీర యేణం తుమం సల్లి దూణందణాఈరి సా ఇత్తిదే సంత్తి సావప్పరంతీవి-
రాయాహయవ్వంయ కేళీసుసవ్వంగ ణాభత్తిపువ్వంతు మంసవ్వ ణివ్వావహ-
యం కేళిమారయ్య రత్థాణత్తోసాసిపీరంతసీళగ్గపే రంతఆయిణ్ణ వెల్లీయమల్లీయ-
సవ్వాసణాజుత్త సేవాయదక్షీక యాణీదగంద్ధప్పియాళీసుచందొజ్జ చందజ్జకం-
దుట్ట మందాణ్ణిళేందిందిరేహి సణ్ణోతుమ్మ సేవాహి ఆనందకేళీ కళాణాహజేదు-
ద్ధిరం ॥

—( 4. మా గ ధ భా షా. )—

నాలాయణే మాగధాలాపశంశోశ ణగ్గీశమగ్గోలు శంశాశిశంశాల మేహణి-
శ్శేతుమ్మ హాశేశ శేశమ్మి కణ్ణేచయేణంప యిణ్ణాహళాశేశు కోలాహలాధాళ
కోళచ్ఛహళ్లేణ ఖగ్గోలుగోయణ్ణ గంధచ్ఛజుత్తేచ వోళజ్జళంతోలు చక్కంగ-
కాదంబ భింగాతిసక్కోయి శవ్వాద కీళాళి చక్కాడినానావ ధత్తీశశంశావ-
శశ్శోషదాళామ మంధాళమ్మదాళ జంబీళజంబీళ బంధూయ బంధూయవాశంది-
యాకుంద మల్లీకులట్టంబు దశకక్కశమ్మాల భండీలచంపేయ గంగేయధత్తీసు-
కాలంభలంభాలి వంగోలుశక్కంబ యాశోయశచ్ఛండ వాళాదినానా లదా-
వశక్కశింగాల వీహ్వాళుశంచాళి దూణంయశప్పుప్ప గుశ్ఛప్పవాల ప్పసూనోలు
శక్కందు యేహెందియోశోల్లి దూణాయతాహీయ తుంశోల్లదేతవ్వ ణంతాత-
దానంద ణంవెందపలావ దాశాహిదంవాలి హివ్వప్పవాలప్ప హాశోహిదో-
చాలు శింగ్గాలశింగ్గాల శవ్వాశణావాళ ణేకంతికంతీల మంతోత్తియే శవ్వ
దేహన్నమో ॥

—(5. పైశాచభాషా=అపభ్రంశభాషా )—

అచ్ఛినిజేసో పిసాసేససంసెవ్వ గోలీసభూసాయమాణంఘిజాతావగా-
సీరసాళప్పహాయేవిసాళత్తణేణంయరచ్చాచయేసుంసరిచ్ఛప్పవాహింయులీళాఘరే
హింవిరాయంతరణ్ణేహి వాతాయణాయాతవాతబ్భయానీత సౌరబ్భసంవత్తిసు-
ద్ధ తయేహింయకప్పూరకద్దూరి కస్తూరగోరోచనానేయ సప్పుస్పసవ్వాసనా-
ఆపణేహింవిరాయంతసప్పణ్ణవీవాహిసంసోహితద్దాన సీయుంజణత్తిమ్మినశత్తమ-
ఝుమ్మి సశత్తమాళవ్వసంళశ్చియంతోరు పాసాతరాజంత మాణిక్కగంగేయ-
కుంభగ్గశింగార మేహామహాపామ్మ అగ్గద్ధభింగబ్భయెవ్వప్పఘాయాహి నిచ్చం-

చళ్లోల్లాసవిజ్జణ్ణికాయ్యూహ కంతామణీకంతి కంతోరుహత్థత్థసచ్చామరాయూదవాదూళకోళాళకోయిందిరాభూస తీజుమ్మరాజంతపంసేతుమందేస్స దిక్త్రిచ్ఛయేహిం. యుతావిత్థితూనంయుతాహింయసందిత్తి యోనిచ్ఛసంతుత్థసచ్చిత్త మా రఖ్ఖతుం॥

## —( 6. ప్రాచీ భాషా )—

దేనాహసచ్చూళి కాకిన్నతానప్పవాహాలుమూతంక వాలోద్ధుతా ఊప్పలాసేనసీలోహాపిచ్ఛింకలింతాచ సవ్వంవహంతోవిరాయూహింతస్సింతుహంనిచ్ఛనియ్యాత తుచ్ఛాతివై లోక్క నానామియూకేనసప్పణ్ణసాలా అళ్లింతద్ధవచ్చాణ మూళద్ధమోణింత సంపూజితోకేశళిచ్ఛిన్నమాతంక కుంపంకముత్తాకతంపంయుతేపూవ ఆనమ్మఫిల్లంక నానేత్తపొమ్మవ్వ చేహింయుసంపూచి తోసిత్తపామ్మాకలప్పంకనేసుంచలంతోల మాయేసహానేకతోసంవ తెంతోత్తియశ్శేవ్వతేవక్క చాలంమహామేఖలావత్తిమోలవ్వ చ్ఛోతేసకాశేసయ్యంనద్దితోయింతిలాభాసనంసాత్తసాఖ్ఖంసుణెత్తోసుకో ఆకతోసంపతంతోమహా తెవ్వ కందవ్వయుః కాతిసేనావయేహింయు సంసేవిఃకోపున్నతేచోఖలద్ధోప్పసన్నోమహాఆలనాలచ్ఛలోకానసంలఖ్ఖయో జేతు తుం॥

## —( 7. అవంతీ భాషా )—

వెహ్లూశిరీగంతు నానాఅబభ్భంసరాహిత్త వాణీసవ్వాణిసంధూయమాణుప్పహాజుత్తుభూళోయువైగుంతు శీవేంకటద్దిమ్మి సాహిత్తుహేచాయ నానావిధానేహిరాజంతరచ్ఛాసు అబ్బంలిహేపుప్ప కేగోరడాదంస యేసుంయుబిబ్బంతదెవ్వంగనాసవ్విమాణేహిజీమండి దోరిఖ్ఖమాళాచయోనాయిఆళచ్ఛియుంతోసయువ్వాదు వుత్తుంగసచ్చామరాలంకిదుప్పంతసంతావిధానేగనీలవ్వజుప్పారమందారవుప్పవ్వజత్థాళిరాజీక హుచ్చాసనాపుప్పగుచ్ఛాత్తిజీకము దోనాయిరాయూహిసూరప్పహాభాసిదుప్పల్లపొమ్మాసన దీభూసదీజుత్తపంసుద్ధయూయూద వాదూళవీదిస్సము ద్వేష్ణా వాణీయఆణీదణేవెద్ద తంబూళకాయింస యుంగేఖిదూణంయుణీరాజణేహింయు ణీరాజదుజ్ఝాణ సంజుత్తుజోగిందయూణంమహామాణసిజ్జోదవాణుద్దిరో ముంది రేభద్ద సిహాసనే సంఠిదో సంతతానందనో ॥

—( 8. సార్వ దేశీ భాషా )—

హేభట్టియోసవ్వ దేసేసకం హ్లాకుడుం గేతుమంత త్తియేజు త్తగోవిజణాంణి-చ్చసాపుళ్ళతణ్ణాయచిత్తోరు మాహీయచిచ్చేయ దెత్తేసకాళస్సచండిక్క సూరద్ధ-యోచారుధరోసనద్ధోళతల్లిల్లసంపండరం గేంద దేరాదిరించోళి సం సెవ్వచాయి-ల్లగంజాళకోళీర వేరూళియాయిణ్ణసద్దాళసింగార ఊనందియానేయ యిద్ధీకడప్పో-మహాల్లోసుకంఖోళిదిప్పాట్టనా నావిసాళేససం సెవ్వ ఎక్కల్ల తాణజ్జయేణంబలా-మోడీయాణీదరుమిమ్మాజు యాణొచ్చళిల్లోఖువాహాళ్ల దెత్తాయ బెజ్జాకుణంతో-సదాకిన్నరీటాంబరీగ త్తడీగానతుత్తోపరందోవితుంముద్ది యాయేఅవణ్ణమిమ్మసంతీ-యఆళిళ్ళదండంసిరీ యూపిచ్చణ్ణాక రేహీయ ఆడంబరస్సర్ఘుణీచుంచుళీదుల్లి యో-పల్లికీయిందిరాణాహుతఃంహ్మాక్క సవ్వంగ యోకిక్కడీదొంగరీణాహ నారాయణో దే ణమో దే ణమో దే ణమో ॥

వాణీవీణానినాదప్రతిమచతురవాక్ తాళ్ళపాకన్నయార్యా
స్తత్పుత్ర స్తిమ్మయార్యో జితఫణిభణితి స్తత్సుతేనాష్టభాషః ।
క్లుప్తోయం తిమ్మయేనారచితపదగతి వేంకటాద్రీంద్రభర్తు
స్తస్యాద్యత్కీర్తి కేతుర్జగతి విజయతాం దండకః పండితేడ్యః ॥

హేమళంబి సంవత్సర మార్గశిర శు॥ ౫ బుధవారము తాళపాక చినతిరుమలాచార్యులు ఆనతిచ్చిన అష్టభాషాదండకం తామ్రశాసనస్థవగాను వ్రాయించితిమి.

అష్టభాషాదండకము సమాప్తము.

మంగళమహా శ్రీ శ్రీ శ్రీ